ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలతో..
తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద
ఫిష్ ల్యాండింగ్ సెంటర్ కు శంకుస్థాపన..
పులికాట్ సరస్సు సముద్ర ముఖద్వారం పునరుద్ధరణ..
ONGC సంస్థ పైప్ లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన 23,458 మత్స్యకార కుటుంబాలకు ONGC ద్వారా నాలుగో విడతగా రూ. 161.86 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడు తడ మండలం మాంబట్టు గ్రామం వద్ద బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలతో..
తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద
ఫిష్ ల్యాండింగ్ సెంటర్ కు శంకుస్థాపన..
పులికాట్ సరస్సు సముద్ర ముఖద్వారం పునరుద్ధరణ..
గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా మూసుకుపోయిన పులికాట్ సరస్సు సముద్ర ముఖ ద్వారాన్ని రూ. 94.75 కోట్ల వ్యయంతో పునరుద్ధరించి, కుంచించుకు పోయిన సరస్సుకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు 20.000 మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కల్పించనున్న జగనన్న ప్రభుత్వం..

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, , RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 291, పేజీలు : 16 వెల : 6.50


జీవితాలను పణంగా పెడుతూ, రాత్రనకా, పగలనకా సముద్రం పైన కాలం గడిపే మత్స్యకార కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా.. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

## ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలతో..

తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద

# ఫిష్ ల్యాండింగ్ సెంటర్ కు శంకుస్థాపన..
# పులికాట్ సరస్సు సముద్ర ముఖద్వారం పునరుద్ధరణ..


ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

..వీటితో పాటు ONGC సంస్థ పైప్ లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని 23,458 మత్స్యకార కుటుంబాలకు మన ప్రభుత్వమే చొరవ తీసుకుని ONGC ద్వారా నాలుగో విడతగా ఒక్కొక్కరికి నెలకు రూ. 11,500 చొప్పున 6 నెలలకుగాను రూ. 69,000, మొత్తంగా రూ. 161.86 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడు తడ మండలం మాంబట్టు గ్రామం వద్ద బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

1
### వైఎస్సార్ మత్స్యకార భరోసా
సముద్రంపై చేపల వేట నిషేధ సమయంలో (ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు) అర్హతగల మత్స్యకార కుటుంబాలకు ఏటా రూ.10,000 ఆర్థిక సాయం.. మర, యాంత్రిక పడవలతో పాటు సముద్రంలో సాంప్రదాయ పడవలపై వేట జరిపే మత్స్యకారులకు కూడా భృతి చెల్లింపు.. ఈ నాలుగున్నరేళ్లలో మత్స్యకార భరోసా ద్వారా రూ.538 కోట్లు అందజేత..

2
### ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు
సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారుల స్థితిగతులను మెరుగుపరిచి వలసలను అరికట్టే లక్ష్యంతో రూ. 3,793 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల ఏర్పాటు..

3
### డీజిల్ పై సబ్సిడీ
డీజిల్ ఆయిల్ పై లీటరుకు సబ్సిడీ రూ.6.03 పైసల నుండి రూ. 9.00 లకు పెంపు.. మత్స్యకారులకు మేలు కలిగేలా స్మార్ట్ కార్డుల ద్వారా ఆయిల్ పోయించుకునే సమయంలోనే రేటు తగ్గించి పోసే ఏర్పాటు.. ఈ నాలుగున్నరేళ్లలో రూ.118.27 కోట్ల లబ్ధి..

4
### ఎక్స్ గ్రేషియా
వేట చేస్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు అండగా ఉండాలని ఎక్స్ గ్రేషియా రెండు రెట్లు పెంచి రూ. 10 లక్షలు ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. పారదర్శకంగా, అర్హులందరికీ..

5
### కొత్తగా 4 పోర్టులు
రాష్ట్ర చరిత్రలో నవశకానికి నాంది పలుకుతూ మత్స్య సంపద, ఇతర ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతులకు ఊతమిస్తూ ఈ నాలుగున్నరేళ్లలోనే దాదాపు రూ. 11,000 కోట్ల వ్యయంతో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ గేట్ వే పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..







6
### పులికాట్ పునరుద్ధరణ
గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా మూసుకుపోయిన పులికాట్ సరస్సు సముద్ర ముఖ ద్వారాన్ని రూ. 94.75 కోట్ల వ్యయంతో పునరుద్ధరించి, కుంచించుకు పోయిన సరస్సుకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు 20,000 మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కల్పించనున్న జగనన్న ప్రభుత్వం..

**ఈ 54 నెలల్లో మత్స్యకారుల సంక్షేమం కోసం మన జగనన్న ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయం..**

| పథకం | లబ్ధిదారుల సంఖ్య | లబ్ధి (రూ.కోట్లలో) |
|---|---|---|
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 1,15,618 | 538.01 |
| డీజిల్ పై సబ్సిడీ (పడవలు) | 20,514 | 118.27 |
| వేట చేస్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా | 159 | 15.90 |
| GSPC త్రవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు పరిహారం | 16,554 | 78.22 |
| ONGC త్రవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు పరిహారం | 23,458 | 485.58 |
| ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ (కనెక్షన్లు) | 41,850 | 3,250.00 |
| మొత్తం | 2,18,153 | 4,485.98 |

| గత ప్రభుత్వం | మన ప్రభుత్వం |
|---|---|
| • వేట నిషేధ భృతి మొదటి రెండేళ్లలో ఇచ్చింది కేవలం రూ. 2 వేలు మాత్రమే.. ఆ తర్వాత ఇచ్చింది కూడా కేవలం రూ.4 వేలే.. అది కూడా మర, యాంత్రిక పడవలకే పరిమితం.. కొందరికే లబ్ధి.. సగటున 60 వేల మందికి కూడా ఇవ్వని దుస్థితి.. ఏటా సగటున ఇచ్చింది కేవలం రూ. 21 కోట్లు మాత్రమే, అది కూడా పెండింగులు పెట్టి.. | • అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి ఏటా వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతి రూ. 10,000 లకు అంటే రెండున్నర రెట్లు పెంపు.. మర, యాంత్రిక పడవలతో పాటు సాంప్రదాయ పడవలపై వేట జరిపే మత్స్యకార కుటుంబాలకు కూడా లబ్ధి.. అర్హులైన అందరికీ ఏటా సగటున దాదాపు 1,10,000 కుటుంబాలకు అందించిన లబ్ధి రూ.110 కోట్లు.. గతంతో పోలిస్తే 5 రెట్లు అధికం.. చెప్పిన మాట ప్రకారం ప్రతి ఏటా వేట నిషేధ సమయంలోనే భృతి చెల్లింపు.. |
| • డీజిల్ సబ్సిడీ లీటర్ కు కేవలం రూ. 6 మాత్రమే.. అది ఎప్పుడు ఇస్తారో తెలియదు.. అరకొరగా పారదర్శకత లేకుండా.. కేవలం 1,100 బోట్లకు మాత్రమే పరిమితం.. ఏటా సగటున చేసిన ఖర్చు కేవలం రూ. 12 కోట్లు మాత్రమే.. | • డీజిల్ సబ్సిడీ లీటర్ కు రూ. 9 లకు పెంచడమే గాక మత్స్యకారులకు మేలు కలిగేలా స్మార్ట్ కార్డుల జారీ.. దీని ద్వారా మత్స్యకారులకు లబ్ధి చేకూరేలా, డీజిల్ పోయించుకునేటప్పుడే సబ్సిడీ మొత్తాన్ని మినహాయించి వారికి ఆ తక్కువ ధరకే డీజిల్ అందించేలా ఏర్పాటు.. 20,514 పడవలకు లబ్ధి చేకూరుస్తూ రూ.118.27 కోట్లు సబ్సిడీ.. |
| • ఆక్వా రైతులకు ఎన్నికలకు కొన్ని రోజుల ముందు వరకు యూనిట్ విద్యుత్ రూ. 3.80 పైసలు.. ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు 4 నెలల ముందు సబ్సిడీపై రూ. 2లకే యూనిట్ విద్యుత్ ఇస్తామని జీవో ఇచ్చి సబ్సిడీ ఇవ్వకుండా రూ. 451.77 కోట్లు ఎగ్గొట్టిన దుస్థితి.. | • ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన మొట్ట మొదటి రోజు నుండి ఆక్వా రైతులకు సబ్సిడీపై యూనిట్ విద్యుత్ కేవలం రూ.1.50కే ఇస్తూ గత ప్రభుత్వం ఎగ్గొట్టిన బకాయిలు రూ. 451.77 కోట్లతో కలిపి ఇప్పటికే రూ. 3,250 కోట్ల విద్యుత్ సబ్సిడీ చెల్లింపు.. |
| • వేట చేస్తూ మరణించిన మత్స్యకార కుటుంబాలకు ఇస్తామన్న ఎక్స్ గ్రేషియా కేవలం రూ. 5 లక్షలు.. అందించింది అరకొరగా పెండింగ్ లతో అదీ కొందరికే.. | • వేట చేస్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు అండగా ఉండాలని ఎక్స్ గ్రేషియా రెండు రెట్లు పెంచి రూ. 10 లక్షలు ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. పారదర్శకంగా, అర్హులందరికీ.. |
| • వలసలు నివారించేందుకు చర్యలు శూన్యం.. మన మత్స్యకారులు పాకిస్తాన్ జైళ్లలో చిక్కుకుని నానా అగచాట్లు.. పట్టించుకోకుండా వారి మానాన వారిని వదిలేసిన వైనం.. | • వలసల నివారణపై ప్రత్యేక దృష్టితో కొత్తగా 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, 4 పోర్టుల నిర్మాణం.. పాకిస్తాన్ భద్రతా దళాలకు పట్టుబడి నెలల తరబడి కరాచీ జైలులో గడిపిన 23 మంది మత్స్యకారులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, విదేశాంగ శాఖతో పలుమార్లు మంతనాలు జరిపి వారిని పాకిస్తాన్ చెర నుండి విడుదల చేయించడంతో పాటు వారికి ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం కూడా అందించిన జగనన్న ప్రభుత్వం.. |
| • దేశీయ చేపల వినియోగం పెంచి మత్స్యకారులను ఆదుకోవాలనే ఆలోచనే లేదు.. | • "ఫిష్ ఆంధ్ర" బ్రాండ్ ద్వారా నాణ్యమైన చేపలు, రొయ్యలు అందుబాటులోకి తీసుకొచ్చి దేశీయ వినియోగం పెంచడం.. రాష్ట్ర వ్యాప్తంగా 26 ఆక్వా హబ్ లు వాటికి అనుసంధానంగా 4వేల రిటైల్ దుకాణాలు ఏర్పాటు దిశగా అడుగులు.. ఇప్పటికే 2,184 రిటైల్ దుకాణాల ఏర్పాటు.. |

మత్స్య, ఆక్వా రైతులకు సేవలు అందించేందుకు వీలుగా వెబ్ అప్లికేషన్ eMatsyakar ప్రారంభం... సహాయం కొరకు టోల్ ఫ్రీ నంబర్ 155251 / జగనన్నకు చెబుదాం 1902

డా॥ సీదిరి అప్పలరాజు, మత్స్య, పశు సంవర్ధక, డెయిరీ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి తిరుపతి జిల్లా మాంబట్టు వద్ద 'రాయదరువు ఫిష్ ల్యాండింగ్ సెంటర్'కు 21 నవంబర్, 2023 ఉదయం 10 గంటలకు శంకుస్థాపన మరియు మత్స్యకారులకు జీవనోపాధి ఆర్థికసాయాన్ని విడుదల చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం




సోమవారం విశాఖలోని ఘటనా స్థలంలో పరిశీలన జరుపుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు, అధికారులు

# ఫిషింగ్ హార్బర్

బృందాలు కృషి చేసి అదుపు చేశారు. అగ్ని కీలలు మిగిలిన బోట్లకు వ్యాపించకుండా జాగ్రత్తలు చేపట్టారు..

**రోడ్డున పడ్డ మత్స్యకారులు**

విశాఖ హార్బర్లో ఆదివారం రాత్రి జరిగిన ఘోర అగ్ని ప్రమాదం కారణంగా వందలాది మంది మత్స్యకార కుటుంబాలు రోడ్డున పడ్డాయి. గుర్తు తెలియని వ్యక్తులు కావాలనే చేశారని తద్వారానే ఎప్పుడిదో లేని విధంగా అగ్ని ప్రమాదం జరిగిందని స్థానికుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు, ఫిషింగ్ హార్బర్ ప్రధాన ద్వారం వద్ద మత్స్యకార కుటుంబాలు ఆందోళనకు దిగాయి. దగ్ధమైన బోటులకు, దానిపై ఆధారపడిన మత్స్యకారులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలానికి సీఎం వైఎస్ జగన్ రావాలని డిమాండ్ చేస్తూ హార్బర్ గేటు వద్ద మత్స్యకార కుటుంబాలు బైఠాయించారు.

**ఘటానా స్థలానికి చేరుకుని విచారించిన సిపి రవిశంకర్, డిసిపి ఆనందరెడ్డి...**

విశాఖ హార్బర్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరుపుతున్నామని విశాఖ సిపి రవిశంకర్ తెలిపారు. ప్రమాదం తర్వాత యువకులు పరారయ్యారని... వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. సుమారు రాత్రి 11 గం. సమయంలో మంటలు చెలరేగాయని, గాలుల తీవ్రతతో పక్క బోట్లకు వ్యాపించాయని డీసీపీ ఆనందరెడ్డి తెలిపారు. బోట్లలో సిలిండర్లు, డీజిల్ ఉండడంతో మంటలు తీవ్రత పెరిగిందని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.

**అగ్ని ప్రమాదానికి కారకులెవరు?**

హార్బర్లో జరిగిన అగ్ని ప్రమాదానికి కారకులెవరనేది పోలీసలు దర్యాప్తు చేస్తున్నారు. అగ్ని ప్రమాదం జరగడానికి ఓ మందు పార్టీ, ఆ తర్వాత జరిగిన ఘర్షణే కారణంగా తెలుస్తోంది. ఓ యూ ట్యూబర్‌కి బాలాజీ అనే వ్యక్తికి ఆదివారం రాత్రి ఒకటో నెంబర్ జెట్టీలో గొడవ జరిగినట్లు అనుమానిస్తున్నారు. యూ ట్యూబర్ బోటుని అమ్మకానికి పెట్టడంతో బాలాజీ అనే వ్యక్తి కొనుగోలు చేసుకుని అడ్వాన్స్‌గా కొంత సొమ్ము ఇచ్చినట్లు, కొద్ది రోజులకి అడ్వాన్సు తిరిగి ఇవ్వాలని బాలాజీ అడిగినట్టు అందరూ అనుకుంటున్నారు. ఈ విషయంలోని ఆదివారం రాత్రి వాళ్ల మధ్య గొడవ జరగడంతో, మద్యం మత్తులో బోటు తగలబెట్టి ఉంటారు అని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా ఈ ప్రమాదం ఘటనలో యూట్యూబర్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

**సిఎం జగన్ దిగ్భ్రాంతి.... 80 శాతం నష్టపరిహారం ప్రకటన...**

విశాఖ హార్బర్ ప్రమాదంపై సిఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మత్స్యకారుల బోట్ల దగ్ధంపై దర్యాప్తునకు ఆదేశించారు. ఘటనాస్థలానికి వెళ్లి వివరాలు సేకరించాలని మంత్రి సీదరికి సిఎం సూచించారు. బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు అండగా ఉండాలని... ప్రమాదం వెనుక ఎవరున్నా వదిలిపెట్టవద్దంటూ జగన్ అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం 80 శాతం నష్టపరిహారాన్ని సిఎం జగన్ ప్రకటించారు.

**హార్బర్ చరిత్రలోనే ఘోర అగ్ని ప్రమాదం....**

హార్బర్ చరిత్రలో ఇంత పెద్ద ప్రమాదం ఎప్పుడూ జరగలేదని స్థానికులు తెలిపారు. లంగర్ వేసిన బోటులో పార్టీ జరిగిందని... అక్కడ గొడవ జరగడంతోనే మంటలు చెలరేగాయని పేర్కొంటున్నారు. హార్బర్‌లో ఈ ప్రమాదానికి అసాంఘిక శక్తులు కారణమై ఉండవచ్చని, ఎపి మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జానకీరామ్ పేర్కొన్నారు. 40 బోట్లు కాలిపోయాయని, మరో 40 బోట్లు దెబ్బతిన్నాయన్నారు. ఒక్కరి వల్ల ఇంతమంది తీవ్రంగా నష్టపోయారు.రని... జానకీరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ విశాఖ ఫిషింగ్ లో ఇంత పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం జరగలేదని, బోటు కింద భాగంలో మత్స్యకారులు వలలు, డీజీల్, వంట చేసుకునే గ్యాస్, ఇతర పరికరాలు ఉంటాయని, చిన్న అగ్ని ప్రమాదం జరిగినా పెద్ద నష్టం వాటిల్లే అవకాశాలున్నాయని అందులో భాగంగా ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో భారీ నష్టం వాటిల్లిందన్నారు.

# చంద్రబాబుకు బెయిలు

కేసు విచారణకు చంద్రబాబు విఘాతం కలిగించే అవకాశం లేదన్నారు.సీమెన్స్ డైరెక్టర్, డిజైన్‌టెక్ యాజమాని వాట్సప్ సందేశాలకు, చంద్రబాబుకు సంబంధం ఏమీటని చంద్రబాబు న్యాయవాదులు వాదించారు.ఈ కేసులో సిఐడి తరపున అదనపు ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు.

లొంగిపోయేటప్పుడు రాజమండ్రి జైలు అధికారికి సీల్డ్‌కవర్‌లో వైద్య నివేదికలు అందజేయాలని న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను చంద్రబాబు ఉల్లంఘించారన్నారు.ఆ నివేదికలు నమ్మశక్యంగా లేవని, బెయిల్ మంజూరుకు వాటిని పరిగణనలోకి తీసుకోనక్కరలేదని, ప్రభుత్వ వైద్యులతో పరీక్షలు చేయించాలని, మధ్యం తర బెయిల్ పొందిన చంద్రబాబు హైదారాబాద్ వెళ్లి ర్యాలీ నిర్వహించి, కోర్టు షరతులను ఉల్లంపించారు.బేగంపేట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసారని తెలిపారు.ఈ కేసులో ఇతర నిందితులకు బెయిల్ మంజూరయిందన్న కారణంతో పిటిషనర్‌కు బెయిల్ ఇవ్వాలని న్యాయవాదులు కోరడం సరికా దన్నారు. అందువల్ల ఆయనకు బెయిల్ ఇవ్వొద్దని కోర్టును అభ్యర్దించారు.దీనిపై వాదోపవాదాలను విన్న పిమ్మట గత వారం తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది.ఈ రోజు తీర్పును వెల్లడిస్తూ కేసులో నిందితుని అనారోగ్య కారణాలు, సాంకేతిక అంశాలనుపరిగణనలోకి తీసుకుని ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటిం చింది. బెయిల్ మంజూరు చేసినంత మాత్రన నిందితునిపై నేరాభియోగాలకు సంబంధించి సాక్ష్యా ధారాలు లేవనే దిశలో ఈ న్యాయస్దానం భావిం చడం లేదని న్యాయమూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు స్పష్టం చేసారు. ప్రాసిక్యూషన్ నిందితునిపై తదు పరి విచారణల్లో నేరాధారాలు చూపించాల్సి వుంటుందన్నారు.

# కులగణన

అంశాన్ని రాజ కీయ ప్రయోజనాల కోసం తీసుకోలేదన్నారు.సామాజిక ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయం అన్నారు.అన్ని సామాజిక వర్గాలపై సీఎం జగన్‌కు ఎంతో గౌరవం ఉందన్నారు. బిసిల్లో కొన్ని కులాలు గుర్తింపులేని స్దితిలో ఉన్నయన్నారు.వాటిపి గుర్తించి మంచి చేయలన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికి సమ న్యాయం చేయాలన్నది సిఎం జగన్ లక్ష్యమన్నారు. కులగణనపై కీలక ప్రాంతాల్లో అఖిల పక్ష సమావేశాలు పూర్తికాగానే ఈ నెల21 నుంచి కులగణన జరుగుతుందన్నారు. 92 ఏళ్ల తరువాత కులాల వారీగా లెక్కల సేకరణ రాష్ట్రంలో జరుగు నుందన్నారు. బిసి సంక్షేమానికి సిఎం జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. కులగణన అంశంలో గ్రామ,సచివాలయ వాంటీర్ల వ్యవస్దనను వినియోగించుకుంటామని తెలిపారు. విశాఖ,రాజమహేంద్రవరం,విజయవాడ,తిరుపతి,కర్నూలు నగరాల్లో కులగణనన అంశంపై అన్ని పక్షాలతో రౌండ్ టెబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. బిసిసంఘాల నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు. యాప్,మెయిల్ ద్వారా కుడా సూచనలు తీసుకుంటామన్నారు.కులగణన అంశంపై బడ్జెట్ సమావేశాల్లోనే ప్రభుత్వం కీలక నిర్ణయంగా తీసుకుందన్నారు.అసెంబ్లీలో ఈ అంశంపైన తీర్మానం చేసి కేంద్రానికి పంపామన్నారు.అక్కడ నుంచి ఇందుకు అనుకూల స్పందన రాకపోవడంతోను,కులగణనలో జాప్యత ఎక్కవ అవుతుందని గుర్తించామన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వమే కులగణన చేయాలని నిర్ణయించిందన్నారు. 25వేల జనభా ఉన్న కులాలకు ఓ కార్పోరేషన్ ఏర్పాటు చేసామన్నారు.తాజా మంత్రివర్గ సమావేశంలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నామన్నారు. సిఎం జగన్ నిరంతరం రాష్ట్రంలోని అన్ని పేదకులాలకు న్యాయంజరగాలని తాపత్రయపడు తున్నారన్నారు. ఇదే సందర్భంలో రాష్ట్రంలో సుదీర్ఘకాలం నుంచి క్రైస్తవ మైనార్టీ సోదరుల కీలకంగా డిమాండ్ చేస్తున్న ఎస్సీ,క్రిస్టియన్ మైనార్టీ స్మశాన వాటికల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం తీసుకున్నారన్నారు.

# విశాఖ పోర్టు అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

## జనసేన అధినేత పవన్ కల్యాణ్

**విజయవాడ.నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఫిషింగ్ హార్బర్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన దురదృష్టకరమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు.ఆ మేరకు ఆయన వై(ట్వీటరు) వేదిక ట్విట్ చేసారు. ఈ ప్రమాదంలో తీ వ్రంగా నష్టపోయిన బోట్ల యజమానులను ఆదుకోవాలని ఏపి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్వం కొల్పోయిన మత్స్యకారులకు జీవన భృతి అందించాల్సి న అవసరం ఉందని చెప్పారు. ఘటనపై విచారణ చేపట్టి భద్రతాపరమైన అంశాలపై సమీక్షించాలని కోరారు. అంతేకాకుండా ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ ఘటన కారణాలను పూర్తి స్ధాయిలో అన్వేషించాలన్నారు. ఘటనకు బాధ్యులెవ్వరినైనా గుర్తిస్తే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:20/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 248935
2nd Prize Rs.7000/- 74557
3rd Prize Rs.3500/-
13505 18619 35735 50872 54051
55841 61858 74708 82864 83318
4th Prize Rs.200/-
0494 1655 1839 2863 4814 5286 5334
7003 7800 9369
5th Prize Rs.100/-
0172 1340 1550 2352 3110 4327 6580
7568 8227 9994
6th Prize Rs.50/-
0096 1575 2949 4369 5992 7886 9042
0223 1612 2998 4439 5996 7889 9137
0419 1616 3031 4560 6010 7906 9176
0437 2061 3308 4696 6196 8092 9385
0464 2194 3693 4698 6253 8107 9441
0607 2228 3731 4846 6523 8265 9476
0623 2251 3932 4869 6562 8272 9521
0742 2582 3951 5066 6570 8290 9671
0912 2659 3979 5069 6617 8512 9804
1049 2676 4057 5181 7201 8529 9914
1204 2691 4065 5287 7209 8593
1214 2849 4089 5298 7323 8651
1244 2861 4102 5440 7410 8663
1328 2867 4183 5498 7440 8739
1408 2934 4315 5849 7861 8828

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 639837
2nd Prize Rs.7000/- 51914
3rd Prize Rs.3500/-
04125 15828 34008 38877 41576
44550 48914 50636 56754 59115
4th Prize Rs.200/-
0439 1083 2226 3320 4673 6518 6790
7602 8125 9937
5th Prize Rs.100/-
0037 1629 1785 3264 3461 3557 5043
6460 8263 8815
6th Prize Rs.50/-
0008 1128 2759 4651 6382 8127 9283
0013 1220 3093 4723 6425 8142 9300
0025 1295 3134 4786 6437 8163 9425
0061 1499 3232 4796 6627 8250 9526
0106 1739 3368 4824 6645 8272 9619
0323 1844 3493 5050 6882 8320 9662
0382 2033 3508 5127 6941 8379 9718
0521 2116 3880 5356 6977 8388 9806
0652 2152 4033 5472 7007 8467 9874
0670 2170 4140 5576 7146 8511 9983
0747 2182 4170 5720 7398 8710
0750 2255 4220 5846 7418 8892
0798 2295 4233 5967 7803 9018
0905 2576 4274 5968 7968 9132
0960 2650 4276 6326 7989 9212

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:20/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 396452
2nd Prize Rs.7000/- 04827
3rd Prize Rs.3500/-
03640 12735 31102 37620 50210
64749 75213 75585 93714 99486
4th Prize Rs.200/-
1047 1427 1756 3011 3407 5661 6068
7638 8148 9093
5th Prize Rs.100/-
0373 3279 3891 5458 5703 6429 6899
7052 8690 9222
6th Prize Rs.50/-
0001 1041 2218 3262 5421 7897 9343
0038 1094 2226 3390 5601 8157 9403
0126 1293 2233 3393 5701 8272 9546
0222 1544 2298 3414 5750 8279 9563
0234 1548 2319 3437 5904 8425 9566
0449 1564 2557 3454 6067 8523 9587
0483 1640 2612 3579 6121 8811 9638
0538 1710 2660 3806 6321 8941 9800
0594 1740 2737 3923 7080 8972 9823
0654 1766 2816 4014 7144 9037 9957
0866 1818 2957 4195 7310 9078
0912 1857 3004 4198 7329 9202
0930 2050 3010 4338 7581 9240
1023 2059 3023 4454 7666 9274
1038 2163 3149 4489 7887 9321

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 166699
2nd Prize Rs.7000/- 80289
3rd Prize Rs.3500/-
07697 08156 23705 41729 42554
49762 55725 62013 75672 98345
4th Prize Rs.200/-
0673 3792 3857 4590 5591 7375 8910
9510 9856 9916
5th Prize Rs.100/-
0594 2207 4322 5455 6890 7146 7198
7261 7815 9731
6th Prize Rs.50/-
0139 1242 2726 4565 5963 7589 9382
0197 1350 2783 4637 5967 7622 9610
0241 1352 3007 4735 6431 7642 9615
0258 1544 3032 4824 6534 7715 9747
0387 1612 3117 4872 6547 7724 9750
0436 1776 3204 4973 6857 7750 9790
0493 1873 3383 5014 7160 7802 9838
0528 1895 3610 5064 7213 7881 9853
0535 1949 3850 5177 7284 8575 9914
0608 1973 3973 5228 7371 8612 9974
0784 2075 4029 5303 7442 8667
0859 2081 4330 5516 7517 8685
0874 2338 4444 5681 7526 8802
0922 2396 4498 5684 7562 8865
1038 2605 4530 5704 7575 8979

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:20/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 887598
2nd Prize Rs.7000/- 91492
3rd Prize Rs.3500/-
26886 37939 49530 52893 59264
66624 71743 82348 91166 99939
4th Prize Rs.200/-
0409 1682 2568 2778 3437 3957 7210
7555 7583 7599
5th Prize Rs.100/-
1211 1512 3743 3762 4269 4724 5601
7495 8254 8576
6th Prize Rs.50/-
0102 1222 2134 4436 6246 7638 8903
0143 1223 2141 4437 6432 7805 9005
0227 1225 2482 4594 6826 7848 9020
0372 1360 2627 4974 6850 7867 9100
0398 1373 2848 4993 6885 7905 9389
0401 1375 2989 4996 6962 7973 9395
0471 1419 3031 5481 6974 8032 9445
0572 1439 3132 5640 6975 8057 9450
0589 1516 3172 5842 6987 8161 9622
0734 1641 3376 5891 7143 8395 9699
0756 1685 3421 5929 7173 8445
0792 1776 3546 5954 7274 8504
0925 1802 4068 6048 7505 8550
0931 2009 4189 6228 7579 8570
0973 2122 4374 6236 7624 8710

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 564269
2nd Prize Rs.7000/- 79534
3rd Prize Rs.3500/-
05922 05962 24945 25733 28628
36043 54279 58884 66177 82687
4th Prize Rs.200/-
1098 1527 2497 2545 2923 4409 4959
7161 8690 9755
5th Prize Rs.100/-
0493 0761 1180 1300 1716 2520 2551
5635 7907 8715
6th Prize Rs.50/-
0008 1877 3312 4906 6527 7492 8861
0470 1890 3562 4978 6597 7559 8966
0572 2037 3787 5080 6677 7821 9110
0631 2287 3798 5103 6714 7872 9181
0647 2555 3845 5310 6813 7909 9375
0681 2643 3868 5421 6857 7953 9457
0817 2741 3895 5441 6978 7976 9705
0889 2813 3938 5608 6999 8379 9722
1182 2978 4180 5642 7001 8435 9770
1305 2980 4399 5671 7014 8518 9802
1315 3146 4469 5893 7175 8559
1335 3194 4528 5959 7217 8572
1441 3212 4705 6156 7269 8686
1591 3263 4890 6279 7278 8719
1813 3285 4898 6345 7280 8842

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:20/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 326842
2nd Prize Rs.7000/- 16668
3rd Prize Rs.3500/-
06297 10472 12064 35709 43173
54806 72557 76850 77943 92461
4th Prize Rs.200/-
1708 1924 3405 3879 4781 5069 5423
6115 9234 9451
5th Prize Rs.100/-
1450 2577 2917 3087 4024 7000 7870
7878 8605 9759
6th Prize Rs.50/-
0062 1587 2556 4050 5250 6710 8698
0113 1733 2590 4075 5334 7311 8788
0157 1741 2642 4185 5381 7492 8833
0239 1757 3053 4205 5504 7646 8858
0343 1824 3083 4242 5538 7669 8979
0359 1895 3127 4247 5578 7698 9549
0391 1907 3248 4261 5641 7743 9623
0492 1973 3251 4324 5704 7754 9808
0542 2129 3269 4341 5761 7811 9820
0601 2131 3540 4406 5825 7842 9991
0734 2258 3549 4573 6045 7868
0765 2280 3730 4600 6223 8151
0917 2401 3736 4808 6417 8226
0934 2424 4013 5063 6465 8376
1350 2518 4025 5244 6619 8404

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 697693
2nd Prize Rs.7000/- 83378
3rd Prize Rs.3500/-
05384 07762 12849 28658 34991
42678 43300 51268 59394 75738
4th Prize Rs.200/-
0664 0936 5075 5560 5639 7130 7781
8246 9453 9589
5th Prize Rs.100/-
0135 0452 0563 0571 1000 2118 3242
8449 8551 9345
6th Prize Rs.50/-
0075 1899 3676 4893 6095 7162 8666
0225 2437 3782 4902 6353 7287 8670
0285 2507 4007 5064 6354 7394 8805
0533 2532 4040 5089 6436 7597 8868
0534 2620 4193 5124 6521 7883 9025
0876 2651 4203 5228 6580 7902 9224
0884 2745 4233 5407 6633 7923 9252
1056 2776 4293 5440 6635 7941 9554
1132 3075 4352 5517 6733 7972 9560
1188 3343 4403 5783 6772 8126 9820
1395 3357 4730 5851 6773 8388
1401 3404 4731 5904 6784 8530
1626 3414 4739 5916 6888 8588
1650 3591 4802 5978 6915 8593
1748 3651 4808 6041 7094 8642

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:20/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 128576
2nd Prize Rs.7000/- 68536
3rd Prize Rs.3500/-
02485 03782 19284 25882 40087
47208 48357 56192 62194 91119
4th Prize Rs.200/-
0176 1512 3195 4726 5008 5371 6485
7405 8263 9713
5th Prize Rs.100/-
0265 0419 0590 1827 2719 3556 4990
5387 6702 8644
6th Prize Rs.50/-
0063 0914 1857 4286 5690 7240 8816
0114 0926 1896 4428 5707 7311 8823
0148 0943 1910 4587 5806 7454 8831
0254 1004 2294 4635 6008 7757 9142
0269 1078 2373 4702 6210 7805 9314
0272 1087 2694 4770 6222 7948 9343
0318 1291 2814 4936 6242 7959 9348
0415 1343 3052 5012 6605 7995 9491
0484 1405 3090 5116 6669 8064 9579
0507 1441 3138 5301 6868 8067 9732
0577 1451 3666 5435 6943 8103
0664 1480 3856 5457 6981 8132
0678 1666 3937 5549 7011 8305
0716 1763 3993 5572 7056 8596
0865 1797 4020 5577 7122 8656

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 554541
2nd Prize Rs.7000/- 52749
3rd Prize Rs.3500/-
07655 22252 23533 38460 53111
58586 59915 66123 66263 87392
4th Prize Rs.200/-
1047 1307 1486 1858 2233 2529 3541
3627 9654 9744
5th Prize Rs.100/-
0418 0865 5297 5942 6003 8054 8345
9205 9785 9983
6th Prize Rs.50/-
0129 1537 2549 3943 6142 7361 8600
0212 1737 2794 4093 6183 7501 8652
0256 1823 3023 4193 6544 7661 8792
0291 1831 3068 4431 6627 7664 9079
0373 1930 3287 4489 6632 7771 9081
0414 1966 3409 4662 6656 7780 9240
0490 2087 3451 5073 6749 7987 9249
0721 2130 3480 5159 6816 8006 9301
0729 2132 3547 5192 6984 8055 9911
0756 2134 3655 5434 6998 8114 9986
0823 2180 3714 5441 7036 8145
0992 2222 3760 5552 7073 8216
1067 2335 3769 5644 7175 8250
1082 2445 3815 5836 7286 8410
1337 2446 3941 5911 7290 8557

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:20/11/23

DAY - SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 276276
2nd Prize Rs.7000/- 98237
3rd Prize Rs.3500/-
13685 19898 24755 34867 41321
56342 67851 74363 83406 83659
4th Prize Rs.200/-
0855 2507 3408 5647 5884 6528 6891
7091 7306 8422
5th Prize Rs.100/-
0129 0369 1932 3182 4506 5319 6964
7032 8902 9361
6th Prize Rs.50/-
0119 1325 2872 3918 5933 7416 9335
0157 1388 3003 4182 6137 7434 9392
0200 1801 3146 4368 6263 7635 9528
0322 1861 3177 4414 6422 7690 9531
0498 1883 3280 4458 6440 7715 9541
0543 1918 3284 4517 6561 7970 9622
0615 1975 3314 4749 6580 8214 9824
0635 2062 3321 4902 6693 8229 9859
0723 2162 3341 5490 6894 8392 9921
0731 2179 3420 5505 7126 8396 9980
0856 2199 3460 5603 7164 8463
1126 2257 3525 5614 7185 8915
1159 2312 3679 5687 7290 8939
1167 2536 3708 5822 7365 9012
1184 2707 3779 5850 7368 9107

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 697892
2nd Prize Rs.7000/- 18997
3rd Prize Rs.3500/-
14342 15667 25781 38928 47567
53608 62389 75963 87230 99456
4th Prize Rs.200/-
0231 0770 3521 3991 4036 4670 4773
6214 7362 8330
5th Prize Rs.100/-
0283 2991 3120 4420 4724 4784 6206
7080 8238 8411
6th Prize Rs.50/-
0131 2352 3605 5137 6187 7128 9004
0150 2358 3904 5161 6241 7184 9018
0151 2449 3924 5185 6395 7442 9093
0193 2583 3945 5340 6500 7477 9183
0247 2681 4008 5482 6563 7687 9243
0504 2706 4034 5619 6601 7760 9255
0544 2757 4086 5663 6619 7800 9319
0694 2838 4304 5665 6654 7890 9553
0964 3016 4495 5701 6663 7971 9576
1327 3121 4571 5843 6778 8078 9663
1338 3306 4638 5877 6828 8181
1421 3331 4713 5889 6911 8264
2023 3468 4727 5916 6953 8359
2227 3479 4798 5956 6963 8432
2241 3571 4851 6081 6993 8616

# ఓ రాజమహాల్

ధనంతో భవంతి నిర్మించుకునన సిఎంకు పేదలు, పెత్తందారులు అంటూ మాట్లాడే అర్హత లేదన్నారు. టూరిజం ప్రాజెక్టు పేరిట కోర్టులు, బ్యాంకులను తప్పుదారి పట్టించిన ఈ ప్రభుత్వంపై సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.. రుషికొండపై సిఎం క్యాంపు కార్యాలయం కోసం చేస్తున్న ఖర్చు. విలాసవంతమైన ఏర్పాట్లపై సోమవారం నాదెండ్ల మనోహర్ వీడియో సందేశంలో మాట్లాడారు. విశాఖలో రుషికొండపై రూ.108.30 కోట్ల అంచనాలతో టూరిజం ప్రాజెక్టు నిర్మిస్తున్నామని చెప్పిన పర్యాటకశాఖ... కోర్టులు, బ్యాంకులను తప్పుదోవ పట్టించి గుట్టుచప్పుడు కాకుండా రూ.451.67 కోట్టు వెచ్చించి సిఎం కోసం కార్యాలయం, నివాస భవనాలను నిర్మించిందన్నారు. ప్రపంచంలో ఏదేశ అధినేత కూడ నివాస భవనాల కోసం ఇంతలా ప్రజాధనాన్ని వెచ్చించలేదన్నారు. ప్రభుత్వ ఖజానాకు ధర్మకర్తలా వ్యవహరించాల్సిన సిఎం తన విలాసాల కోసం ప్రజాధనాన్ని ఇలా దుర్వినియోగం చేయటం ఏంటని ప్రశ్నించారు.. ఓ మంత్రిగా రెండు రోజులనాడు కూడ అక్కడ కట్టేది టూరిజం రిసార్ట్స్ అని అంటున్నారని, ఆయనే చెబుతున్నారని అన్నారు.. గండికోట దగ్గర ఒబెరాయ్ గ్రూప్ సెవెన్‌స్టార్ హోటల్ నిర్మిస్తుందని చెప్పారన్నారు. ప్రపంచంలోఉన్నవే మూడోనాలుగో 7స్టార్ హోటల్స్ గండికోటలో వస్తుందని చెప్పారన్నారు. ఆ హోటల్ డిపిఆర్ చూస్తే రూ.350 కోట్ల ఖర్చు అని ఉందన్నారు. రుషికొండ ప్యాలెస్‌కుమాత్రం రూ.451.67 కోట్లు అంటే ఏంటని ప్రశ్నించారు.

# రాజీలేదు

ఫ్యాక్టరీ నిర్మాణానికి మార్గం సులభతరం అవుతుందన్నారు. విశాఖ నుంచి రాయలసీమ ప్రాంతానికి అత్యంత వేగంగా నడిచే రైళ్ళకోసం హైస్పీడ్ రైల్ కారిడార్ ఏర్పాటు కావాల్సి న అవసరం ఉందన్నారు.విశాఖ వయా కర్నూలు మీదుగా కడపకు అత్యంత వేగం నడిచే రైళ్ళ కోసం ఒత్తిడి తీసుకు రావాలన్నారు.దీని వల్ల మూడు ప్రాంతాల మధ్య రాకపోకలు అత్యంత సులభతరం అవుతాయి.విశాఖ రైల్వేజోన్ అంశంపై కుడా దృష్టి పెట్టాలన్నారు.

విజయవాడ, విశాఖ, తిరుపతి ఎయిర్‌పోర్టులను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా మారుస్తానన్నారు. విశాఖలో నేవీ కార్యకలాపాల వల్ల పౌర విమానాలకు తీవ్ర ఇబ్బంది వస్తోంది. దీంతో ఎయిర్‌పోర్టును వేరే చోటుకు బదిలీ చేయాల్సి న అవసరం ఏర్పడిందన్నారు.

# సమాజంలోని అంతరాలకు చెక్

తిక మండలి చైర్‌పర్సన్ వంగపండు ఉష ఆధ్వర్యంలో ప్రదర్శించిననృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

**సమాజంలోని అంతరాలను తొలగించడానికి సామాజిక సాధికారిత చేయడం దుర్మార్గమా...**

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ, గత ప్రభుత్వాల పాలనతో విసిగిపోయి నిరాశ, నిస్పృహలతో నిట్టూరుస్తున్న వర్గాలకు జగన్ తన జనరంజక పాలనతో వెలుగులు నింపారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి దుర్మార్గుడని చంద్రబాబు చెప్తున్నాడని, సమాజంలోని అంతరాలను తొలగించడానికి సామాజిక సాధికారత చేయడం దుర్మార్గమా, పేదలకు అసైన్డ్ భూమిపై అధికారులకు కట్టబెడుతూ చట్టబద్ధం చేయడ దుర్మార్గమా అని చంద్రబాబును ధర్మాన ప్రసాదరావు నిలదీశారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి రావడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడని డ్వాక్రా, రైతు రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన విషయాన్ని ప్రజలు ఇంకా మరచిపోలేదన్నారు. తన వర్గానికి చెందిన కొంతమంది ధనవంతులకు సంపద దోచిపెట్టడానికి చంద్రబాబు అధికారం వినియోగిస్తాడని మండిపడ్డారు. విశాఖను రాజధాని ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులు వస్తే ఈ ప్రాంతం వృద్ధి చెంది మన భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుందని, చంద్రబాబు అమరావతిని రాజధాని చేస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మాత్రమే మేలు జరుగుతుందన్నారు. ప్రతీ కార్యక్రమం జగన్ పాలనతో పారదర్శకంగా జరుగుతోందని, అవినీతి లేని సమాజాన్ని స్థాపిస్తున్నారని వివరించారు. ధనిక, పేద మధ్య ఉన్న అంతరాను తొలగించేది విద్య మాత్రమేనని సిఎం జగన్ గుర్తించారని, అందుకే నాడు-నేడు ద్వారా నాణ్యమైన విద్య అందించాలని సంకల్పించారన్నారు. చంద్రబాబు పదేపదే అభివృద్ధి చేశారని చెబుతుంటా డని, ఆయన చేసిన అభివృద్ధి ఏమిటో ఒక్కటంటే ఒక్కటి చెప్పాలని ధర్మాన ప్రసాదరావు సవాల్ చేశారు.

**ఈ రోజు మహిళలకు కొనుగోలు శక్తి పెరిగింది..**

మనం సంక్షేమం చేస్తూనే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మొదటి స్థానంలో ఉన్నామని అనకాపల్లి ఎంపి భీశెట్టి సత్యవతి అన్నారు. తాను మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో స్థూల ఉత్పత్తిలో 18 స్థానంలో ఉంటే జగన్ ప్రభుత్వంలో 7వ స్థానంలోకి వచ్చిందని మహిళల కొనుగోలు శక్తి పెరగడానికి సుమారు లక్ష నుంచి మూడు లక్ష రూపాయలు డిబిటి ద్వారా కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా అందించడమే కారణం. జగన్ పాలనలో లబ్ధి పొందిన ప్రతీ కుటుంబం తిరిగి తమను దీవించాలని కోరారు.

**ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకోవాలి..**

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ టిడిపి గతంలో అనేక హామీలు ఇచ్చి మోసం చేయగా, జగన్ మాత్రం సిఎం అయిన వెంటనే రైతులకు, మహిళలకు, వృద్ధులకు, యువతకు చెప్పిన హామీలన్నింటినీ నెరవేర్చారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల ప్రజా ప్రతినిధులను ఉప ముఖ్య మంత్రులను ఉప ముఖ్యమంత్రులను చేసిన జగన్‌కు ఆయా వర్గాలన్నీ రుణ పడి ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్ హయాంలో యలమంచిలిలో స్థాపించిన బ్రాండిక్స్ అపరల్ పార్కు, ఫార్మాసిటీ వంటి పారిశ్రామిక సంస్థల కారణంగా, ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లా నిరుద్యోగులకు చేయూతనిచ్చి ఉపాధి లభిస్తోందన్నారు.

**యలమంచిలిలో ఎకరా కోటి రూపాయల విలువ ఘనత దివంగత నేత వైఎస్, సిఎం జగన్‌లదే : ఎమ్మెల్యే కన్నబాబు రాజు...**

యలమంచిలి ఎమ్మెల్యే కన్న బాబు రాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తన హయాంలో బిసిలను తొక్కి పడేశారని, ఏ రోజునా న్యాయం చేయలేదని గుర్తు చేశారు. జగన్ సిఎం అయిన తర్వాత అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చాని కెబినెట్‌లో 17 మంది బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మంత్రి పదవులు, 4 రాజ్యసభ సీట్లు ఇచ్చారని, వెనుకబడిన వర్గాల పట్ల ఆయనకున్న ప్రేమకు ఇదే నిదర్శనమని వివరించారు. స్వర్గీయ వైఎస్ ఆనాడు చేసిన ఆలోచనలతో యలమంచిలి విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని కన్నబాబు వెల్లడించారు. దీని కారణంగా నియోజకవర్గం విస్తృతంగా అభివృద్ధి చెందని నేపథ్యంలో కోటి రూపాయలకు తక్కువగా ఎక్కడా భూమి దొరకని పరిస్థితి ఉందంటే ఏ స్థాయిలో పురోగతి సాధించామో ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు.

## ఎన్నికల రాష్ట్రాల్లో తనిఖీలు: భారీగా డ్రగ్స్, నగదు, మద్యం స్వాధీనం

**న్యూఢిల్లీ, నవంబర్ 20:**దేశంలోని 5 రాష్ట్రాల్లో త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ ఎన్నికల కమిషన్ అధికారుల తనిఖీలో భారీగా నగదు, మద్యంపట్టుబడుతోంది. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 5 రాష్ట్రాల్లో రూ.1,760 కోట్ల విలువైన మద్యం, నగదు, డ్రగ్స్‌ని స్వాధీనం చేసుకున్నట్లు ఇసి ప్రకటించింది. ఈ రాష్ట్రాల్లో 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలప్పుడు జరిగిన సోదాల్లో దొరికిన ఆస్తులకంటే ఇవి 7 రెట్లు ఎక్కువని పోల్‌ప్యానెల్ పేర్కొంది. ఇప్పటికే మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మిజోరంలలో ఎన్నికలు జరగగా, రాజస్థాన్, తెలంగాణలో నవంబర్ 25, నవంబర్30న పోలింగ్ జరగనుంది.

## వారం - వర్జ్యం

తేది : 21-11-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
నవమి రా.1.10, శతభిష రా.8.01
వ.రా.2.04-3.33, దు.ఉ.8.30-9.15,
2) రా.10.37-11.27
శుభసమయం లేదు, అనురాధ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** లలితకళలపట్ల ఆసక్తిని కనబరుస్తారు. సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకుంటారు.

**వృషభం :** ఉన్నతాధికారులతో చాకచక్యంగా వ్యవహరిస్తారు. బహుమతులను ఇచ్చిపుచ్చుకుంటారు.

**మిథునం :** వ్యక్తిగత ప్రతిష్టను పెంపొందించుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు.

**కర్కాటకం :** మీకు మేలు కలిగించే సంఘటనలు చోటు చేసుకుంటాయి. పనులలో వేగం కనబడుతుంది.

**సింహం :** ఆర్థిక వనరులను పెంపొందించుకోవడానికి గాను అనుకూలమైన మార్గాలు లభిస్తాయి.

**కన్య :** జీవిత భాగస్వామి సలహాలను పరిగణలోనికి తీసుకుంటారు. ధన లాభ సూచన.

**తుల :** ప్రకృతి వైద్యం పట్ల మక్కువను చూపుతారు. క్షణం తీరిక లేకుండా కాలాన్ని గడుపుతారు.

**వృశ్చికం :** సన్నిహిత వర్గం యొక్క అభివృద్ధి సంతోషం కలిగిస్తుంది. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**ధనుస్సు :** మిత భాషిత్వాన్ని, సహనాన్ని, ఓర్పును కలిగి ఉంటారు. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తారు.

**మకరం :** సహోద్యోగులు అసూయపడే విధంగా మీ పని తీరు ఉంటుంది. వత్తిడికి లోనవుతారు.

**కుంభం :** అకౌంట్స్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటారు. ఓర్పును కలిగి ఉండండి.

**మీనం :** రావలసిన ధనం సకాలంలో చేతికందివస్తుంది. దైవ దర్శనం చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


21-11Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:46 AM Page 1

వారసత్వం... ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM,,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 291, పేజీలు : 16 వెల : 6.50

నేడు తడలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం

రేపు పుట్టపర్తి రానున్న రాష్ట్రపతి, గవర్నర్ 6లో



# చంద్రబాబుకు బెయిలు

## స్కిల్ స్కాంలో మంజూరు చేసిన హైకోర్టు

### 28 దాకా మధ్యంతర బెయిలు షరతులు అమలు

### 29 నుంచి సభలు, సమావేశాలకు అనుమతి

### 30న ఎసిబి కోర్టుకు హాజరు

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో కీలక నిందితునిగా ఉన్న విపక్షనేత చంద్రబాబు నాయుడుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది.ఆయన ఈ నెల 28న రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. మధ్యంతర బెయిల్ మంజూరు సమయంలో విధించిన షరతులు ఈ నెల 28 వరకే వర్తిస్తాయని స్పష్టం చేసింది.29వ తేది నుంచి రాజకీయ ర్యాలీలు, సభల్లో చంద్రబాబు పాల్గొనవచ్చని న్యాయమూర్తి తెలిపారు. అయితే ఈ నెల 30న ఎసిబి కోర్టు ముందు చంద్రబాబు హాజరు కావాలని చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసిన న్యాయమూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు ఆదేశించారు.చికిత్సకు సంబంధించిన నివేదికను ఎసిబికోర్టులో అందించాలని ఆదేశాలుజారీ చేసారు. సాక్ష్యాలను ప్రభావితం చేస్తారన్న ప్రాసిక్యూషన్ వాదనకు ఎలాంటి ఆధారాలు లేవన్నారు.నిధులు విడుదల చేసినంత మాత్రాననేరంలో పాత్ర ఉందని చెప్పలేమన్నారు. చంద్రబాబు,తెలుగుదేశం ఖాతాకు నిధులు మళ్లింపుపై ఆధారాలపై స్పష్టమైన సమాచారం అవసరమై ఉంది. ప్రతి ఉపగుత్తేదారుల తప్పులకు సిఎంను బాధ్యుడా అన్న అంశంపైన అధ్యయనం జరగాలన్నారు, అంతవరకు ఆయన బాధ్యుడు అవుతాడని స్పష్టం చేయలేమన్నారు. ఉల్లంఘనలపై అధికారులకు సిఎం జగన్‌కు చెప్పినట్లు ప్రాథమిక ఆధారాలు లేవు.ఈ కేసు విచారణ మొదలయ్యాక 22 నెలలు చంద్రబాబు బయటే ఉన్నారు.

కొద్ది రోజులకు ముందు కొన్ని కీలకాధారాలును సిఐడి ఈ కేసులో సంపాదించినట్లు వెల్లడించింది. వీటి ఆధారంగా ఈ కేసులో చంద్రబాబును కీలక నిందితునిగా పేర్కొంటూ సిఐడి చంద్రబాబును అరెస్ట్‌చేసింది. ఈకేసులో విచారణ కాలంలో చంద్రబాబు కేసును ప్రభావితం చేసారనేందుకు ఒక్క ఆధారంలేదని ఆయనతరపు న్యాయవాదులు హైకోర్టు న్యాయమూర్తి ఎదుట వాదించారు. విచారణ కాలంలో ఆయన కేసును ప్రభావితం చేసారనేందుకు ఒక్క ఆధారం లేదన్నారు. ≫2

# భగ్గుమన్న ఫిషింగ్ హార్బర్



● 50 బోట్లు పూర్తిగా దగ్ధం ● మరో 40 బోట్ల ధ్వంసం ● దాదాపు 40 కోట్ల ఆస్తి నష్టం ● రోడ్డునపడ్డ వేలాది కుటుంబాలు ● ఘటనా స్థలానికి చేరుకుని విచారించిన సిపి రవిశంకర్, డిసిపి ఆనంద రెడ్డి ● ప్రమాదంపై సిఎం జగన్ దిగ్భ్రాంతి.. దర్యాప్తునకు ఆదేశం ● ఓ యూట్యూబర్ చర్యగా అనుమానాలు ● పోలీసుల అదుపులో యూట్యూబర్? ● 80 శాతం నష్టపరిహారం ప్రకటించిన సిఎం జగన్

**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** విశాఖ హార్బర్ చరిత్రలో ఎప్పుడూ రగలేని విధంగా ఘోర అగ్నిప్రమాదం జరిగింది. మత్స్యకారులందరూ గాఢనిద్రలో ఉండగా జరిగిన అగ్ని ప్రమాదం గంగపుత్రులకు కాళరాత్రిగా మారింది. లక్షలు విలువ చేసే మత్స్య సంపదతో కూడిన 40 బోట్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారుగా 35 నుంచి 40 కోట్ల ఆస్తినష్టం వాటిల్లింది. ప్రమాదానికి గురైన ఒక్కో బోటులో 5 నుంచి 6 లక్షల విలువైన చేపలుండడం అగ్ని ప్రమాదంలో అవి పూర్తిగా దగ్ధంకావడంతో వందలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి.. ఆకతాయిలు చేసిన పని వలన మత్స్యకారులు జీవనాధారాన్ని కోల్పోయారు.

**అగ్నికి ఆహుతై బూడిదైన 50 బోట్లు...**

విశాఖ హార్బర్‌లో ఆదివారం రాత్రి సుమారు 11గం. సమయంలో ఓ బోటు నుంచి ఒక్కసారిగా అగ్నికీలలు ఎగిసిపడ్డాయి.. ఆ తర్వాత ఆ అగ్ని కీలలు హార్బర్లో నిలిచి ఉన్న మరో కొన్నిబోట్లకు వ్యాపించడంతో అవన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు 40 కోట్ల మేర ఆస్తీ నష్టం జరిగింది. ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న అగ్ని మాపక, పోలీస్ బృందాలు ఘటనా స్థలాన్ని చేరుకున్నాయి. ఎగిసి పడుతున్న అగ్ని కీలలను ఫైర్ ≫2

# హక్కుల సాధనలో రాజీలేదు

## విభజనతో రాష్ట్రానికి తీవ్ర నష్టం

## కేంద్రం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి

### ఢిల్లీలో నేడు జరిగే సమావేశానికి హాజరవులున్న అధికారుల బృందం



**విజయవాడ, నవంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం జరిగిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. విభజిత ఎపికి కేంద్రం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసి తీరాల్సిందేనన్నారు.ఈ విషయంలో మన హక్కుల సాధనలో రాజీపడేది లేదని సిఎం జగన్ స్పష్టం చేసారు. రాష్ట్రంలో కొత్తగా కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం కచ్చితంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.దుగ్గరాజపట్టణం పోర్టు నిర్మాణానికి కేంద్రం హామీ ఇచ్చిందన్నారు. వీటన్నింటిపై కేంద్రంపపై వత్తిడి పెంచాలన్నారు,.రాష్ట్ర విభజన చట్టంలోని 13వ షెడ్యూల్‌ల్లో పేర్కొన్న అంశాల పురోగతిపై నేడు కేంద్ర హోంశాఖ కార్యదర్శి నేతృత్వంలో సమావేశం జరుగుతుంది.ఈ సమావేశానికి రాష్ట్రం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా పలువురు అధికారులు హాజరవుతున్నారు. వారం దరితో సిఎం జగన్ తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.వారికి పలు విషయాలను వివరిస్తూ విభజనజరిగి పదేళ్లు కావొస్తున్న చట్టంలో పేర్కొన్న అంశాలు అమలు కాకుండా అలానే ఉన్నాయన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వానిదేనన్నారు.

అప్పుల్లో 58శాతం, ఎపికి 42శాతం తెలంగాణాకు కేటాయించారు. కాని రెవిన్యూపరంగా 58శాతం, తెలంగాణాకు కేటాయించారు.రెవెన్యూపరంగా 58 శాతం,42శాతం ఎపికి వచ్చిందన్నారు. పరిస్థితి ఇలాఉంటే రాష్ట్ర ఆదాయాలు ఏ రకంగా పెరుగుతాయన్నాయి. ప్రత్యేక హోదా హామీని నెరవేర్చలేదు. పోలవరంకు నిధుల సమస్యలున్నాయి, తెలంగాణా ప్రభుత్వం నుంచి రావాల్సిన విద్యుత్తు బకాయిలు కుడా రాలేదన్నారు. అధికార వికేంద్రీకరణ సమగ్రాభివృద్ధిలో భాగంగా మూడు రాజధానులను ప్రకటించామన్నారు. మూడు ప్రాంతాలను అనుసంధానిస్తూ రవాణా వ్యవస్థను అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పటికే పలు రోడ్ల నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి.భవిష్యత్తులో కుడా వీటిని మరింత విస్తరించాల్సిర అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాలకు కేంద్రప్రభుత్వం నుంచి సమగ్ర సహకారం,సహాయం అవసరమన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎపి పట్ల కేంద్రం తప్పనిసరిగా ప్రత్యేకత చూపించాల్సిన అవసరం ఉందన్నారు.అప్పుడే విభజన నష్టాల నుంచి మన రాష్ట్రం గట్టెక్కగలుగుతుందన్నారు. అధికార వికేంద్రీకరణ, సమగ్రాభివృద్ధిలో భాగంగా మూడు రాజధానులను ప్రకటించామన్నారు.ఈ ప్రాంతాల మధ్య సమతుల్యమైన,సమగ్రమైన అభివృద్ధి మన బాధ్యత అన్నారు.మూడు ప్రాంతాలను అనుసంధానిస్తూ రవాణా వ్యవస్థ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పటికే పలు రోడ్ల నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.భవిష్యత్తులో కుడా వీటిని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి సమగ్రమైన సహకారం,సహాయం అవసరమన్నారు. దీని కోసం సమావేశంలో కేంద్రాన్ని గట్టిగా కోరాలన్నారు. కడప స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం హామీనిచ్చిందన్నారు. స్టీల్ ప్లాంటుకు సమీప ప్రాంతంలో ఎన్‌ఎండీసీ నుంచి గనులు కేటాయింపు చేయాలన్నారు. దీంతో ప్రతిపాదిత ≫2

# దగ్ధమైన బోటులన్నిటికి 80% తక్షణ పరిహారం

## - సిఎం జగన్ ప్రకటన

**విజయవాడ,నవంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్ని ప్రమాదం కారణంగా బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు కనీవినీ ఎరుగని రీతిలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సహాయం ప్రకటించారు.దగ్ధమైన బోట్ల విలువలో 80శాతం మేర పరిహారంగా అందించాలని ఆదేశించారు.విశాఖ పిషింగ్ హర్బర్ ఘటనపై ఈ ఉదయం జరిగిన సమావేశంలో సీఎంవో అధికారులు సిఎంకు వివరాలు అందించారు. ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు మంత్రి సిదిరి అప్పలరాజు సహా జిల్లా కలెక్టర్ ఘటనా స్థలానికకి వెళ్లారన్నారు. ప్రమాదంలో 36 బోట్లు దగ్ధం కాగా, మరో 9 బోట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు.ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ప్రమాదంలో బోట్లు దగ్ధంకావడం మత్స్యకారుల జీవితాలకే పెద్దదెబ్బ అన్నారు.

సాయం విషయంలో అత్యంత మానవతా దృక్పథంతో వ్యవహ రించాలన్నారు. మానవత్వం అనే పదానికి అర్థం చెబుతూ మత్స్యకారుల జీవితాలను తిరిగి నిల బెట్టేలా ఈ సాయం ఉండాలన్నారు..అందుకే ఈ విషయంలో ఉదారంగా ఉండాలని ఆదేశించారు. దగ్ధమైన బోట్ల విలువలో 80శాతం మేర పరిహారం ఇవ్వాలని,వారు తిరిగి జీవితాలను నిలబెట్టుకునేలా అండగా ఉండాలన్నారు.



# సిఎం క్యాంప్ ఆఫీసు ఓ రాజమహల్

## రూ. 451 కోట్లతో రుషికొండలో నిర్మించింది నిజంకాదా?

### జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల

**అమరావతి, నవంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పేదలకు పెత్తందారులకు యుద్ధం జరుగుతోందని సభలు, సమావేశాల్లో పదేపదే మాట్లాడుతన్న సిఎం.. జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణం కోసం పేదలకు సెంటు భూమి ఇచ్చి, తనేమో రుషికొండపై 9ఎకరాల్లో రూ.451 కోట్లలో రాజమహల్ నిర్మించుకుంటున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహార్ అన్నారు. ఏడు నక్షత్రాల హోటల్‌కంటే ఖరీదైన, విలాసవంతమైన భవంతిని ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు.

ఒబెరాయ్‌గ్రూపు గండికోటలోఏడునక్షత్రాల హోటల్ నిర్మించటానికి రూ.350కోట్లు ఖర్చు అంటూ డిపిఆర్‌ఇస్తే. సిఎం క్యాంపుకార్యాలయానికి మాత్రం రూ.451.67 కోట్లు ఖర్చు చేశారని వెల్లడించారు. ఇంత పెద్ద మొత్తంలో ప్రజా ≫2



# సామాజిక ప్రయోజనాలకే కులగణన

## - మంత్రి వేణుగోపాల కృష్ణ

**విజయవాడ, నవంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజిక ప్రయోజనాల కోసమే రా ష్ట్రంలో కులగణనను చేపట్టామని ఎపి బిసి సంక్షేమ శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ (వేణు) అన్నారు.కులగణన ద్వారా ఒక చారిత్రక ఘట్టానికి సిఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. ఏపీలో కులగణన-2023పై ప్రాంతీయ సదస్సు విజయవాడలో జరుగు తుంది. ఈ సదస్సులో మంత్రి చెల్లుబోయిన మాట్లాడుతూ సిఎం జగన్ తీసుకున్న ఈ నిర్ణయం చారి త్రాత్మకమన్నారు. దేశంలో అన్నిరాష్ట్రాలు జగన్ ఆలోచనలను అనుసరిస్తున్నాయన్నారు. గతంలో మంజునాధన్ కమిషన్ విఫలమైందన్నారు. అందుకే సిఎం జగన్ శాశ్వత బిసి కమిషన్‌ను వేసారన్నారు. బీహార్‌లో కులగణనకు రాజకీయకోణం ఉందన్నారు. మన సిఎం జగన్ మాత్రం ఈ ≫2

# అన్ని జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు

## విమాన ప్రయాణం సామాన్యులకు అందుబాటులోకి తేవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం: సిఎం జగన్

**విజయవాడ, నవంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో విమానాశ్రయాలు అందుబాటులోకి వచ్చే దిశలో కార్యచరణ ముమ్మరం కావాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.వ్యాపార వాణిజ్య, రవాణా రంగాల పరంగా ప్రజలకు ప్రయోజనం లభించాలంటే డోమేస్టిక్ విమాన ప్రయాణాలు అందుబాటులోకి రావాలన్నారు.ఈ దిశలో కీలక కార్యచరణ అవసరమన్నారు. విమాన ప్రయాణం సామాన్య,మధ్యతరగతి వర్గాలకు అందుబాటులోకి తీసుకుని రావాలని తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎపి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. రవాణా సులభ తరం కావడం వలన విద్య,వాణిజ్య,వర్తక సంబంధాలు అందుబాటులోకి వస్తాయన్నారు.ప్రతి జిల్లాకు ఒక ఎయిర్‌పోర్టు ఉండాలన్నది మంచి కాన్సెప్ట్ అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. పోర్టులు, ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.అధికారులకు విమానయానానికి సంబంధించి అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు జారీచేస్తూ. వన్ డిస్ట్రిక్ట్ - వన్ ఎయిర్ పోర్టుకు అనుగుణంగా ప్రణాళికలు ఉండాలన్నారు. అన్ని జిల్లాల్లో ఏకరీతిగా విమానాశ్రయాల నిర్మాణం చేపట్టాలని, ఇందుకు అవసరమైన అన్ని రకాల సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సిఎం అధికారులకు సూచించారు. బోయింగ్ విమానాలు సైతం ల్యాండింగ్‌అయ్యేలా రన్‌వే అభివృద్ధి చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 6 విమానాశ్రయాల విస్తరణ, అభివృద్ధి పనులతో పాటు, రెండు కొత్త విమానాశ్రయాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఎం అధికారులకు వివరించారు. విజయనగరం జిల్లా భోగాపురం, నెల్లూరు జిల్లా దగదర్తి విమానాశ్రయాల పనులు త్వరితగతిన పూర్తి కావాలని, ఇందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలన్నారు.

నిర్వాహణలో ఉన్న విమానాశ్రయాల విస్తరణ పనులను కూడా ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. నిర్ణీత కాల వ్యవధిలోగా పెండింగ్ సమస్యలు పరిష్కారం కావాలని, గన్నవరం విమానాశ్రయం విస్తరణ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిఎం అధికారులకు ఆదేశించారు. రద్దీకి తగినట్లుగా మౌలిక సదుపాయాలు, విస్తరణ పనులను వేగవంతం చేయాలని సిఎం జగన్ తెలిపారు.పోర్టులపైన సిఎం జగన్ సమీక్ష రాష్ట్రంలో చేపడుతున్న 9 ఫిషింగ్ హార్బర్లు, 3 పోర్టులను అత్యతం ప్రాధాన్యతగా తీసుకొని నిర్మాణం చేపట్టి, పనులు వేగవంతం చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ప్రతి విమానాశ్రయానికి అనుసంధానంగా జాతీయ రహదారుల అభివృద్ధి జరగాల్సి వుందన్నారు.




సోమవారం యలమంచిలిలో జరిగిన సామాజిక సాదికార బస్సు యాత్ర బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

# సమాజంలోని అంతరాలకు చెక్

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రాన్ని మొదటి మెట్టుపైకి తెచ్చిన సిఎం జగన్: మంత్రి ధర్మాన

ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలను డిప్యూటీ సిఎంలను చేసిన జగన్: ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు

**యలమంచిలి, నవంబరు 20, ప్రభాతవార్త:** సామాజిక అంతరాలను తొలగించడమే జగన్ చేసిన తప్పా, చంద్రబాబు చేసిన అభివృద్ధి ఎంత వరకు జీవన ప్రమాణాలు పెంచాయో చెప్పాలని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. అశేష జనసందోహం హర్షధ్వానాల మధ్య ఉత్తరాంధ్రలో సామాజిక సాధికార బస్సు యాత్ర జోరుగా సాగుతోంది. అనకాపల్లి జిల్లా యలమంచిలిలో ప్రజలు సుస్వాగత నినాదాలతో ఘనంగా సాగింది. బస్సు యాత్రలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తో పాటు ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, కన్నబాబు రాజు తదితరులు కలిసి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి, లబ్ధిదారులతో ముచ్చటించారు. అనంతరం అచ్యుతాపురం పోలీస్‌గ్రౌండ్స్‌లో భారీబహిరంగసభ జరిగింది. సభ ప్రారంభానికి రాష్ట్ర సాంస్కృ ≫2



బహిరంగసభకు హాజరైన అశేష జనసందోహం

21-11Pg4 :Layout 1 1/1/02 5:46 AM Page 1



వార్త

ప్రపంచంలో అనేక అద్భుతాలున్నాయి. కాని మనిషికన్నా అద్భుతమైనది ఏమీ లేదు.

- సొఫొక్లిస్

## సూత్రధారులే మూలం!

చట్టాలకు సామాన్యులు లోకువ, సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారోకానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజం అనిపిస్తున్నది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పుచేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తి చూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలా ఉన్నా మానవ జాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలోఅటు పాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగం కానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలున్నాయి. ఏకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్,ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర నిఘా విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. ఇటీవల కాలంలో చెన్నై, ముంబయి, బెంగళూరు తదితర నగరాల్లో విమానాశ్రయాల్లోనూ ఇతర ప్రాంతాల్లో పట్టుబడిన హెరాయిన్ విలువ రూ.500 కోట్లకుపైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆ మధ్యఒకసారి కేరళ సమీపంలో అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అధికార వర్గాల అంచనా. ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నవికాదు. అధికారులు చేస్తున్న తనిఖీల్లో పట్టుబడుతున్నాయి. ఇక విమానాల్లో రహస్యంగా తీసుకువస్తున్న మత్తుపదార్థాలు తక్కువేమీ కాదు. ఇద్దరు మహిళలు సూట్‌కేసుల్లో రహస్యంగా వైర్‌బండీళ్ల మాటున తరలించే ప్రయత్నం చేశారు. కస్టమ్స్ అధికారులకు పట్టుబడ్డారు. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాలు పంపిణీ చేస్తున్న బాగోతం అస్సాంలో వెలుగుచూసింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నట్లు అధికారవర్గాలు అంగీకరిస్తున్నారు. ముంబయి మహానగరంలో కొకైన్ కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ అంగీకరించక తప్పడం లేదు. ఇక గంజాయి సాగు దేశంలో అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో భారీగానే సాగుచేస్తున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్ పోలీసు అధికారులు దాడులు చేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా మళ్లీ రెండు, మూడు నెలల్లో యధావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలో ఉన్న అమాయక రైతులు, రైతు కూలీలు,ఈ కేసుల్లో ఇరుక్కుపోతున్నారు. అంతేకాదు అత్యంత విలువైన మాదకద్రవ్యాల రవాణా వ్యాపారంలో పట్టుబడుతున్నది పాత్రధారులే. వారి వెనుక ఉండే సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. మాదకద్రవ్యాలు అఫ్ఘానిస్థాన్ నుండి ఆఫ్రికా మీదుగా భారత్ చేరుకొని వివిధ మార్గాల ద్వారా దేశంలోని అన్ని నగరాలకు సరఫరా అవుతున్నాయి. మరొకపక్క మయన్మార్‌లో రెండేళ్ల క్రితం జరిగిన సైనిక తిరుగుబాటు నుంచి మణిపూర్, మిజోరంలలోకి భారీగా మాదకద్రవ్యాలు ప్రవేశిస్తున్నాయి. కొన్ని మాదకద్రవ్యాల ముఠాలు ఈశాన్యభారతంలో వివిధ తీవ్రవాద బృందాలకు నిధులు అందిస్తున్నాయి. ఇది దేశభద్రతకు అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ యేడాది జనవరి, అక్టోబరు మధ్యకాలంలో మయన్మార్ వలసదారుల నుంచి పద్దెనిమిది ఆయుధాలు, డెబ్బైనాలుగు కోట్ల రూపాయల విలువైన అక్రమ రవాణా వస్తువులు దాదాపు రెండువందల కోట్లకుపైగా విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. మొత్తం మీద ఈ సరఫరా ముఠాల కదలికలపై నిఘా వేసి నియంత్రించాల్సిన నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, పోలీసులు, తదితర శాఖల మధ్య సమన్వయం లేకపోవడం కూడా మత్తుపదార్థాల విస్తరణకు కారణమవుతున్నది. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా ప్రస్తుతం అంతకంతకు పెరిగి సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తుపదార్థాల వాడకం, వినియోగం ఆందోళన కలిగిస్తున్నది. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా ఆమాట కొస్తే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. చాపకింద నీరులా ఈ స్మగ్లర్లు తమ సామ్రాజ్యాన్ని పెంచుకుంటూపోతున్నారు. మరొకపక్క ఎంతోమందిని అరెస్టు చేస్తున్నారు. కేసులు పెడుతున్నారు.జైళ్లకు పంపుతున్నారు. అయినా ఈ వ్యాపారం ఆగడం లేదు. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు వేలాది టన్నులకుపైగా ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది.ఈ జాడ్యం విస్తరించడం అత్యంత ప్రమాదకరం. మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపించాల్సిన తరుణమిది.అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి.ముఖ్యంగా మాదకద్రవ్యాల సరఫరాలో పట్టుబడుతున్న పాత్రధారులు కాకుండా సూత్ర ధారులను కూడా బయటకు తీయాలి. వినియోగం, ఉత్పత్తి, నిల్వ వ్యాపారానికి పాల్పడడం అత్యంత తీవ్రమైన నేరాలుగా కొన్ని దేశాలు పరిగణిస్తున్నాయి. కాంబోడియా, వియత్నాం, సింగ్‌పూర్, థాయిలాండ్ లాంటి దేశాలు ఈ నేరాలకు ఏకంగా మరణశిక్ష విధిస్తున్నాయి. పాలకులు అలాంటి కఠిన శిక్షలవైపు దృష్టిసారించాలి. అన్నింటికంటే ముఖ్యంగా పాత్రధారులతోపాటు సూత్రధారులను పట్టుకుంటే తప్ప ఇది ఆగే పరిస్థితులు కన్పించడం లేదు. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా యువతపై తీవ్ర ప్రభావం చూపి నేర ప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

మానవుని నడక నవగ్రహాల మీద కాక, రాగద్వేషాలనే రెండు గ్రహాల మీద ఆధారపడి ఉంది.



మాతృశ్రీ అనసూయాదేవి

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.



ఐన్‌స్టీన్

## ప్రజావాక్కు



### ఇంతకీ మీరేవిట్లు?

ఒకప్పుడు పల్లెల్లో, నగరాల్లో ఈ మాట ఎక్కువగా వినబడేది. మీరేకులం? అంటూ ఎంక్వయిరీ చేయడం అన్న మాట. మీరేవిట్లూ అని అడగడం. అది ఈ మధ్య వినబడడం తగ్గింది. అంటే తెలుసుకోవాలన్న కుతూహలం తగ్గిందని కాదు. వేరే మార్గాల్లో తెలుసుకుంటున్నారు. డైరెక్ట్‌గా కనుక్కోవడానికి ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ పని ఇప్పుడు ప్రభుత్వం చేయబోతుంది అధికారికంగా. మీఇంటికి ప్రభుత్వ అధికారులు లేదా వలంటీర్లు వచ్చి అధునాతన యాప్‌లు, ట్యాబ్‌లు పట్టుకొని మిమ్మల్ని మీరేవిట్లు? అని అడిగి నోట్ చేసుకుంటారు. గమ్మత్తుగా ఉంది కదా! అయినా మంచికే లేండి. కులగణన అని కులాలవారీగా జనాభా లెక్కలు సేకరించి దేశంలో తొంభై ఏళ్లు దాటింది. చివరి సారిగా 1931లో అలా లెక్కించారు. అప్పుడున్న 30కోట్ల జనాభాకు 100కోట్లు అదనంగా చేరింది. ఒక్క షెడ్యూల్ కులాలు, తెగలు తప్పించి మిగతా అన్ని కులాల్ని జనరల్ కేటగిరిలో లెక్కవేస్తుంది. ఆంధ్ర ప్రదేశ్‌సహా కొన్నిరాష్ట్రాలు కులగణనకు పూనుకుంటున్నాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఎవరి మాటలు నమ్మవొద్దు

మేం అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తాం అన్నారుఒకరు.మేంవస్తే బిసిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెడతామని ఇప్పుడు మరొకరు అంటున్నారు.అప్పుడెప్పుడో అన్న మాట ఇప్పటివరకు అమలుకాలేదు.ఇప్పుడు అంటున్న మాటా అమలు కాబోదు. రాజకీయ నాయకుల మాటలు, వారి మేనిఫెస్టోలు ఎప్పటికి అమలుకావు.అలానే ప్రతి యేడాది దీపావళి రోజున రాత్రి పది గంటల తరువాత టపాసులు కూల్చకూడదని, బాంబులు పేల్చకూడదని పోలీసులు విధించే ఆంక్షలు కూడా ఎప్పుడూ నిజంకావు. అర్ధరాత్రి సమయంలోనూ చెవులు చిల్లులు పడేలా చప్పుళ్లు వినిపిస్తూనే ఉన్నాయి.

-మిథునం, హైదరాబాద్

### ఆశ నిరాశే

ఎన్నికలు వస్తూంటాయి,పోతుంటాయి. ఆగ్రామం,ఆ వీధిలో అందరూ ఒకరికోసం మరొకరు కలిసి ఉండాలి అనే సోయిపోయింది.జల,శబ్ద,వాతావరణ కాలుష్యాన్ని మించిన ప్రమాదస్థాయికి రాజకీయ కాలుష్యం చేరింది. ప్రజాధన వ్యయం పెరిగింది.ఎవరు ఏపార్టీలోగెలిచారో తెలియదు.ప్రతిప్రభుత్వంలో ఉంటారువారే.ఎన్నికైన పార్టీ నుంచి మారితే సభ్యత్వం రద్దయి ఆ ఖాళీ అలాగే ఉంచి తదుపరి ఎన్నికల వరకు రాష్ట్రపతి పాలనలోకి వచ్చేయాలి.

- వి.ఆర్.ఆర్.ఎ. రాజు, హైదరాబాద్

### అలంకారప్రాయంగా ట్రాఫిక్ సిగ్నల్స్

గ్రేటర్ హైదరాబాద్‌పరిధిలోని పాతబోయిన్ పల్లి ప్రధాన కూరగాయల మార్కెట్, డైమండ్‌పాయింట్, తార్నాక ఉస్మానియా యూనివర్సిటీ రోడ్డులో సీతాఫల్ మండి టీ జంక్షన్ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి యేడాది గడుస్తున్నా ఇంతవరకు ప్రారంభించకపోవడం వలన ట్రాఫిక్‌కు విపరీతమైన అంతరాయంకలుగుతుంది.తద్వారా పద్మవ్యూహంలో వాహనాలు చిక్కుకొని వాయుకాలుష్యంతోపాటు సమయం ఇంధనం వృధా అవ్వడం, తరచుగా ప్రమాదాలకు దారితీస్తూ ఉన్నది. ట్రాఫిక్ సిబ్బంది వాహనాలరాకపోకలను నియంత్రణ చేస్తున్న రాకపోకలకు విపరీతమైన జాప్యం జరుగుతున్నది. లక్షలు వెచ్చించి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి అలంకారంగా ఉంచడం విచారించదగ్గ విషయం. డైమండ్ పాయింట్ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ వ్యవస్థ ఐదు రహదారులకు సరిగా ఉపయోగపడడం లేదని తెలుస్తున్నది. కావున సత్వరమే ఇక్కడ ఉన్న సిగ్నల్స్‌ను సరిచేసి నగరంలో అలంకారప్రాయంగా ఉన్న ఇతర ట్రాఫిక్ సిగ్నల్స్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకువచ్చి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయిన పల్లి

### బి.సి. ముఖ్యమంత్రి!

ప్రతిపక్షంలో ఉండగా బిజెపి నాయకులు ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఏం చేసారు? ఎపికి ప్రత్యేకహోదా ఇవ్వడం కుదరదని ఖరాఖండిగా చెప్పేశారు. ఆందోళనలు, అలజడులు, గొడవలు ఎందరు ఎన్ని చేసినాససేమిరాఅన్నారు.అలాగే తెలంగాణలోఎన్నికల ముందు బిసిజపంచేస్తున్నారు.బిసిలపై ఎంతోప్రేమను కనబరుస్తున్నారు. బిజెపి పాలిత అతిపెద్ద రాష్ట్రంలో బిసి వర్గానికి చెందిన వారిని ముఖ్యమంత్రిగా నియమించలేని వారు తెలంగాణలో పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న బిసిని పదవిలోంచి తీసి పడేసిన వారుఇప్పుడు పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రి చేస్తామంటున్నారు. వీరి మాటలు నమ్మేటట్టుగా ఉన్నాయా?

-ఎమ్.ఎస్. శర్మ, హైదరాబాద్

### కల్తీపాలను అరికట్టాలి

కొందరు వ్యాపారస్తులు కల్తీపాలను తయారు చేసి విక్రయిస్తున్నారు.ఈపాలల్లో ప్రమాదకర రసాయనాలు ఉపయోగిస్తున్నారు. ఇందువలన ప్రజలకు నష్టం. అలాగే కల్తీ నూనెలు సరుకులువిక్రయిస్తున్నారు. కొంతమంది వ్యాపారస్తులు స్వలాభాల కొరకు ప్రజలజీవితాలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

# సామాజిక మాధ్యమాలదే కీలక పాత్ర!

**వివిధ రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించి అధికారం చేపట్టడానికి అమలుకు నోచుకొని ఉచిత హామీలను సైతం వెల్లడించి ఓటర్లను ఒకింత తికమకపెట్టే ప్రయత్నం చేయడానికి పూనుకుంటారు. కావున ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సరైన నిర్ణయాన్ని తీసుకుని సమర్థుడైన నాయకుని ఎన్నుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. అలాగే ఉచితంగానే ఏదిపడితే వాటిని అప్లోడ్ చేసి, అనుచితంగా వ్యవహరిస్తే ఇబ్బందులు పడకతప్పదు. అలాగే ఈ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ నిఘాసైతం ఉంటుంది. కావున జాగ్రత్తవహిస్తూ మంచి సమాచారాన్ని చేరవేయడానికి సామాజిక మాధ్యమాలను వినియోగించుకోవాలి.**



డా.పోలం సైదులు

ప్రస్తుత సమాజంలో చరవాణి (మొబైల్ ఫోన్) జీవితంలోఒకభాగం అయిపోయింది. అది లేకపోతే జీవితమే లేనట్లుగా తయారై, అందులో యువత సామాజిక మాధ్యమాలను వినియోగించడానికే అత్యధిక సమయాన్ని కేటాయిస్తున్నారనడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు. ఒకప్పుడు సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకోవాలంటే ఎంతో శ్రమనోడ్చి ఎదురుచూడాల్సివచ్చేది. కానీ సామాజిక మాధ్యమాల వినియోగం వాడుకలోకి వచ్చాక నైపుణ్యం ఉంటే రాత్రికి రాత్రే సెలబ్రిటీగా అవతారం ఎత్తుతుండడం చూస్తూనే ఉన్నాం. దీనికిగల ప్రధాన కారణం వీక్షకుల సంఖ్య ఎక్కువగా ఉండటం. అంటే ఏదైనా సమాచారాన్ని వ్యాప్తిచేయాలంటే సామాజిక మాధ్యమాలు ఎలా ఉపయోగపడుతున్నాయో అవగతం అవుతుంది. ఎవరైనా, ఎప్పుడైనా, ఏవైనా సంఘటనల నేపథ్యంలో తమ భావాలను స్వేచ్ఛగా ప్రకటించుకోవడానికి ఒక వేదికగా తయారైపోయింది.అంతెందుకు ఒకప్పుడు సమాజంలో ఏంజరుగుతుందో, జరగబోతుందో అనే విషయాన్ని వివిధ న్యూస్ పేపర్స్, న్యూస్ ఛానల్స్ చూస్తేనే తెలిసేది. కానీ ప్రస్తుతం అరచేతిలోనే అనుక్షణం ఎప్పటికప్పుడు జరిగే విషయాలను తెలుసుకోవడానికి దోహదపడుతుంది. అంటే కారణం సోషల్ మీడియా అని చెప్పకతప్పదు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో సోషల్ నెట్‌వర్క్స్ ఎలాంటి పాత్ర పోషిస్తున్నాయో వేరే చెప్పక్కర్లేదు. ప్రత్యేకంగా ఎన్నికల విషయంలో రాజకీయ పార్టీలు ప్రచారంలో భాగంగా సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకోవడానికి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎప్పటికప్పుడు సాంకేతిక రంగంలో వస్తున్న పలు విప్లవాత్మకమైన మార్పులను వివిధ రాజకీయ పక్షాలు, ప్రభుత్వాలు తమ మనుగడకై ఉపయోగించుకుంటూ సామాన్య మానవునికి అందుబాటులోకి వెళ్లుతున్నాయి.2014 పార్లమెంట్ ఎన్నికలలో మొదటిసారిగా నరేంద్ర మోడీ ట్విటర్‌తో ప్రారంభించి ఫేస్‌బుక్, తమ పార్టీ సభ్యత్వాలకై ప్రత్యేక యాప్‌లను ఉపయోగించుకుంటూ అప్పటికే 8 సంవత్సరాలకుపైగా ప్రభుత్వాన్ని నడుపుతున్న యూపిఏ పార్టీ అధికారంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయని, అవినీతికి పాల్పడ్డారని, కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని, మరొకపక్క ఎన్డీయే అధికార పగ్గాలను చేపట్టడానికి సహకరిస్తే నల్లధనాన్ని వెలికితీస్తానని, అవినీతిరహిత పాలన అందిస్తానని, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని, తమ మేనిఫెస్టోను రూపొందించి సామాజిక మాధ్యమాల ప్రచారం కొనసాగించి అధికారం చేపట్టింది.

నాటి నుండి నేటివరకు ఆ ప్రభుత్వం ఎలాంటి కార్యకలాపాలను మొదలు పెట్టినా సామాజిక మాధ్యమాల ద్వారా క్షేత్రస్థాయిలోకి సమాచారాన్ని చేర్చగలుగుతున్నారు. దానిని గ్రహించిన మిగతా పార్టీలు సైతం ప్రస్తుత కాలానికనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని సామాజిక మాధ్యమాల వినియోగంలో పరిగెడుతున్నాయని చెప్పవచ్చు. నేడు ఒక్కొక్క ఇంట్లో రెండుకుపైగా స్మార్ట్ ఫోన్ల వాడకం కొనసాగుతున్నది. ధనిక,పేద, అక్షరాస్యుడు, నిరక్షరాస్యుడనే బేధాలు లేకుండా వ్యవసాయ కూలీలు,జంతువుల కాపలాదారులు సైతం స్మార్ట్‌ఫోన్లు కలిగిఉండి వివిధ సామాజికమాధ్యమాల్లో అకౌంట్స్‌తెరిచి ఉపయోగిస్తున్నారనడంలో ఎలాంటి అవాస్తవంలేదు.అలాగే నేడు ఉన్నతమైన విద్యనభ్యసించి వివిధ రకాల ఉద్యోగాలు చేస్తున్నవారు ఎక్కువగా పట్టణాలు, నగరాలలో నివసించేవారు యాంత్రికపరమైన జీవనాన్ని గడుపుతున్నారు. ప్రభుత్వాల పనితీరును, రాజకీయపక్షాల వాగ్దానాలను సైతం గమనించలేని పరిస్థితిలో ఉన్నారు. వీరందరూ తీరిక సమయాల్లోసామాజిక మాధ్యమాలను ఉపయోగించుకోవడం మూలంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అంచనా వేయడానికి అవకాశం ఉంటుంది. కావున వీరందరి కోసం అతి సులభంగా వారి వారి సమాచారాన్ని చేరవేయడానికి యూట్యూబ్ ఫేస్‌బుక్,ట్విట్టర్ లాంటి ఎన్నో రకాల యాప్‌లను ఉపయోగించుకొని తమ గెలుపుకోసం ప్రయత్నిస్తున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు. తెలంగాణ రాష్ట్రంలో సైతం గతంలో ముఖ్యమంత్రి ట్విట్టర్ వేదికగా పలు సమస్యలకు స్పందిస్తూ వెంటనే పరిష్కారానికై చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే ప్రతి నియోజకవర్గం నుండి ప్రతి ఎమ్మెల్యే ప్రతిపక్షనాయకులు సైతం సామాజిక మాధ్యమాలలో ఖాతాలు తెరిచి ఒక ప్రత్యేకబృందాన్ని ఏర్పాటు చేసి అనుక్షణం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తమ ప్రచార కార్యకలాపాలను గావిస్తున్నారు. గతంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను వివరించాలన్నా, తమ కార్యకలాపాలను కార్యకర్తలకు తెలియచేయాలనుకున్నా ప్రజల మన్ననలు పొందటానికి ఏ పని




చేసినా కేవలం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాపైననే ఆధారపడేవారు. కానీ నేడు ఆ పరిస్థితులు మారి ఏ విషయాన్ని అయినా క్షణాల్లో ప్రజలకు అందచేస్తున్నారంటే కారణం సామాజిక మాధ్యమాలే అని చెప్పకతప్పదు. ప్రతి విషయం, ప్రతి కార్యక్రమాన్ని అప్లోడ్ చేయడానికి, స్పందించడానికంటూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకునే స్థాయికి ఎదిగాయి. సామాజిక మాధ్యమాల్లో ఎక్కువగా యూట్యూబ్, ట్విట్టర్, వాట్సాప్, ఫేస్‌బుక్, మెసెంజర్, ఇన్స్టాగ్రామ్‌లను ఎక్కువగా వాడుతూ ప్రతి సంఘటనను ప్రతి విషయాన్ని కార్యకర్తలకు చేరువ చేస్తున్నారు. ఎంతగానంటే న్యూస్ ఛానల్స్, పేపర్లు సైతం వాటినిబట్టి వార్తలు రాసుకునే స్థాయికి ఎదిగాయన్నా ఆశ్చర్యం అక్కరలేదు. ఈ మధ్య ప్రజలు సైతం పలురకాల విషయాలను సంఘటనలను సమాచారాలను డ్రాఫ్ట్ ద్వారానో, ఫొటోల ద్వారానో వీడియో రూపంలో గానీ అప్లోడ్‌చేసి ప్రజల్లో రోజురోజుకు ఆదరణను పెంచుకుంటున్నారు. అందుకే ఈ దఫా జరిగే శాసనసభ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు ఏయే నియోజకవర్గాల్లో ఎవరెవరికి టికెట్స్ ఇచ్చారు, వివిధ పార్టీ మేనిఫెస్టో ఏంటి? ఎవరు గెలిస్తే ఏం చేయబోతున్నారు? ఇతరులపై వారు చేసే కామెంట్స్‌ఏంటి? వివిధ రకాల సర్వేలు ఏంచెబుతున్నాయి? అనే పలు విషయాలను సులభంగా తెలుసుకోవడానికి ఈ మాధ్యమాలు ఉపకరిస్తున్నాయనడంలో నిజం లేకపోలేదు. ఏదిఏమైనప్పటికీ ప్రస్తుత రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఏ మీడియా ద్వారానైనాసరే వాస్తవ పరిస్థితులను సమీక్షించి చైతన్యమవ్వడే కాకుండా సమాజాన్ని సైతం జాగృతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉన్నది. ఏయే నియోజకవర్గాల్లో ఎవరెవరు పోటీ చేస్తున్నారు? అందులో సమర్థుడైన వ్యక్తి ఎవరు? ఎవరు నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేయగలరు? ఎవరు రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా పని చేయగలరు? వాస్తవిక సమాచారాన్ని, వివరాలను వివరిస్తూ ప్రజలకు తెలియచేస్తూ ఓటుహక్కు వినియోగం గురించి మరింత చైతన్యాన్ని కలిగించే విధంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. వివిధ రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించి అధికారం చేపట్టడానికి అమలుకు నోచుకొని ఉచిత హామీలను సైతం వెల్లడించి ఓటర్లను ఒకింత తికమకపెట్టే ప్రయత్నం చేయడానికి పూనుకుంటారు. కావున ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సరైన నిర్ణయాన్ని తీసుకుని సమర్థుడైన నాయకుని ఎన్నుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. అలాగే ఉచితంగానే ఏదిపడితే వాటిని అప్లోడ్ చేసి, అనుచితంగా వ్యవహరిస్తే ఇబ్బందులు పడకతప్పదు. అలాగే ఈ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ నిఘాసైతం ఉంటుంది. కావున జాగ్రత్త వహిస్తూ మంచి సమాచారాన్ని చేరవేయడానికి సామాజిక మాధ్యమాలను వినియోగించుకోవాలి. ●

# నిరుద్యోగులను పట్టించుకోని పార్టీలెందుకు?

నామాల ఆజాద్

అరవై యేళ్ల ఆంధ్ర పాలకుల చేతిలో బందీ అయిన తెలంగాణ నేడు స్వరాష్ట్ర పాలకుల చేతిలో బంది అయింది. నీళ్ల, నిధులు, నియామకాలు లక్ష్యంతో సాగిన పోరాటం సొంత రాష్ట్రంలో ముఖ్యమంత్రి కుటుంబ ప్రయోజనాలు కాపాడటానికి మాత్రమే పరిమితం అయింది. విశ్వవిద్యాలయాల కేంద్రంగా,విద్యార్థుల అమరుల త్యాగాల పునాదుల మీద సాగిన తెలంగాణ ఉద్యమం గ్రామస్థాయిలో తెలంగాణ వాదానికి బాటలు వేసింది. నాటి పాలకులు, కుహనా ఉద్యమకారులు ఉద్యమ విచ్ఛినానికి పన్నిన కుట్రలను, కుయుక్తులను చేధించింది.పోలీసు నిర్బంధాలు, లాఠీ తూటాలు, అక్రమ అరెస్టులు, కేసులకు బెదరకుండా మొక్కవోనిదీక్షతో ఉద్యమం ముందుకు సాగింది. మిలియన్ మార్చ్, సాగరహారం, రైలురోకో, రాస్తారోకో,సకల జనుల సమ్మె లాంటి అనేకరకాల పోరాటాలు, ఉద్యమ జ్వాలలు రాజేయడానికి చేసిన ప్రాణత్యాగాలు స్వరాష్ట్ర సాధనలో అజరామరం. తెలంగాణ ఉద్యమకారుల త్యాగాల పునాదులపైన గద్దెనెక్కిన కెసిఆర్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా అమరవీరుల ఆశయాలపై, విద్యార్థుల ఆకాంక్షలపై నీళ్ల జల్లుతూనే ఉన్నది. ఈ తీరు నేడు తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలోపడ్డ చందంగా మారింది. గత ఎన్నికలలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తెలంగాణ విద్యార్థి యువతకు అరచేతిలో వైకుంఠం చూపే హామీలను ఇచ్చారు. కేంద్ర,రాష్ట్ర పాలకులు అధికార పీఠాన్ని అడ్డంపెట్టుకొని ఇచ్చినహామీల్లో ఏఒక్కటి నెరవేర్చకుండా పూర్తిగా విస్మరించారు.విద్యారంగ మనుగడను విద్యార్థి, యువత భవిష్యత్తు జీవితాల్లో ప్రశ్నార్థకంగా మార్చివేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలు ఊసే లేదు. గత ఎన్నికల్లో అచ్చేదిన్ అంటూ అధికారంలోకి రాగానే యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ, ఇంటికొక ఉద్యోగం అన్న కెసిఆర్ ప్రభుత్వాలు తెలంగాణ విద్యార్థి, యువతను మోసపూరిత మాటలతో నయవంచనకు గురి చేశారు. విద్యార్థిలోకం అగ్రభాగాన నిలబడి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ ప్రమాణాలు రోజురోజుకు దిగజారిపోతున్నాయి. గతనాలుగు సంవత్సరాలుగా స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థిలోకం అనేక అవస్థలు పడుతున్నారు. కెజి నుండి పీజీవరకు ఉచిత ఇద్య అందిస్తామని కులాల వారిగా వర్గీకరణ చేసి ప్రారంభించిన గురుకులాలు అద్దె భవనాలలో, అరకొర వసతులతో, కాంట్రాక్టు అధ్యాపకులతో, సరిపడ నిధుల కేటాయింపులు లేక కునారిల్లుతున్నాయి. గురుకులాలు, సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో నాణ్యమైన భోజనం లభించక విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తూ అద్దె భవనాలలో, ఇరుకు గదుల్లో అత్తేసరు వసతులతో చదువుకోవాల్సిన పరిస్థితి దాపురించింది.రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ నిరాధారణకు గురై నిధులు లేక విద్యాప్రమాణాలు, పరిశోధనలు కుంటుబడి పూర్తిగా సంక్షోభంలోకి కూరుకుపోయాయి. కష్టపడి చదివి యూనివర్సిటీలో సీటు సంపాదించిన పేద విద్యార్థులకు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల బూచి చూపి కనీసం హాస్టల్ వసతి కూడా కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితి తెలంగాణ యూనవర్సిటీల్లో నెలకొంది. విద్యను ప్రైవేట్, కార్పొరేట్ వర్గాలకు కట్టబెడుతూ ఎస్సీ,ఎస్టీ, బిసి, ముస్లిం మైనార్టీ పేదవర్గాలకు విద్యారంగాన్ని దూరంచేస్తున్నారు. ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలు కల్పించి, అభివృద్ధి చేయకుండా రేషనలైజేషన్ పేరుతో వందలాది ప్రభుత్వ పాఠశాలలు మూసివేసింది. హైస్కూల్ నుండి యూనివర్సిటీ స్థాయివరకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీచేయకపోవడంతో విద్యారంగం అగమ్యగోచరంగా తయారైంది. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం విద్యార్థుల మెదడులో కుల,మతాలనే విష బీజాలు నాటుతూ భావి భారత పౌరులను మతోన్మాదులుగా మార్చేందుకు విద్యారంగాన్ని కాషాయీకరణ చేసే కుతంత్రాలకు పాల్పడుతున్నది. నూతన జాతీయ విద్యావిధానం 2020 అమలుతో దేశ లౌకిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలకు పూనుకున్నది. ఉన్నత చదువులు చదివినా సరైన కొలువులేక విద్యార్థి,యువత నిరుద్యోగ కుంపటిలో కూరుకుపోతున్నారు. దేశంలోని విశ్వవిద్యాలయాలన్నీ నేడు నిరుద్యోగ ఖర్ఖానాలుగా మారిపోయాయి. డిగ్రీ, పీజీ, పిహెచ్‌డి చదువులకు తగిన ఉద్యోగ,ఉపాధి కల్పనలో ప్రభుత్వాలుపూర్తిగా వైఫల్యం చెందుతున్నారు.ఉన్న ఉద్యోగాలు,ఊడగొడుతూ పేదల ఉద్యోగ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్నారు.నియామకాలకోసం టియస్‌పిఎస్‌సి నిర్వహించిన పరీక్షలన్నీ లీకులై ఉద్యోగాల కోసం విద్యార్థి,యువత పెట్టుకున్న ఆశలన్నీ అడియాశలు అయిపోయాయి. డిగ్రీ, పీజీ, పిహెచ్‌డిలు చేసిన సరైన నోటిఫికేషన్లు లేక కొలువులు రాకబతకలేక భవిష్యత్తు అంధకారంగా మారుతున్నది. విద్యార్థి యువతకు విద్య,ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించలేని పార్టీలకు రాష్ట్రాన్ని పాలించే అర్హతలేదు. విద్యారంగ అభివృద్ధిని, విద్యార్థి, యువత భవిష్యత్తును తెలంగాణ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన పార్టీల నిజస్వరూపాన్ని ఈ ఎన్నికల్లో బట్టబయలు చేయాల్సిన అవశ్యకత నెలకొని ఉన్నది. గతంలో వారు చేసిన వాగ్దానాలు అమలు ఏ స్థాయిలో ఉన్నదో ఈ ఎన్నికల్లో అడగండి, కడగండి, ప్రశ్నించండి. ●

# వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తిస్తేనే పేదరిక నిర్మూలన

దుంగ జయరాం

తరతరాలుగా మానవ జాతిని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య పేదరికం. పేదరిక శాపాన్ని రూపుమాపడం అంత సులభంకాదు. పేదరికం నుండి బయట పడడానికి ఒక రోజు చాలదేమోకానీ, పేదరికంలోనికి కూరుకుపోవడానికి ఒక సెకను చాలు. అవి ప్రకృతి ప్రకోపాలు అయినా కావచ్చు. మానవ నిర్మిత చర్యలైనా అవ్వొచ్చు. యుద్ధాలయినా కావచ్చు. లిబియాలో వరదలు, అఫ్ఘానిస్థాన్‌లో భూకంపాలు, ఇజ్రాయిల్ పాలస్తీనామధ్య యుద్ధం రెండు ప్రాంతాలలో పౌరులను పేదలుగా మార్చేశాయి. ప్రకృతి వైపరీత్యాలను ఆపడం మనచేతిలో లేదు.కానీ యుద్ధాలు, ఉగ్రవాదం, తీవ్రవాదం లాంటివి ఆపడం మన చేతిలో ఉన్నదే. పేదరికం కొలవడానికి ఒక ప్రమాణం చాలదు. ఇది ఎన్నో అంశాలపై ఆధారపడి ఉంటుంది. సరళంగా చెప్పాలంటే ఒక వ్యక్తి లేదా కుటుంబానికి కనీస జీవన ప్రమాణాలను భరించే ఆర్థిక వనరులు లేని పరిస్థితి పేదరికం అని చెప్పొచ్చు. పేదరికం అనేది కేవలం ఆర్థిక సమస్యకాదు. ఇది ఒక వ్యక్తి ఆదాయం, సమాజంలో గౌరవంగా జీవించేహక్కు రెండింటి కలబోత. వీరు వారి పేదరికానికి తోడుగా ప్రమాదకరమైన ప్రదేశాలలో పనిచేయడం, సరైన గృహ వసతి లేకపోవడం,పోషకాహారాన్ని తినలేకపోవడం, సమన్యాయం పొందలేకపోవడం, రాజకీయశక్తి లేకపోవడం, నాణ్యమైన వైద్యం లభించకపోవడం మొదలైన ఇతర పరిస్థితులను కూడా కలిగి ఉంటారు. అంతర్జాతీయ నివేదికలు ప్రధానంగా ఒక కుటుంబం ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలను కొలమానంగా తీసుకొని తయారు చేస్తారు. ఐక్యరాజ్యసమితి విభాగమైన ఆర్థిక, సామాజిక వ్యవహారాల శాఖ పేదరికం లేని ప్రపంచం కోసం చర్యలను వేగవంతం చేసేలా ఉండాలని, 2030 అజెండాకు అనుగుణంగా స్థిరమైన అభివృద్ధి అనికూడా పరిగణించింది.దాని తీర్మానం 72,233 లో సాధారణ సభ 2018 నుండి 2027 మధ్య కాలాన్ని పేదరిక నిర్మూలన కోసం మూడవ ఐక్యరాజ్యసమితి దశాబ్దంగా ప్రకటించింది. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ 2023 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న 110 దేశాలలో 92 శాతం అనగా 6.1 బిలియన్ల ప్రజల్లో 1.1 బిలియన్ల (18 శాతం) మంది తీవ్ర పేదరికంలో జీవిస్తున్నారు. సబ్-సహారా ఆఫ్రికా దేశాలలో 534 మిలియన్లు (47.8శాతం) మంది దక్షిణాసియా దేశాలలో 389 మిలియన్లు (34.9శాతం) మంది, తూర్పు ఆసియా, పసిఫిక్ ప్రాంత దేశాలలో 106 మిలియన్లు (9.5శాతం), అరబ్ దేశాలలో 53మిలియన్లు (4.7శాతం)లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలలో 33 మిలియన్లు (4.7శాతం), యూరప్, మధ్య ఆసియా



దేశాలలో రెండు మిలియన్లు (0.2శాతం) మంది పేద ప్రజలు ఉన్నారు.ప్రతి ఆరుగురిలో ఐదుగురు పేదలు సబ్‌సహారా ఆఫ్రికా, దక్షిణాసియా దేశాలకు చెందినవారు. ఈ పేదలలో 387 మిలియన్ల మంది అల్ప ఆదాయ దేశాలకు, 730 మిలియన్ల మంది మధ్య ఆదాయ దేశాలలో ఉన్నారు.వీరిలో 566 మిలియన్ల మంది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలే. 1.84 శాతం మంది పేదలు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారుఉన్నారు. 824 నుండి 991 మిలియన్ల మంది పేదలు తగినంత పారిశుధ్యం, వంటచెరకు లేకుండా జీవిస్తున్నారు. పేదరికం రేటు పిల్లల్లో 27.7 శాతం, పెద్దలలో 13.4 శాతం ఉందని తెలిపింది. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ ప్రకారం 2005-06, 2019-21 మధ్య 415 మిలియన్ల మంది భారతీయులు పేదరికం నుండి బయటపడ్డారు. బహుమితీయ పేదలు, పోషకాహారం లేని వ్యక్తుల శాతం 2005-06లో 44.3 శాతం నుండి 2019-2021లో 11.8 శాతానికి తగ్గింది. పిల్లల మరణాలు 4.5శాతం నుండి 1.5 శాతానికి తగ్గాయి.తాగునీటి సూచికలో బహుమితీయంగా పేదలు, వెనుకబడిన వారి శాతం ఈ కాలంలో 16.4శాతం నుండి 2.7కి విద్యుత్ (29శాతం నుండి 2.1 శాతానికి),గృహ నిర్మాణం 44.9 శాతం నుండి 13.6 శాతానికి పడిపోయింది. పేదరికం తగ్గుదల సమానంగా ఉంది. ప్రాంతాలు, సామాజిక, ఆర్థిక సమూ హాలను తగ్గించింది. వెనుకబడిన కుల సమూహాలలో పిల్లలు, ప్రజలతో సహ పేద రాష్ట్రాలు, సమూహాలు అత్యంత వేగంగా సంపూర్ణ పురోగతిని కలిగి ఉన్నాయి. ఈ విధంగా మనదేశంలో పేదరికం తగ్గడానికి ప్రస్తుత కేంద్ర, సామాజిక అభివృద్ధి పథకాలు అయిన ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్, ప్రధానమంత్రి జన్-ధన్ యోజన, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన,సంసద్ ఆదర్శ్ గ్రామయోజన, బలహీనవర్గాల ఆర్థిక సాధికారత,ప్రధానమంత్రి గరబీకళ్యాణ్ యోజన, జాతీయ పోషకాహార మిషన్ పోషణ్ మొదలైనవి. ప్రభుత్వాలు చేయవలసిన పని వ్యాపారాలు, పౌర సమాజ సంస్థల మధ్య బలమైన భాగస్వామ్యాలు నెలకొల్పాలి. పేదలందరికీ సమానమైన అభివృద్ధిని సాధించడానికి ఎవరూ మినహాయించబడకుండా లేదా వెనుకబడి ఉండకుండా చూసుకోవడానికి సంక్షేమ పథకాలు ఉండాలి. పరిశ్రమలు స్థాపనకు అనువైన వాతావరణంకల్పించి విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నంచేయాలి. గ్రామీణ పేదరికాన్ని రూపుమాపడానికి వ్యవసాయాన్ని ఒకపరిశ్రమగా గుర్తించాలి. దీనికొరకు బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వాలు గ్యారంటీరుగా వ్యవహరించాలి. వ్యవస్థలో అవినీతిని కట్టడి చేయాలి. అందరూ గౌరవంగా జీవించే పరిస్థితులను కల్పించడంద్వారా పేదరికాన్ని పూర్తిగానిర్మూలించడమే అంతిమలక్ష్యంగా పెట్టుకోవాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

21-11Pg5exHMNWJQEKBPGOL:Layout 1 1/1/02 6:49 AM Page 1



# అల్‌షిఫా ఆస్పత్రిలో భారీ సొరంగం

## గుర్తించిన ఇజ్రాయెల్.. ఖండించిన గాజా ఆరోగ్యమంత్రి



**టెల్‌అవీవ్, నవంబరు 20:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం కొనసాగనున్నది. గాజాలోని హమాస్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుపుతున్నది. గత నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఒకేసారి ఐదువేల రాకెట్లతో దాడులకు దిగిన తర్వాత భీకర యుద్ధం మొదలైంది. గాజాలో అతిపెద్ద ఆస్పత్రి అల్‌షిఫా ఆస్పత్రి కేంద్రంగా హమాస్ జరుపుతున్న కార్యకలాపాలపై ఇజ్రాయెల్ ఖండించింది. పట్టుబడిన సైనికుడిని హమాస్ చంపడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఇటీవల డిఫెన్స్ ఫోర్సు అల్‌షిఫా ఆస్పత్రితో పాటు కిండర్‌గార్టెన్‌లలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, విడియోలను ఇజ్రాయెల్ సైన్యం సోషల్ మీడియాలో విడుదల చేసింది. అయితే, అక్టోబరు 7 తర్వాత గాజాలో అనేకమంది ఇజ్రాయెల్ సైనికులు కిడ్నాప్‌నకు గురయ్యారని, దీనిపై సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు ఐడిఎఫ్ పేర్కొన్నది. అపహరణకు గురైన వారిలో నోహ్‌మార్సియానో అనే 19 యేళ్ల ఇజ్రాయెల్ సైనికుడు ఉన్నాడని పేర్కొంది. అయితే, నోహ్ మృతదేహాన్ని అల్‌షిఫా ఆస్పత్రిలో స్వాధీనంచేసుకున్నది. ఇదిలా ఉండగా.. నోహ్ ఇజ్రాయెల్ వైమానిక దాడిలో మరణించినట్లు హమాస్ ప్రకటించింది.

ఫోరెన్సిక్ దర్యాప్తులో అనేక దాడులకు గురైనట్లు తేలిందని సైన్యం వెల్లడించింది. నోహ్‌ను హమాస్ ఉగ్రవాదులు షిఫా ఆస్పత్రిలో హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రధాన ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ హగారి తెలిపారు. అయితే, తాజాగా ఇజ్రాయెల్ అల్‌షిఫా ఆస్పత్రిలో 55 మీటర్ల సొరంగాన్ని గుర్తించినట్లు డిఫెన్స్ ఫోర్స్ పేర్కొంది. గాజాలో సొరంగాలు, బంకర్ల పెద్ద నెట్‌వర్క్ ఉందని ఇజ్రాయెల్ ఆరోపించింది. దీన్ని హమాస్ ఖండించింది. సొరంగంపై ఇజ్రాయెల్ సైన్యం చేసిన ప్రకటన పూర్తిగాఅబద్ధమని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మునీర్ ఎల్ బార్స్ పేర్కొన్నారు. ఎనిమిది రోజులుగా ఆస్పత్రిలోనే ఉన్నానని, అలాంటిదేమీ కనిపించలేదన్నారు.



## రష్యా సైనికుడిని కాల్చివేసిన ఉక్రెయిన్ స్నైపర్

**ఉక్రెయిన్, నవంబరు 20:** 'సైనిక చర్య' పేరిట తమ భూభాగంలోకి అడుగుపెట్టిన రష్యా దళాలతో దాదాపు యేడాదిన్నరకుపైగా ఉక్రెయిన్ సైన్యం పోరు సాగిస్తోంది. యుద్ధంలో భాగంగా తాజాగా ఓ ఉక్రెయన్ స్నైపర్ (షార్ప్ షూటర్).. చాలా దూరం నుంచి రష్యా సైనికుడిని కాల్చివేసినట్లు తెలుస్తోంది. ఏకంగా రెండున్నర మైళ్ల దూరం నుంచి ఈ షార్ప్ షూటర్ గురిచూసి కాల్చినట్లు ఉక్రెయిన్ మీడియా కథనాలు వెల్లడించాయి. ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీసెస్ విభాగానికి చెందిన ఓ స్నైపర్.. 3.8 కిలోమీటర్ల దూరంలో ఉన్న రష్యా సైనికుడిని కాల్చి చంపినట్లు ఆ విభాగం అధికారికంగా ధ్రువీకరించింది. ఈ క్రమంలోనే షార్ప్ షూటింగ్‌లో అతడు ప్రపంచ రికార్డు నెలకొల్పినట్లు ఉక్రెయిన్ మీడియాకు తెలిపింది. గతంలో 2017లో కెనడియన్ స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన ఓ స్నైపర్. ఇరాక్‌లో 3.54 కి.మీ. దూరంలో ఉన్న శత్రువును కాల్చి చంపాడు. అంతకు ముందు, 2009లో ఓ బ్రిటిష్ స్నైపర్.. అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ ఫైటర్‌ను రెండున్నర కి.మీ. దూరం నుంచి చంపేశాడు. ఇప్పుడీ రికార్డులను ఉక్రెయిన్ స్నైపర్ అధిగమించినట్లు ఉక్రెయిన్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. 2022 ఫిబ్రవరిలో సైనికచర్య పేరుతో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు దిగిన విషయం విదితమే. అప్పటినుంచి రెండు దేశాల మధ్య పోరు కొనసాగుతూనే ఉంది. ఈయుద్ధంలో ఇప్పటివరకు ఇరువైపులా వేలాదిమంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. లక్షలమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

## జైషే మొహమ్మద్ ఉగ్రవాది తాజ్ మహ్మద్ కాల్చివేత!

**న్యూఢిల్లీ, నవంబరు 20:** మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, జైషే మహ్మద్ సభ్యుడు తాజ్ మహ్మద్ హతమయ్యాడు. పాకిస్థాన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు అతడిని కాల్చి చంపినట్లు తెలుస్తోంది. అనేక హింసాత్మక ఉగ్రవాద ఘటనలతో సంబంధమున్న మోస్ట్ వాంటెడ్ జైష్ ఇ మహ్మద్ ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అస్గర్‌కు తాజ్ మహ్మద్ రైట్ హ్యాండ్, సమీపబంధువు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, జైషే ముఠాలో అత్యంత కీలకమైన ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అస్గర్. ముఖ్యంగా ఇండియాలో పఠాన్‌కోట్, నగ్రోటా, యూరీ, పుల్వామా వంటి ఉగ్రదాడుల్లో అతనిదే కీలకపాత్ర. 1999లో అఫ్ఘనిస్తాన్‌లోని కాందహార్‌లో భారత విమానాన్ని హైజాక్ చేసిన ఘటనలో రవూఫ్ ప్రధాన సూత్రధారి.

అంతేగాక, 2001లో భారత పార్లమెంట్‌పై ఉగ్రదాడి, 2016లో పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో భారత వాయుసేన స్థావరంపై దాడి, అలాగే 2014,2019 మధ్య భద్రతా సిబ్బందిపై జరిగిన అనేక దాడుల్లో సూత్రధారిగా ఆరోపణలున్నాయి. 2019లో పుల్వామా ఉగ్రదాడిలో 42 మంది సిఆర్పీఎఫ్ జవాన్లు మరణించిన ఘటనలో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఛార్జిషీట్‌లో రౌఫ్ అస్గర్, మసూద్ అజర్ పేర్లు ఉన్నాయి.



# మూడేళ్లుగా ఏం చేస్తున్నారు?

## తమిళనాడు గవర్నర్‌ను ప్రశ్నించిన సుప్రీం

**న్యూఢిల్లీ,నవంబరు 20 :** శాసన సభ తీర్మానం పొందిన బిల్లులను ఆమోదించకుండా మూడు సంవత్సరాలుగా ఏంచేస్తున్నారని తమిళాడు గవర్నర్‌ను సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. రాష్ట్ర అసెంబ్లీ తీర్మానించిన బిల్లులకు ఆమోదం తెలపకుండా మూడేళ్లుగా ఏం చేస్తున్నారని తమిళాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవిని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. శాసనసభ ఆమోదం తెలిపిన బిల్లులను ఉద్దేశపూర్వకంగానే గవర్నర్‌లు ఆమోదించకుండా జాప్యం చేస్తున్నారని తమిళనాడు, కేరళ, పంజాబ్ ప్రభుత్వాలు పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. బిల్లులకు ఆమోదంతెలుపకుండా తమిళనాడు గవర్నర్ మూడేళ్లుగా ఏంచేస్తున్నారని ప్రశ్నించింది. మరోవైపు కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, ఆయన కార్యాలయంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. బిల్లుల ఆమోదానికి జరుగుతున్న జాప్యానికి కారణాలు వివరించాలని నోటీసుల్లో ఆదేశించింది. కేరళ ప్రభుత్వం తరఫున సీనియర్‌న్యాయవాది కేకే వేణుగోపాల్ వాదనలు వినిపించాయి. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగంలోని ఆర్టికల్ 168 ప్రకారం గవర్నర్ శాసనసభలో భాగమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోర్టుకు విన్నివించారు. అందుకు సంబంధించిన వివారాలు సుప్రీం ధర్మాసనానికి సమర్పించారు. గత 21 నెలలుగా ఎనిమిది బిల్లులను గవర్నర్ ఆమోదించలేదని తెలిపారు.

# నౌక హైజాక్‌లో మా పాత్ర లేదు: ఇరాన్



**టెహ్రాన్,నవంబరు 20 :** జపాన్ నిర్వహిస్తున్న ఓ కార్గోనౌకహైజాక్ ఉదంతంలో ఇరాన్ వివరణ ఇచ్చుకొంది. ఈ హైజాక్‌లో తమపాత్ర లేదని స్పష్టం చేసింది. మరో పక్క ఇజ్రాయెల్ మాత్రం ఈనౌక అపహరణ వెనుక ఇరాన్‌పాత్ర ఉందని బలంగా ఉందని వాదిస్తోంది. ఇక జపాన్ ప్రభుత్వ బృందాలు ఈ నౌకను విడిపించడానికి పనిచేస్తున్నాయి.తుర్కియో నుంచి భారత్‌కు వస్తున్న గెలాక్సీ లీడర్ నౌకను యెమెన్ వద్ద హౌతీ హైజాక్ చేయడంలో తమ పాత్ర ఏమాత్రం లేదని ఇరాన్ వివరణ ఇచ్చుకొంది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ ప్రతినిధి నాస్సెర్ కనానీ ఓ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ ప్రాంతంలోని సంస్థ స్వతంత్రంగా వారి ప్రజల ప్రయోజనాల కోసం పని చేస్తోందని గతంలో మేము ఎన్నోసార్లు చెప్పాము. ఇక ఇజ్రాయెలీలు వారి పరాజయంపై నుంచి దృష్టి మళ్లించడానికి ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారు అని పేర్కొన్నారు.

మరోవైపు ఈ నౌక జపాన్‌కు చెందిన ఓ సంస్థ నిర్వహిస్తోందని గుర్తించారు. తాజాగా జపాన్ ఈ హైజాక్‌పై స్పందించింది. జపాన్ ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తోందని ఆ దేశ ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నారు. పరిష్కారానికి కేబినెట్ సెక్రటరీ పని చేస్తున్నారని వెల్లడించారు. జపాన్‌కు చెందిన నిప్పన్ యూసేన్ అనే సంస్థ ఈ నౌకను నిర్వహిస్తోంది. ఈ ఘటనపై ఆ సంస్థ దీనిపై స్పందిస్తూ.. ప్రస్తుతం రవాణా శాఖ విదేశాంగ శాఖలు సమచారాన్ని సేకరిస్తున్నాయి. నౌక విడిపించడానికి సంబంధించి ఆయా దేశాలతో చర్చిస్తున్నాయి అని జపాన్ కేబినెట్ సెక్రటరీ హిరోకాజు మట్సునో పేర్కొన్నారు. మరోవైపు హౌతీ రెబల్స్ ప్రతినిధి యాహ్యా అల్ సరయా మాట్లాడుతూ ఆ నౌక ప్రస్తుతం యెమెన్ దేశ తీరంలోనే ఉందని వెల్లడించారు. ఈ నౌక ఇజ్రాయెల్‌కు చెందిందని అతడు పేర్కొన్నాడు. ఈ నౌకలో బల్గేరియా, ఫిలిప్పీన్స్ మెక్సికో, ఉక్రెయిన్‌కు చెందిన సిబ్బంది ఉన్నారు. అందులో తమ దేశస్థులు ఎవరూ లేరని ఇజ్రాయెల్ వెల్లడించింది. భారతీయులూ లేరని ధ్రువీకరించింది. ఇరానియన్ ఉగ్రవాద చర్యగా అభివర్ణించింది.

ఈ నౌక బ్రిటన్ కంపెనీ యాజమాన్యంలోనిదని, జపాన్ నిర్వహిస్తోందని అధికారులు తెలిపారు. రే కార్ క్యారియల్స్ అనే సంస్థ ఈ నౌక యమంలోనిదని, జపాన్ నిర్వహిస్తోందని అధికారులు తెలిపారు. రే కార్ క్యారియర్స్ అనే సంస్థ ఈ నౌక యజమానిగా పబ్లిక్ డొమైన్‌లో ఉంది. ఆ సంస్థ అబ్రహాం రామి ఉండర్ అనే వ్యాపారిది. ఆయన ఇజ్రాయెల్‌లో అత్యంత సంపన్నుడు.



## రెండేళ్ల బాలిక అవయవదానం..ఇద్దరికి పునర్జన్మ

**న్యూఢిల్లీ,నవంబరు 20 :** ఓ చిన్నారి తల్లిదండ్రులు పెద్ద మనసు చాటుకున్నారు. జీవన్మృతురాలైన (బ్రెయిన్ డెడ్) తమ రెండేళ్ల కుమార్తె శరీరంలోని అవయవాలను దానం చేసి ఇద్దరు పిల్లలకు పునర్జన్మ నిచ్చారు. ఢిల్లీలో ఓ చిన్నారి తల్లిదండ్రులు పెద్ద మనసు చాటుకున్నారు. ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన తమ రెండేళ్ల కుమార్తె శరీరంలోని అవయవాలను దానంచేసి ఇద్దరు పిల్లలకు పునర్జన్మ నిచ్చారు. రెండేళ్ల దివ్యాన్షి మూడు అంతస్తుల భవనంపై ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కింద పడింది. చికిత్సకోసం ఎయిమ్స్‌కు తరలించగా ఆమె బ్రెయిన్‌డెడ్‌కు గురైందని వైద్యులు తెలిపారు. బాలిక శరీరంలోని అవయవాలు సక్రమంగా పని చేస్తున్నాయని.. వాటిని అవసరాలో ఉన్న వారికి దానం చేయాల్సిందిగా కోరారు. దీనికి వారు ఒప్పుకోవడంతో బాలిక గుండెను చైన్నైలోనిఎంజీఎం ఆస్పత్రిలో 8నెలల పాపకు అమర్చారు. రెండు కిడ్నీలను ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న మరో 17 బాలికకు అమర్చారు. కళ్లను ఐ బ్యాంకులో భద్ర పరిచారు.

ఢిల్లీలో అతిచిన్న వయసులో అవయవదానం చేసిన బాలికగా దివ్యాన్షి రికార్డులకెక్కింది.ఢిల్లీ ఎయిమ్స్ అస్పత్రిలో మరో అవయవదానం జరిగింది. ఈ నెం 16న నోయిడాల జరిగిన ఓరోడ్డు ప్రమాదంలో శశి అనే 48ఏళ్ల మహిళకు తీవ్రంగా గాయమైంది. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ నవంబరు 17న ఆమె బ్రెయిన్‌డెడ్ అయ్యింది. ఆమె తన కిడ్నీలను ఎయిమ్స్‌లోని రోగికి, మరోకటి ఆర్మీ ఆస్పత్రిలో చికిత్స పొందుత్ను మరో పేషెంట్‌కు డాక్టర్లు అమర్చారు.



# సైన్యానికి కొసరికొసరి వడ్డించిన బైడెన్!

**వాషింగ్టన్, నవంబరు 20:** అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సైన్యానికి విందు ఇచ్చారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వేళ మోహరించిన నౌకలోని సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు దీనిలో పాల్గొన్నారు. అమెరికాలో థ్యాంక్స్ గివింగ్ డిన్నర్స్ జోరందుకున్నాయి. ఈ సందర్భంగా అమెరికాలోని నోర్‌ఫోక్స్ నేవీ స్థావరంలో మిలిటరీ సిబ్బంది కుటుంబాలకు అధ్యక్షుడు జోబైడెన్ 'ఫ్రెండ్స్ గివింగ్' విందు ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షుడే స్వయంగా వడ్డించారు. ఆయన తన సతీమణి జిల్‌తో కలిసి ఆహార కౌంటర్‌లోకి వచ్చారు. ఈ విందులో బైడెన్ మాష్‌డ్ పొటాటోను వడ్డించగా.. జిల్ స్వీట్ పొటాటో కాసెరోల్స్ అతిథులకు తినిపించారు. ఈ విందుకు ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్లు అయిన ఐసర్ హోవర్, గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ సిబ్బంది, వారి కుటుంబాలు హాజరయ్యారు. ప్రస్తుతం ఈ రెండు నౌకలను ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణల నేపథ్యంలో మధ్యధరా సముద్రంలో మోహరించారు. ఈ సందర్భంగా బైడెన్ మాట్లాడుతూ.. 'ఈ ఆపరేషన్‌కు మీరు వెన్నెముక. మీ కుటుంబ సభ్యులు దీనికి గుండె వంటి వారు' అని అన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది, వారి కుటుంబసభ్యుల కోసం వోంకా అనే చిత్రాన్ని ముందస్తుగా ప్రదర్శించారు. శ్వేతసౌధం చేపట్టిన జాయినింగ్ ఫోర్స్ కార్యక్రమానికి అనుబంధంగా నోర్‌ఫోక్స్‌లో విందు ఇచ్చారు.

యేటా సంప్రదాయంగా జరిగే థ్యాంక్స్ గివింగ్ టర్కీ కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నారు. నేడు బైడెన్ 81వ జన్మదినం. తర్వాత ఆయన అట్లాంటిక్‌లోని నాంటక్ట్‌కు వెళ్లనున్నారు. అమెరికా చరిత్రలో అత్యంత వృద్ధ అధ్యక్షుడిగా జోబైడెన్ రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే.



## అర్జెంటీనా కొత్త అధ్యక్షుడిగా జేవియర్ మిల్లా

**బ్యూనోస్, నవంబరు 20 :** అర్జెంటీనా కొత్త అధ్యక్షుడిగా జేవియర్‌మిల్లా బాధ్యతలు స్వీకరించనున్నారు. అధ్యక్ష పదవికి ఆదివారం జరిగిన ఎన్నికల్లో మిల్లాకు 55.8శాతం ఓట్లు రాగా సెర్గియో మాసాకు 44.2శాతం ఓట్లు పోలయ్యాయి. లా బిర్డా అవాంజా నేతయిన జేవియర్ మిల్లా ఎన్నికల ప్రచారంలో అర్జెంటీనాలో పెద్ద ఎత్తున మార్పులు తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. అర్జెంటీనా ఎన్నికల సమయంలో ఆర్థికవ్యవస్థ ద్రవోల్బణం పెద్ద సమస్యలు పెను సవాలుగా మారాయి. ద్రవోల్బణం 140 శాతానికి పెరిగింది. సెర్గియా మాస్సా పార్టీ పేరోనిస్ట్ మూవ్‌మెంట్ గత 20 ఏళ్లలో 16 సంవత్సరాలపాటు పరిపాలించింది. ఎన్నికల ఫలితాలపై ఆయన స్పందిస్తూ ప్రజలు ఈ సారి భిన్నమైన మార్గాన్ని ఎంచుకున్నారన్న ఆయన మిల్లాకు అభినందనలు తెలిపారు.

త్వరలోనే క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకోనున్నట్లు పేర్కొన్నారు. అయితే మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో పొలుస్తుంటా. ట్రంప్‌లాగే మిల్లాకు వాతావరణ మార్పులపై నమ్మకం లేదు. ఎన్నికల్లో విజయం తర్వాత స్పందిస్తూ అర్జెంటీనా పునర్నిర్మాణం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. డిసెంబర్ 10న ఆయన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

జేవియర్ రాజకీయాల్లోకి రాకముందు ప్రొఫెసర్‌గా పని చేశారు. పలువిశ్వవిద్యాలయాల్లో ఆర్థిక శాస్త్రం బోధించారు. అలాగే ఆర్థికశాస్త్రం, రాజకీయాలపై అనేక పుస్తకాలను రాశారు.

## మురుగ మఠాధిపతికి అరెస్టు వారంటు

**బెంగళూరు, నవంబరు 20:** పిల్లలపై లైంగిక వేధింపుల నిరోధకచట్టం కింద ఆరోపణలు ఎదుర్కొంటున్న మురుగ మఠాధిపతి మురుగ శరణకు సెకెండ్ అడిషనల్ జిల్లా అండ్ సెషన్స్ కోర్టు సోమవారంనాడు అరెస్టు వారెంట్లు జారీ చేసింది. రెండు పోస్కో కేసులను మురుగ శరణ ఎదుర్కొంటున్నారు. రెండవ పోస్కో కేసులో మురుగ శరణను రిమాండ్‌కు ఇవ్వాలని కోర్టు ముందు హాజరైన చిత్రదుర్గ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ముద్దురాజు కోరారు.

కోర్టు తాజా ఆదేశాలతో దేవనగరెలోని విరక్త మఠాధిపతిని పోలీసు టీమ్ తమ అదుపులోకి తీసుకోనుంది. కాగా, పోస్కో మొదటి కేసులో నవంబర్ 16న మురుగ పీఠాధిపతి బెయిలపై విడుదలయ్యారు. బెయిలు వచ్చిన రోజే ఆయన కారులో తన ఆశ్రమానికి వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఆయన ఆశ్రమంలోనే ఉంటున్నారు. ఈ



నేపథ్యంలో పోస్కో రెండో కేసులో తిరిగి ఆయనపై అరెస్టు వారెంట్లు జారీ అయ్యాయి. కాగా, తాజా అరెస్టు వారెంట్లను మురుగ శరణ తరఫు న్యాయవాదులు కర్ణాటక హైకోర్టులో సవాలు చేసే అవకాశాలున్నాయి.

# మరోసారి భగ్గుమన్న చైనా, ఆస్ట్రేలియా విభేదాలు



**కాన్‌బెర్రా, నవంబరు 20 :** ఆస్ట్రేలియా -చైనా మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. తమ దేశ యుద్ధ నౌకలోని డ్రైవర్లతో చైనా అనుచితంగా ప్రవర్తించడాన్ని ఆస్ట్రేలియా ప్రధాని తప్పుపట్టారు. ఆస్ట్రేలియా-చైనా మధ్య మరోసారి విభేదాలు భగ్గుమన్నాయి. చైనా నౌకదళచర్యలు అత్యంత ప్రమాదకరమని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్ తప్పుపట్టారు. ఇటీవల జపాన్ సముద్ర జలాలల్లో జరిగిన ఓ సంఘటనను ఉద్దేశించి ఆయన వ్యాఖ్యలు చేశారు. నవంబర్ 14వ తేదీన ఆస్ట్రేలియాకు చెందిన ఫ్రిగెట్ ప్రొపెల్లర్‌లో చేపల వల ఇరుక్కొంది. దీనిని తొలగించేందుకు ఆస్ట్రేలియా డ్రైవర్లు సముద్రంలోకి దూకారు. అదే సమయంలో చైనాకు చెందిన ఒక డెస్ట్రాయర్ నౌక అక్కడకు చేరుకొని.. అక్కడ సోనార్‌ను వాడటం మొదలు పెట్టింది. ఈ ఘటనలో ఆస్ట్రేలియా డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డారు. తాజాగా ఈ ఘటనపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ స్పందిస్తూ చూనా నౌకదళ చర్యలు అత్యంత ప్రమాదకరమని ఆందోళ వ్యక్తం చేశారు. వారి చర్యల కారణంగా ఒకరు గాయపడ్డారని పేర్కొన్నారు. ఇటీవల అమెరికాలో జరిగిన అపెక్ సమ్మిట్‌లో ఈ అంశాన్ని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వద్ద ప్రస్తావించారా లేదా అనే అంశాన్ని మాత్రం అల్బనీస్ వెల్లడించలేదు.

దీనిపై స్పందిస్తూ.. నేను మీకు ఒక విషయం చెప్పదల్చుకొన్నాను. ఈ అంశాన్ని సరైన చోట సరైన విధంగా లేవనెత్తుతాము' అని వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై చైనా ప్రభుత్వం ఎటువంటి బహిరంగ ప్రకటన చేయలేదు. ఈ ఘటన చోటుచేసుకోవడానికి వారం ముందే ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ బీజింగ్‌లో పర్యటించి వచ్చారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న తీనరవ ఉద్రిక్తతలను తగ్గించే దిశగా ఈ పర్యటన చేపట్టారు. ఇక తాజ ఘటనతో మరోసారి విభేదాలు పెరుగుతాయా అన్నప్రశ్నకు ఆల్బనీస్ స్పందిస్తూ.. ఇరు దేశాలు ఎక్కడ సహకరించుకోగలవో అక్కడ కలసి పని చేస్తాము అదే ఎక్కడ విభేదించగవో అక్క విభేదిస్తామని తెలిపారు.

# పాక్‌కు గూఢచర్యం కేసులో మరో నేరగాడి అరెస్టు

**హైదరాబాద్, నవంబర్ 20, ప్రభాతవార్త:** వైజాగ్ కేంద్రంగా సాగిన పాకిస్తాన్ నిర్వహించిన గూఢాచర్యం కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) మరో నిందితుడిని అరెస్టు చేసింది. ఈ మేరకు ఎన్ఐఎ ఢిల్లీ అధికారులు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రక్షణ బలగాలకు చెందిన సమాచారంతో పాటు శ్రీహరికోటలో తయారయ్యే రాకెట్‌కు సంబంధించిన సమాచారాన్ని పాకిస్తాన్‌కు చెందిన నిఘా వర్గాలకు ఐఎస్ఐ ఏజెంట్ల ద్వారా చేరవేసిన గూఢచర్యం కేసులో ఇప్పటికే ఇద్దరు అరెస్టవడం తెలిసిందే. ముంబాయికి చెందిన అమన్ సలీం షేక్‌ను సోమవారం ఉదయం ఎన్ఐఎ అధికారులు అరెస్టు చేశారు. ఇదే సమయంలో మహారాష్ట్రలోని రెండు ప్రాంతాలతో పాటు అస్సాంలోని మరో చోట ఎన్ఐఎ దాడులు నిర్వహించింది. తాజా అరెస్టుతో ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్టయిన వారి సంఖ్య మూడుకు చేరింది. ఇంతకు ముందు ఇదే కేసులో ఇద్దరు అరెస్టవడం తెలిసిందే. ఈ కేసులో ఎన్ఐఎ మొదటి ఛార్జిషీట్ కూడా దాఖలు చేసింది. 2021లో పాకిస్తాన్ నిఘా వర్గాల అధికారులు వాడిన సెల్‌ఫోన్‌లోని సిం కార్డులను యాక్టివ్ చేసింది తాజాగా అరెస్టయిన అమన్ సలీం షేక్‌గా తేలింది.

దీనిపై 2021 జనవరి నెలలో ఎపి పోలీ సులు కేసు నమోదు చేశారు. ఈ కేసును 2023 జూన్ నెలలో ఎన్ఐఎ విచారణకు స్వీకరించింది. కాగా ఈ కేసులో తాజాగా అరెస్టయిన అమన్ సలీం షేక్ వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లను, మరికొన్ని పత్రాలను ఎన్ఐఎ అధికారులు జప్తు చేశారు.

## కిసాన్ సమ్మాన్ రూ.12వేలు ఇస్తాం: ప్రధాని మోడీ

**జైపూర్, నవంబరు 20:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో గెలుపే లక్ష్యంగా బిజెపి అంది వచ్చిన ఏ అవకాశాన్ని వదలండంలేదు. ఇప్పటికే మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎల్పీజీ సబ్సిడీ ఆఫర్‌ను ప్రకటించిన బిజెపి మరింత దూకుడు పెంచింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాజస్థాన్‌లోని హనుమాన్‌గఢ్‌లో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారర్యాలీలో మరో బిగ్ అనౌన్స్‌మెంట్ చేశారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు ప్రభుత్వం ఏటా రూ.12,000 ఇస్తుందని ఆయన ప్రకటించారు. రాజస్థాన్ బిజెపి రైతులనుంచి కనీస మద్దతుధరకు పంటలను కొనుగోలు చేస్తుందని, ఇందుకు అదనంగా బోనస్ ఇస్తుందని భరోసా ఇచ్చారు. రాజస్థాన్‌లో అధికంగాఉన్న పెట్రోల్ ధరలపై బిజెపి అధికారంలోకివస్తే సమీక్ష జరుపుతుందని కూడా హామీ ఇచ్చారు. పేదలను మోసం చేసేవాళ్లను కటకటాల వెనక్కి పంపుతామన్నారు. 200 మంది సభ్యులున్న రాజస్థాన్ అసెంబ్లీకి నవంబర్ 25న ఒకే విడతలో పోలింగ్ జరుగనుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయి.

21-11Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:52 AM Page 1



# కేతనకొండ హౌసింగ్ ప్రాజెక్టులో రూ.కోట్ల అవినీతి - సభ్యుల ఆరోపణ

**విజయవాడ, నవంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎన్టీఆర్ జిల్లా కేతనకొండ హౌసింగ్ ప్రాజెక్టులో చోటు చేసుకున్న రూ.కోట్ల అవినీతి జరిగినట్లు ఆ ప్రాజెక్టు సభ్యులు ఆరోపిస్తున్నారు.లెక్కలు ఈ హౌసింగ్ ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని పలువురు కోరారు.విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్ధ ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం సాధారణ సమావేశం నిర్వహించారు.ఇందుకు సంబంధించిన వివరాలు కేతనకొండ హౌసింగ్ ప్రాజెక్టు ప్రతినిధులు మీడియాకు విడుదల చేసారు.సమావేశంలో ఏపి తెలంగాణ నుంచి వచ్చిన సభ్యులు మాట్లాడుతూ రూ.12లక్షల నుంచి రూ.50లక్షల వరకు చెల్లించి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు.అయితే వారిని తాజాగా మళ్లీ గజానికి రూ.1500 చొప్పున చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.ఇది సరైన చర్య కాదని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఇలా చేయడం వలన ఒక్కో సభ్యుడిపై రూ.3లక్షల నుండి రూ.7లక్షల వరకు అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సంఘం అధ్యక్షుడు అడ్డాల సుబ్బరాజు స్పందిస్తూ తాను డైరెక్టర్లు అవినీతికి పాల్పడలేదన్నారు. కరోనా కారణంగా అంచనాలు తారుమారు కావడంతో ఈ దుస్థితి వచ్చిందని వివరించారు. సంఘం తనపై అభ్యంతరకరంగా ఫిర్యాదులు చేసిన 29 మంది సభ్యులపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సభ్యత్వం రద్దు చేయాలని తీర్మాన ప్రవేశపెట్టారు. దీనికి సభ్యులంతా వ్యతిరేకించారు. సభ్యులు కానివారు సమావేశానికి వచ్చారంటూ కొంతరు వాస్తవ సభ్యులు అడ్డుకున్నారు. దాంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.అయితే పోలీసుల జోక్యంతో సమస్య పరిష్కారమైంది.



# కార్తీక మాసం సందర్భంగా మహిళల దీపారాధనలు

**తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ, నదుల్లో పుణ్యస్నానాలు.. శివాలయాల్లో ప్రత్యేక పూజలు**

**నందిగామ, నవంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి :** కార్తీక మాసం సోమవారం కావడంతో వేకువ జామునే శైవాలయాలు,నదీ తీరాలు దీప శోభతో వెల్లివిరిసాయి.దాదాపు అన్నిన ప్రముఖ పుణ్యక్షేత్రాల్లోని శివాలయాలు కిటకిలాడాయి. వేకువజాము నుంచే గోదావరి, కృష్ణా నదుల్లో పుణ్యస్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరం, విజయవాడ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, తదితర ప్రాంతాల్లో భక్తుల రద్దీ నెలకొంది. నదుల్లో పుణ్యస్నానాల అనంతరం మహిళలు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలో పుష్కర ఘాట్, కోటిలింగాలఘాట్‌కు వేకువజాము నుంచే భక్తులు తరలివచ్చి శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇక కృష్ణానదిలో అయితే నది ఉత్త వాహినిగా ప్రవహించే ముక్త్యాలనుంచి విజయవాడ వరకు దాదాపు మూడు,నాలుగు కిలో మీటర్లు దూరంలో ఉండే పర వ్రతశ్రేణులపై వెంచేసియున్న ప్రాచీన శివాలయాలకు భక్తులు భారీగా తరలివచా ్చరు.గుడిమెట్ల, రామన్నపేట, కాసరబాదా, ముక్త్యా ల్లో శివాలయాల్లో భక్తులు నదుల్లో పుణ్య స్నానాల అనంతరం ప్రత్యేక పూజల చేసారు.ఇక ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలన్నింటి లోను మహిళలు ఆలయాలల్లో దీపారాధనలు చేసారు.

## విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో దుర్ఘటన బాధాకరం

**- భద్రతా చర్యల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం: లోకేష్**



**అమరావతి, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మత్స్యకారులకు చెందిన 40 బోట్లు, కోట్లాది రూపాయల మత్స్యసంపద అగ్నికిఆహుతి కావటం బాధకల్గించిందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొనాననరు.. అత్యంత సున్నితమైన షిప్‌యార్డు ప్రాంతంలో భద్రతాచర్యల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించటం దారుణమని తెలిపారు.. ఈ ప్రమాదంలో నష్టపోయిన వారంతా రెక్కాడితేగానీ, డొక్కాడని పేద మత్స్యకారులైనందున ప్రభుత్వం పెద్దమనసుతో స్పందించి వారికి కొత్తబోట్లు, మెరుగైన నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు.. అగ్నిప్రమాదంపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి, మరోసారి ఇటువంటివి పునారావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నానని లోకేష్ తెలిపారు.



# అక్రమ కేసులు చంద్రబాబు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవు

**కోర్టు తీర్పుతోనైనా జగన్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలి**

**మాజీ మంత్రులు ఆనంద్‌బాబు, నిమ్మకాయల చినరాజప్ప**

**చంద్రబాబుకు బెయిల్ మంజూరు సందర్భంగా పార్టీ కేంద్రకార్యాలయంలో సంబరాలు**

**అమరావతి, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** అక్రమ కేసులతో చంద్రబాబు నాయుడి ఆత్మస్థైర్యాన్ని జగన్‌రెడ్డి దెబ్బతీయలేరని టిడిపి నేతలు పేర్కొనాననరు.. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయటంపై టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో స్వీట్లు పంచి టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు నిలువెత్తు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.. ఈసందర్భంగా నేతలు మాట్లాడారు.. చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావటం సంతోకరమన్నారు. న్యాయస్థానాలపై పూర్తి నమ్మకంతోనే ఇన్ని రజులు అక్రమ కేసులపై పోరాడమని అన్నారు. తప్పుడుకేసులు న్యాయస్థానాల ముందు నిలబడవని జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకోవాలన్నారు.. జగన్‌రెడ్డి అక్రమ కేసులు చంద్రబాబు నాయుడి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవని అన్నారు. సంబంధం లేని ప్రతిదానికీ బాబును బాధ్యుడిని చేయలేరన్నారు. ఈ కేసులో ఆయన పాత్రపై కనీసం ప్రాథమిక ఆధారాలు కూడ లేవని కోర్టు స్పష్టం చేసిందన్నారు.. చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి ఇన్ని రోజులు గడిచినా, ఏ ఒక్క ఆధారమూ చూపలేకపోయారన్నారు.. కోర్టు తీర్పుతోనైనా జగన్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలన్నారు. వైకాపా అరాచక పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించి చంద్రబాబునాయుడిని సిఎంను చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు, మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, టిడిపి నేతలు కనపర్తి శ్రీనివాసరావు, మద్దిరాల మ్యానీ, మేకా శివప్రసాద్, పాతర్ల రమేష్, అజీ హసన్ బాషా, దామచర్ల శ్రీనివాసరావు, నల్లూరి మురళీకృష్ణ, ప్రేమ్‌కుమార్, బండారు వంశీ, వీరారెడ్డి, వడ్డేశ్వరం ప్రసాదరావు, వడ్డేశ్వరం రాజారావు, దుర్గారావు, చప్పిడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా చర్యలు లేకనే ఫిషింగ్ హార్బర్‌లో ప్రమాదం

### నిర్లక్ష్యంతో మత్స్యకారుల ప్రాణాలకు ముప్పుతేవద్దు: అచ్చెన్నాయుడు



**అమరావతి, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ ఫిషింగ్‌హార్బర్‌లో అగ్నిప్రమాదానికి భద్రతా చర్యలు లేకపోవటమే కారణమని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. వరుస ప్రమాదాలు జరగుతున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిన్నట్టు వ్యవహరిస్తోందని ఆరోపించారు.. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కార్మికులు, మత్స్యకారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదముందని అన్నారు. విశాఖలోని పలు పరిశ్రమల్లో ఇది వరకే ఎన్నో ప్రమాదాలు అగ్నిప్రమాదంలో 40కిపైగాబోట్లు దగ్ధమైనట్టు తెలిసిందని, బోట్లు కోల్పోయిన వారికి ప్రభుత్వమే కొతనత బోట్లు అందజేయాలన్నారు. మరోమారు అగ్నిప్రమాదాలకు తావులేకుండా ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

# 22న పుట్టపర్తి రానున్న రాష్ట్రపతి, గవర్నర్



**- భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, డిఐజి, ఎస్పి**

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి** భగవాన్ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీసత్యసాయి డీమ్డ్ యూనివర్శిటీ 42వ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు ఈ నెల 22వ తేది పుట్టపర్తి చేరుకోనున్నారు. అధికారిక ప్రకటన మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కంటే ముందుగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సతీసమేతంగా ఈ నెల 21 మంగళవారం రోజున గన్నవరం విమానాశ్రయం నుండి బెంగుళూరు కెపేగౌడ విమానాశ్రయం చేరుకొని, ఆరోజురాత్రి బెంగుళూరు లాల్‌బాగ్‌రోడ్డులోని రంకాపార్క్ అపార్ట్‌మెంట్స్ లో బసచేయనున్నరు. 22వ తేది ఉదయం 10:00 గంటలకు అక్కడి నుండి బయలుదేరి రోడ్డు మార్గం గుండా చిలమత్తూరు మండలంలోని రక్ష అకాడమీకకి 11:45 గంటలకు చేరుకుంటారు. అక్కడ కొద్దిసేపు విశ్రాంతి అనంతరం 12:00 గంటలకు రక్షా అకాడమీ నుండి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు పుట్పటర్తి ప్రశాంతి నిలయం చేరుకోనున్నారు. అక్కడ శాంతిభవన్ అతిథి గృహం నందు మధ్యాహ్నభోజనం ముగించుకొని 02:15 గంటలకు భారత రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటుండంతో రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకోనున్నారు. మధ్యాహ్నం 02:45 గంటలకు రాష్ట్రపతికి స్వాగతం పలికి అక్కడి నుండి రాష్ట్రపతితో పాటు రోడ్డు మార్గం గుండా ప్రశాంతి నిలయం చేరుకొని భగవాన్‌సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకోనున్నారు. ప్రశాంతి నిలయంలో జరిగే 42వ స్నాతకోత్సవ వేడుకలలో రాష్ట్రపతి, గవర్నర్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొననున్నారు. సాయంత్రం 04:15 గంటలకు స్నాతకోత్సవం ముగిసిన వెంటనే 04:20 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం బయలుదేరి వెళ్ళి అక్కడ 04:30 గంటలకు రాష్ట్రపతికి గవర్నర్ వీడ్కోలు పలకనున్నారు. అక్కడి నుండి గవర్నర్ తిరిగి ప్రశాంతి నిలయం చేరుకొని శాంతిభవన్ అతిథి గృహంలో విశ్రాంతి తీసుకోనున్నారు. అటుపిమ్మట సాయంత్రం 05:30 గంటలకు ప్రశాంతి నిలయం నుండి రోడ్డు మార్గం గుండా బయలుదేరి రాత్రి 06:30 గంటలకు చిలమత్తూరు మండలంలోని రక్ష అకాడమీకి చేరుకుంటారని అధికారులు తెలియజేశారు. అక్కడ 15 నిమిషాలు ఉండి రాత్రి 06:45 గంటలకు అక్కడి నుండి బయలుదేరి బెంగుళూరులోని జయమహల్ మేయిన్‌రోడ్డులో గల ఛాముండిహోటల్స్ లోని చామరవజ్ర మాణిక్యకు బయలుదేరి వెళ్ళనున్నట్లు అధికారులు తెలియజేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు భగవాన్‌సత్యసాయి 98వ జయంతి ఉత్సవాలలో భాగంగా పుట్టపర్తి రానుండడంతో ఏర్పాట్లను జిల్ల కలెక్టర్ పి.అరుణ్‌బాబు, డిఐజిలు ఆర్.ఎన్. అమ్మడిరెడ్డి, రవిప్రకాష్, ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డితో పాటు ఎఎస్ఎల్ అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# నేడు తడలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం

**- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌చే పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభం**

**- మాంబట్టు పారిశ్రామికవాడ సమీపంలో సభా వేదిక**

**- ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు**



**తడ, నవంబర్ 20 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవంలో పాల్గొంటున్నారు. తిరుపతి జిల్లా తడ మండలంలో.. ప్రత్యేకించి పులికాట్ సరస్సు అభివృద్ధి కోసం పూడిక తీత పనులకు ఆయన శ్రీకారం చుట్టనున్నారు. సరిగ్గా ఏడాది క్రితం ఇక్కడ మత్స్యశాఖ అధికారులు కనీసం మత్స్యకార దినోత్సవాన్ని జరపలేదు. ఏడాదిలోనే ఎంతో మార్పు వచ్చింది. ఏకంగా ముఖ్యమంత్రి ఈ ప్రాంతానికి వస్తుండటం విశేషం. తిరుపతి జిల్లా తడ మండలం పరిధిలో పులికాట్ సరస్సు విస్తరించి ఉంది. ఈ సరస్సులో ఎప్పుడూ నీళ్ల ఉండేలా మత్స్యకారులకు చేయూతనిచ్చేందుకు సముద్రం నుంచి డ్రెజ్జింగ్ ద్వారా నీటిని రప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేశాయి. మత్స్యకారులను ఈ ప్రాంతంలో పులికాట్ జాలర్లుగా పిలుస్తున్నారు. సూళ్లూరుపేట ఎస్సీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గంలో గెలుపోటములను శాశించే ఓటర్ల సంఖ్య ఈ పులికాట్ జాలర్లకు ఉంది. జాలర్లను తమ బుట్టలో వేసుకునేందుకు ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తుంటాయి. వారి సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు గతంలో ఎన్నోసార్లు ప్రకటించిన కొన్ని పనులకు నిధులు మంజూరు కాలేదు. అయితే ఈ సారి ఏకంగా వందకోట్లకు పైగా నిధులు మంజూరైనట్లు ప్రకటించారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో భారీ శిలఫలకాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, కాకాణి గోవర్ధన్‌రెడ్డితో పాటు మరికొన్ని శాఖల మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఛైర్మన్లు, అధికార వైసీపీ ప్రముఖ నాయకులు, తిరుపతి, నెల్లూరు జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. సోమవారం మాంబట్టు వద్ద ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఎప్పుడూ పర్యవేక్షించే తలసిల రఘురామ్‌తో పాటు జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి తదితరులు పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ ట్రయల్ నిర్వహించారు.

# అంగన్వాడీల డిమాండ్లు నెరవేర్చాలి - మాజీ ఎమ్మెల్యే బండారు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 20, ప్రభాతవార్త :** అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు డిమాండ్ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట బస్టాండ్ సెంటర్లో సోమవారం తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సత్యానందరావు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల డిమాండ్లు న్యాయపరమైనవని జగన్ ప్రభుత్వం తక్షణమే వాటిని పరిష్కరించి వారికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు టిడిపి మద్దతుగా ఉంటుందని, అవసరమైతే వారితో కలిసి పోరాటం చేయడానికైనా సిద్ధంగా ఉన్నాయమని సత్యానందరావు తెలిపారు.

# తిరుమల సమాచారం



## ఆ పదిరోజులు రాజ్యాంగబద్ధమైన పదవుల్లో వారికే విఐపి బ్రేక్ దర్శనాలు

**డిసెంబర్ 23నుంచి 2024 జనవరి 1వరకు వైకుంఠద్వార దర్శనం**

**సాధారణ సర్వదర్శనాలు, ప్రత్యేక దర్శనాలు రద్దు**

**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పదిరోజుల పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం దర్శన టిక్కెట్లు,టోకెన్లు ఉన్న సామాన్యభక్తులతో బాటు రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్న వారికే విఐపి బ్రేక్ దర్శనాలు జారీ చేసేలా తిరుమల తిరుపతి దేవస్థానమ్ నిర్ణయించింది. ఇతరుల నుండి పది రోజులపాటు విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడదని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. డిసెంబర్ 23వతేదీ నుండి 2024 జనవరి 1వతేదీ వరకు తిరుమల ఆలయంలో పదిరోజులు వైకుంఠద్వారాలను తెరచి ఉంచుతారు. ఈదర్శనాలకు సంబంధించి తిరుమలలో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, వసతులు, దర్శనం అమలు విషయాలపై సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్య భవనంలో అధికారులతో ఇఒ సమీక్షించారు. వైకుంఠద్వార దర్శనాలకు వచ్చే సామాన్య భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల్లో సిబ్బంది అప్రమత్తంగా పనిచేసేలా అధికారులు సూచనలు చేయాలని ఆదేశించారు. నిఘాభద్రత అధికారులు పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాలతో బాటు తిరుపతిలోని తొమ్మిదిప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న సర్వదర్శనం కౌంటర్ల వద్ద భద్రత,భక్తుల రద్దీ క్రమబద్దీకరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తల్లిదండ్రులతో బాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ,రక్షణ సిబ్బందికి ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దుచేసినట్లు ఇఒ తెలిపారు. భక్తులు క్యూలైన్లలో గంటలతరబడి వేచివుండ కుండా నివారించేందుకు భక్తులకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నామన్నారు. ఈ టోకెన్లు డిసెంబర్ 22వతేదీ నుండి మంజూరు చేస్తామన్నారు. భక్తుల కోసం 7లక్షల లడ్డూలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కల్యాణ కట్టలో తగినంతమంది క్షురకులను అందు బాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## కపిలేశ్వర ఆలయంలో కాలబైరవ హోమం



**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న ప్రముఖ శైవాలయం తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో సోమవారం కాలభైరవహోమం వేడుకగా జరిగింది. కార్తీకమాస ఉత్సవాలు, హోమాలు లో భాగంగా డిసెంబర్ 12వతేదీ వరకు పలు ప్రత్యేక పూజలు జరిపిస్తున్నారు. సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు యాగశాలలో పూజ ,అష్టభైరవ హోమం. మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాశాంతిఅభిషేకం, కాలభైరవ మూలవర్లకు కలశాభిషేకం, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం నవగ్రహకలశస్థాపన, పూజ,జపం, హోమం, విశేషదీపారాధన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్ర బాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## పురాతన కళలను కాపాడేలా పార్వేట మండపం పునరుద్ధరణ

**ఉత్తరాదిమఠం పీఠాధిపతి సత్యాత్మతీర్థస్వామి**

**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలపుణ్యక్షేత్రంలోని పాపవినాశనం మార్గంలో ఉన్న పార్వేటమండపం రాజుల కాలంలో నిర్మించినట్లే పురాతన కళాఖండాలను పునరుద్ధరణ సమయంలోనూ వినియోగించారని ఉత్తరాదిమఠం పీఠాధిపతి సత్యాత్మతీర్థస్వామి తెలిపారు. పురాతన కళలను కాపాడేలా పార్వేట మండపాన్ని చక్కగా పునరుద్ధరణ చేయడం టిటిడి నైపుణ్యమన్నారు. గతంలో రాజుల కాలంలో నిర్మించిన ఈ మండపం శిధిలావస్థకు చేరుకోకముందే పరిశీలించి పునరుద్ధరణ చేయడం అభినందనీయమని సత్యాత్మతీర్థస్వామి ప్రశంసించారు. ఇటీవల బిజెపి నాయకులు పార్వేట మండపం పునరుద్ధరణ సమయంలో పాతకళాఖండాలను నిర్వీర్యం చేశారనే ఆరోపణలపై టిటిడి అధికారుల విజ్ఞప్తి మేరకు ఉత్తరాదిమఠం పీఠాధిపతి సత్యాత్మతీర్థస్వామి సోమవారం తిరుమలలోని పార్వేట మండపాన్ని సందర్శించారు.

# దర్శనాల మోసగాడు అరెస్టు




**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ప్రోటోకాల్ దర్శనాల పేరుతో భక్తులను నమ్మించి మోసగించిన దళారీ కర్నాటక బెంగుళూరు యలహంకకు చెందిన హెచ్.మారుతి(29)ని తిరుమల 2టౌన్ పోలీసులు అరెస్టుచేశారు. భక్తులను పలు రకాలుగా బోర్డు మెంబర్ పేరుతో నకిలీ మొబైల్‌నంబర్‌ను వినియోగిస్తూ వారికి శ్రీవాణి బ్రేక్ దర్శనాలు, లైఫ్‌టైమ్ డోనార్ టిక్కెట్లు, వస్త్రం టిక్కెట్లు ఇప్పిస్తానని నమ్మించి బురిడీకొట్టించాడు. దర్శనాల పేరుతో కర్నాటకకు చెందిన నలుగురు వ్యక్తులకు శ్రీవాణి టిక్కెట్లు ఇప్పిస్తానని 42వేలు రూపాయలు, అలాగే బళ్ళారికి చెందిన న్యాయవాది వద్ద 28లక్షలు రూపాయలు తీసుకుని లైఫ్‌టైమ్ డోనార్‌టిక్కెట్లు ఇప్పిస్తానని మోసం చేశాడని తిరుమల 2టౌన్ ఎస్ఐ సాయినాథచౌదరి తెలిపారు. గతంలో ఇతను ఓ బోర్డు సభ్యుడి పిఆర్ఒగా వ్యవహరించడం, ఆ తరువాత భక్తులను ఆయన పేరుతో నమ్మించి మోసం చేసేవాడని తెలిపారు. దీనిపై బాధితుల ఫిర్యాదుతో కర్నాటకలో, తిరుమలలో పోలీసు కేసులు నమోదు చేయడంతో సోమవారం అరెస్టుచేశామని తెలిపారు. ఎవరైనా భక్తులను పిఆర్ఒల పేరుతో దర్శనాలు ఇస్తామని చెప్పి మోసంచేయడానికి ప్రయత్నిస్తే నమ్మవద్దని, అలాంటి వారి సమాచారం అందించాలని కోరారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం, 21 నవంబర్, 2023


# ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యం

**-నగర మేయర్ హరివెంకటకుమారి**




విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే వైయస్సార్ ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె 3వజోన్ 19వ వార్డు పరిధిలోని లాస్యన్స్ బే బీచ్ పార్కునకు సుమారు 36.53లక్షల వ్యయంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణతో కలసి శంకు స్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి చెందుతున్న నగరాలలో విశాఖ ఒకటిని ఇక్కడ ప్రజలకు మౌలిక వస్తువుల కల్పనలో వైయస్సార్ ప్రభుత్వం అధిక శాతం నిధులు ఖర్చు పెట్టి అభివృద్ధి పనులు చేపడుతుందని తెలిపారు. అలాగే సీఎం జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. లాసెన్స్ బే బీచ్ పార్కును అభివృద్ధి చేయి నిమిత్తం 36.53 లక్షల రూపాయలు వెచ్చించి -మిగతా 11లో

## ఫిషింగ్ హార్బర్ ఘటనపై ఎంపీ జీవీఎల్ దిగ్భ్రాంతి

**-కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలతో సంప్రదింపులు**

**-నష్ట వివరణ, తగిన సహాయం కోసమై విన్నపం**



విశాఖపట్నం, నవంబర 20, ప్రభాతవార్త

విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన ఘటన దురదృష్టకరం, అటు బోట్లను ఇటు ఉపాధిని కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు అండగా ఉంటాను.. ఇప్పటికే ఈ విషయాన్ని కేంద్ర మత్స్యశాఖ మంత్రి పురుషోత్తం రూపాలకి వివరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కేంద్ర మత్స్యకార మంత్రిత్వ శాఖ మంత్రి పురుషోత్తం రూపాలకి జరిగిన సంఘటన గురించి వివరించారు. మంగళవారం ఉదయం ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలో బాధిత కుటుంబాలతో బాధిత మత్స్యకారులతో సమావేశం నిర్వహించి వారికి తగిన సహాయం కోసమై తోడుగా నిలబడతాను. వీలైనంతా త్వరగా వారి స్పందన కొరకై ప్రయత్నిస్తాను. జరిగిన దురదృష్టకర సంఘటనలను విపత్తుగా పరిగణించి రాష్ట్రప్రభుత్వ విపత్తు నివారణ నిధులతో కేంద్రం వాటా తొంబై శాతం ఉన్నందున ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ అజమాయిషీలో నున్న విపత్తు నివారణ నిధుల నుంచి నష్టపోయిన బోట్ల యాజమానులకు వెంటనే నష్టపరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేస్తున్నాను. కేంద్ర నుంచి కూడా చేయగల సహాయంపై పూర్తిస్థాయి ప్రయత్నం చేస్తాను.

# విశాఖ నగరానికి ఉజ్వల భవిష్యత్


11లో

**-నీతి ఆయోగ్ స్పెషల్ సెక్రటరీ అన్నారాయ్**

**- విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా బీచ్, టెంపుల్ టూరిజంపై ప్రత్యేక దృష్టిసారించాలి**

**- విశాఖ వేదికగా గ్రోత్ హబ్ ప్రాంతీయ సదస్సు**

**- అభివృద్ధి అంశాలు, భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించిన కోస్తా జిల్లాల కలెక్టర్లు, పరిశోధకులు**

# ఫిషింగ్ హార్బర్‌లో భారీ అగ్నిప్రమాదం

**- పోలీసుల అదుపులో యూట్యూబర్...? 50 బోట్లు పూర్తిగా దగ్ధం... మరో 40 వరకు ధ్వంసం - సుమారు రూ. 40 కోట్ల ఆస్తినష్టం**

**- రోడ్డున పడ్డ వందలాది మత్స్యకార కుటుంబాలు - ప్రమాదంపై సీఎం జగన్ దిగ్భ్రాంతి... దర్యాప్తుకు ఆదేశం - లోకల్ బాయ్ యూట్యూబర్ పనిగా అనుమానాలు**


11లో


## దామా చారిటబుల్ ట్రస్ట్ అధినేత సహకారంతో ఉచిత వైద్యశిబిరం




విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

శ్రీ కాశీ అన్నపూర్ణా దేవి సమేత విశ్వేశ్వర దేవాలయం మాతృశ్రీ నగర్ కూర్మన్న పాలెం నందు దామా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్‌లో ముఖ్య అతిథులుగా విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ ఎముక ఖనిజ సాంద్రత, రక్తపోటు కంటి పరీక్ష డాక్టర్ కన్సల్టేషన్ ఉచితంగా నిర్ధారణ పరీక్షలు చేసి అవసరమైన వారికి మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు.

## ఫిషింగ్ హార్బర్ బాధితులను ఆదుకోవాలి

**- విశాఖ పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి శ్రీభరత్**

విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

ఫిషింగ్ హార్బర్‌లో ఆదివారం రాత్రి చోటు చేసుకున్న అగ్నిప్రమాదంపై తెలుగుదేశం పార్టీ విశాఖప ట్నం పార్లమెంట్ ఇన్చార్జి ఎం. శ్రీభరత్ స్పందించారు. బాధితులైన బోటు యజమానులు మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం తరపున తక్షణ సాయం అందించాలన్నారు. అర్ధరాత్రి సమయంలో ప్రమాదం చోటు చేసుకోవడం బాధాకారమన్నారు ఘటనపై వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ చేశారు తెలుగుదేశం పార్టీ తరపున మత్స్యకారులకు అండగా ఉంటామని వారి తరపున పోరాడుతామని హామీ ఇచ్చారు. ఈయనతో పాటు కార్యకర్తలు, తదితరులున్నారు.



# బిఆర్‌టిఎస్ బాధితులకు న్యాయం చేస్తా : ముత్తంశెట్టి


11లో


## ఫిషింగ్ హార్బర్లో అగ్నిప్రమాదం దారుణం

**-టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**



విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

విశాఖ ఫిషింగ్ హార్బర్లో జరిగిన అగ్నిప్రమాదంలో మత్స్యకారులకు చెందిన 40 బోట్లు, కోట్లాది రూపాయలు మత్స్యసంపద అగ్నికి ఆహుతికి కావడం బాధ కలిగించింది అత్యంత సున్నితమైన షిప్‌యార్డు ప్రాంతంలో భద్రతా చర్యల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దారుణం అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఈప్రమాదంలో నష్టపోయిన వారంతా రెక్కాడితే గానీ డొక్కాడని పేద మత్స్యకారులైందున ప్రభుత్వం పెద్దమనుసు తో స్పందించి వారికి కొత్తబోట్లు మెరుగైన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. అగ్నిప్రమాదంపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి మరోసారి ఇటువంటివి పునరావృత్తం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

## యలమంచిలిలో సామాజిక సాధికారిక బస్సుయాత్ర


11లో

## మళ్లీ మనమంతా జగన్‌ను సీఎం చేయాలి

**-వైసిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి**


11లో

## నిజం గెలిచింది..
# న్యాయం నిలిచింది

**-మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త

నిజం గెలిచింది...న్యాయం నిలిచింది టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు బెయిల్ మంజూరు కావడం హర్షణీయమని మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు పేర్కొన్నారు. చంద్రబాబు బెయిల్ మంజూరు అంశం సర్వసాధారణమైన రాజ్యాంగ హక్కు..ఇప్పటికే ఇది కాలాతీతం అయ్యిందన్నారు. లక్షలాది మంది ప్రజల ఆశలు ఫలించాయన్నారు. రేయింబవళ్ళు ప్రజల కోసమే పరితపించే ప్రజా నేతకు పూర్తిస్థాయిలో బెయిల్ రావడం ఇదే ప్రజా గెలుపునకు మొదటి సంకేతం.. ఆంధ్రరాష్ట్రానికి శుభసూచికమన్నారు. సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న క్వాష్ పిటిషన్ జడ్జిమెంట్‌లో కూడా ఇలాంఇ ఫలితమే వస్తుందన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఇక ఈనెల 29వ తేదీ నుంచి ప్రజల మధ్యకు ప్రజానేత ఇక ఆట మొదలౌతుందని ఆనందాన్ని వ్యక్తం చేసారు.

## కార్పొరేట్ విద్య అందాలంటే జగనన్న కావాలి

**- భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తంశెట్టి**


11లో

11లో

## ఘనంగా
# తొలి కార్తీక సోమవారం

**- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు**

**-వేకువ జామునుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకములు**

# చిన్నారి సజీవ దహనం

**- చింతపల్లి మండలం అన్నవరంలో ఘటన**

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

10లో

## ఘనంగా కార్తిక మాసం మొదటి సోమవారం పూజలు

అరకులోయ, నవంబర్ 20, ప్రభాతవార్త:



అరకులోయ లోని శ్రీ భ్రమరాంబ సహిత మల్లేశ్వర స్వామి దేవాలయం (శివాలయం) లో సోమవారం కార్తిక మాసం మొదటి సోమవారం పూజలు భక్తి, శ్రద్ధలతో కన్నుల పండగగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు వెంకన్న ఆద్వర్యంలో శివాలయంలో పూజలు జరిగాయి. కార్తిక మాసం మొదటి సోవారం కావడంతో భక్తులు శివాలయాలకు అదిక సంఖ్య లో తరలి వెళ్ళారు. దీంతో శివాలయం భక్తులతో కిటకిట లాడింది. కాగా కార్తీక మాసం సందర్బంగా శివాలయంలో వేకువ జాము నుండి ప్రత్యేక పూజలు జరుగుతాయని అర్చకులు వెంకన్న విలేకరులకు తెలియజేసారు.



## 10లీటర్ల నాటుసారాతో వ్యక్తిఅరెస్టు

### నిర్మూలనకు పటిష్టచర్యలు-కొయ్యూరుఎస్ఐ రాజారావు

కొయ్యూరు, నవంబర్20, ప్రభాతవార్త

నాటుసారా నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కొయ్యూరు ఎస్ఐ రాజారావు తెలిపారు. ఇందులోభాగంగా పలుగ్రామా ల్లోని బట్టీలపై ముమ్మరదాడులు నిర్వహిస్తూ బెల్లంపులుపు ధ్వంసంచేస్తున్నామని, తయారీసామాగ్రిని స్వాధీనం చేసుకుంటు న్నామని తెలిపారు. ఇందులోభాగంగా ముందస్తు సమాచారంమేరకు సూరేంద్రపాలెం గ్రామశివారులో దాడులు నిర్వహించి, నాటుసారా తయారీచేస్తున్న గ్రామానికిచెందిన ఈరోజునూకరాజును 10లీటర్ల సారాతో పట్టుకున్నట్లు వివరించారు. అటుపై నిందితునిపై కేసునమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్టు ఆయన తెలిపారు. జిల్లాఎస్పీ ఆదేశాలమేరకు కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో ఆపరేషన్‌పరివర్తనలో భాగంగా నాటుసారా నిర్మూలనకు నడుంబింగించినట్టు ఎస్ఐ వివరించారు.

## అల్ట్రా-లగ్జరీ గేటెడ్ అపర్ణగ్రీన్ స్కేప్స్ ప్రారంభం

జగదాంబ, నవంబర్ 19, ప్రభాతవార్త

దక్షిణ భారతదేశంలో ప్రముఖ రియల్ ఎస్టే డెవలపర్ అయిన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదులోని కొంపల్లిలో ఉన్న తమ ఆల్ట్రా-లగ్జరీ రెసిడెన్సియల్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టు అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్, హైదరాబాద్‌లోని కొంపల్లిలో ఉన్న తమ అల్ట్రా-లగ్జరీ రెసిడెన్సియల్ గేటెడ కమ్యూనిటీప్రాజెక్ట్ అపర్ణగ్రీన్ స్కేప్స్‌ను ప్రారంభించినట్టు ప్రకటించింది. ఈ ప్రత్యేకమైన గేటెడ్ కమ్యూనిటి 13 ప్లస్ ఎకరాల విస్తీర్ణంలోఉంది, 768 ప్రీమియం అపార్టమెంట్లు 3,4 మరియు 5బిహెచ్‌కె విశాలమైన లేఅవుట్‌లతో 3356 చదరపు అడుగులు నుండి 5100 చ.అ విస్తీర్ణంలో ఉంటాయి. ఈ ప్రారంభంతో అపర్ణ కన్‌స్ట్రక్షన్స్, తమ కార్యకలాపాలు ప్రారంభం నుండి60 కంటే ఎక్కువ రెసిడెన్సియల్‌ప్రాజెక్టులను విజయవంతంగా ప్రవేశపెట్టిన ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎస్ రెడ్డి వివరాలు వెల్లడించారు.

## నిభందనలు పాటించండి, రికార్డులు కలిగి ఉండండి



### వాహన చోదకులకు రవాణా శాఖ కౌన్సిలింగ్ - సందర్శిత ప్రాంతాలు వద్ద ముమ్మర తనిఖీలు

అరకులోయ, నవంబర్ 20, ప్రభాతవార్త:

వాహన చోదకులు తప్పని సరిగా నిభందనలు పాటించాలని, వాహనాలకు సంబందించిన రికార్డులు కలిగి ఉండాలని రవాణా శాఖ కౌన్సిలింగ్ నిర్వహి స్తుంది. ఈ మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా రవాణా శాఖాదికారి లీలా ప్రసాద్ ఆదేశాల మేరకు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె వాసు ఏఎస్ఆర్ జిల్లా సందర్శిత ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ, వాహన చోదకులకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. దీనిలో బాగంగా సోమవారం అరకులోయ లో ముమ్మర వాహన తనిఖీలు చేపట్టిన ఎంవిఐ వాసు వాహన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్బంగా తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లా అదికారుల ఆదేశాల మేరకు సందర్శిత ప్రాంతాలు వద్ద వాహన చోదకులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం నాడు సందర్శిత ప్రాంతాలు వద్ద వాహన తనిఖీలు చేపట్టి, కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. అరకులోయ తో పాటు ప్రము ఖ సందర్శిత ప్రాంతమైన బొర్రా గుహలు, ఇతర సందర్శిత ప్రాంతాలు వద్ద ఇప్పటికే వాహన తనిఖీ లతో పాటు అక్కడ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. వాహన చోదకులు తప్పని సరిగా నిభందనలు పాటించి, రికార్డులు కలిగి ఉండాలని, అలాగే తమ వాహనాన్ని మితి మీరిన వేగం తో నడపరాదన్నారు

## సమస్యలు పరిష్కారం కోరుతూ డిసెంబర్ 8 నుండి అంగన్వాడీలు నిరవదిక సమ్మె

అరకులోయ, నవంబర్ 20, ప్రభాతవార్త:



అంగన్‌వాడీలకు వేతనాల పెంపు, గ్రా ట్యూటి, పెన్షన్ అమలు తో పాటు ఇతర సమస్యలును పరిష్కారం చేయాలని కోరుతూ వచ్చే నెల 8 వ తేదీ నుండి అంగన్వాడీలు నిరవధిక సమ్మె బాట పడుతున్నట్లు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి నాగమ్మ, ప్రాజెక్ట్ నాయకులు రాధా, భారతి, నిర్మల, భవాని, గౌరమ్మ, సీత తదితరులు తెలిపారు. సోమవారం విలేకరులతో వారు మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలు పరిష్కారం కోరుతూ గతంలో పలు దఫాలుగా అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోయిందని, దీంతో తప్పని సరి పరిస్థితుల్లో డిసెంబర్ 8 నుండి అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు తెలియజేసారు. ఈమేరకు సమ్మె నోటీసులు కూడా అందజేసామన్నారు. ఎలక్షన్ కంటే ముందు ఇచ్చిన హామీని అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యూటీని రాష్ట్రంలో అమలు చేయాలని, రాష్ట్రంలో ఉన్నటువంటి మినీ సెంటర్లన్నింటిని మెయిన్ సెంటర్లుగా మార్చాలని, అంత వరకు మెయిన్ టీచర్లకు ఇచ్చేంత వేతనం ఇవ్వాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాని, రిటైర్మెంట్ బెనిఫిట్ ను 5 లక్షలకు పెంచాలన్న తదితర డిమాండ్లు నెరవేర్చాలని అంగన్వాడీలు నిరవధిక సమ్మె బాట పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

## అరకులోయ లో వైసిపి నాయకులతో వైవి సుబ్బారెడ్డి సమావేశం వాయిదా

### హుకుంపేట సామాజిక సాధికార బస్సు యాత్ర తేదిని త్వరలోనే ప్రకటిస్తాం : ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ



అరకులోయ, నవంబర్ 20, ప్రభాతవార్త:

అరకులోయ లో నేడు వైసిపి నాయకులు, కార్యక ర్తలతో నేడు జరగాల్సిన వైస్సార్సీపీ ఉత్తరాంధ్ర సమన్వయ కర్త వైవి సుబ్బారెడ్డి సమావేశం వాయిదా పడినట్లు స్థానిక శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అరకులోయలో వైవి సుబ్బారెడ్డి ప్రత్యేక సమావేశం తాత్కాలికంగా వాయిదా పడినట్లు తెలిపారు. తిరిగి సమావేశం ఎప్పుడు నిర్వహించేదో త్వరలోనే తెలియపరుస్తామన్నారు. అదే విదంగా అరకులోయ నియోజకవర్గం పరిధిలోని హుకుంపేట లో ఈ నెల 30 వ తేదిన జరగాల్సిన సామాజిక సాధికార బస్సు యాత్ర కూడా వాయిదా పడినట్లు తెలిపారు. బస్సు యాత్ర కూడా ఎప్పుడు జరుగుతుందో వివరాలను త్వరలో తెలియపరుస్తామన్నారు. కాగా నాలుగున్నరేళ్లగా వైసిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల హృద యా ల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ముఖ్యమంత్రి జగనన్న నేతృత్వంలో గిరిజన ప్రాంతాలు ప్రగతి బాట పడుతున్నాయని, మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయని తెలియపరిచారు. అరకులోయ నియో జకవర్గంలో రహదారులు, వంతెనలు నిర్మాణాలు జోరుగా జరిగాయని, సెల్ టవర్లు నిర్మాణాలు వేగవం తంగా జరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుత సంక్షేమ పధకాలతో పాటు, కొత్త పధకాలు రావా లన్నా తిరిగి జగనన్న ముఖ్యమంత్రిగా రావాలన్నారు. ఈ సమావేశంలో వైసిపి సీనియర్ నాయకులు శెట్టి అప్పాలు, వైస్ ఎంపిపి కె రామన్న, నగేష్, రమేష్, ముఖీ చిన సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా 'గడపగడపకు మనప్రభుత్వం'

### కొండగోకిరి సచివాలయం ప్రారంభం-నడింపాలెంలో 'వై ఎపి నీడ్స్ జగన్'

కొయ్యూరు, నవంబర్20, ప్రభాతవార్త



సోమవారం మండలంలోని నడింపాలెం గ్రామసచివాలయం పరిధిలోని కాట్రగెడ్డ, బట్టపనుకుల, గన్నెర్లపాలెం, తీగలమెట్ట, గాంకొండ, నడింపాలెం, నల్లగొండ, దిబ్బలపాలెం గ్రామాల్లో 'గడపగడపకు మనప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి 328గడపగడపలను సందర్శించి స్థానిక సమస్యలను అడిగితెలుసుకున్నారు. సంక్షేమం,అభివృద్ధిని సమపాళ్లలో అమలుచేస్తున్న సిఎంజగన్‌ను మరలా 2024 సార్వత్రిక ఎన్నికలలోనూ ఆశీర్వదించాలని కోరారు. ఎటువంటి రాజకీయ,మత, కుల,వర్గ, ప్రాంతభేదా భిప్రాయలు లేకుండా అర్హులందరికి సంక్షేమపధకాలు అందించిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. అంతకుముందు మండలంలోని కొండగోకిరి సచివాలయభవనాన్ని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ-ప్రజలకు సచివాలయసేవలు అందించటంలో ఎటువంటి నిర్లక్ష్యంతగదని, సేవలు అందించడంలో నిర్లక్ష్యంచేస్తున్నట్టు ప్రజలనుండి ఫిర్యాదులువస్తే సహించేదిలేదని ఆమె హెచ్చరించారు. మండలంలోని ఇప్పటికి 14గ్రామసచివాలయభవనాల నిర్మాణాలు పూర్తిచేసి,ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే నడింపాలెంలో నిర్వహించిన 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి మాట్లాడుతూ-రాష్ట్రంలోనూ, పాడేరు నియోజకవర్గంలోనూ, మండలంలోనూ ప్రజలనాడినిబట్టి రాష్ట్రానికి మరలా సిఎంగా జగనే కావాలనే ధోరణి కనబడుతోందన్నారు. వేర్వేరుగా సాగిన ఈ మూడుకార్యక్రమాల్లో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, ఎంఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటి నూకాలమ్మ, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, జెసిఎస్‌కన్వీనర్ బండిసుధాకర్, జిల్లాగ్రీవెన్‌సెల్ అధ్యక్షులు గొడ్డేటిమహేష్, జిల్లాఎగ్జిక్యూటివ్‌మెంబర్ సీలాపుసూరిబాబు, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, పిఎసిఎస్‌చైర్మన్ సుమర్లసూరిబాబు, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్లసరస్వతి, మండలమహిళా అధ్యక్షులు సద్దాసావిత్రి, సర్పంచులు కె.పెంటమ్మ, సత్యనారాయణ, శోభన్, రీమెలశ్రీను, వెంకటలక్ష్మి, రాజకుమారి, ఈ.సత్యనారాయణ, నూకరత్నం, పొట్టికశ్రీను, వెలమలరమణ, సోషల్‌మీడియాకన్వీనర్ గాడిఅచ్చిరాజు, ఎంపిటిసిలు బిడిజనఅప్పారావు, అలాగే నేతలు పాటిశేఖర్, తిరుపతి , సెగ్గెనూకాలమ్మ, బాలకృష్ణ, లోకులసోమగాంధీ, పనసలవెంకటలక్ష్మి, అలాగే మండలస్థాయి అధికారులు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు,కన్వీనర్లు పాల్గొన్నారు.

## వేగంకన్నా..ప్రాణం మిన్న..!

### రోడ్డుప్రమాదాల నివారణకు చర్యలు-ఎస్ఐ రాజారావు

కొయ్యూరు, నవంబర్20, ప్రభాతవార్త



వేగంకన్నా, ప్రాణంమిన్న'అని ప్రతీఒక్క వాహనచోదకుడు నిబంధనలు పాటించి, రోడ్డుప్రమాదాల నివారణకు సహకరించాలని కొయ్యూరు ఎస్ఐ రాజారావు కోరారు. ఇటీవలకాలంలో రోడ్డుప్రమాదాలు పెరుగుతున్నందుకున వాటిని నియంత్రించేందుకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. ఇందులోభాగంగా ప్రమాదకరమలుపులవద్ద స్పీడ్‌బ్రేకర్లను ఏర్పాటుచేస్తూనే, హెచ్చరికబోర్డులు పెడుతున్నట్టు వివరించారు. ఇందులోభాగంగా సోమవారం మండలంలోని వెలగలలెం నుండి చింతపల్లివెళ్లే ఘాట్‌రోడ్డులో మలుపులవద్ద వేగనియంత్రణకు, వాహనదారులను అప్రమత్తం చేసేందుకు అవసరమైన సూచనలు, హెచ్చరికలతో కూడిన స్టిక్కర్లను స్థానికగ్రామపెద్ద సత్యనారాయణతో కలిసి ఏర్పాటుచేసారు. ఈ సంధర్బంగా ఎస్ఐ రాజారావు మాట్లాడుతూ-నిదానమే ప్రధానమని, ప్రతీఒక్కరూ డ్రైవింగ్‌రూల్స్ పాటించాలని, విధిగా హెల్మెట్‌లు ధరించాలని కోరారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

## 'చంద్రబాబు'కు బెయిల్..టిడిపి సంబరాలు

### బాణాసంచాకాల్చి హడావుడిచేసిన తెలుగుతమ్ముళ్లు

కొయ్యూరు, నవంబర్20, ప్రభాతవార్త



స్కిల్‌కేసులో అరెస్టయిన టిడిపిఅధినేత చంద్రబాబుకు హైకోర్టు సోమవారం బెయిల్‌మంజూరు చేయ డంతో టిడిపి నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు పంచుకుని, ట్వీట్‌లు పెట్టుకుని ఆనందం పంచుకున్నారు. నిలకడగానైనా నిజం నెగ్గుతుందని రుజువైందంటూ, ఇది ప్రభుత్వానికి చెంపపెట్టు అంటూ అభిప్రాయపడ్డారు.సోమవారం సాయంత్రం కొయ్యూరులో టిడిపితమ్ముళ్లు సర్పంచ్ మాకాడబాలరాజు, మేడిబోయినచక్రరావు, మొట్టడంఅశోక్, బసతాతబ్బాయి, పడాలభద్రరావు, వాసం రాము, అనిశెట్టినల్లబ్బాయి, నాని, కించెరాజు, రాజశేఖర్, యువకార్యకర్తలు పాల్గొని బాణాసంచాకాల్చి సందడి చేసారు. టిడిపికి, చంద్రబాబుకు అనుకూలంగా పెద్దఎత్తున నినాదాలు చేసారు.



## కార్తీక శోభ

### శివనామస్మరణతో హోరెత్తిన శివాలయాలు

### - భక్తి శ్రద్ధలతో కార్తీక తొలి సోమవారం పూజలు

### -కాశీవిశ్వేశ్వరస్వామిని దర్శించుకున్న మేయర్ దంపతులు

ఆరిలోవ, నవంబర్ 20, ప్రభాతవార్త



కార్తీక శోభతో శివాలయాలు కళకళలాడాయి. కార్తీకమాసం తొలి సోమవారం పురస్కరించుకొని శివాలయాలన్నీ శివనామ స్వరాలతో మారు మోగాయి. ఆరిలోవ ప్రాంతంల్లో పలు శివాలయాల్లో భక్తులు వేకువజాము నుంచే బారులు తీశారు. స్థానిక 11వ ఆరిలోవ శ్రీశ్రీశ్రీ బాలాత్రిపుర సుందరి సహితమమ మల్లేశ్వరస్వామి వారి దేవాలయంలో ఆలయ ఆర్చకులు శేషగిరి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. భక్తి శ్రద్ధలతో భక్తులు మహాశివున్ని దర్శించుకున్నారు. కాశీవిశ్వేశ్వరస్వామిని దర్శించుకున్న మేయర్ దంపతులు. కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా ఆరిలోవ పలు శివాలయాల్లో మేయర్ గొలగాని హారివెంకటకుమారి శ్రీనివాస్ దంపతులు మహా శివున్ని దర్శించుకొని ప్రత్యక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక 12వ వార్డు పెదగదిలి శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణసమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో మేయర్ దంపతులు మహా శివున్ని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు మేయర్ దంపతులకు సాలువాతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. అనంతరం భక్తులకు ఆమె చేతుల మీదుగా ప్రసాదం వితరణ చేశారు. మద్యాహ్నం ఆలయం ప్రాంగణంలో భక్తులు కొరకు ప్రత్యేకంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి ప్రసాదం స్వీకరించేందుకు చుట్ట ప్రక్కల ప్రాంతాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోలా బంగారయ్య, ధూళి రఘు, చల్లా రాజు, పాల్తేరు శ్యామ్ సుందర్, కంబాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక దీపోత్సవం కార్యక్రమం

రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద శివదీక్షాస్వాములు సోమవారం రాత్రి కార్తీకమాస దీపోత్స వ కార్యక్ర మాన్ని చేసారు. ఆకాశదీప కార్యక్రమం తదుపరి శివాకారంలో దీపాలను ఏర్పాటు చేసి పూజలను చేసారు.

## సమస్యలను పరిష్కరించాలంటూ కలెక్టర్ అర్జీలు

రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామపంచాయతీ పరిధిలో రహదారులు, ప్రభుత్వవైద్యం, పాఠశాల, అంగన్‌వాడీ భవనాలు కావాలని సోమవారం పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాల యంకు వెళ్ళి కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు అర్జీలను ఇచ్చినట్లు జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ తెలిపారు. జడ్డంగి చైతన్యనగర్ (ఎస్టీకాలనీ)లో అంగన్‌వాడీ భవనం శిధిలావస్థస్థితికి చేరందని, అద్దెభవనంలో కొనసాగుతుందని కేంద్రానికి నూతన భవనం ఇప్పించాలని కోరారు. రేవటిపాలెం జిపియస్ పాఠశాల భవనం పడిపోయేలా ఉందని, నూతన భవనం మంజూరు చేయాలని అర్జీలు వివరించారు. జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత, అసంపూర్తి ప్రహారీగోడ, బెర్త్‌వెయింటింగ్ హాలు, సిబ్బందికి నివాస భవనాల అవసరమని సమస్యలను కలెక్టర్‌కు సర్పంచ్ వివరించారు. జెడ్డంగి..చిన్నయ్యపాలెం మీదుగా సింగంపల్లి బిటి రహదారి సమస్య, జాతీయ రహదారి నిర్మాణపనుల్లో ఇళ్ళు కోల్పోయిన వారికి పరిహారం ఇప్పించాలని కోరినట్లు సర్పంచ్ తెలిపారు. ఇళ్ళ పరిహార సొమ్ములు 15 రోజుల్లో వారి బ్యాంక్ ఖాతాలోన్ల వేయించడం జరుగుతుందని, డిసెంబరు మొదటివారంలో జెడ్డంగి..సింగంపల్లి రహదారి పనులను మంజూరు చేయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారని సర్పంచ్ అన్నారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, వీరమళ్ళ సత్యనారాయణ పాల్గొన్నారు.

## శివాలయాలకు పోటెత్తిన భక్తులు : శివనామస్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు



రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త

కార్తీకమాస సోమవారం కావడంతో శివాల యాల్లో పూజ లను చేసేందుకు పోటెత్తారు. అల్లూరి జిల్లా రాజవొ మ్మంగి మండలంలో రాజవొమ్మంగి, కిర్రాబు, లబ్బర్తి, అమ్మిరేకుల చీకుదార, వాతంగి, గొబ్బిలమడుగు, జెడ్డంగి గ్రామాల్లో గల శివాలయాల్లో శివనామస్మరణతో మారు మ్రోగాయి. జెడ్డంగి గ్రామంలో మదేరువాగు ఒడ్డున ఏకరాతి గృహలో స్వయం భూవెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి కోరిన కోర్కెలను తీర్చే దేవుడుగా భక్తులు ప్రగాడ విశ్వాసం. కాటన్ జీవిత చరిత్ర, ఐటిడిఏ పర్యాటన ప్రాంతాల్లో ఈఆలయం గుర్తింపు పొందింది, మాండవ్యముని సంచరించిన వాగు వలన మదేరు వాగు అని నామకరణం వచ్చిందని కాటన్ జీవిత చరిత్రలో స్పష్టంగా ఉంది. ఈపుస్తకంలో రాష్ట్రస్థాయి 64 ప్రముఖ దేవాలయాల్లో ఆలయం ఒకటి కావడం విశేషం. తెల్లవారుజాము నుండే ఆలయంలో అభిషేకాలును శివమాలదారణ స్వాములుతో పండితులు పుల్లాభట్ల ఆంజనేయశర్మ చేయించారు. భక్తులు కూడా భారీగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామిని దర్శించుకొన్నారు. భక్తులుతో శాస్రోక్తంగా అభిషేకాలను ఆంజనేయశర్మ చేయించారు. దీపదానం, స్వయంపాక దానాలు కూడా వేదపండితులు స్వీకరించారు. సాయంత్రం ఆలయం వద్ద కార్తీకమాస ఆకాశదీప కార్యక్రమం జరిగింది.

## 23 న వాతంగిలో గడపగడపకూ మన ప్రభుత్వం

### - ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలచే అభివృద్ధి కార్యక్రమాలు - మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ

రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీలో ఈనెల 23 తేదీ గురువారం మద్యాహ్నం జరిగే గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. అదే రోజున లోదొడ్డి..పాకవెల్తి బిటి రహదారి పనులు, వాతంగిలో రైతు బరోసా కేంద్ర భవనం ప్రారంబించడం జరుగుతుందని రామకృష్ణ వివరించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాల్లో పాల్గొనాలని రామకృష్ణ కోరుతున్నారు.

## ఎపిఆర్‌లో ఉల్లాసంగా ఉత్సాహంగా కార్తీక వనసమారాధన



రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజ వొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో సోమవారం కార్తీకమాస వనసమారాధన కార్యక్ర మం ప్రిన్సిపాల్ వి.సుబ్రమణ్యం అధ్యక్షత న ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. పాఠశాల ఆవరణలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థినులు ప్రదర్శించారు. ఈకార్యక్రమాలకు విచ్చేసిన యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ గొల్లపూడి రమణి, యంపిటిసి కనిగిరి గంగదుర్గ పలువురు ప్రముఖులకు పుష్పగుచ్చాలను ఇచ్చి గురుకుల ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. కార్తీకమాస వనసమారాధనపై ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం వివరించారు. అనంతరం ఆత్మీయ విందు జరిగింది. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.సుబ్రమణ్యం, యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ గొల్లపూడి రమణి, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి, దాట్ల వెంకటేష్‌రాజు, చీడిపల్లి అప్పారావు, కనిగిరి దుర్గాప్రసాద్, నాగులపల్లి కుశరాజు, ముప్పన కేశవ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, వైద్య, విద్యుత్ శాఖల ఉద్యోగులు, గురుకుల ఉపాధ్యాయులు రాజేష్‌బాబు, వీరబాబు, సత్తిబాబు, విజయ్‌కుమార్, రవికుమార్, అచ్చియ్యమ్మ, అరుణకాంతి, శివరామలక్ష్మి, రమణ, లోవకుమారి, నోరి దత్తాత్రేయ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో సుమారు 60బోట్లు అగ్నికిఆహుతి

### రాష్ట్రప్రభుత్వం 80లక్షల నష్టపరిహారం చెల్లించాలి- ఏపీమత్సకార జేపీసీ రాష్ట్రప్రధానకార్యదర్శి పిక్కికోదండరాం డిమాండ్

నక్కపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త



విశాఖఫిషింగ్ హార్బర్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 60బోట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈసంఘటనతో మత్స కారచిన్నపిల్లలు వృద్దులు భాదిత కుటుంబాలు కన్నీరు మున్నీరు అయ్యాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మనలో మనం తోడుగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ మత్స కార జేపీసీ రాష్ట్రప్రధానకార్యదర్శి పిక్కికోదండరాం తెలిపారు. బాదిత కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వం 80లక్షల నష్టపరిహారం చెల్లించాలని అలాగే ప్రభుత్వం మత్స కారులకు స్పష్టమైన హామీ ఇవ్వాలని సోమవారం పిక్కికోదండరాం డిమాండ్‌చేసారు. ఈకార్యక్రమంలో ఉమ్మడివిశాఖజిల్లాసంఘం సెక్రటరీ అమ్మోరియ్య, అనకాపల్లి జిల్లాకార్యదర్శి ప్రశాంత్, రాయవరం మండలఅధ్యక్షులు మాధవ్ తదితర మత్స కార జేపీసీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు వేతనాలు పంచాలంటూ

### పాడేరు ఐసిడిఎస్ కార్యాలయం ఎదుటఅంగన్‌వాడీలు ధీక్ష



పాడేరు,నవంబర్20,ప్రభాతవార్త:

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని,గ్రాట్యూటీ అమలు చేయాలని తదితర అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాడేరు ఐసిడిఎస్ కార్యాలయ ం ఎదుట అంగన్‌వాడీలు ఒక రోజు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎల్,సుందరరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేదంటే ఉద్యమాన్ని దశలవారీగా చేపట్టనున్నామని సుందరరావు హెచ్చరించారు.ఈ ధీక్షలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు హాజరై అంగన్‌వాడీల నిరసన దీక్షలకుపసంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వెంటనే అంగన్‌వాడీలు ఎదుర్కోంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారికి తగిన న్యాయం చేయాలని బొ ర్రా నాగరాజు డిమాండ్ చేసారు.ఈ ధీక్షలకు టిఎన్‌టియుసి పాడేరు నియోజకవర్గం అధ్యక్షులు వనుగు దేముడు దీక్షలకు సంఘీబావం తెలిపారు.ఒక రోజు నిరసన దీక్షలో అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు పాడేరు డివిజన్ ప్రధానకా ర్యదర్శి ఎన్.భాగ్యలక్ష్మి,జిల్లా అధ్యక్షులు ఎస్.చిన్నారి,ప్రధానకార్యదర్శి అంబిక, ఎస్.ఈశ్వరమ్మ (కరకపుట్టు), కె.మణి (కిండంగి)వై.మచ్చమ్మ (అంటిలోవ) అధిక సంఖ్యలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రభాత వార్త

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## తామర వ్యాధి ఎందుకు ముప్పుగా మారుతోంది?

### -యాంటీ ఫంగల్, స్టెరాయిడ్ కలిపి తయారుచేసిన మందులను నిషేదించాలి

విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

తామరను చర్మవ్యాధి నిపుణులు రింగ్ వార్మ్ అని పిలుస్తారని చర్మ ఉపరితలానికి సోకిన ఇన్‌ఫెక్షన్ అని చర్మవ్యాధి నిపుణులు హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ చెప్పారు. ఇది రోగి జుట్టు, గోళ్ళపై- కూడా ప్రభావం చూపుతుందన్నారు.ఇది త్రీవమైన దురదతో కూడి ఉంటుందని ఇది పిల్లలకు కూడా సోకే ప్రమాదం ఉందన్నారు. కొన్ని సార్లు కుక్క , పిల్లి నుంచి మనుషులకు వ్యాప్తి చెందవచ్చు. అయితే రోజురోజుకి దీనికి చికిత్స కష్టమవుతోంది. ఎందుకంటే చాలామంది రోగులు యాంటీఫంగల్ శక్తివంతమైన స్టెరాయిడ్ కలిసియున్న మందులు ఓవర్ ది కౌంటర్ అంటే షాపులలో కొనుక్కొని వాడేస్తున్నారన్నారు. దీని వలన వెంటనే పైపైన ఉన్న వా ్యధి తగినట్లు కనిపించినా తరువాత రింగ్ వార్ మ్ రెండవసారి మరింత తీవ్రమవుతుందన్నారు. జిహెచ్‌టి స్కిన్ హెయిర్ క్లినిక్ డెర్మటాలజిస్ట డా. కె వెంకటాచలం వివరిస్తూ స్టెరాయిడ్ వాడకం తరువాత రింగ్ వార్మ్ నిరోధించడం కష్టమని వివరించారు. ఎందుకంటే స్టెరాయిడ్ రోగనిరోధక శక్తిని తగ్గిస్తాయని చర మ్మవాధి నిపుణుల పర్యవేక్షణలోనే దీనికి చికిత్స చేయాలన్నారు. ఇప్పటికే చాలా రింగ్ వార్మ్ చికిత్సలు వాటి ప్రభావాన్ని కోల్పోతున్నాయన్నారు.మందుల షాపులలో చర్యవాధి నిపుణుల సిఫార్సు తోనే మందులను విక్రయించాల్సి న అవసరం ఉందని స్టెరాయిడ్స్ యాంటీ ఫంగల్ కలిసి ఉన్న మందులను నిషేధించవలసిన అవసరం ఉంది ఇలా చేయడం వలన రోగి పై కూడా ఆర్ధిక భారం తగ్గుతుంది. దీనితో పాటు పరిశుభ్రత తడి చర్మంపై బట్టలు ధరించకపోవడం బిగుతైన లోదుస్తులను ధరించకపోవడం వ్యాధి సోకిన వ్యక్తికి సంబంధించిన సబ్బు టవల్స్, విడిగా ఉంచడం వారి బట్టలు విడిగా ఉతకడం చేయాలి ఈ విషయంలో అవగాహన పెంచానికి ప్రభుత్వం సమాజం కూడా బాధ్యత తీసుకోవాలి లేకపోతే ఈ వ్యాధి పెరుగుతూ పోయి కొన్నాళ్లకి ఏ మందులకు లొంగని మహమ్మారిగా మారే ప్రమాదం ఉందని వెల్లడించారు.

## హైకోర్టుబెయిల్ మంజూరుపై టిడిపి అధినేతచంద్రబాబుకు

### చిత్రపటానికిపాలాభిషేకం:



పాడేరు,నవంబర్20,ప్రభాతవార్త:

రాష్ట్ర హైకోర్టు స్కిల్ డవలాప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడుకు బెయిల్ మంజూరు చేయడమే కాకుండా రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లనవసరం లేదని స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో అల్లూరి సీతరామరాజు జిల్లా పాడేరు మండలం కిండంగి పంచాయితీ కార్యాలయం వద్ద అలాగే పక్కలపుట్టు జంక్షన్ వద్ద ఉన్న అల్లూరిసీతారామరాజు విగ్రహం వద్ద పార్టీ అధినేత చంద్రబాబు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా చంద్రబాబుకు బెయిల్ రావడంపట్ల టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మాట్లాడుతూ తప్పుడు కేసులో చంద్రబాబును ఆధారాలు లేకుండా వైసిపి ప్రభుత్వం జైలులో పెట్టిందని దానిని గమనించిన హైకోర్టు చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసి న్యాయం చేసారని నాగరాజు అన్నారు.ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షులు దంబేరి విశ్వనాధం,టిడిపి రాష్ట్ర మహిళా కమిటీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొర్రా విజయరాణి,జనసేన పార్టీ మండల అధ్యక్షులు సీసాలి భూపాల్,గణపతి, చిన్నమ్మలు,ప్రసాద్,శరభప్రతాప్,తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మనోహర్ కుమార్ జన్మదిన వేడుకలు





విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు సచివాలయం కన్వీనర్ 60వ వార్డు నాయకులు మనోహర్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం మర్రిపాలెం ఉడా లేఅవుట్ లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ మేరకు వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పార్టీ నాయకులు కార్య కర్తలు, అభిమానులు మధ్యకేక్ కట్ చేసి మనోహర్ కి తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరు కోవాలని ఆయన అశీర్వదించారు. ఈ వేడుకల్లో వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒడిస్సాల డ్రోన్ ఆధారిత హెల్త్‌కేర్ నెట్‌వర్క్

విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

సమృద్ హెల్త్‌కేర్ నెట్‌వర్కక బ్లెండెడ్ ఫైనాన్స్ ఫెసిలిటీ, యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్ చే మద్దతు ఇవ్వబడిన బహుళ స్టేక్ హోల్డర్ ఇన్నోషన్, ఫైనాన్సింగ్ ప్లాటా ఫ్రరమ్ ఐపిఈ గ్లోబల్ ద్వారా ప్రముఖ భారతీయ స్టార్టప్, రెడ్వింగ్ సహకారంతో అమలు చేయబడింది.న ఒడిశాలోని రాయగడ జిల్లాలో హెల్త్‌కేర్ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ఫైలట్ డ్రోన్ నెట్‌వర్క్ ప్రారంభిచింది ఈ ఫైలట్ ప్రోగ్రామ్ ఒడిశాలోని రాయగడ జిల్లాలోని ఏకాంత ప్రాంతాలకు ఔషదం , వైద్య పరికరాలను విమానంలో పంపిణీ చేయడానికి రెడ్వింగ్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ డ్రోన్లను ఉపయోగిస్తుంది. రాయగడ ప్రధానంగా గిరిజన జిల్లా ఆరోగ్య సంరక్షణ సేవలను పొందడంలో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. జిల్లాలోని 3,234 గ్రామాలలో 800కంటే ఎక్కువ గ్రామాలకు చేరుకోవడం కష్టంగా ఉంది 160కంటే ఎక్కువ సీజనల్ కట్ ఆఫ్గన్ ఎదుర్కొంటుంది. వాటిని సంవత్సరంలో నిర్ధిష్ట కాలాలపాటు వేరుచేస్తుంది.

# డిసెంబర్ 3న ముడసర్లోవలో కాపు యూత్ కార్తీక వనసమారాధన



విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

డిసెంబర్ మూడో తేదీ ఆదివారం ముడసర్లోవ పార్కులో విశాఖ కాపు యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మద్దింశెట్టి సురేష్ తెలిపారు సోమవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాపు తూర్పుకాపు, తెలగ,బలిజ, మున్నూరు కాపు కులాలకు చెందిన వారికోసం వనభోజన కార్యక్రమం ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తాం ఈసమావేశంలో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎర్రంశెట్టి సురేష్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు నుంచి ప్రతి ఏటా కార్తీక మాసంలో నిర్వహించి అందరు ఒక చోట చేరి తమ సాధక బాధకాలు చర్చించు కుంటున్నా మన్నారు. సుమారు ఆయుదారు వేల మందితో నిర్వహించనున్న కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులు వస్తారన్నారు. ప్రవేశం ఉచితం అయిన ఈకార్య క్రమంలో పలు వ్యాపార స్టాల్స్ ఏర్పాటు తో పాటుగా మ్యారేజ్ బ్యూరో కూడా నిర్వహిస్తామన్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశామన్నారు. అసోసియేషన్ నాయకుడు గొల్ల కోట సుబ్బారావు మాట్లాడుతూ సింహాచలం వరహా నరసింహస్వామి ఆశీస్సులతో అందరి సహాయ సహకారాలతో విజయవంతం చేస్తామన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు విశాఖ అంతర్జాతీయ విమానా శ్రయం సలహా మండలి సభ్యులు జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ఈకార్యక్రమ గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దిగ్విజయంగా నిర్వహిస్తున్న ఈకార్తీక వన భోజన కార్యక్రమం ఈ సంవతసరం కూడా నిర్వహించడం ఆనందంగా వుందన్నారు. ఈసమావేశంలో అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బలిరెడ్డి సుహాస్, అసోసియేషన్ కోశాధికారి సూదాబత్తుల సత్యన్నారయణ, నేవల్ డాక్ యార్డ్ అధ్యక్షుడు చిరంజీవి చిన్నా, అసోసి యేషన్ నాయకులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు.

# కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు



విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా డాక్టర్ వి ఎస్ కృష్ణ గవర్నమెంట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విశాఖపట్నం ప్రిన్సిపల్ డాక్టర్ ఐ. విజయ్ బాబు అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ వి బాలమోహన్‌దాస్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. తన ప్రసంగంలో పుస్తకాలు గ్రంధాలయాలు ప్రాముఖ్యత ను విశిష్టతను విద్యార్థులుక్షణంగా తెలియజేశారు ఈకార్యక్రమంలో డా. పిజయ వైస్ ప్రిన్సిపల్ డా. కె రవిబాబు, కోఆర్డినేటర్ డా శ్రావణకుమార్, ఎకడమిక్ కోఆర్డినేటర్ డా ఎస్ వి రామారావు, డా. వై శాంతిప్రభ,డా పి ధనలక్ష్మి, డా. వి మురళీధర్, డా. వి సూర్యనారాయణ, ఎకడమిక్ కోఆర్డినేటర్ డా డేవిడ్ శ్యామ్యూల్ రాజ్ డా విజయ ప్రతాప్ డా.రాజ్‌కుమార్, డా. జి శ్రీనివాస రావు, అరుణ్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ వారం రోజులుపాటు విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి ఈసమావేశంలో బహుమతి ప్రధానోత్సవం చేసారు.

# రోడ్లు, కూడళ్ళు, కల్వర్ట అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి

## జివియంసి కమిషనర్ సిఎం. సాయికాంత్ వర్మ



ఆరిలోవ, నవంబర్ 20, ప్రభాతవార్త

జివిఎంసి పరిధిలోగల చేప ట్టిన పలు రోడ్లు, కల్వర్టు, కూడళ్ళు అభి వృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయా లని జివియంసి కమిషనర్ సిఎం. సాయి కాంత్ వర్మ అన్నారు. సోమవారం ఆయన అధికా రులతో కలిసి కైలాసగిరి నుండి విశాలాక్షినగర్, చినగదిలి, బోయ పాలెం, కె. నగర్ పాలెం రోడ్లు, కూడళ్ళు, కల్వర్ట అభివృ ద్ధి పనులను పరిశీలించారు. ముందుగా ఆయన కైలాసగిరి కూడలి అభివృద్ధి పనులను పరిశీలించి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని, కైలాసగిరి నుండి విశాలక్షినగర్ రోడ్డు, పుట్పాతులు, లైటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కార్య నిర్వాహక ఇంజనీరు శాంసన్ రాజును ఆదేశిం చారు. అనంతరం ముడసర్లోవ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో క్లోజ్డ్ కాంపేక్టర్ సిస్టం వాహానాల ద్వారా వ్యర్థాలనున తర లించే నిర్మాణాన్ని పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ మెకానికల్ కృష్ణారావును ఆదేశిస్తూ, ఏ రోజు వ్యర్థాలను ఆ రోజే తరలించే ప్రక్రియను చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్‌ను కమిషనర్ ఆదేశించారు. అనంతరం బోయపాలెం కె. నగర్ పాలెంలో జరుగుతున్న రోడ్లు, కాలువలు, వంతెన పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని చీఫ్ సిటి ప్లానర్ సురేష్‌ను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్టికల్చర్ ఎం. దామోదర్‌రావు, జోనల్ కమిషనర్లు కె. కనకమహాలక్ష్మి, బి. రాము, డిసిపి నరేం దర్‌రెడ్డి, ఎసిపి శాస్త్రి, ఏఎంఓహెచ్ డాక్టర్ కిషోర్ కుమార్, డిఇఇలు ప్రసాద్, వంశీ, టిపిఓ మూర్తి పాల్గొన్నారు.

# ఈనో చూవీ బైట్స్ విడుదల

## -భారతదేశంలో మొట్టమొదటి రుచికరమైన చూవబుల్ యాంటాసిడ్

విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

హేలియన్ సంస్థకు చెందిన ప్రముఖ డైజెస్టివ్ బ్రాండ్ నమిలేందుకు అనువైన యాంటాసిడ ఈనో బూవబుల్ బైట్స్‌ను టాంగీ లెమన్ జెస్టీవ్ కేర్లో లెగసీ బ్రాండ్గా ఈనో తన వినియోగదారుల అవసరాలు ప్రాధాన్యలను గుర్తిస్తుం ది ఈనో చూవి బైట్స్ అనేది అనుకూలమైన ఫార్మాట్లో వినియోగదారుల రోజువారీ శ్రేయస్సు ను అభిరుచిని మెరు గుపరిచే ఆవిష్కరణ ఈ విప్లవాత్మక విడుదలతో అసిడిటీని పరిష్కరిచడానికి ప్రత్యేకమైన ఆనందించే మార్గాన్ని అందిస్తున్నాము అదే సమయంలో బ్రాండ్ నమ్మకం విశ్వసనీయతను బలోపేతం చేస్తున్నాము అని వివరించార. విప్లవాత్మక ఆవిష్కరణపై కేటగిరీ లీడ డైజెస్టివ్ హెల్త్ కేర్ హేధ్ మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో ఇల్లు ప్రయా ణంలో చిరుతిండి తినే వారి సంఖ్య పెరిగింది. ఫలితంగా మనం బయట ఉన్నప్పుడు అసిడిటీ వచ్చేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటున్నాయి ఇటువంటి పరిస్థితిఉలకు వేగవంతమైన పరిష్కారం అవసరం, కొత్త ఈనో చూవీ బైట్స్ రుచికరంగా నమలడానికి తీసుకువెళ్లాడానికి సులభం పైగా నీరు అవసరం ఉండదు తద్వారా మా వినియోగదారులకు ఎప్పుడైనా ఎక్కడైనా విశ్వసనీయ ఈనో తో ఉపశమనం లభిస్తుంది.


# రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుం టోంది. పాఠ కులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె. కోట పాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


# కాలుష్య నిర్మూలనకు సహకరించండి

## -నగర మేయర్ గొలగాని



విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

కాలుష్య నిర్మూలనకు అందరూ సహకరించాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి నగర ప్రజలకు పిలుపు నిచ్చారు సోమవారం ఆమె నగర కాలుష్య నిర్మూలనలో భాగంగా తమ క్యాంపు కార్యాల యం నుంచి ప్రజా రవాణా అయిన ఆటోలో జీవీఎంసీ ప్రధాన కారా ్యలయానికి చేరుకొని జగనన్నకు చెబుదాం కార్యక్రమం తోపాటు ఇతర కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని నగరంలో శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా నగర ప్రజలు సాధ్యమైనంత వరకు ప్రజా రవాణాన్ని ఉపయోగించాలని కాలుష్య రహిత వాహనాలను వినియోగించాలని ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు జివిఎంసీ ఇప్పటికే ఎన్నో చర్యలు చేపట్టిందని అందులో భాగంగా ప్రతి సోమవారం ఉద్యోగులతో పాటు అధికారులు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని తెలిపారు. అలాగే కాలుష్యం నియంత్రణకు స్వచ్ఛంద సంస్థలు పరిశ్రమలు వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు సహకరించాలని కోరారు.

# ఫిషింగ్ హార్బర్ ఘటనా స్థలాన్ని సందర్శించిన కాంగ్రెస్ నేతలు

## -బాధితులకు ప్రభుత్వం తక్షణ పరిహారం అందించాలి



విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

విశాఖ ఫిషింగ్ హార్బర్ లో జరిగిన అగ్నిప్రమాదం పై ప్రభుత్వం తక్షణం స్పందించి బాధితులకు వెంటనే పరిహారం అందించి న్యాయం చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. విశాఖ హార్బర్ లో జరిగిన ఓట్లు అగ్నిప్రమాద సంఘటన స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరిశీలించారు సంఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేగి వెంకటేశ్ మాట్లాడుతూ సంఘటన తమను తీవ్రంగా కలిచి వేసిం దన్నారు. పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశానుసారం తామంతా బాధితలకు అండగా ఉం టామన్నారు. ప్రమాదం జరిగి గంటలు గడుస్తున్నా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టకపోవడంపై దిగ్భ్రాం తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి అద్దంపడుతోందని బాధితలను తక్షణమే పూర్తి స్థాయిలో ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తుల శ్రీనివాస్ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ కదిరి జగన్నాధం, నగర అధ్యక్షులు లక్కరాజు రామారావు పార్టీ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బాధితులను తక్షణమే ఆదుకోవాలని


## -దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి గండి బాబ్జి



విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

విశాఖ ఫి షిం గ్ హార్బర్ గేట్ వద్ద భారీ ఎ త్తున మత్స్య కా రుల ని ర సన కార్యక్రమం చేపట్టారు. బో టులు దగ్ధమైన ప్రమాద స్థలా నికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రావాలని నష్టపోయిన తమను ఆదుకోవాలని మత్స్యకారులు టీడీపీ ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జి పాల్గొని నిరసన కార్యక్రమం చేపట్టారు బాధితులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ చేశారు. ప్రమాద స్థలాన్ని సోమవారం తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి గండి బాబ్జి పర్యటించి బాధితులను పరామర్శించారు ఈసందర్భంగా బాధితులను ప్రమాద వివరాలు తెలుసుకున్నారు.

# 55వ వార్డులో 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది'



జగదాంబ, నవంబర్ 20, ప్రభాతవార్త

మాజీ మంత్రి వర్యులు విశాఖ ఉత్తర నియో జకవర్గ గౌరవ శాసనసభ్యులు గంటాశ్రీని వారావు ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి విజయ్‌బాబు ఉత్తర నియోజకవర్గం లోని 55వ వార్డు కొత్త రెడ్డి కంచరపాలెంలో రా ష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీల ఉమ్మడి సారధ్యంలో 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' కార్యక్రమంలో భాగంగా గుంతలు పడి ప్రజలు ఇబ్బంది పడుతున్న రోడ్లు పరిశీలించి ఈ ప్రభుత్వ దుస్థితిని ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో జనసేన-టిడిపి ఉమ్మడి సారథ్యంలో అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ క్యాక్రమంలో జనసేన సెల్ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డేపల్లి రఘు, జనసేన పారీ నాయకుడు యల్లాజీ, 55వ వార్డు ప్రెసిడెర్ గంట్యాడ వీరుబాబు సెక్రటరీ మీసాల అప్పలనాయుడు, జిల్లా తెలుగు మహిళా కార్యదర్శి యాగాటి ఆదిలక్ష్మి, జిల్లా పార్లమెంటరీ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి జాన్, తెలుగు యువత సతీష్, 24 వారుడ ఐటిడిపి గంటాశ్రీను, 47వ వార్డుప్రెసిడెంట్ చెంగల శ్రీను, ఏడుకొండలు, నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అలరించిన ఆంధ్ర కవాళీపోటీలు, నేడు భారీఅన్న సంతర్పణ

జగదాంబ,నవంబర్20, ప్రభాతవార్త



మత్స్యకారుల ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమ సేవాసంఘం ఎపి స్టేట్ చైర్మన్ అల్లిపిల్లి ఎల్లాజీ ఆధ్వర్యంలో సోమవారం బీచ్‌రోడ్ ఫిష్ క్యాంటీన్ ప్రాంతంలో నిర్వహించిన కవాళీ పోటీలు ప్రేక్షకులను అలరించింది. రెండు కవాళీ సంస్థల మధ్య ఎదురెదురుగా ప్రశ్న, జవాబులతో కూడిన కవాళీ పాటలు, మత్స్యకారుల ఆరాధ్యదైవాలను ఆరాధిస్తు పాడిన కవాళీ పాటలు విచ్చేసిన మత్స్యకారులను అలరించాయి.21వ తేదీ ఉదయం భారీ అన్నసం తర్పణ చేపట్టనట్టు అల్లిపిల్లి ఎల్లాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# జగన్‌తోనే అభ్యున్నతి



గోపాలపట్నం, నవంబరు 20, ప్రభాతవార్తః

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పరిపాలనతోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తోందని, అలాగే ప్రజాశ్రేయస్సు సాధ్యమవుతోందని పశ్చిమ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక బాపూజీనగర్‌లో చేపట్టిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ నేడు పేద బడుగు బలహీనవర్గాలకు కుటుంబ పెద్దగా జగన్మోహన్‌రెడ్డి అండగా నిలుస్తుండడం ఆదర్శనీయమన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమపథకాలు పారదర్శకంగా అందిస్తూ, గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుపరుస్తున్న జగన్మోహన్‌రెడ్డి మరో మారు ముఖ్యమంత్రి కావడం లాంఛనప్రాయమేనన్నారు. మాట మీద నిలబడే ముఖ్యమంత్రి గతంలో అధ్వాన్న స్థితిలో వున్న ప్రభుత్వ బడులను, ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయికి తీర్చిదిద్దారన్నారు. అనేక పథకాల ద్వారా విద్యార్థులకు అండదండలందిస్తూ విధ్యాభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఇక్కడి 476 పచివాలయ పరిధిలో ఇప్పటికే 16.32 కోట్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం అప్పుల పాలుజేసిన రాష్ట్రం, కరోనా మహమ్మారితో రెండేళ్ళు రెవెన్యూ లేకపోయినా ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాల మేరకు అన్ని రకాలుగా సాయమందించడం మాటలు కాదన్నారు. ప్రజలంతా వాస్తవాలను గ్రహించి రానున్న ఎన్నికలలో వైకాపాను బ్రహ్మాండమైన మెజారిటీతో గద్దెనెక్కించాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ మండల పార్టీ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, జేసిఎస్ క్లస్టర్ కన్వీనర్ గేదెల మురళీకృష్ణ, గునిశెట్టి శ్రీనివాసరావు, జిఎ.నాయుడు, బండారు వరలక్ష్మి, నమ్మి శ్రీను, బురెడ్డి గోపి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ మాచ్ టికెట్లను వైసీపీ కార్యాకర్తలకోసం బ్లాక్ చేసారు

## బీజేపీ నాయకులు ప్రకాష్‌రెడ్డి

విశాఖసిటీ నవంబర్ 20, ప్రభాతవార్త

నగరంలో ఈనెల 23 న జరగనున్న ఇండియా ఆస్ట్రేలియా టీ20 మాచ్ టికెట్ల అమ్మకాల్లో గోల్‌మాల్ జరిగిందని జిల్లా బీజేపీ ఇంచార్జ్ ఎస్వీఎస్ ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో వైసీపీ నేతలకోసం వేలాది టికెట్లు బ్లాక్ చేసారని , సమాన్య క్రికెట్ అభిమానులకు మొండి చెయ్యి చూపించారని మండిపడ్డారు. 22 వేల టిక్కెట్లు కొద్ది గంటల్లోనే టికెట్ లు అమ్ముడుపోయాయని ప్రకటించి అభిమానులను నిరుత్సాహానికి గురిచేశారన్నారు. అంధ్రక్రికెట్ అసోసియేషన్ తో సంబంధం లేని వ్యక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నారనే వార్తలు సామాజిక మాధ్యమాల్లో పత్రికల్లో వస్తున్నాయని వెంటనే వీటిపై విచారణ జరిపించాలని కోరారు. క్రికెట్ టికెట్ ల అమ్మకాల గోల్ మాల్‌పై వెంటనే అధికారులు విచారణ జరిపి బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. బ్లాక్ చేసిన టికెట్‌లనువెంటనే విడుదల చేసి ఆన్లైన్‌లో పారదర్శకంగా అమ్మకాలు చెయ్యాలని కోరారు. లేని పక్షంలో క్రికెట్ స్టేడియం ఎదుట ధర్నా నిర్వహిస్తామని ప్రకాష్‌రెడ్డి హెచ్చరించారు.

# స్మృత్యంజలి' పోస్టర్ ఆవిష్కరించిన రేంజ్ డిఐజి హరికృష్ణ

జగదాంబ, నవంబర్ 20, ప్రభాతవార్త



నటశేఖర ఘట్టమనేని కృష్ణ మొదటివర్ధంతిని పురస్కరించుకుని ఈనెల 21వ తేదీన మంగళవారం సాయంత్రం 6.30 నుంచి మద్దిలపాలెం కళా భారతి ఆడిటోరియంలో 'యాక్మి' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 'స్మృత్యంజలి' సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్టు యాక్మి వ్యవస్థాపకుడు ప్రతాప్‌కుమార్ తెలిపారు.ఈ సందర భంను పురస్కరించుకుని కార్యక్రమ పోస్టర్‌ను విశాఖ రేంజ్ డిఐజి పరికృష్ణ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నటశేఖర కృష్ణను గుర్తుచేసుకోవడం నేఇ తరానికి ఎంతైనా అవసరం అన్నారు. ఇటువంటి కార్యక్రమం చేపట్టిన యాక్మి సంస్థను ప్రత్యేకంగా అభినందించారు.

# రంజిత్ ప్రాపర్టీస్ 3వ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న పేడాడ





విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

విశాఖ దసపల్లా హోటల్ రంజిత్ ప్రాపర్టీస్ 3వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈసం దర్భంగా డా బి ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు , వైసీపీ మహిళా నాయకు రాలు పేడాడ రమణికుమారి పాల్గొని యాజమాన్యానికి సిబ్బందికి కస్టమర్స్ కి శుభాకాంక్షలు తెలి పా రు. అతిథులు చేతుల మీదుగా కొత్త వెంచర్ బ్రోచర్ ను విడుదల చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేశా రు. ఈకార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు ఆంధ్రయూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ పివి జిడి ప్రసాదరెడ్డి, ఎక్స్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ గన్నమని వెంకటేశ్వరరావు రంజిత్ ప్రా పర్టీస్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ రంజిత్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ నననల భరత్ పాల్గొన్నారు.

# మధురవాడలో అయ్యప్ప మహాపడిపూజ

## -గురుస్వామి కున రమణ, తేజ ఆధ్వర్యంలో



విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

మధురవాడ 5వ వార్డులో అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమాన్ని గురుస్వామి కున రమణ తేజ ఆన్వర్య ములు నిర్వహించిన పడిపూజకు అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచా మృతాలతో అభిషేకం నిర్వహించారు. స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలు పాడారు. 18పడిమెట్లకు పూజలు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు అనంతరం పలువురు గురుస్వాములకు ఆత్మీయుల సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో 500లు మంది అయ ్యప్ప స్వాములు భక్తులు ప్రజా ప్రతినిధులు భీమిలి ఇంచార్జి ముత్తంశెట్టి మహేష్ 5వ వార్డు మాజీ కార్పొరేటర్ అధ్యక్షులు పోతిన హనుమం తురావు బాగాది లక్ష్మణ పెండెంచంద్ర శేఖర్, గురుస్వామి శరత్, అన్నెపు రాము పాల్గొన్నారు.

# ఫిషింగ్‌హార్బర్ లో బోట్ల ప్రమాద స్థలాన్ని సందర్శించిన ఎంపీ ఎంవివి



విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

విశాఖ ఫిషింగ్ హార్బర్ బోట్లు బాధితులకు అండగా ఉంటామని ఎవరు కూడా అధైర్యప డవద్దని విశాఖ పార్లమెంట్ సభ్యులు వైసీపీ తూర్పు నియోజకవర్గం ఎంపీ ఎంవివి సత్యనా రాయణ భరోసా నిచ్చారు. కార్యక్రమంలో ఆయన ప్రమాద స్థలాన్ని సందర్శించారు. ఈమేరకు అక్కడ జరిగిన క్షేత్రస్థాయిలో నష్ట ము ఇతర పరిస్థితులను నివేదిక అనుసారము ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించేందుకు సత్వర చర్యలు చేపట్టేందుకు తమ వంతు కృషి చేస్తానని ఫిషింగ్ హార్బార్ బోట్లు బాధితులకు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్‌చంద్ర , 19వ వార్డు వైసీపీ ఇన్చార్జి సూరాడ వెంకటలక్ష్మిదాస్, బోండా శ్రీనివాసరావు 19వ వార్డు అధ్యక్షులు వాడమోదుల గణేష్, స్థానికులు మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు శ్రీగీతా మౌఖిక పోటీలు

## -ఈనెల 30 దరఖాస్తుకు చివరితేదీ



జగదాంబ, నవంబర్ 20, ప్రభాతవార్త

వన్‌టౌన్ రాజప్పనాయుఉ వీధిలో గల శ్రీగీత భవన్లో శ్రీగీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీగీతా ప్రచార సమితి స్వర్ణోత్సవాలు , శ్రీగీతా జయంతి సందర్భంగా విద్యార్థులకు భగవద్గీతలో గల 13వ అధ్యాయం క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యుగంలో శ్లోకాలుపై శ్రీగీతా మౌఖిక పోటీలు డిసెంబర్ 3వ తేఈ ఆదివారం ఉదయ 9 గంటలకు శ్రీగీతా భవన్ ప్రంగణంలో జరుగుతాయని సంస్థ అధ్యక్షులు సిహెచ్ విశ్వేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేఉ పాఠశాలల కుచెదిన విద్యార్థిని విద్యార్థులు పాల్గనవచ్చున్నారు. 5 ఏళ్ళ నుండి 8 సంవత్సరా వరకుప్రధమ వరంగాను 9 సంవత్సరంనుండి 12 సంవత్సరాల వరకుద్వితీయ వర్గంగాను 13వ సంవత్సరం నుండి 20సంవత్సరాల వరకు తృతీయ వర్గంగాను 21 సంవత్సరం నుడి ఆ పైబడిన వాంతా చతుర్థ వర్గంగాను పరిగణించబడతారన్నారు.ప్రధమ, ద్వితీయ, తృతీయ విభాగాలలో ప్రధమ బహుమతికి బంగారుపతకం, ద్వితీయ బహుమతికి రజితపతకం, తృతీయ బహుమతికి కాంస్యపతకం ప్రధానోత్సవ సభలో అందచేస్తారన్నారు. ఈనెల 30వ తేద లోపుగాశ్రీ గీతాభవనంలో గల కార్యాయంలోగాని, కార్య దర్శి ఎం.వనజాదేవి సెల్:7032662344లో సంప్రదిం చాలని కోరారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షు డు సిహెచ్ విశ్వేశ్వరరావు గోడపత్రకను ఆవిష్కరించారు. ఈ కార్యక్రంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి. రాజశేఖర్, కార్యదర్శి ఎం.వనజాదేవి,మహిళా ప్రతినిధి జి.లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఫిషింగ్ హార్బర్ బాధితులను పరామర్శించిన టిడీపీ నాయకులు

విశాఖసిటీ నవంబర్ 20, ప్రభాతవార్త

ఫిషింగ్ హార్బర్ ప్రమాద బాధితులను తక్షణమే ఆదుకోవాలని టీడీపీ డిమాండ్ చేసింది అగ్ని ప్రమా దానికి లోనైనా ఫిషింగ్ హార్బర్ ప్రమాద బాధితులను సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ దుర్ఘటనకు దర్యాప్తు జరిపించారు. డిమాండ్ చేశారు. ఫిషింగ్ హార్బ ర్‌పై 55 వేల మంది బోట్లపై ఆధారపడి వున్నారు మత్స్య శాఖ మంత్రి ఎక్కడున్నారు అర్ధరాత్రి ప్రమాదం జరిగితే ఇప్పుటి వరకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. తిండి తిప్పలు లేకుండా బాధితులు అలమటిస్తున్నారని వారి పరిస్థితి అగమ్యగోచ రంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బోటుకు 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని తిరిగి వేటక వెళ్లేంత వరకూ నాలుగునెలల పాటు భృతి కల్పించాలని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రెంట్ సెస్ తీసుకుంటున్న పోర్ట్‌ట్రస్ట్ కూడా బాధ్యత వహించాలని అన్నారు. శాసన సభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకర్గం ఇన్చార్చ్‌అది మాట్లాడుతూ మత్స్యకారు లకు రక్షణ లేకుండా పోయిందని ఈ సంఘటనపై తక్షణమే దర్యాప్తు కి ఆదేశించాలని అన్నారు. మాజీ మంత్రి కోండ్రు మురళి మాట్లాడుతూ ఫిషిరీస్ నుంచే అత్యధిక పన్నులు వెళుతున్నాయని సాధికార బస్సు యాత్రలో ఇక్కడకి వచ్చిన వారికి అదుకున్నపుడే దానికి సార్ధకత అని అన్నారు. ప్రమాద బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.


## DOCUMENTS LOST

I, **Siram Rattaiah, son of Late S.Subrahmanyam,** aged 53 years, Residing at D.No:55-43-6, Doctors Colony, Revenue Ward No:-9, Seethammadhara, Visakahaptnam District , Andhra Pradesh do solemnly affirm and states as follows: I submit that I am of the absolute Owner of the property i.e A site of an extent of 564 sq.yds or 471.575 sq.mts, Covered by S.No:2/P, T.P.No:67/79,Plot No:7, together with Ground, First and Second floor RCC building bearing D.No:55-43-6 and D.No:55-43-6/1, thereon, Situated at Doctor's Colony Seethammadhara Area, Maddilapalem Village, within the limits of Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam. I submit that on 05-11-2023 while I was travelling from Doctor's Colony Seethammadhara to Jagadama Centre (Lucky Shopping Mall) by two wheeler, my Bag was lost which contains My Original Link sale deed vide doc No:5606/1981, dated:28-07-1981, Registered at Visakhapatnam SRO, Visakhapatnam and allotment Order relating to above said property. I submit that I tried my level best to trace out the said Bag in and around Jagadamba Centre , but I could not trace the said bag containing my above said Original Link document and allotment Order I, Therefore, prays your good selves arrange to trace out the above said Original sale deed and allotment Order and deliver to me.

**Siram Rattaiah**
**9866478887**



यूनियन बैंक | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పెందుర్తి బ్రాంచ్-14261

బిఆర్‌టిఎస్ రోడ్డు, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016, ఫోన్: 0891-2719535

[రూల్ 8(1)] **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 18/07/2023వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 7,09,719.74 (అక్షరాల ఏడు లక్షల తొమ్మిది వేల ఏడు వందల పంతొమ్మిది రూపాయలు మరియు డబ్బై నాలుగు పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): శ్రీ చలుమూరి రామకృష్ణ మరియు శ్రీమతి చలుమూరి తులసి** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **16-11-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెందుర్తి బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 7,09,719.74 (అక్షరాల ఏడు లక్షల తొమ్మిది వేల ఏడు వందల పంతొమ్మిది రూపాయలు మరియు డబ్బై నాలుగు పైసలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

**(డాక్యుమెంట్ నెం.1766/2013 ప్రకారం చలుమూరి తులసి పేరున గల ఆస్తి).** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పెందుర్తి సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, చినముషిడివాడ గ్రామం, పట్టా నెం. 448, సర్వే నెం.98/4C, ఫ్లాట్ నెం. 7 నందు మొత్తం 161.56 చ॥గ॥ స్థలంలో (ఉత్తరంభాగం) **120 చ॥గ॥ లేదా 100.335 చ॥మీ॥ ఖాళీ స్థలం యావత్తు. హద్దులు:** తూర్పు: 15 అ॥ రోడ్డు, దక్షిణం: చల్లా అప్పనాయుడు స్థలం, పడమర: ఫిలిప్స్ రాజు స్థలం, ఉత్తరం: మానేపల్లి ఉమా మహేశ్వర రావు గారి ఫ్లాట్ నెం. 6. స్థలం.

తేది: 16.11.2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ఆమెకు 105 సంవత్సరాలు...

### భవిష్యత్తు గ్యారంటీపై చంద్రబాబుకు ఆశీస్సులు కావాలని.... తాపత్రయపడిన ఆ.. ఎంపీటీసీ...



నక్కపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త

ఆ వృద్ధురాలకు 105 సంవత్సరాలు ఆమె వద్దకు ఆ గ్రామ ఎంపీటీసీ వెళ్లి చంద్రబాబుకు మీ ఆశీస్సులు ఉండాలని అంటూ భవిష్యత్తు గ్యారెంటీపై ఆమెకు తెలియజేశారు. ఆ సమయంలో ఆ వృద్ధురాలు బాబు చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి ఆయన ఉన్నప్పుడు నుంచే పెన్షన్ మొదలైంది అంటూ ఆ వృద్ధురాలు ఆ గ్రామ ఎంపిటిసితో ముచ్చటించారు. మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో ఆ ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి ఆ 105 సంవత్సరాల వృద్ధురాలతో ముచ్చటించారు. వీరిద్దరి మధ్యన ఆ నవ్వుల సంభాషణ ఆశ్చర్యానికి గురి చేసింది.

## జగనన్నకు ప్రజల దీవెనలు ఉన్నాయి..

### రాష్ట్రానికి జగనన్న కావాలి... ప్రతి ఇంటిపై జెండా ఎగరాలి



నక్కపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త

దేశంలోని ఏ రాష్ట్రంలోని లేని సంస్కరణలను మన రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ప్రజలు ఆదరిస్తున్నారని ఇటువంటి అభివృద్ధి కావాలి కనుకనే మళ్లీ ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి ఆయన అవసరం ఉందని కోరుతూ ప్రతి గుమ్మానికి చెప్పాలని ప్రతి ఇంటిపైన మన జెండా ఎగరాలని మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి అన్నారు. మండలంలోని నక్కపల్లి సచివాలయం పరిధిలో ఏపికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం సోమవారం సాయంత్రం మండల కన్వీనర్ ఈవోపీఆర్డీ సత్యనారాయణ పర్యవేక్షణలో సచివాలయ కార్యదర్శి వీవీపీ రాజశేఖర్ ఆధ్వర్యంలో సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు సీరం నర్సింహా మూర్తి ఆర్డీసీ కాంప్లెక్స్ వద్దన్న పార్టీ కార్యాలయం ఆవరణంలో పార్టీ జెండాను ఎగురవేసి గ్రామానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన బోర్డును సీరం నరసింహ మూర్తితో పాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారిలు ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం కన్వీనర్లు ఏపికి సీఎం ఎందుకు కావాలి ఆయన చేసిన అభివృద్ధి ఏంటి అనేది క్షుణ్ణంగా ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి కార్యక్రమాలు కరపత్రికను అందజేసి వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో జగనన్న ప్రభుత్వం సారధ్యంలో చేసిన సంక్షేమ పథకాలను గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలు వివరించారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, జిల్లా కార్యదర్శి సభ్యులు తుమ్మ కల్పన, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, కల్లాడ కొండబాబు, కోళ్ళాటి నానాజీ, మామిడి వరహాల బాబు, బీసీ నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, నవర సూకర్రాజు శర్మ, మహేష్ పలువురు వాలంటీర్లు, డ్వాక్రా సంఘాలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేములవలస తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, నవంబర్ 20, ప్రభాతవార్త

21న మంగళవారం 33/11కెవి ఆనందపురం లైన్ మెయింటెనెన్స్ కొరకు, ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. వేములవలస ఆనందపురం ఎల్.వి.పాలెం, ఎస్.సి.కాలనీ పెద్దిపాలెం బిల్డప్‌పేట మచ్చవానిపాలెం బీ.పీ.కల్లలు పాదుగుపాలెం చందాక గొట్టిపల్లి వెంకటాపురం జగన్నాధాపురం తదితర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయము కలుగునని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్ -3, విశాఖపట్నం తెలిపారు.

## భారత్ కో జానో క్విజ్ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ



పాయకరావుపేట, నవంబర్ 20, ప్రభాతవార్త

రాజమహేంద్రవరం గౌతమి లైబ్రరీ ఆవరణలో జరిగిన భారత్ కో జానో క్విజ్ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నట్టు ఆ విద్యాసంస్థల సీనియర్ ప్రిన్సిపల్ ఎంవివిఎస్ మూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం గౌతమి లైబ్రరీ ఆవరణలో ఈనెల 19న నిర్వహించిన ప్రాంతీయ స్థాయి భారత్ కో జానో పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు కైవసం చేసుకున్నట్టు తెలిపారు. జూనియర్ విభాగంలో అజితేష్ త్రిపాఠీ, (8వ తరగతి), గణేష్ పార్థు(7వ తరగతి)లు ప్రథమ స్థానంలో గెలుపొందగా ఈనెల 26న విశాఖపట్నంలో జరగబోయే ప్రాంతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. సీనియర్ విభాగంలో 10వ తరగతి విద్యార్థినులు ఆర్.లలిత శర్మ, ఇ.హర్షిత ద్వితీయ స్థానాన్ని సాధించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొవ్వూరు ఆర్డీవో ఎస్.మల్లిబాబు మాట్లాడుతూ విద్యార్థుల మేధాసంపత్తికి ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని ఇక్కడ పాల్గొన్న ప్రతి విద్యార్థి చక్కని ప్రతిభ కనబరిచారని, అదేవిధంగా రీజనల్ స్థాయి పోటీలలో కూడా ఇదే ప్రతిభ కొనసాగించి బహుమతులను పొందాలని తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు కొవ్వూరు ఆర్డీవో ఎస్.మల్లిబాబు చేతుల మీదుగా ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె.నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

### హెటిరో మందుల పరిశ్రమ సహకారంతో

## సముద్ర తీర గ్రామాల్లో హెచ్చరిక బోర్డుల ఏర్పాటు



పాయకరావుపేట, నవంబర్ 20, ప్రభాతవార్త

కార్తీక మాసం పుణ్య దినాల సందర్భంగా తీర ప్రాంతాలలో భక్తులు అధికంగా పాల్గొంటున్నందున సముద్ర స్నానమాచరించడం జరుగుతుందన్న ముందు జాగ్రత్త చర్యలో భాగంగా భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకొని మెరైన్ నార్త్ సబ్ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని మూడు మండలాలలో గల సాగర తీర గ్రామాల్లోని ప్రధాన రేవులలో నక్కపల్లి మండలం రాజయ్యపేటలో గల హెటిరో మందుల పరిశ్రమ (సిఎస్ఆర్ నిధులు) సహకారంతో పెంటకోట మెరైన్ పోలీస్ సిబ్బంది సోమవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. మెరైన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.నారిమణి ఆధ్వర్యంలో పెంటకోట మెరైన్ పోలీస్ సిబ్బంది సహ హెటెరో మందుల పరిశ్రమ ప్రతినిధుల సమిష్టి కృషితో ఈ మేరకు మూడు మండలాల్లో గల 8 తీర గ్రామాల్లోని రేవుల్లో 25 వరకు హెచ్చరిక బోర్డులు నెలకొల్పారు. వీటిని ఎస్.రాయవరం మండలం రేవుపోలవరం,నక్కపల్లి మండలం రాజయ్యపేట, బంగారమ్మ పేట, పాయకరావుపేట మండలం పెంటకోట,రాజానగరం, వెంకటనగరం, రత్నయ్యపేట, కొర్లయ పేట తీర గ్రామాల్లోని ప్రధాన రేవులలో హెచ్చరిక బోర్డులు నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో మెరైన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.నారిమణి,సబ్ ఇన్స్పెక్టర్లు రమణ, రత్నశేఖర్, ఏఎస్ఐ కృష్ణ సహా మెరైన్ పోలీస్ సిబ్బంది, హెటిరో మందుల పరిశ్రమ ప్రతినిధులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సబ్ జూనియర్ క్యోరుగి టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో వెండి పతకం సాధించిన సువేదశ్రీ



విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

నలభై ఒకటవ సబ్ జూనియర్ క్యోరుగి టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో విశాఖకు చెందిన సువేదశ్రీ వెండి పతకాన్ని సాధించింది. జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18,19 తేదీల్లో గుంటూరు, తెనాలిలోని జేఎంజే మహిళా కళాశాలలో జరిగిన పోటీల్లో విశాఖపట్నం గణేష్ తైక్వాండో క్లబ్ క్రీడాకారిణి సువేదశ్రీ 16 కేజీల కేటగిరీ విభాగంలో సిల్వర్ మెడల్‌ను కైవసం చేసుకొంది. ఈ సందర్భంగా పలువురు సువేదశ్రీకి అభినందలు తెలిపారు.

## నేడు కేంద్ర అదనపు కార్యదర్శి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన పిఓ అభిషేక్



పాడేరు,నవంబర్ 20, ప్రభాతవార్త

సీనియర్ ఐఎఎస్ అధికారి భారత ప్రధాన మంత్రి అదనపు కార్యదర్శి పర్యటన ఏర్పాట్లను ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ సోమవారం పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సెక్రటరీ పర్యటన విజయవంతం చేయాలని చెప్పారు. కేంద్ర అదనపు సెక్రటరీ అతీష్ చంద్ర ఈనెల 21న పాడేరు మండలం వంట్లమామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పాల్గొంటారని పిఓ చెప్పారు. సెక్రటరీ పర్యటన, బహిరంగ సమావేశం ఏర్పాట్లును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికషిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలు అమలు తీరును పర్యవేక్షించడానికి వంట్లమామిడిలో పర్యటి స్తున్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చాయా చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలని సూచించారు. గిరిజన సహాకార సంస్థ, వైద్య వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్‌డిఏ, స్టాల్స్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్.ప్రభాకర్, ఎం.వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్.ఎం. రాజు, డిఎం అండ్ హెచ్ఓ జామాల్ బాషా, ఎంపిడిఓ నవీన్, ఐటిడిఏ ఏఎఓ శ్రీనివాస కుమార్, ఎఇ దేముళ్లు, ట్రైకార్ అసిస్టెంట్ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీపై అవిశ్వాస తీర్మానానికి ఎంపీటీసీలు సిద్ధం

### స్వప్రయోజనాలు స్వలాభాల కోసం నిధులు పక్కదారి పట్టిస్తే సహించం



గూడెంకొత్తవీధి, నవంబర్ 20, ప్రభాతవార్త

స్వప్రయోజనాల కోసం స్వలాభాల కోసం మండల పరిషత్ నిధులను పక్కదారి పట్టిస్తే సహించేది లేదని ప్రజల ప్రయోజనాలకు భంగం కలిగితే తామంత మౌనంగా ఉండడానికి సిద్ధంగా లేమని జీకేవీది ఎంపీటీసీల బృందం తెలిపారు.సోమవారం జీకేవీది కేంద్రంగా ఎంపీపీ తీరును నిరసిస్తూ అవిశ్వాస తీర్మానం ఏర్పాటుకై కొందరు ఎంపీటీసీలు సమావేశమయ్యారు.వారు మాట్లాడుతూ సభ్యులుగా ఉన్నటువంటి మాకు ఎటువంటి సమాచారం లేకుండా తమకు చెప్పకుండా ఇష్టానుసారంగా మండల పరిషత్ నిధులను కాసులకు కక్కుర్తి పడి తమకు అనుకూలంగా ఉన్న కాంట్రాక్టర్లకు ఇవ్వడం పై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. సభ్యులుగా ఉన్న తమకు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని ఆమె ఒంటెద్దు పోకడ అవలంబిస్తోందని తెలిపారు. సభ్యులతో సంబంధం లేకుండా ఇష్ట రాజ్యాంగ నిధులు కేటాయిస్తుందని పేర్కొన్నారు. ఇష్టానుసారంగా నిధుల కేటాయింపు పై ప్రశ్నిస్తే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వాపోయారు. ఇప్పటివరకు కొందరు ఎంపీటీసీలకు నిధులు కేటాయించ లేదని వైకాపా రాష్ట్ర నాయకుడు అండతో ఆమె ఇష్ట రాజ్యంగ వ్యవహరిస్తున్నారని తమ గోడును మీడియాతో వివరించారు. మండల పరిషత్‌కు సంబంధించిన నిధుల వ్యవహారంపై ఎంపీపీ తీరుపై జిల్లా పరిషత్ సీఈవోజిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేస్తామని అవిశ్వాస తీర్మానం పెట్టాలని కోరుతామని తెలిపారు.

## జీవో ఎంఎస్ నెంబర్ 114ను అమలు చెయ్యాలలి


### సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : సిఐటియు



గాజువాక, నవంబర్ 20,ప్రభాతవార్త

జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గాజువాక జోనల్ ఆఫీస్ ఆవరణలో సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. జోన్ కమిటీ జివిఎంసి యూనియన్ కార్యదర్శి గొలగాని అప్పారావు, సిపిఐ(ఎం) పార్టీ కార్యదర్శి, ఎం.రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులను పర్మిట్ చేస్తూ జీవో ఎంఎస్ నెంబర్ 114ను జారీచేసింది. దీపావళి కానుక పేరుతో నైనా ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తుందని, లేదా సమానపనికి సమాన వేతనం అయిన ప్రకటిస్తుందని, ఎదురుచూసిన కార్మికుల ఆశలను అడియాసలు చేసింది. గత ఎన్నికలకు ముందు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని, 2024 ఎన్నికల ముందు అయినా అమలు చేయకుండా గత టిడిపి ప్రభుత్వం లాగే వైసిపి ప్రభుత్వం కూడా ఔట్ సోర్సింగ్ కార్మికులకు శటగోపం పెట్టడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు మున్సిపల్ పట్టణాల పరిధిలో నిరసన ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. జివిఎంసి గాజువాక జోన్ సిక్స్ కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్లో పారిశుధ్యం, నీటి సరఫరా, యుజిడి, వెటర్నరీ, పార్కు మలేరియా, తదితర సెక్షన్లలో పని చేస్తున్న కార్మికులు ధర్నా నిరసన కార్యక్రమం చేస్తున్నట్టు తెలియజేశారు. మంగళవారం వైజాగ్ గాంధీ విగ్రహం ఉన్న పార్క్, ధర్నా చౌకు దగ్గర వంటావార్పు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. అప్పటికి రాష్ట్ర ప్రభుత్వం దిగి రాకపోతే, పెండింగ్, సమస్యలు పరిష్కరించకపోతే, పర్మినెంట్ లేదా సమాన పనికి సమాన వేతనం కొసం సీఎం జగన్మోహన్ రెడ్డి సరైన హామీ, నిర్ణయం చేయకపోతే డిసెంబర్ 7,8,9 తేదీల్లో రాష్ట్ర కేంద్రం విజయవాడలో సామూహిక దీక్షలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఎక్కడకక్కడ కలిసొచ్చే సంఘాలను కలుపుకొని కార్యక్రమాలను జయప్రదం చేయుటకు, కార్మికుల ఐక్యతతో పెద్ద ఎత్తున పోరాటం చేయటకు జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్గా సిఐటియు మళ్లీ మరో పోరాటానికి సిద్ధమవుతున్నట్టు తెలియజేశారు. ఈ ధర్నాలో ఎస్. గణేష్ (వర్కింగ్ ప్రెసిడెంట్) నక్క నాగరాజు (వర్కింగ్ సెక్రటరీ) వై.చిన్న రావు, అరుణ, హేమ కుమార్ ఎం.లక్ష్మి, పద్మ, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి ఇంచార్జ్ ఉప విద్యాశాఖాధికారిగా పి.అప్పారావు



యలమంచిలి, నవంబర్ 20, ప్రభాతవార్త

యలమంచిలి ఇంచార్జ్ ఉప విద్యాశాఖాధికారిగా ఎస్.రాయవరం ఎం.ఈ.ఓ-1గా ఉన్న పి.అప్పారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎన్.ప్రేమ్ కుమార్ మన్యం జిల్లా ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖాధికారిగా గత నాల్గు నెలల కిందట వెళ్లగా అప్పటి నుండి ఖాళీగా ఉంది. అనకాపల్లి జిల్లా విద్యాశ్ఖాధికారిని వెంకట లక్ష్మమ్మ ఇంచార్జ్‌గా ఉన్నారు. పరిధి ఎక్కువ కావడంతో సీనియర్ అయిన ఎంఈఓ అప్పారావుకు ఉన్నతాధకారులు అదనపు భాధ్యతలు అప్పగించారు. భాధ్యతలు స్వీకరణ సమయంలో పి.ఆర్. టి.యు జిల్లా గౌరవ అధ్యక్షులు విశ్వేశ్వర రావు, ఎస్.రాయవరం ఎం. ఈ.ఓ.ఏ.ఎన్.ఎస్.మూర్తి, నక్కపల్లి ఎం.ఈ.ఓ. నగేష్,స్థానిక హైస్కూల్ ఉపాధ్యాయులు, పి.డిలు ఆయనకు అభినందనలు తెలిపారు.

## వైఎస్సార్సీపీ పార్టీ పరిశీలకుల సమావేశం



యలమంచిలి, నవంబర్ 20, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో సోమవారం ఎమ్మెల్యే క్యాం కార్యాలయంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎంపీ సత్యతమ్మ అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు ప్రసాద్, యలమంచిలి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ పరిశీలకులు జగన్నాథం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ సామాజిక సాధికారిక బస్సుయాత్ర ప్రధానంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీల వైఎస్సార్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు వారికి తగిన గౌరవం ఇస్తుందని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఈ వర్గాల వారికి ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారని మంత్రివర్గంలో కూడా సముచిత స్థానం ఇచ్చారని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో పాటు వారికి ఉన్నత స్థాయి గౌరవ లభిస్తుందని తెలియజేశారు. ఈ నియోజకవర్గంలో ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పథకాలను కూడా ప్రజలకు తెలియజేయడం కోసమే ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్య దొర కర్రీ శివ పాల్గొన్నారు.

## సామాజిక సాధికారిక బస్సుయాత్ర ప్రారంభం



యలమంచిలి, నవంబర్ 20, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ఆధ్వర్యంలో సామాజిక సాధికారిక బస్సుయాత్ర వైఎస్ఆర్ విగ్రహం నుండి ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎంపీ సత్యవతి, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు ప్రసాద్, వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం సాధికారిక బస్సు యాత్రను బైక్ ర్యాలీని ప్రారంభించారు. భారీ బహిరంగ సభకు ఎలమంచిలి నుండి సుమారు 1500 బైక్లతో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వివి రమణమూర్తి రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్తా ఎలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర భారీగా తరలివచ్చిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేట బయ్యవరం పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు



యలమంచిలి, నవంబర్ 20, ప్రభాతవార్త

యలమంచిలి మండలం పేట బయ్యవరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు రేగుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సోమవారం 123 మంది విద్యార్థిని విద్యార్థులకు హెచ్‌బి శాతం సంబంధించిన రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. తక్కువ హెచ్‌బి శాతం ఉన్నవారికి ఐరన్ మాత్రలు అందజేశారు. వైద్య సిబ్బంది హిమగ్లోబిన్ శాతం పెరుగుటకు ఆకుకూరలు పండ్లు పాలు గుడ్లు ఎక్కువ ఆహారం తీసుకోవాలని పిల్లలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వరలక్ష్మి, బొడ్డేడ సత్యనారాయణ వైద్య సిబ్బంది ఏఎన్ఎం ఆశా వర్కర్లు హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరుపై టిడిపి సంబరాలు

పాడేరు,నవంబర్20, ప్రభాతవార్త



చంద్రబాబుకు రిగ్లర్ బెయిల్ రావడంతో కిడారి కార్యాలయంలో కేక్ కట్ చేసి జై చంద్రబాబు జై జై చంద్రబాబు, న్యాయమే గెలిచిందని నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిన న్యామెయే గెలిచిందని ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి కుట్ర రాజకీయాలకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, టిఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమం లో ఐటిడిపి నియోజకవర్గం కోఆర్డినేటర్ శివ సాగర్, పెదబయలు మండల నాయకులు జంపారంగి తిరుపతి, మురళి, వెచ్చంగి నాని బాబు, పల్లుల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 61 ఫిర్యాదులు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్ ఆదేశాల మేరకు సోమవారం అడ్మిన్ ఏడిసిపి ఎమ్మార్క్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిసిపి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదు దారులు ఇచ్చిన 61 ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్యభర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## అగ్నిప్రమాద ఘటనలో చాకచక్యంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రశంసలు

### -నలుగురికి రివార్డులు అందజేసిన సీపీ రవిశంకర్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ హార్బర్లో ఆదివారం అర్ధరాత్రి జరిగిన భారీ అగ్నిప్రమాదాన్ని ముందుగా గుర్తించి, అగ్ని ప్రమాదంలో మరింత ఆస్తి నష్టం జరగకుండా విధులు నిర్వహించిన సిబ్బందిని సీపీ రవిశంకర్ అభినందించి, రివార్డులు అందజేశారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ బీట్‌గా గస్తీ తిరుగుతున్నహెచ్సి జీ.నాగేంద్ర కుమార్, పిసిఎ వి.జి.జి.బీ.రామ కృష్ణ, ఫిషింగ్ హార్బర్ వద్దకు గస్తీ తిరుగుతూ అక్కడ పొగలు రావడం గమనించి, దగ్గరకు వెళ్ళి చూడగా ఒక బోట్ నందు మంటలు రావడం గమనించి తక్షణమే సమాచారాన్ని పోలీస్ కంట్రోల్ రూంకు తెలియపరిచారు. కంట్రోల్ రూమ్ నందు విధులలో ఉన్న ఎస్.ఐ ఆర్.ఎ. కొండ, పిసి సీ.హెచ్.గంగాధర్, ఐదు ఫైర్ ఇంజన్లకు సమాచారం తెలిపి ఘటనా స్థలానికి వెంటనే పంపించారు. అలాగే పోలీసు అధికారులకు, అధనముగా ఫైర్ ఇంజన్లు అవసరమై నేవీ, సి.ఐ.ఎస్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్, కోరమాండల్, పోర్టు అధారిటీ వారికి కూడా సమాచారం ఇచ్చి ఘటనా స్థలానికి అవసరమైన ఫైర్ ఇంజన్లకు పంపి, సదరు ప్రమాదంలో ఆస్తి నష్ట శాతాన్ని తగ్గించడం జరిగినది. ఘటన జరిగిన ప్రాంతాన్ని సీపీ క్షుణ్ణంగా పరిశీలించి, ప్రమాదం జరిగిన తీరు ప్రాథమికముగా తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ కొరకూ రెవెన్యూ, ఫైర్ సర్వీసెస్, ఫిషరీస్, ఫోరెన్సిక్,పోలీస్ శాఖల అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. క్రైమ్, టాస్క్ ఫోర్స్, సి.సి.ఎస్‌లతో ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి, ప్రమాదంపై అనుమానితులను అదుపులోనికి తీసుకొని విచారణ చేపట్టడం జరుగుతుంది. విధులలో చాకచక్యంగా వ్యవహరించిన నలుగురు సిబ్బందిని తమ కార్యాలయం నందు ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీ.పీ మాట్లాడుతూ నగరంలో ఎటువంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినా వెంటనే నేరుగా డయల్ -100/112కు గాని, వాట్సాప్ నెంబర్ 9493336633కు గాని లేదా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌కి సమాచారం అందించాలని అలా సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటూ సమాచారం మేరకు వారికి ప్రశంసా పత్రాలను సీపీ చేతులమీదుగా అందించడం జరుగుతుందని తెలియజేశారు.

## పాడేరులో ఘనంగా ముగిసిన 56వ గ్రంథాలయ వారోత్సవాలు

పాడేరు,నవంబర్20, ప్రభాతవార్త



56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఏడు రోజుల పాటు జరిగిన పాడేరులో గ్రంథాలయ వారోత్సవాల ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాడేరు ప్రభుత్వ పాటశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ విశ్వ ప్రసాద్, శ్రీ కృష్ణాపురం హెచ్ఎం ఏం మంజుల చేతుల మీదుగా జ్ఞాపిక లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వార్డెన్ సిదరి. రాంబాబు, ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయులు భీమ్ నాయుడు, శ్రీకృష్ణాపురం టీచర్స్ వసంత చంద్రకళ పాల్గొన్నారు. 56వ గ్రంథాలయ వారోత్సవాలు పాడేరు శాఖాగ్రందాలయ అధికారిణి ఎం.సత్యవతి అధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

## చిన్నారి సజీవదహనం.. కుటుంబాన్ని పరామర్శించిన జనసేన ఇంచార్జి గంగులయ్య



పాడేరు,నవంబర్ 20,ప్రభాతవార్త

చింతపల్లి మండలం అన్నవరంలో అగ్నిప్రమాదం ఏడు ఏళ్ల చిన్నారి సజీవదహనం కావడం ధిగ్బంధికి గురిచేసిందని జనసేనపార్టీ పాడేరు ఇన్చార్జ్ డా.వంపూరు గంగులయ్య పేర్కొన్నారు. సోమవారం సంత కారణంగా తినుబండారాలు వండి అమ్ముకుంటు జీవనం సాగిస్తున్న ఒక కుటుంబం హఠాత్తుగా కలాయి తిరగబడి మంటలు చెలరేగి చలి కాచుకుంటున్న పై వారిపై పడిందని దాంతో మంటలు రేగి చిన్నారి సజీవదహనం కావడం చాలాబాధాకరం. చిన్నారి మృతితో శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబాన్ని గంగులయ్య పరామర్శించారు. జనసేనపార్టీ నాయకులు వారికి మనో ధైర్యం తెలియజేస్తు వారికి ప్రభుత్వం ఆదుకావాలని గంగులయ్య డిమాండ్ చేశారు. జనసేన నాయకులు కిల్లో రాజన్, మసాడి భీమన్న, మసాడి సింహాచలం, తాంగుల రమేష్, బుజ్జిబాబు, భానుప్రసాద్, రాజారావు నాయకులు పాల్గొన్నారు.

## పథకాల అమలు ప్రదర్శన బోర్డు ఆవిష్కరణ



పాడేరు,నవంబర్29, ప్రభాతవార్త

పాడేరు మండలం దోకులూరు సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి మరల జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పాడేరు మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, ఎఎంసి ఛైర్మన్ కూతంగి సూరిబాబు, స్థానిక సర్పం చులు కుర్రబోయిన సన్నిబాబు, బోయిన చిట్టిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, జిల్లా పంచాయితిరాజ్ విభాగ అధ్యక్షులు గబ్బాడ చిట్టిబాబు, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు వణుగు బసవన్నదొర, మండల ఉపాధ్యక్షులు పసుపుల సత్యనారాయణ, సర్పంచులు వంతాల రాంబాబు, గొల్లోరి నీలకంఠం, సోమెలి లక్ష్మణరావు, ఎంపీటీసీలు కుంతూరు నరసింహమూర్తి, లకే రామకృష్ణపాత్రుడు, కన్వీనర్లు సోమెలి కొండ బాబు, అర్మ భీమరాజు, కొర్ర శిరీష, సీనియర్ నాయకులు కిరసాని బొజ్జన్న, గృహసారధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంటల్లో చిన్నారి సజీవ దహనం

పాడేరు,నవంబర్20, ప్రభాతవార్త

మంచి నూనె ఉన్న కళాయి అదుపు తప్పి వెలుగుతున్న కట్టెల పొయ్యిలో పడడంతో మంటలు ఎగసిపడి ఇల్లు దగ్ధం అయింది.ఈ సంఘటనలో గిరిజన చిన్నారి సజీవ దహనమయ్యింది. సంఘటనకు సంబంధించి ఎస్ఐ రామకృష్ణ అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చింతపల్లి మండలం అన్నవరం పంచాయతీ కేంద్రంలో గెమ్మెలి రాజేష్, కావ్యలు తిను బండారాలు తయారు చేసి, విక్రయించి జీవనంసాగిస్తుంటారు. సోమవారం వారపు సంత కావడంతో వేకువ ఝామున లేచి తినుబండారాలు తయారు చేసే పనిలో నిమగ్నమయ్యారు. అనుకోకుండా మంచి నూనె వెలుగుతున్న కట్టెల పొయ్యిలో పడడంతో క్షణాల్లో మంటలు ఎగసిపడి ఇంటికి వ్యాపించడంతో పాటు కట్టెల పొయ్యి ప్రక్కన నిద్రిస్తున్న ఏడేళ్ల నిత్యకు మంటలు వ్యాపించాయి. దీంతో మంటల్లో చిక్కుకున్న నిత్యను తల్లి దండ్రులు కాపాడడానికి శతవిధాలా ప్రయత్నించినప్పటికీ చిన్నారిని కాపాడ లేకపోయారు. దీంతో నిత్య సజీవ దహనమయ్యింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి అంబలం పూజ

పాడేరు,నవంబర్20,ప్రభాతవార్త



పాడేరు శ్రీ ఉమానీఎలకంటేశ్వర స్వామి వారి ఆలయంలో అంబలం పూజా కార్యక్రమం సోమవారం రాత్రి గురుస్వామి పీ.ఈశ్వరరావు అధ్వర్యంలో గురు స్వామి వి.రాజుబాబు పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ అంబలం పూజకు అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు హాజరై శరణ్ ఘోష చెబుతూ అయ్యప్ప స్వామి పాటలను పాడుతూ ఘనంగా అంబళం పూజ నిర్వహించారు. ఈ అమ్బలం పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఎపీ మెడికల్ కౌన్సిల్ డా.తమర్బ నరసింగరావు,ఆలయ ఆధ్యాత్మిక బృందం ఉప్పల వెంకట రత్నం, బాలన్న మాస్టర్, కొట్టగుల్లి రామారావు, బాబురావు, దాసరి నాగు, శివరాత్రి శ్రీనివాస్ కుమార్, పోతురాజు, అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## వన్ టౌన్‌లో మహిళ అనుమానాస్పద మృతి

### ఘటనా స్థలానికి వెళ్లి విచారణ తీరును గమనించిన సీపీ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ అనుమానాస్పద మృతి చెందింది. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నేరుగా ఘటనా ప్రాంతానికి వెళ్లి విచారణ జరుగుతున్న తీరును గమనించారు. ఎస్.కె.ఏం.ఎల్ హైట్స్, ముసలికంటివారి వీధి, టౌన్ హాల్ రోడ్‌లో నివసిస్తున్న రామోజు సత్యవతి (43) ఆదివారం రాత్రి అనుమానాస్పదముగా మృతి చెందింది. ఆమె కూతురు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా జరిగిన ప్రాంతాన్ని పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు. ఉన్నతాధికారులు మృతురాలి మృతదేహాన్ని పరిశీలించి,మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రాథమిక విచారణలో మృతురాలు ప్రమాదశాత్తు జారీ పడి మృతిచెందినట్లు తెలుసుకుని, అనుమానాస్పదముగా మృతిగా కేసు నమోదు చేసి, తదుపరి విచారణ చేపట్టారు.

# విశాఖ నగరానికి ఉజ్వల భవిష్యత్

విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:

దేశంలోనే అత్యుత్తమ నగరాల్లో విశాఖ ఒకటని, అన్నిరకాల వనరులూ కేంద్రీకృతమై ఉన్న ఈ నగరానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని నీతి ఆయోగ్ స్పెషల్ సెక్రటరీ అన్నారాయ్ అన్నారు. సమ్మిళిత ఆర్థిక విధానాలు, మిషన్ మోడ్ ప్రాజెక్టుల అమలు ద్వారా మరిన్ని ప్రయోజనాలు పొందేందుకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. నీతి ఆయోగ్ గ్రోత్ హబ్ ప్రాంతీయ సమావేశం సోమవారం వీఎంఆర్‌డిఏ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖ ఉమ్మడి జిల్లాలో ఉన్న అభివృద్ధి అంశాలు, సువిశాలమైన సముద్రతీరం, పర్యాటక ప్రాజెక్టులపై కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ పై ఆమె స్పందిస్తూ పలు సూచనలు చేశారు. బీచ్ టూరిజం, టెంపుల్ టూరిజంపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. విదేశీ పర్యాటకులను మరింత ఆకర్షించేలా, వారు ఇక్కడ ఎక్కువ రోజులు బస చేసేలా వినూత్న రీతిలో పర్యాటక ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలన్నారు. 2047 నాటికి గ్రోత్‌హబ్‌లుగా 20 నగరాలను గ్రోత్ హబ్‌లుగా గుర్తించి అభివృద్ధి చేయాలని రచిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ముందుగా దేశంలో నాలుగు గ్రోత్ హబ్‌లను గుర్తించామని నీతి ఆయోగ స్పెషల్ సెక్రటరీ అనారాయ్ వెల్లడించారు. పైలట్ ప్రాజెక్టులో భాంగా ముంబాయి, సూరత్ , వారణాసితోపాటు విశాఖ నగరాన్ని కూడా గ్రోత్ హబ్‌గా ఎంపిక చేశామన్నారు. విశాఖ లాంటి మహానగరాలు దేశ అభివృద్ధికి నిలుస్తాయన్నారు. ఇక్కడ ఉన్నటువంటి సహజ వనరులను సమృద్ధిగా వినియోగించాల్సిన అవశ్యకత ఉందన్నారు. విశాఖ జిల్లాకు అనుబంధంగా ఉన్న కోస్తా ప్రాంతంలో మిగిలిన జిల్లాల్లో మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టాలని సూచించారు. 2030 , 2047 నాటికి గ్రోత్ హబ్ లక్ష్యాలను చేరుకునేందుకు సమి మ్మళిత ఆర్థిక విధానాలతో కూడిన బృహత్తర ప్రణాళికలను అనుసరించాలని చెప్పారు. వరల్డ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ మికెన్సీ సంస్థల సహకారం తీసుకోవాలని, పరిశోధక అంశాలప్రామాణికంగా ఉత్తమ విధానాలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రణాళిక విభాగం సెక్రటరీ గిరిజా శంకర్ మాట్లాడుతూ పలు కోస్తా జిల్లాల్లో అవలంభిస్తున్న ఆర్థిక విధానాలు చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులను వివరించారు. గిరిజన ప్రాంతాల్లో లభించే ఆహార, వాణిజ్యపంటలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రవాణా, మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. సామాజిక ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పలు ప్రాజెక్టులను చేపడుతున్నామన్నారు. కోస్టల్ కారిడార్, బీచ్ , టూరిజం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో తీసుకుంటున్న చర్యలు , భవిష్యత్తు ప్రణాళికల గురించి వివరించారు. కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ సువిశాల తీరప్రాంతం, పర్యాటకులను విశేషంగా ఆకర్షించే వివిధ ప్రాం తాలే నగరానికి పట్టుకొమ్మలన్నారు. అభివృద్ధికి ఇక్కడ పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని, భవిష్య త్తు అవసరాలను తీర్చేలా సహజ వనరులు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. 90 శాతం ప్రాం తం నగరమే అని తెలిపారు. పర్యాటకంగా 13బీచ్ స్పాట్లు, పారిశ్రామికంగా పదుల సంఖ్యలో భారీ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు ఉన్నాయని పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో వివరించారు. రవాణా పరంగా జాతీయ రహదార్లు, రైల్వే లైన్లు, అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్నాయన్నారు. ఈ సదస్సులో ఇంకా పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. నీతి ఆయోగ్ నేషనల్ అడ్వైజర్ పార్థసారధి రెడ్డి, మికెన్సీ సంస్థ ప్రతినిధి అభిలేశ్ బాబెల్, విజయనగరం కలెక్టర్ నాగలక్ష్మి, అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి,జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, ఐటీడిఎ పీఓ కల్పనా కుమార్లు ప్రత్యక్షంగా పాల్గొనగా, శ్రీకాకుళం, అల్లూరి, పార్వతీపురం మన్యం, కాకినాడ, రాజమండ్రి జిల్లాల కలెక్టర్లు శ్రీకేశ్ లఠ్కర్, నిశాంత్ కుమార్, సుమిత్ కుమార్, హిమాన్షు శుక్లా, మాధవీలత వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.

# ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యం

7వ పేజీ తరువాయి..

యోగ వేదిక, షటిల్ కోర్టు వాకింగ్ ట్రాక్, మరమ్మత్తులు నూతనంగా బెంచీలు ఏర్పాట్లు త్రాగునీరు పైపులైన్లు ఏర్పాటు మరుగుదొడ్లు ప్రహరీ గోడ మొదలైన పనులు చేయుటకు నేడు శంకుస్థాపన చేశామని తెలిపారు. అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో ప్రతి వార్డులో ప్రజలకు అవసరమయ్యే కనీస అవసరాలు తీర్చేందుకు జగనన్న ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రజలకు అవసరమైన అన్ని కారణాల పార్కులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వైయస్సార్సీపీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌టిఎస్ బాధితులకు న్యాయం చేస్తా : ముత్తంశెట్టి

విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

బిఆర్‌టిఎస్ బాధితులకు న్యాయం చేసే బాధ్యత నాదే ఈవిషయంలో ఎవరూ ఎలాంటి అపోహలకు కలవరపడ వద్దు అంటున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదివారం బిఆర్‌టిఎస్ బాధితులకు న్యాయం చేసే విషయమై విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయం లోమాజీ మంత్రి భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివారం మార్గంలో అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించడం వలన తీవ్రంగా ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో పాటు గిరి ప్రదక్షిణ సమయంలో ప్రజలు భక్తులు పడుతున్న ఇబ్బందులను దృష్ట్యా బిఆర్‌టిఎస్ రోడ్డు విస్తరణ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అలాగే ఎన్నో ఏళ్ళ నుంచి ఇక్కడ నివాసం ఏర్పరుచుకొని ఉన్నవారిని పరిగణలోనికి తీసుకుని వారిలో ఎంతమంది అయితే స్థలం కోల్పోయారో వారెందరికి డిసెంబర్ 1వ తేదీ లోపు పూర్తిగా 4దపాల టీడీఆర్‌తో పాటు స్ట్రక్చరల్ కాంపొంజేషన్ అమౌంట్ కూడా అందివ్వడం జరుగుతుంది అని అలాగే నగర భాగం ఇళ్ళు కోల్పోయి వారి ఇళ్లకు బదులుగా ఉన్న స్థలం ఉన్నవారికి ఇళ్లు నిర్మించుకునే విషయం కోర్టులో ఉంది దాని విషయమై జిల్లా కలెక్టర్ దృష్టిలో పెట్టడం జరిగింది. ఈ విషయంలో కూడా న్యాయం జరుగుతుంది పూర్తిగా స్థలం కోల్పోయిన వారికి జగనన్న కాలనీ లో ఇళ్ళు నిర్మాణం చేసి అందివ్వడం జరుగుతుంది అలాగే సచివాలయం లో గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. నిర్వాసితుల్లో ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉంటే అందులో తెలియజేయాలని ఈ 17ఏళ్ల సమస్య సింహాచలం నా సొంత గ్రామంగా భావించి దీనిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి వై వి సుబ్బారెడ్డి దృష్టిలో పెట్టి న్యాయం చేస్తానని ఈ విషయంలో ప్రజలు ఆందరూ ఆగం చేసుకోవాలని మీకు న్యాయం చేసే బాధ్యత నాది ఎలాంటి అపోహలకు పోవద్దు అని తెలిపారు. విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జునరావు, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్య అందాలంటే జగనన్న కావాలి

విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు , భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు ముఖ్య అతిథులుగా వార్డు ప్రెసిడెంట్ వెంపాడ రమణ రెడ్డి ఆధ్వర్యంలో జీవీఎంసీ 1వ వార్డు బంగ్లామెట్టలో ఘనంగా నిర్వహించారు . ఈకార్యక్రమంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు , బాలరాజు చేతుల మీదుగా వైసీపీ పార్టీ జెండా ను ఆవిష్కరించడం జరిగింది.అనంతరం మా నాయకుడు నేనే జగనన్న అనే నినాదంతో ఈ నాలుగు ఏళ్లలో 4వ వార్డులో సంక్షేమం అభివృద్ధికి కింద అందించిన వివరాలను ఫ్లెక్సీ రూపంలో ఆవిష్కరించిన దానిని అవంతి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే విషయం తెలిపే బుక్ లెట్ లను మహిళలకు అందివ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనలో దళారీ వ్యవస్థతో ప్రతి అవసరానికి ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ తిరిగే పరిస్థితి మార్చి గడప వద్దకే పాలన అందించడం తో పాటు కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా అందరూ సంక్షేమం సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకే సేవలు అందించడం అనేది ఆనాటి గాంధీ జీ కలలు కన్న స్వరాజ్యం జగనన్నతో నే సాధ్యం అనేలా చేయడం ద్వారా దేశంలో పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా పాలన అందించడం ఒక్క జగనన్నకే సాధ్యం అని మంచిపాలన అందించడంతో కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్దమనసు ఉండాలని పాలనలో అది రాజన్న నుంచి జగనన్నకు వారసత్వ రూపాన సంక్రమించింది అని తండ్రికి తగ్గ తనయుడు లా పేద మధ్య తరగతి బడుగు వర్గాల వరాఇకి మంచి చేస్తున్నాడు ఆయన పాలనలో ఏపీ ప్రజలు సంతోషం గా ఉన్నారని పేదలు జీవితాలు బాగుపడాలి అంటే మళ్లీ జగనన్నే రావాలి అని అన్నారు. జీవీఎంసీ 1వ వార్డు వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్‌లు గృహసారథలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనో చూవీ బైట్స్ విడుదల

అల్లిపురం, నవంబర్ 20, ప్రభాతవార్త

ఈనో హేలియన్ సంస్థకు చెందిన ప్రముఖ డైజెస్టివ్ బ్రాండ్ ఇప్పుడు నమిలేందుకు అనువైన యాంటాసిడ్ ఈనో చూవవబుల్ బైట్స్ ను టాంగీ లెమన్ జెస్టీ ఆరెంజ్‌రెండు రుచులలో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఐదు దశాబ్దాలకు పైగా ఈనో లక్షలాది మందికి నమ్మకంగ ఏసీడిటీ నుంచి తక్షణ ఉపశమనాన్ని అందిస్తూ వచ్చింది కొత్త ఈనో చూవబుల్ బైట్స్ అనేది ఆధునిక జీవనశైలి బయట తినే అలవాట్లకు అనుగుణంగా రూపొందించిన ఒక ఆవిష్కరణ ఇప్పుడు విమానాశ్రయం, బస్, రైల్వేస్టేషన్, రెస్టారెంట్స్ లేదా మాల్స్ ఇలా ఎక్కడ ఎసిడిటీ సమస్య ఎదురైనా ఈ కొత్త రుచికరమైన చూవబుల్ బైట్సు నమలండి ఈనో ద్వారా విశ్వసనీయమైన వేగాన్ని సమర్థవంతమైన ఉపశమనాన్ని పొందండి ఈనో చూవబుల్ బైట్స్ సహజ పదార్థలను కలిగి ఉంటుంది. ఇందులో వేయి మిల్లిగ్రాములు ఖటికా చూర్ణ శక్తిని కలిగి ఉండగా ఇది 1నిమిషం లోపు ఎసిడిటీపై పనిచేస్తుంది.

# షిషింగ్ హార్బర్ ఘటనపై సిబిఐ విచారణ చేయాలి : బీవీ రామ్

విశాఖసిటీ , నవంబర్ 20, ప్రభాతవార్త

షిఫింగ్ హార్బర్ ఘటనలో రాజకీయ కోణం ఉందని తాము అనుమానిస్తున్నామని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో జరిగిన ఘటన పై సిబిఐ విచారణకు ఆయన డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం షిపింగ్ హార్బర్ ను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కన్ను ఇప్పుడు షిపింగ్ హార్బర్‌పడిందన్నారు. ఇప్పటికే భీమిలీ. రామానాయుడు, స్టూడియోలపైన జగన్‌కున్న పడిందని చెప్పారు. ఎల్జీపాలిమర్స్ స్థలాన్ని కూడా సొంతం చేసుకునేందుకు కుట్రలు పన్నినట్టు రామ్ తెలిపారు. జగన్‌కి మరోసారి అధికారం ఇస్తే విశాఖపట్నం తో పాటు రాష్ట్రం మొత్తాన్ని సర్వనాశనం చేస్తారన్నారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధమౌతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలను జగన్ బారి నుంచి కాపాడాలంటే ముందు అతన్ని అరెస్టు చేసి జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు.

# ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదం

విశాఖ క్రైం - ప్రభాతవార్త



విశాఖ హార్బర్ చరిత్రలో ఎప్పుడూ రగలేని విధంగా ఘోర అగ్నిప్రమాదం జరిగింది. మత్స్యకారులందరూ గాఢ నిద్రలో ఉండగా జరిగిన అగ్ని ప్రమాదం గంగపుత్రులు కాళరాత్రిగా మారింది. లక్షలు విలువ చేసే మత్స్య సంపదతో కూడిన 40 బోట్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారుగా 35 నుంచి 40 కోట్ల ఆస్తినష్టం వాటిల్లింది. ప్రమాదానికి గురైన ఒక్కో బోటులో 5 నుంచి 6 లక్షల విలువైన చేపలుండడం అగ్నిప్రమాదంలో అవి పూర్తిగా దగ్ధంకావడంతో వందలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి.. ఆకతాయిలు చేసిన పని వల్ల మత్స్యకారులు జీవనాధారాన్ని కోల్పోయారు.

**ఆహుతైన 50 బోట్లు...**

విశాఖ హార్బర్‌లో ఆదివారం రాత్రి సుమారు 11గం. సమయంలో ఓ బోటు నుంచి ఒక్కసారిగా అగ్నికీలలు ఎగిసిపడ్డాయి.. ఆ తర్వాత ఆ అగ్ని కీలలు హార్బర్లో నిలిచి ఉన్న మరో కొన్ని బోట్లకు వ్యాపించడంతో అవన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు 40 కోట్ల మేర ఆస్తీ నష్టం జరిగింది. ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న అగ్ని మాపక, పోలీస్ బృందాలు ఘటనా స్థలాన్ని చేరుకున్నాయి. ఎగిసిపడుతున్న అగ్ని కీలలను ఫైర్ బృందాలు కృషి చేసి అదుపు చేశారు. అగ్ని కీలలు మిగిలిన బోట్లకు వ్యాపించకుండా జాగ్రత్తలు చేపట్టారు..

**రోడ్డున పడ్డ మత్స్యకారులు**

విశాఖ హార్బర్లో ఆదివారం రాత్రి జరిగిన ఘోర అగ్ని ప్రమాదం కారణంగా వందలాది మంది మత్స్యకార కుటుంబాలు రోడ్డున పడ్డాయి. గుర్తు తెలియని వ్యక్తులు కావాలనే చేశారని తద్వారానే ఎప్పుడిదో లేని విధంగా అగ్ని ప్రమాదం జరిగిందని స్థానికుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు, ఫిషింగ్ హార్బర్ ప్రధాన ద్వారం వద్ద మత్స్యకార కుటుంబాలు ఆందోళనకు దిగాయి. దగ్ధమైన బోటులకు, దానిపై ఆధారపడిన మత్స్యకారులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలానికి సీఎం వైఎస్ జగన్ రావాలని డిమాండ్ చేస్తూ హార్బర్ గేటు వద్ద మత్స్యకార కుటుంబాలు బైఠాయించారు.

**ఘటానా స్థలానికి చేరుకుని విచారించిన సీపీ రవిశంకర్, డీసీపీ ఆనందరెడ్డి...**

విశాఖ హార్బర్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరుపుతున్నామని విశాఖ సీపీ రవిశంకర్ తెలిపారు. ప్రమాదం తర్వాత యువకులు పరారయ్యారని... వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. సుమారు రాత్రి 11 గం. సమయంలో మంటలు చెలరేగాయని, గాలుల తీవ్రతతో పక్క బోట్లకు వ్యాపించాయని డీసీపీ ఆనందరెడ్డి తెలిపారు. బోట్లలో సిలిండర్లు, డీజిల్ ఉండడంతో మంటలు తీవ్రత పెరిగిందని,ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.

**ప్రమాదానికి కారకులెవరు...?**

హార్బర్‌లో జరిగిన అగ్ని ప్రమాదానికి కారకులెవరనేది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అగ్ని ప్రమాదం జరగడానికి ఓ మందు పార్టీ, ఆ తర్వాత జరిగిన ఘర్షణే కారణంగా తెలుస్తోంది. ఓ యూట్యూబర్‌కి బాలాజీ అనే వ్యక్తికి ఆదివారం రాత్రి ఒకటో నెంబర్ జెట్టీలో గొడవ జరిగినట్లు అనుమానిస్తున్నారు. యూ ట్యూబర్ బోటుని అమ్మకానికి పెట్టడంతో బాలాజీ అనే వ్యక్తి కొనుగోలు చేసుకుని అడ్వాన్స్‌గా కొంత సొమ్ము ఇచ్చినట్లు, కొద్ది రోజులకి అడ్వాన్సు తిరిగి ఇవ్వాలని బాలాజీ అడిగినట్టు అందరూ అనుకుంటున్నారు. ఈ విషయంలోని ఆదివారం రాత్రి వాళ్ల మధ్య గొడవ జరగడంతో, మద్యం మత్తులో బోటు తగలబెట్టి ఉంటారు అని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా ఈ ప్రమాదం ఘటనలో యూట్యూబర్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

**సీఎం జగన్ దిగ్భ్రాంతి.... 80 శాతం నష్టపరిహారం ప్రకటన...**

విశాఖ హార్బర్ ప్రమాదంపై సీఎం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మత్స్యకారుల బోట్ల దగ్ధంపై దర్యాప్తునకు ఆదేశించారు. ఘటనాస్థలానికి వెళ్లి వివరాలు సేకరించాలని మంత్రి సీదిరికి సీఎం సూచించారు. బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు అండగా ఉండాలని... ప్రమాదం వెనుక ఎవరున్నా వదిలి పెట్టవద్దంటూ జగన్ అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం 80శాతం నష్టపరిహారాన్ని ప్రకటించారు.

**హార్బర్ చరిత్రలోనే ఘోర అగ్ని ప్రమాదం....**

హార్బర్ చరిత్రలో ఇంత పెద్ద ప్రమాదం ఎప్పుడూ జరగలేదని స్థానికులు తెలిపారు. లంగర్ వేసిన బోటులో పార్టీ జరిగిందని... అక్కడ గొడవ జరగడంతోనే మంటలు చెలరేగాయని పేర్కొంటున్నారు. హార్బర్‌లో ఈ ప్రమాదానికి అసాంఘిక శక్తులు కారణమై ఉండవచ్చని, ఏపీ మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జానకీరామ్ పేర్కొన్నారు. 40 బోట్లు కాలిపోయాయని, మరో 40 బోట్లు దెబ్బతిన్నాయన్నారు. ఒక్కరి వల్ల ఇంతమంది తీవ్రంగా నష్టపోయారు.రని... జానకీరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ విశాఖ ఫిషింగ్ లో ఇంత పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం జరగలేదని, బోటు కింద భాగంలో మత్స్యకారులు వలలు, డీజీల్, వంట చేసుకునే గ్యాస్, ఇతర పరికరాలు ఉంటాయని, చిన్న అగ్ని ప్రమాదం జరిగినా పెద్ద నష్టం వాటిల్లే అవకాశాలున్నాయని అందులో భాగంగా ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో భారీ నష్టం వాటిల్లిందన్నారు.

# మళ్లీ మనమంతా జగన్‌ను సీఎం చేయాలి

విశాఖపట్నం నవంబర్ 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన వైఎస్‌ఆర్‌సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సోమవారం సాయంత్రం 4గంటలకు 91వ వార్డు లో గోపాలపట్నం సచివాలయం పరిధిలో క్లస్టర్ మండల పార్టీ అధ్యక్షుడు బెహారా భాస్కరరావు జేసిఎస్ క్లస్టర్ కన్వీనర్ గేదెల మురళీకృష్ణ ఆధ్వర్యంలో మన జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ముందుగా సచివాలయం పరిధిలో వివిధ పథకాల కింద లబ్ధిదారులకు మంజూరు చేసిన వివరాలకు సంబంధించిన పోస్టర్ను అవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేసి అనంతరం ప్రారంభించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగన్మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రిగా రావాలని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాకముందు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ఏ విధంగా ఉందో ప్రజలు ఆలోచిం చాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఏంచేశారు. అన్న విషయాన్ని గడపగడపకు వెళ్లి తెలియజేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. వివిధ పథకాల కింద 16,32,64,564 రూపాయలు మంజూరు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరల సీఎం అయితేనే సంక్షేమ పథకాలు యాధావిధిగా కొనసాగి రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతాయని అన్నారు. చంద్రబాబునాయుడు పవన్‌కళా ్యణ్ వారి స్వలాభం కొరకు పార్టీ మునుగడ కొరకు మాత్రమే పాకులాడుతున్న రన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఏపీకి జగన్మోహన్‌రెడ్డి ఎందుకుకావాలంటే అన్న అంశంపై పార్టీ నాయకులు వివరించి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహారా భాస్కర్ మాట్లాడుతూ ఏపీకి జగనే ఎందుకు కావాలంటే పశ్చిమ నియోజకవర్గానికి ఆడారి ఆనంద్ కుమార్ ఎందుకు కావాలంటే అనే అంశాన్ని ప్రజలకు సమగ్రంగా వివరించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా పశ్చిమంలో మన భవిష్యత్తు మారాలన్న కుమార్‌ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందన్నారు. పదవితో సంబంధం లేకుండా నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి ఆడారి ఆనంద్‌కుమార అన్నారు. అధికారులు వివిధ వార్డుల కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు, ఇన్చార్జిలు మండల పార్టీ అధ్యక్షులు జేసిఎస్ క్లస్టర్ కన్వీనర్లు సచివాలయం క్లస్టర్ కన్వీనర్లు మాజీ కార్పొరేటర్లు రాష్ట్ర కార్పరేషన్ సభ్యులు, కోఆర్డినేటర్లు పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి కార్తీక సోమవారం



విశాఖసిటీ, నవంబర్ 20, ప్రభాతవార్త

కార్తీక మాసం తొలి సోమవారం పరమశివుని దర్శనం కోసం భక్తులు క్యూ కట్టారు. శివాలయాలలో వేకువజామునుండే మహాశివునికి ఆలయ అర్చకులు పాలు, పలుపండ్ల రసాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. శివాలయం వద్ద ఉన్న నీటి కొనల వద్ద అరటి డొప్పలో నేతితో దీపాలు వెలిగించారు, మరికొంత మంది అవకాశం లేనివారం పల్లెంలో నీరును పోసి దీపాలు వెలిగించారు. స్వామిదర్శనం చేసుకొనేందుకు భక్తులు క్యూకట్టారు ఆలయ గంటస్థంభాలవద్ద భక్తులు ఉసిరికాయలపైన , ప్రమిదలలో నేతి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. మొదటి సోమవారం కావడంతో మహిళలు పెద్దఎత్తున ప్రత్యేక పూజలు చేసి ఉదయం నుండి ఉపవాసములు కూడా చేసారు. సాయంత్రం కూడా పూజలు చేసి ప్రసాదములు స్వీకరించారు. కొన్ని శివాలయాలకు విద్యుత్ అలంకరణ , పూలతో , మామిడి ఆకులతో అలంకరణ చేసి శోభాయమానంగా అలంకరించారు. పరమశివునితో పాటు అమ్మవారికి కూడా భక్తులు పూజలు చేశారు. అల్లిపురం, శంకరమఠం. కేఆర్‌ఎం కాలనీ శివాలయంలో , పోర్టుసాలిగ్రామపురం కొండపై ఉన్నా శివాలయం, వన్‌టౌన్ లో ఉన్న శివాలయం తోపాటు అన్ని శివాలయాలలో పూజలు చేశారు. తమకు ఏకష్టం రాకుండా చల్లగా చూడాలని ఆ భగవంతుని ప్రార్థించారు. నేతి దీపాల అలంకరణతో ఆలయాలు దేదీప్యమానంగా కనిపించాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆయా ఆలయాలలో సిబ్బంది తగిన చర్యలు తీసుకున్నారు. స్వామివారి దర్శనం తరువాత భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# మత్స్యకారులకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలి

## - సీపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్

విశాఖసిటీ , నవంబర్ 20, ప్రభాతవార్త



ఫిషింగ్ హార్బర్‌లో ఆదివారం అర్ధరాత్రి సుమారు 60 బోట్లు అగ్నిప్రమాదంలో కాలి బూడిదయ్యాయి అని ప్రతీ బోటు ఖరీదు సుమారు 40 నుండి 50 లక్షల రూపాయలు ఉంటుందని పూర్తిగా కాలిపోయిన బోట్లుకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించి మత్స్యకారులను ఆదుకోవాలని సీపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సోమవారం సీపీఎం జిల్లా బృందం షిపింగ్ హార్బర్ ప్రమాద స్థలాన్ని పర్యటించింది. ఈ పర్యటనలో సీపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు సీఎపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు, సీపిఎం నాయకులు ఎస్.జ్యోతీశ్వరరావు, ఎం.సుబ్బారావు, వై.రాజు.కె.వి.పి. చంద్రమౌలి,జి.పోలేశ్వరరావు, ఎం.సూరీడులు ఉన్నారు. ఎం.జగ్గునాయుడు, బి.గంగారావులు మాట్లాడుతూ ఇక్కడకు వచ్చిన మత్స్యకార శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కాలిపోయిన బోటుకు ఎనభైశాతం నష్టపరిహారం ప్రభుత్వ చెల్లిస్తుందని మత్స్యకార సోదరులు ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ప్రతీ బోటుకి నూరుశాతం నష్టపరిహారం చెల్లించాలని . ఈ బోటుపై ఆధారపడిన కుటుంబాలతో పాటు దీని ఆధారంగా ఉపాధి పొందుతున్న సుమారు వెయ్యికుటుంబాలకు ప్రభుత్వం కనీసం 3 నెలల వరకు బృతి చెల్లించాలని , బోటు ఖరీదే కాకుండా బోటులో ఉండే సరుకు , డీజిల్, అందులో ఉండే సామాగ్రిని కూడా పరిగణలోకి తీసుకొని పూర్తి నష్టపరిహారం చెల్లించాలని మంత్రి ని సీపీఎం నాయకులు ప్రశ్నించారు. ప్రభుత్వ జోక్యం చేసుకొని మత్స్యకారులకు తగిన న్యాయం చేయాలని ,మెరైన్ పోలీసు వ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా ముగిసిన బాలల వారోత్సవాలు



ఆరిలోవ, నవంబర్ 20, ప్రభాతవార్త

బాలల వారోత్స వాల్లో భాగంగా దీనదయాల్‌పురంలో ఉన్న ప్రభుత్వ బాలుర పరిశీలనా గృహంలో జరుగుతున్న బాలల వారోత్స వాలు సోమవారంతో ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి లోకాదాలత్ శాశ్వత చైర్మన్ వల్లభనాయుడు, డిఎల్‌ఎస్‌ఎ సెక్రటరీ ఎం. వెంకట శేషమ్మ, ఐసీఐసీఐ చీఫ్ మేనేజర్ మాణిమల హాజరయ్యారు. అనంతరం వారు బాలురను ఉద్దేశించి అమూల్యమైన సందేశం అందించారు. ప్రతి ఒక్కరు చదువుపై ప్రత్యేక దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్న శిఖరాలను చేరుకోవాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పినవి తుచా తప్పకుండా పాటించి సమాజంలోమంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం బాలురకు భారతదేశ నాయకుల పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి కె. వీరయ్యతో పాటు హెూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులను పరామర్శించిన గణబాబు

గోపాలపట్నం, నవంబరు 20, ప్రభాతవార్త:



గత రాత్రి ఫిషింగ్ హార్బర్‌లో చోటుచేసుకున్న ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన స్థానికులు సీరం వరలక్ష్మి, రామారావులను పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు సోమవారం పరామర్శించారు. గోపాలపట్నంలోని ఇందిరానగర్‌కు చెందిన రామారావు, వరలక్ష్మీలకు చెందిన రెండు బోట్లు కూడా అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో రోడ్డున పడ్డ వారిని గణబాబు పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా ప్రయత్నిస్తానని హామి ఇచ్చారు.

# బైబిల్ మిషన్ దేవుని సేవ, సామాజిక సేవలు అభినందనీయం



జగదాంబ, నవంబర్ 20, ప్రభాతవార్త

రాజమండ్రి రూరల్ శానిటోరియం దగ్గర గల సీయోను స్వస్తిశాల షోరోను గృహంలో రాకడ సిద్ధపాటు ఉజ్జీవ మహిమ సభలు బైబిల్ మిషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సీయోను మహిమ మందిరం సంఘకాపరులు రెవరెండ్ పి.ఎర్నెస్ట్ మోజస్ ఆధ్వర్యంలో ఈ కూడికలు నిర్వహించారు.ఈ కార్యక్రానికి సభాధ్యక్షత వహించిన ప్రతి క్రైస్తవుడు యేసుక్రీస్తు రెండో రాకడ వస్తున్న సందర్భంగా అప్రమత్తత కలిగి ప్రతి క్రైస్తవుడు సిద్ధపడి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సిద్ధపాటు ద్వారా పరలోకం ప్రవేశానికి అర్హత పొందాలన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరై ప్రసంగించారు.బైబిల్ మిషన్ ద్వారా జరుగుతున్న దేవునిసేవ-సామాజిక సేవలను, పాస్టర్లకు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని బట్టి అభినందించారు.సిఎం ఎన్నో మంచి కార్యక్రమాలు క్రైస్తవుల పట్ల చేపట్టారని, ఆయన చిత్తశుద్ధివల్లే ఇవి జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎపిఎస్‌సిఎంఎఫ్‌సి డైరెక్టర్ కొండ జాన్‌వెస్లీ, అధిక సంఖ్యలో మతపెద్దలు, క్రైస్తవ కుటుంబాలు పాల్గొన్నాయి.

# నేడు మాజీ ఉపరాష్ట్రపతి రాక


గోపాలపట్నం, నవంబరు 20, ప్రభాతవార్త:

దేశ మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు మంగళవారం గోపాలపట్నం రానున్నారు. ఇటీవల ఎమ్మెల్యే గణబాబు కుమారుడు మౌర్యసింహాకు వివాహం అయిన విషయం విదితమె. వివాహానికి హాజరుకాలేకపోయిన వెంకయ్యనాయుడు మంగళవారం గణబాబు నివాసానికి వచ్చి నూతన దంపతులను ఆశీర్వదించనున్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల డిపెండర్స్

# రాష్ట్ర అధ్యక్షుడిగా సింహాచలం నియామకం

పాడేరు, నవంబర్ 20,ప్రభాతవార్త:



అంతర్జాతీయ మానవ హక్కుల డిపెండర్స్(ఐహెచ్‌ఆర్‌డి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా కుర్రబోయిన సింహాచలంను నియమిస్తూ ఐహెచ్‌ఆర్‌డి వ్యవస్థాపకులు,చైర్మన్ మినకేటక్ పట్నాయిక్ ఉత్తర్వులు జారీ చేసారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన కుర్రోయిన సింహాచలం మాట్లాడుతూ నామీద నమ్మకంతో ఈ పదవీ బాధ్యతలు అప్పగించిన చైర్మన్ పట్నాయిక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.హ్యూమన్ రైట్స్ ఆర్టికల్స్ మరియు లా యొక్క బైలా ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల రక్షకుడిగా మానవ హక్కులను రక్షిస్తూ ప్రజల ప్రయోజనం కోసం కృషి చేస్తానని రాష్ట్ర అధ్యక్షులు కుర్రబోయిన సింహాచలం పేర్కొన్నారు.

# యలమంచిలిలో సామాజిక సాధికారిక బస్సుయాత్ర

యలమంచిలి, నవంబర్ 20, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ఆధ్వర్యంలో సామాజిక సాధికారిక బస్సు యాత్ర వైఎస్సార్ విగ్రహం నుంచి ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎంపీ సత్యవతి, అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షులు ప్రసాద్, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం సాధికారిక బస్సు యాత్రను బైక్ ర్యాలీని ప్రారంభించారు. భారీ బహిరంగ సభకు యలమంచిలి నుంచి సుమారు1500 బైక్లతో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా యలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షులు ఎర్రయ్య దొర భారీగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలి

చింతూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:

చింతూరు మండలం గూడూరు పంచాయితీ పరిధిలో గ్రామాల్లో సోమవారం వైసిపి ఆధ్వర్యంలో గడపగడపకు వైసిపి కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమములో పాల్గొన్న యంయల్‌సి అనంతబాబు,యంయల్‌ఎ ధనలక్ష్మి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని,ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధి గురించి వివరించారు.ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చిన ఎకైక ముఖ్యమంత్రి జగన్ అని మళ్ళి జగనన్నను ముఖ్యమంత్రిని చేయటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో మండల కన్వీనర్ రామలింగారెడ్డి,జేసీయస్ కన్వీనర్, యంపిపి,జెడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, వైసిపి నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 25న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మునగపాక, నవంబర్ 20 ప్రభాతవార్త

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 25వ తేదీన జరుగుతుందని ఎంపీడీవో ఎం.మన్మధరావు తెలిపారు. ఉదయం 10:40గం.కు మండల పరిషత్ హాల్లో జరిగే ఎంపీపీ మళ్ల జయమ్మ అధ్యక్షత వహిస్తు న్నారని అన్నారు. అన్ని శాఖ అధికారులకు సంబంధించి పూర్తిస్థాయిలో సమాచారంతో మండల సమావేశా నికి సకాలంలో హాజరుకావాలని అన్నారు. జెడ్పిటిసి, ఎంపిటీసీలు, గ్రామ సర్పంచులు పాల్గొనాలని కోరారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చెయ్యాలని ప్రాజెక్ట్ అధికారికి వినతి



పెదబయలు, నవంబర్ 20, ప్రభాతవార్త

స్థానిక సీఐటీయూ కార్యాలయం నుండి సోమవారం వారపు సంత రోజున సీఐటీయు మండల కార్యదర్శి సిహెచ్ రామరావు మహిళా అధ్యక్షులు, టి.కౌశల్య అంగన్వాడీ టీచర్స్ యూనియన్ అధ్యక్షులు రాజమ్మ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీతో శిశు సమగ్ర సంక్షేమ కార్యాలయానికి చేరుకొనిగంట సేపు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీడీపీఓ ఏం రాజేశ్వరికు పది డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు నేటికీ పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ప్రభుత్వం ప్రకటించిన హామీలు వెంటనే అమపరచాలని లేనిచో డిసెంబర్ 8 నుండి నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాలకు హెచ్చరించారు. అంగన్వాడీ లకు కనీసవేతనాలు పెంచాలని గ్రాడ్యూటీ పింఛను అమలు చేయాలనీ గత ఏడాది మర్చి 23న శాసన మండలిలో శిశు సంక్షేమ శాఖ మంత్రి యూనియన్ నాయకులతో చర్చిస్తామని హామీ ఇచ్చి నేటికీ చర్చలు జరపాకపోవడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నట్లు తె లిపారు. సీడీపీఓ మాట్లాడుతూ ప్రభువానికి నివేదిస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో కూడా కొండమ్మ సిహెచ్ పద్మ కటారి కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమం



పెదబయలు, నవంబర్ 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌కు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమానికి వైఎస్సార్సీపీ మండల జెసిస్ కన్వీనర్ గంపరాయి అజయ్ కుమార్ అధ్యక్షతన అడుగులాపుట్ సచివాలయంలో జగనన్న మల్లీ ముఖ్యమంత్రి కావాలి అని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం జడ్పీటీసీ సభ్యులు కూడా బోంజుబాబు వైస్ఎంపీపీ కొర్రా రాజుబాబు స్థానిక సర్పంచ్ కొర్రా కాసులమ్మ రుడాకోట సర్పంచ్ కాతారి సురేష్ కుమార్ మాజీ జడ్పీటీసీ సభ్యులు జర్సింగి గంగభవాని మాజీ జడ్పీటీసీ కొంట్టా సూర్యనారాయణ మాజీ ఎంపీపీ జర్సింగి సూర్యనారాయణ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రసగులేలా ధనలక్ష్మి కొమ్మ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## 30న జరిగే బస్సు యాత్రను విజయవంతం చేయాలి



హుకుంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త

సిఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 30న హుకుంపేట మండల కేంద్రం వేదికగా జరిగే బస్సుయాత్రను నాయకులు, కార్యకర్తలు సమేష్టిగా పని చేసి విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి నాయకురాలు, మాజి జడ్పిటీసీ సభ్యురాలు కొర్ర కాసులమ్మ తెలిపారు. ఆదివారం మండలంలోని కొంతిలి పంచాయితీ కేంద్రాంలో కాసులమ్మ, స్థానిక సర్పంచ్ రేగం రమేష్ల ఆధ్వర్యంలో 6 మండలాల నాయకులతో శమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు సమెష్టిగా పని చేసి బస్సుయాత్రను విజయవంతం చేయాలని కోరారు. మారు మూల గ్రామల్లో సైతం గిరిజనులు బస్సు యాత్రకు భారిగా తరలి వచ్చేల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాంగి చిన్నారావు, సర్పంచ్లు పాడి పోతురాజు, అశోక్, అరుకు విద్యాశాఖ అధికారి త్రినాథ్, మాజీ ఎంపిటీసీ భాస్కరరావు, నాయకులు వాసు, వినోద్. అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం

హుకుంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త



గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక మండల కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంథాలయం లో 8వ రోజు సోమవారం విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించి బహుమతులు అందించారు. ఈ పోటీల్లో బీవీ వీకే, ఆశ్రమ బాలుర పాఠశాల, ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులు సుమారు 80 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని వి.మానస మాట్లాడుతూ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వ్యాసరచన, క్విజ్ వివిధ అట్లల పోటీల్లో పాల్గొన్న విద్యార్థు లకు ముగింపు రోజు గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట పూర్ణిమ ఉపాధ్యాయులు, ఏ రామకృష్ణ, జీ రమేష్ నాయుడు, కూడా రామలింగం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్స్-హెల్పర్స్ సమస్యలపై సిడిపిఓకు సమ్మె నోటీసు



గొలుగొండ, నవంబర్ 20,ప్రభాతవార్త

అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ గొలుగొండ ఐసిడిఎస్ కార్యాలయంలో సమ్మె నోటీస్ జారీ చేశారు. అంగన్వాడీ వర్కర్స్-హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో డిసెంబరు 8నుండి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు యూనియన్ రాష్ట్ర వ్యాప్తింగా సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సిఐటియు జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఐసిడిఎస్ ను కాపాడాలని, ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని, కనీసవేతనాలు 26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్లతో సమ్మెకు వెళుతున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు అంగనవాడిల సమస్యలు ఇంత కాలంలో ఎన్నడూ పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, అంగన్వాడీ ప్రాజెక్టు నాయకులు సిహెచ్. భ్రమరాంబ, ఎం.మంగతాయారు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



గొలుగొండ, నవంబర్ 20, ప్రభాతవార్త

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు గొలుగొండ శాఖ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ నెల 14 నుండి 19వ తేదీ వరకు గ్రంథాలయంలో జరిగిన క్విజ్ కాంపిటీషన్, డిబేట్, డ్రాయింగ్ కాంపిటీషన్, రంగవల్లుల పోటీలలో విజేతలైన 38 మందికి బహుమతులును మెమెంటోలతో పాటు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కేసిపల్లి అప్పారావు, జోగంపేట, కొత్త మల్లంపేట, గురుకుల కళాశాల, కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని ప్రసంగించారు. గ్రంథాలయం విజ్ఞాన భాండాగారమని ప్రతిరోజు విద్యార్థిని, విద్యార్థులు గ్రంథాలయానికి వెళ్లి తమ విజ్ఞానాన్ని పెంచుకోవాలని క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. గ్రంథాలయాల్లో చదువుకుని ఎంతోమంది విజ్ఞానాన్ని పెంచుకొని దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారని అన్నారు. ముగింపు వేడుకలు గ్రంథాలయ అధికారి రాజబాబు ఘనంగా నిర్వహించారు.

## సీతంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవ ముగింపు వేడుకలు



మాధవధార, నవంబర్ 20, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ముగింపు కార్యక్రమానికి విశాఖ సంస్కృతి తెలుగు మాసపత్రిక ఎడిటర్ మరియు పబ్లిషర్ శ్రీ శిరేల సన్యాసిరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం ఒక దేవాలయమని, పుస్తక పఠనం గొప్ప జ్ఞాపకశక్తికి మరియు గొప్ప స్థానాన్ని సాధించడానికి దారి తీస్తుందని,అలాగే గ్రంథాలయానికి వెళ్లి సబ్జెక్ట్ పుస్తకాలు చదివే వారు ఉన్నత స్థానంలో ఉన్నారని చెప్పారు. చదవడానికి కొన్ని ముఖ్యమైన పుస్తకాలను సూచించారు. ప్రసిద్ధ వ్యక్తుల జీవిత చరిత్రలు చదవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, స్వామి వివేకానంద సూక్తులు చెబుతూ విద్యార్థులను చైతన్యపరిచారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్ కంటే పుస్తక పఠనం ఎంతో మేలు చేస్తుందని, విద్యార్థులు గ్రంథాలయంలో ఎక్కువ సమయం గడపాలని సూచించారు.విస్తృత పఠనంతోనే విజయం సాధిస్తారని అన్నారు. అధ్యాపకులకు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.సీతం యాజమాన్యం ముఖ్య అతిథిని సత్కరించింది. గ్రంథాలయాధికారిని డా.ఎల్.సత్యవతి, సంబంధిత శాఖల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు

### తొలివారం బారులు తీరిన భక్తులు



మాడుగుల, నవంబర్ 20, ప్రభాతవార్త

పవిత్ర కార్తీక మాసం తొలివారం సోమవారం శివాలయాలు అన్ని శివనామస్మరణతో మారుమోగాయి. హర హర మహాదేవ శంభో శంకర అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. తెల్లవారుజామున మూడు గంటల నుంచి శివాలయం వద్ద భక్తుల తాకిడీ కనిపించింది. ఈ సందర్భంగా అన్ని శివాలయాల్లోనూ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మాడుగుల గ్రామంలో గల శ్రీ ఉబ్బలింగేశ్వర స్వామి కృష్ణ భూపలేశ్వర స్వామి స్వర్గ లింగేశ్వర స్వామి భీమ లింగేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కార్తీక వన సమారాధన కార్యక్రమాలు కూడా నిర్వహించుకున్నారు. అలాగే మండలంలో గల ఎంకోడూరు కృష్ణం పాలెం జంపిన పిట్టగడ్డ ఎం.కృష్ణాపురం కేజేపురం వీరవిల్లి గ్రామాలలో గల శివాలయాల్లో కార్తీక తొలివారం పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా సేవల దినోత్సవం

మాడుగుల, నవంబర్ 20, ప్రభాతవార్త



భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 98వ జన్మదినోత్సవ వారోత్సవాలలో భాగంగా రెండో రోజు సోమవారం మాడుగుల సాయి సేవా సమితి ఆధ్వర్యంలో సేవాదళ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు రొట్టెలు స్వామివారి విభూది ప్రసాదాన్ని వైద్యాధికారి డా.చంద్రశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి పి బలరాం, సమితి సభ్యులు కే రాజు కొండ, కే.కుమారి, పి సుందరమ్మ జి మని రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



మాడుగుల, నవంబర్ 20, ప్రభాతవార్త

ఈనెల 14వ తేదీ నుంచి ప్రారంభమైన జాతీయ గ్రంథాలయ 56 వ వారోత్సవాలు సోమవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి వై వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం గ్రామ సచివాలయంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎంపీపీ రామ ధర్మజ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రంథాలయ అవశ్యకత గురించి వివరించారు. ఈ సందర్భంగా వారం రోజులపాటు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేసి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, వార్డు సభ్యులు జే వరహాలు,ఎడ్ల హేమంత్, సచివాల కన్వీనర్ బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు హైకోర్టు బెయిలు మంజూరు పట్ల పైలా హర్షం

మాడుగుల, నవంబర్ 20, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడికి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల మాడుగుల నియోజకవర్గ టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం కక్షపూరితంగా చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. 53 రోజులు చంద్రబాబును జైలులో వుంచి ప్రభుత్వం మానసికంగా హింసించే ప్రయత్నం చేసిందని అన్నారు. తాజాగా స్కిల్ డెవలప్మెంట్ వివాదంలో చంద్రబాబుకి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం సంతోషకరం అన్నారు. ఈనెల 28న రాజమండ్రి జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొంటూ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం స్వాగతించదగ్గ విషయమని అన్నారు. చంద్రబాబు నాయుడుకి సంపూర్ణ ఆరోగ్యం కలగాలని, మునుపటి ఉత్సాహంతో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సేవకు పునరంకితం కావాలని పైలా ఆకాక్షించారు.

## ఘనంగా కార్తీక సోమవారం పూజలు



మాధవధార, నవంబర్ 20, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం మాధవధారలో వెలసిన శ్రీ భ్రమరామఅంబికా మల్లి కార్జున స్వామి దేవాలయంలో కార్తీక సోమవారం పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ తెలిపారు. భక్తులు జలధారలో స్థాన్నాం చేసి స్వామినీ దర్శించికున్నారు. 1000 మంది అభిషేకంలో పాల్గొన్నారు.

## సత్య కళాశాల ఎన్.సి.సి క్యాడెట్ల విజయాలు



మాధవధార, నవంబర్ 20, ప్రభాతవార్త

స్థానికతో పాలెం పరిధిలోగల సత్య డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన 2(ఎ) గర్ల్స్ బెటాలియన్, ఎన్.సి.సి, విజయనగరం, బాలికల విభాగం నుండి సార్జంట్ వై.ధనలక్ష్మి, కాడెట్ ఓ.నందిని పంజాబ్ రూప్నగర్‌లో జరిగిన ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ శిబిరంలో నవంబర్ 2023లో పన్నెండు రోజుల పాటు పాల్గొన్నారు. ఈ శిబిరంలో జరిగిన జాతీయ సమైక్యతా అవగాహన కార్యక్రమంలో సార్జంట్ వై.ధనలక్ష్మి పాల్గొని నృత్య రూపంలో మన ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల సంస్కృతిని ప్రదర్శించి కాంస్య పతకం సాధించినది. ఈ ఇద్దరు అమ్మాయిలకు ప్రశంసా పత్రాలను కూడా పొందారు. ఈ ఇద్దరు విద్యార్థులు అనేక చారిత్రాత్మక ప్రదేశాలు, ప్రసిద్ధమయిన ప్రదేశాలను కూడా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు ఆయన సతీమణి ఎం.అనూరాధ, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవమణి, కళాశాల బాలికల ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి విద్యార్థులను అభినందించారు.

## చోడవరం స్వయంభు గౌరేశ్వర స్వామికి మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు వెండి నాగాభరణం బహూకరణ



చోడవరం, నవంబర్ 20, ప్రభాతవార్త

చోడవరం మాజీ ఎమ్మెల్యే రాజు స్వయంభు గౌరీశ్వర స్వామి వారికి 10 కేజీల వెండి నాగాభరణం సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి మాజీ ఎమ్మెల్యే రాజు దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి అలంకరించారు. ఇష్టదైవమైన గౌరీశ్వరస్వామి వారికి గతంలో కూడా రథం బహుకరించారు. ఈ కార్యక్రమంలో గూనూరు గణేష్, గూనూరు సురేష్, పుల్లేటి వెంకటరావు, గొల్లు శ్రీనివాసరావు, అడపా రాధాకృష్ణ, లక్ష్మణ్ దంపతులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్పందన వినతులు సత్వర పరిష్కారం

నర్సీపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త



స్పందనలో వచ్చిన వినతులకు సత్వర పరిష్కారం చూపుతామని నర్సీపట్నం ఆర్డీవో హెచ్.వి. జయరాం పేర్కొన్నారు. నర్సీపట్నం రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన సమస్యల పట్ల అధికారులు దృష్టిసారించాలన్నారు. సమస్యలు పరిష్కారానికి అధికారులు వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న నర్సీపట్నం ఎమ్మెల్యే



నర్సీపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యేపెట్ల ఉమాశంకర్ గణేష్ సోమవారం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా తిరుమలలోని శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట సతీమణి కళావతి, కుమారులు పాల్గొన్నారు

## స్పందన అర్జీల పరిష్కారం వేగవంతం : జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి

అనకాపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త



స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలను మరింత వేగంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆమె ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. తిరస్కరించిన వారికిచ్చే సమాధానంలో అందుకు గల కారణాలను వివరించాలన్నారు. ఈరోజు స్పందనకు 425 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువగా భూ సమస్యలు, రేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయి. జెసితో పాటు డిఆర్ఓ బి.దయానిధి, ఎస్.డి.సి.లు కె.రమామణి, ఏ.మహేష్, డ్వామా పీడీ ఇ.సందీప్, దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



నర్సీపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం ఎంత పెరిగినా ఇప్పటికీ పుస్తకం యొక్క ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని నర్సీపట్నం తహశీల్దార్ సిహెచ్.అన్నాజీరావు అన్నారు. నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి దమయంతి ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సాధారణ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న తాను గ్రంథాలయాన్ని గ్రంథాలయంలో గల పుస్తకాలను ఉపయోగించుకొని ఈ స్థాయికి ఎదిగాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఎంఇఒ సిహెచ్. తలుపులు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వరరావు, పట్టణ ప్రముఖులు వెలగానారాయణ రావు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు త్రిమూర్తులు, విశ్రాంత లైబ్రేరియన్ జి.మురళీకృష్ణ, ఉపాధ్యాయులు యం. రాఘవకుమారి, సిహెచ్. బాబురావు, శ్రీనివాసరావు, లైబ్రేరియన్ కె.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

### ముఖ్య అతిధులుగా స్థానిక ఈఓఆర్డీ సత్యనారాయణ, విశ్రాంత గ్రంథపాలకులు ఎ.వి.ఎస్.ఎస్.ఎన్.మూర్తి



నక్కపల్లి, నవంబరు20, ప్రభాతవార్త

గత వారం రోజులుగా మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్‌లో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. సహాయ ప్రధానోపాధ్యాయురాలు ఎ.వి.ఎల్.ఎన్. కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, ఇతర ఉపాధ్యాయులు సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సోమవారం స్థానిక ఈఓఆర్డీ సత్యనారాయణ, విశ్రాంత గ్రంథాలయాధికారి ఎ.వి.వి.ఎస్.ఎస్ఎన్.మూర్తి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. పాఠశాలలో పెద్దఎత్తున వారం రోజులుగా వారోత్సవాలు నిర్వహించి గ్రంథాలయాలపట్ల ఆసక్తిని పెంపొందించడానికి కృషిచేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను వారు అభినందించారు. గ్రంథాలయాలను సద్వినియోగం పట్ల విద్యార్థులకు ముఖ్య అతిథులు అవగాహన కల్పించారు. అనంతరం ప్రముఖుల చేతులమీదుగా విలువైన బహుమతులు అందజేశారు. చిన్నారులందరికీ స్వీట్లు పంచారు. ఉపాధ్యాయురాలు ఎ.వి.ఎల్.ఎన్.కుమారి కార్యక్రమానికి ఆర్థిక సహకారాన్ని అందించారు. ముఖ్య అతిథులు సత్యనారాయణ, మూర్తి, విశ్రాంత ఉపాధ్యాయుడు బి.లక్ష్మణరావు, కుమారిలను చిరుజ్ఞాపికలతో సత్కరించారు ఉపాధ్యాయులు ఎస్.ఫల్గుణ రావు, ఎన్.వి.ఎస్.ఆచార్యులు, కుమారి, రమేష్ బాబు,చిన్నారావు, శ్రీదేవి పాల్గొన్నారు. గ్రామ పెద్దలు షేక్ హుస్సేన్, బి.లక్ష్మణరావులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో రోగులకు పాలు రొట్టెలు పంపిణీ..

నక్కపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త



సత్య సాయి బాబా జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం నక్కపల్లి సత్య సాయిబాబా భజన మండలి ఆధ్వర్యంలో స్థానిక 50 పడకల ఆస్పత్రిలో రోగులను పరామర్శించి పాలు రొట్టు పంపిణీ చేశారు. ముందుగా బాబా మందిర ప్రాంగణంలో భజన మండల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ నెల 23 వరకు వివిధ సేవా కార్యక్రమాలు భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని భజన సభ్యులు తెలిపారు. రెండో రోజు సోమవారం నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించి 98వ జయంతి వేడుకలు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సత్య సాయి భజన మండలి (సాయిరాం భగవాన్) గృహం వద్ద జరిగిన కార్యక్రమంలో మహిళలచే లలితా సహస్రం పారాయణము మణిద్వీప వర్ణన హనుమాన్ చాలీస గోవింద నామాలు పారాయణము నిర్వహించారు. ఈ మేరకు స్వామి హారతి కార్యక్రమం జరిగింది. సత్య సాయి బాబా భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో టిడిపి సంబరాలు...



నక్కపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్మెంట్ కేసులో పూర్తిస్థాయిలో బెయిల్ రావడం పట్ల మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో నక్కపల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద న్యాయం గెలిచిందంటూ చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. చంద్రబాబు అంటే న్యాయం న్యాయానికి నిలబడే నాయకుడు అందుకే 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 45 సంవత్సరాలు పాటు రాజకీయాల్లో చరిత్ర సృష్టించారని మచ్చలేని నాయకుడు మచ్చ అంట కలపాలని చూసిన వారికి కొద్దిరోజుల్లో బుద్ధి చెప్పబోతున్నారని వెంకటేష్ అన్నారు. ఈ నెల 29 నుంచి చంద్రబాబు ప్రజల్లోకి రాబోతున్నారని తనను చూసేందుకు ప్రజలు కళ్ళు కాయలు కాసేటట్లు ఎదురుచూస్తున్నారని వెంకటేష్ అన్నారు ఎవరు ఎన్ని కుతంత్రాలు చేసినా చంద్రబాబు పక్షాన న్యాయం నిలిచి ఉంటాదన్నారు. ఇది ఇలా ఉండగా మండలంలోని వేంపాడు ఉద్దండపురం డిఎల్ పురం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో అక్కడ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు వెదుళ్ల పాపారావు, అడ్డూరి లోవరాజు, అల్లాడ తాతారావు, కర్రి ఆంజనేయులు, అల్లాడ రాము, కొప్పిశెట్టి వీరబాబు.పెదకాపు. భాస్కరావు, అడ్డురి శ్రీను, కర్రి సుబ్బారావు, నడిగట్ల రమణ, దేవరపు దొర, నాని, సకూరు భాస్కర్, నాగేశ్వరావు మీసాల ఉమామహేశ్వరరావు, అల్లాడ సన్యాసిరావుతోపాటు పలుకు పార్టీ నాయకులు ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్లో చెత్త రోడ్లు.. అభివృద్ధి శూన్యం

### కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు, తెలుగు మహిళా అధ్యక్షురాలు

కోటవురట్ల, నవంబర్ 20, ప్రభాతవార్త



కోటవురట్ల మండలం జల్లూరు వద్ద జరిగిన ఆంధ్రప్రదేశ్లో చెత్త రోడ్లు అభివృద్ధి శూన్యం కార్యక్రమంలో నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో మాజీమంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జనసేన, తెలుగుదేశం కలిసి కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో 80% బ్రిడ్జి మొత్తం పూర్తయిందని ఈ గవర్నమెంట్ వచ్చాక అప్రోచ్ రోడ్డుకి వచ్చిన నిధులు రివర్స్ టెండరింగ్ పేరుతో వెనక్కి తీసుకున్నారని, గవర్నమెంట్ వచ్చి 56 నెలలైనా కనీసం అప్రోచ్ రోడ్డు వేయలేకపోయారని దీనివల్ల నర్సీపట్నం అడ్డరోడ్డు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఈ ఇబ్బందులు జగన్ ప్రభుత్వానికి పట్టవా అని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం సభ్యులు గడ్డం బుజ్జి, జనసేన రాష్ట్ర కార్యదర్శి శివ దత్త, జిల్లా పార్టీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి లాలం కాశి నాయుడు, కొరందాసు నూకరాజు, పెద్దిరెడ్డి చిట్టిబాబు,కొప్పిశెట్టి వెంకటేష్, అమల కంటి అబద్ధం, శంకర్, బాబ్జి, జనార్దన్ భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏబులం కోడిసింగి గ్రామంలో 22 లక్షల వ్యయంతో జలజీవన్ మిషన్ మంజూరు

### కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన సర్పంచ్ కాసులమ్మ



గూడెంకొత్తవీధి,నవంబర్ 20, ప్రభాతవార్త

మండలంలో వంచుల పంచాయితీ ఏబులం కొడిసింగి గ్రామంలో 22 లక్షల అంచనా వ్యయంతో జలజీవన్ మిషన్ మంజూరు కావడం జరిగిందని వంచుల సర్పంచ్ వనపల కాసులమ్మ అన్నారు. సోమవారం శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రజలకు ఇంటింటికి మంచి నీరు అందించటం అభినందనీయమని అన్నారు. ఏబులం కొడిసింగి గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీరు అందించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వనపల రాజేష్, జోగిరాజు, కె.శ్రీను బాబు, కే లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.



టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్మెంట్ కేసులో పూర్తిస్థాయిలో బయలు రావడం పట్ల మండలంలోని వేంపాడులో టిడిపి శ్రేణులు సంబరాలు చేసిన దృశ్యం. అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, పల్లా నాగరాజు, దారబలా నర్సిమూర్తి (బుజ్జి), పాపారావు, బాబురావు, కాండ్రకోట చిన్న, సబ్బు రాజు, దావీదు సోంబాబు, పెంకే లోవరాజు, పిట్టా నాగేశ్వరావు, అప్పారావు (శివాజి) నాగసూరి, సాయి, పల్లా చిన్నానగారాజు, పెద్దఅబ్బాయి, ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## ఆ రోడ్డు నాసిరకం రోడ్డు దీనిపై ఎవరు బాధ్యులు



బొబ్బిలి, నవంబర్ 20, ప్రభాతవార్త

ఆరోడ్డు నాణ్యత లేనిదని అప్పుడే చెప్పానని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ. ఆర్‌విఎస్‌కెకె రంగారావు అన్నారు. కోర్టునుంచి అమ్మిగారి కోనేరు వరకు వేసిన రోడ్డు నాణ్యతా ప్రమాణాలు లేవని తెలియజేయడానికి పైప్‌లైన్ లీకులే దీనికి నిదర్శనం అన్నారు. వేణుగోపాల స్వామి అలయం నుంచి అమ్మిగారి కోనేరు వరకు అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్ళుగడిచిన తరువాత ఎన్నకల వచ్చే వరకు ప్రజా సమస్సులు గుర్తురాకపోవడం ఇప్పుడు ఆదరబాదరాగా నాసిరకం పనులు చేసి ప్రజాధనం వృదా చేస్తున్నరని అన్నారు. ఆరోర్డు పొడవున 8చోట్లు ప్రధాన వాటర్ పైప్ లీకు అవ్వడం చూస్తే ఎంత నాణ్య మైన మెటిరీయల్‌వేసారో తెలుస్తుందని అన్నారు. దీనిపై ఎవరు బాద్యత వహిస్తారని అన్నారు. సంబందిత పైప్ లైన్ కా ంట్రాక్టర్ మళ్లీ పనులు ఉచితంగా చేయాలని అన్నారు. ఈపనులు మున్సిపాలటీ నిధులు తో చేపట్టాడం ఏమిటని అన్నారు. ఇలా ప్రతీ పనికి ప్రజా ధనం వృదా చేయడం పై ఆయన విరుచుకు పడ్డారు. బాద్యతలేని నాయకులు ఇలా ప్రజా ధనం వృదా చేయడం మానుకోవాలని ఆన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ ఫ్లోర్‌లీడర్ గెంబలి శ్రీనివాసరావు,పట్టణపార్టీ అద్యక్షుడు రాంబర్కి శరత్‌కుమారర్,తదితర పార్టీనాయకులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9న జరుగు లోక్ అదాలత్ విజయవంతం చేయండి



బొబ్బిలి, నవంబర్ 20, ప్రభాతవార్త

వచ్చే నెల 9న జరుగులోక్‌అధాలత్‌ను జయప్రధం చేయాలని టి వాసుదేవన్ తెలయజేసారు. సోమవారం స్థానిక సివిల కోరు ్టలో సమావేశం ఏర్పాటు చేసారు. ఈసందర్బంఆయన మాట్లాడుతూ స్పుఈమ్‌కోర్టుఆదేశాలమేరు ఈ లోక్‌ఆదాలత్ నిర్వహించనున్నామని అన్నారు. సత్వర న్యాయం కోసం ఈలోక్‌అధాలత్ ఉపయోగించు కొవాలని అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు సివిల్‌జడ్జి జే సౌమ్య జోస్మిన్ న్యావాదులసంఘం అద్యక్షుడు జిజికె శర్మ,సెక్రటరీ తమ్మిరెడ్డిదామోదరరావు,తదితరలు పాల్గొన్నారు.

## గ్రంథాలయం దేవాలయంతో సమానం : ఎంపీపీ



శృంగవరపుకోట, నవంబర్ 20, ప్రభాతవార్త

గ్రంథాలయం దేవాలయంతో సమానమని ఎంపిపి సోమేశ్వరరావు తెలిపారు. సోమవారం ఎస్.కోటలోని గ్రంథాలయశాఖ లో నిర్వహించిన జాతీయ 56వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు ఉత్సవాలలో ఎంపిపి సోమేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో అన్ని రంగాలలో రాణించాలని ఆయన తెలిపారు. అనంతరం వారోత్సవాలలో నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయంలో చదువుకుంటూ రైల్వేలో ఉద్యోగం సాధించిన ఎస్‌కోటకు చెందిన మోపాడ మోహన్‌కు గ్రంథాలయం తరపున ఎంపిపి చేతుల మీదుగా శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎస్.కట సర్పంచ్ సంతోషికుమారి, ఎస్.కోట ఎంఈఓ 2 గణేష్, లక్ష్మి, ఉపాధ్యాయులు వి.మలేశ్వరరావు, ఎస్.శ్రీదేవి గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెందుర్తి పరిశీలకునిగా దత్తి

కురుపాం, నవంబర్ 20, ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ దత్తి లక్ష్మణరావుకు విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజకవర్గానికి పరిశీలకునిగా నియమించారు. సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడు ఈ విషయాన్ని చరవాని ద్వారా తెలియజేసినట్లు తెలిపారు. కురుపాం నియోజకవర్గంలో మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజుకు ఇన్‌చార్జి జగదీశ్వరికి వ్యతిరేక వర్గాన్ని నడుపుతూ ఎమ్మెల్యే టిక్కెట్టు ఆశిస్తున్న ఆశావాహులతో పార్టీ కార్యకలాపాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విజయరామరాజు వర్గీయులు ఈయనపై అదిష్టానికి ఫిర్యాదు చేయటం కూడా జరిగింది. నియోజకవర్గంలో పార్టీకి ఎంతో కీలకమైన వ్యక్తిగా, ప్రజాబలం కలిగిన ప్రజానాయకునిగా గుర్తించిన పార్టీ అదిష్టానం ఈయనను కీలకమైన పదవిని అప్పగించడంలో గూడార్థం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు.

## చంద్రబాబు బెయిల్ పట్ల గొంపకృష్ణ హర్షం



శృంగవరపుకోట, నవంబర్ 20, ప్రభాతవార్త

టీడీపీ అధినేత చంద్రబాబు సోమవారం హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం పట్ల రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి గొంపకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు నిరోధషని రాజకీయ కక్షలతో వైసిపి ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు, అరెస్టులకు పాల్పడిందని చివరకు న్యాయమే గెలిచిందని ఆయన తెలిపారు. చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావడంతో టీడీపీ పార్టీ శ్రేణులకు మరింత ధైర్యాన్ని నింపిందని ఆయన తెలిపారు. ఇంకా చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ పట్ల నియోజకవర్గంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం

దత్తిరాజేరు, నవంబర్ 20, ప్రభాతవార్త



56వ గ్రంథాలయ ముగింపు వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రమైన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయశాఖ అధికారి శ్రీనివాసరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం నైపుణ్యాలను వెలికి తీసేందుకు పరీక్షలు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. పోటీల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గ్రంథాలయం అటే చదువునిచ్చే ఒక దేవాలయమని పిల్లలందరూ తప్పకుండా సెలవురోజుల్లో గ్రంథాలయానికి వచ్చి చక్కగా చదువుకోవాలని మంచి స్థానంలో ఉండాలని కోరారు. గ్రంథాలయంలో వార్త పత్రికలు పోటీ పరీక్షలు సమాచారాలు కథలు నవలలు చదివి తమ మేధాశక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాముడు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


## ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ : ఎమ్మెల్యే



గజపతినగరం, నవంబర్ 20, ప్రభాతవార్త

రాష్ట్రంలోని తమ ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కొత్తగా మంజూరైన 45 లక్షల రూపాయల విలువగల డిజిటల్ ఎక్స్‌రే, ల్యాబ్ ఎక్విప్‌మెంట్ తదితర పరికరాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు వైద్య రంగానికి ఇవ్వని ప్రాధాన్యత తమ ప్రభుత్వం ఇస్తున్నదన్నారు. అందులో భాగంగానే జిల్లాకు మెడికల్ కళాశాల ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజలకు వైద్య సేవలు అందించడం దేశచరిత్రలో జరగనిది అద్భుతమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని మరింత విస్తరించి ఇద్దరు డాక్టర్లను నియమించడం జరిగిందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా మంచి ఫలితాలను సాధించగలుగుతున్నామన్నారు. నాడు నేడు ద్వారా ఆసుపత్రి భవనాలను కూడా ఆధునీకరించడం శుభపరిణామమన్నారు. ఆరోగ్యశ్రీ ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. తన అభ్యర్థన మేరకు మంజూరైన ఈ ఆధునిక సామాగ్రిని ఉపయోగించి రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్, ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పీటీసీ గార తవుడు, ఆసుపత్రి కమిటీ సభ్యుడు అల్లి గణపతి, బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, కరణం ఆదినారాయణ, సామంతుల పైడిరాజు, గేదెల జగదీష్, కర్రి రాముడునాయుడు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



భోగాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త

మండలానికి చెందిన 11 బోట్లు కాలిపోవడంతో బాధితులకు జనసేన తోలి లోకం మాధవి సోమవారం బాధితులను పరామర్శించారు. బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు అండగా ప్రభుత్వం ఉండాలని తగిన పరిహారం అందించాలని సంఘటనపై దర్యాప్తు జరిపి కారకులను వెలికి తీయాలని జిల్లా కలెక్టర్‌ని కోరారు. ఆదివారంనాడు విశాఖపట్నం షిప్ యార్డ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మత్స్యకారులకు చెందిన 60 బోట్లు, 30 కోట్ల రూపాయల మత్స్య సంపద అగ్నికి ఆహుతి కావడం దిగ్భ్రాంతిని లోనయ్యానన్నారు. అత్యంత సున్నితమైన షిప్ యార్డ్ ప్రాంతంలో భద్రతా చర్యల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈమె వెంట ఇతర జిల్లా జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ ముగింపు వారోత్సవాలు



బాడంగి, నవంబర్ 20, ప్రభాతవార్త

బాడంగి గ్రంథాలయంలో ఘనంగా 56 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుక 56వ జాతీయ గ్రంథాల వారోత్సవాలు స్థానిక గ్రంథాలయంలో గ్రంధాలయాధికారి ఆర్.దుర్గాప్రసాద్, పింద్రంగివలస ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు వై.రవిబాబు ఆధ్వర్యంలో ఘనంఆ నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14నుంచి 20వరకు మొత్తం ఈ వారం రోజులు వివిధ కార్యక్రమాలు విద్యార్థినీ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా ఈ వారం రోజులు వివిధ కార్య క్రమాలలో అన్ని విధాలా సహకరించిన ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు, పాత్రికేయ పెద్దలకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు వివిధ పోటీలలో గెలుపొందిన విదా ్యర్థినీ విద్యార్థులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి ఎం.రాజేశ్వరి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకరరావు, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దత్తి సత్యనారాయణ ఈ గ్రంథాలయ వారోత్సవాలు అవశ్యకతను తెలుపుతూ గ్రంథాలయం అందరూ ఉపయోగించుకోవాలని తద్వారా సమాజ అభివృద్ధికి పునాది నిలుస్తారన్నారు. పాఠకులు విద్యార్థినీ విద్యార్థులు యువత పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసిన వ్యక్తికే ఓటు వేసి గెలిపించండి



దత్తిరాజేరు, నవంబర్ 20, ప్రభాతవార్త

ప్రజలకు మేలు చేసే వ్యక్తి ఎవరో చేయని వ్యక్తి ఎవరో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన నాయకుడికే ఓటు వేసి గెలిపించుకోవాలని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి అన్నారు. సోమవారం పెదకాద గ్రామంలో సర్పంచ్ గుజ్జు మంగ ఆద్వర్యంలో సచివాలయం వద్ద ఆంధ్ర రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలని అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమ అభివృద్ధి బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఏరాప్రటు చేసిన సభలో ఎంపిపి మాట్లాడుతూ 30 కోట్లతో పెదకాద, గొబ్యాం, మజ్జిపేట గ్రామాలను ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అభివృద్ధి చేశారని పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా పథకాలు తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అభివద్ధి చూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక లేనిపోని విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలలో లంచాలు, అవినీతికి తోవ లేకుండా అందించే ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డి దక్కిందన్నారు. జగనన్న ఆరోగ్యశ్రీ పేదలకు గొప్ప వరం లాంటిదని ఎంతోమంది పేదవారు మెరుగైన వైద్య సేవలు అందుకున్నారని ఇటువంటి సీఎం మన రాష్ట్రానికి అవసరమని ప్రజలు ఎమ్మెల్యే బొత్సఅప్పలనర్సయ్యకు సీఎంగా జగన్మోహన్‌రెడ్డికి ప్రజల ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీ కన్వీనర్ రాపాక కృష్ణమూర్తి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో మండల ఉపాధ్యక్షుడు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర మహదేవ పనేంద్ర, సచివాలయ కన్వీనర్లు సామిరెడ్డి ఈశ్వరరావు, కుమార్ నాయుడు, ఎంపిటిసి సత్యం, గొబ్యాం, సర్పంచ్ వంగపండు లక్ష్మునాయుడు, వివిధశాఖాధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీడీపీఓకు సమ్మె నోటీసు అందించిన అంగన్వాడీలు



సాలూరు, నవంబర్ 20, ప్రభాతవార్త

సాలూరు పట్టణ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ అద్యక్షురాలు బలగ రాధ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు సమస్యలు పరిష్కరించాలని బారీ దర్నా చేపట్టారు. సోమవారం ఉదయం అక్కడకు చేరుకున్న అంగన్వాడీలు మేము మహిళలమని మా కష్టాలు తీర్చాలని, మాకు జీతాలు పెంచాలని, రాష్ట్రంలో మేము ఓటర్స్‌మని భారీ ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాధ మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని అనేకమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసిన నిర్లక్ష్యం వహిస్తున్నాయని కాబట్టి డిసెంబర్ 8 నుంచి నిరవధిక సమ్మెను చేపడతామని తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ సిడిపిఒ బి.సత్యవతికి అద్యక్షురాలు, సెక్టారు లీడర్లు, అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె నోటీసు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జ్యోతి, లీడర్లు విజయ, రమణమ్మ, శ్యామల, శశికళ, పుష్పా తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు ద్వారా ఎందరో ఉన్నతస్థాయికి ఎదిగారు



గుర్ల, నవంబర్ 20, ప్రభాతవార్త

గ్రంథాలయాల్లో నిత్యం పుస్తక పఠనం చేయడం వల్ల ఎందరో ఉన్నతస్థాయిలో నేడు ఉన్నారని జిల్లా వైఎస్సార్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శి కె.వి సూర్యనారాయణరాజు తెలిపారు. సోమవారం స్థానిక గ్రంథాలయంలో 56వ ముగింపు వారోత్సవ కార్యక్రమానికి పలాస నియోజకవర్గ పరిశీలకులు కె.వి సూర్యనారాయణరాజు (పులిరాజు') జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యడు పొట్నూరు సన్యాసినాయుడులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయాలు సరస్వతి దేవి నిలయాలని ఇక్కడ నిత్యం పుస్తక పఠనం చేయడం వల్ల ఎందరో వివిధ విభాగాల్లో ఉన్నత స్థాయిలో నేడు ఉన్నారని గుర్తు చేశారు. రోజు పుస్తక పఠనం చేయడం వల్ల కొత్త కొత్త విషయాలు తెలుస్తాయని పోటీ పరీక్షలకు దోహదపడుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి విద్యాలయాలను అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. అలాగే మన రాష్ట్రం విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చొరవతో విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వారోత్సవాల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడంతో అందులో గెలుపొంది ప్రథమ, ద్వితీయ, స్థానాలు సంపాదించిన విద్యార్థులకు బహుమతులను వారు అందజేశారు. అనంతరం గ్రంథాలయ సిబ్బంఇ పులిరాజును దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ బెల్లాన బంగారునాయుడు, గ్రామ సర్పంచ్, ఎంపిటిసి సభ్యుడు సీతారాం, ఈఓపిఆర్‌డి గాయత్రి, ఎంఈఓ భాను ప్రకాష్, ఎస్ఐ హరిబాబునాయుడు, రెడ్డి అప్పలనర్సయ్య, వెంపడాపు సూర్యనారాయణ, గ్రంథాలయ మాస్టర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్‌తో కార్యకర్తలు సంబరాలు



వేపాడ, నవంబర్ 20, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షుడు మాజీ సీఎం చంద్రబాబునాయుడుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో ఆ పార్టీ నేతలు కార్యకర్తలు సంబరాల్లో మునిగి తెలుతున్నారు. వేపాడ మండల తెలుగుదేశంపార్టీ అద్యక్షుడు గొంప వెంకటరావు ఆదేశాల మేరకు బానాది ఎంపిటిసి గొంప తులసి ఆధ్వర్యంలో సోమవారం తెలుగుదేశం కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవినీతి మచ్చలేని నాయకుడు అని ఏ ఆరాచక పాలనలో సైతం న్యాయమే గెలుస్తుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగాలంటే మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. రాక్షస పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వం చంద్రబాబుపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన కడిగిన ముత్యంలా బయటకి వస్తారని సంబరాలు చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేశారు.

## క్షతగాత్రులకు చిన్నశ్రీను ఆర్థికసాయం



విజయనగరం, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలోని ఎల్.కోట మండల కేంద్రంలో జరిగిన గ్యాస్‌లీకు ఘటనలో బాధితులకు జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని గవరవీధిలో కెల్ల శ్రావణి ఇంటిలో గ్యాస్ సిలండర్ పేలి ఐదుగురు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. క్షతగాత్రులను జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి అండగా ఉంటామని చిన్నశ్రీను భరోసా ఇచ్చారు. ఈ మేరకు సోమవారం జిల్లాపరిషత్ నిధుల నుంచి 50 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ఆయన తన కార్యాలయంలో బాధితుల కుటుంబసభ్యులకు అందజేశారు.

## నిత్యావసరాలు అందజేసిన చిన్న శ్రీను సోల్జర్స్



విజయనగరం అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త

స్థానిక హకుంపేట నూతిసెంటర్‌కు చెందిన షేక్ సర్దార్ అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద ముస్లిం మైనారిటీ కుటుంబం ఈ విషయం తెలుసుకున్న చిన్నశ్రీను సోల్జర్స్ అద్యక్షురాలు సిరిసహస్ర ఆదేశాల మేరకు షేక్‌సర్దార్‌కు నిత్యావసర సరుకులను అందజేశారు. మన సంస్థ అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంటుందని ఎవరికి ఏ అవసరమైనా మా సంస్థ ద్వారా సహాయం అందించాలని అద్యక్షురాలు తన తోటి సభ్యులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నశ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోటవాసు, జాకీర్ హుస్సేన్, రామకృష్ణ, శ్రీనివాస్, మజ్జి ప్రసాద్, దుంప గణేష్, జగన్, గేదెల చిరంజీవి, హేమంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

## చంద్రబాబుకు రాష్ట్ర హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు

### తెదేపా కార్యకర్తల సంబరాలు

విజయనగరం, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి



స్కిల్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర హైకోర్టు రెగ్యులర్ బెయిల్ ఇచ్చిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలోని విజయనగరం, నెల్లిమర్ల, ఎస్.కోట, బొబ్బిలి, చీపురుపల్లి, గజపతినగరం, రాజాం, పార్వతీపురం, సాలూరు తదితర నియోజకవర్గాల్లో పార్టీ వర్గాలు సంబరాల్లో మునిగిపోయాయి. ఈ సందర్భంగా ఆ పార్టీనాయకులు మాట్లాడుతూ నిజం గెలిచిందని అబద్ధం ఓడిపోయిందని వ్యాఖ్యానించారు. చంద్రబాబునాయుడుకి న్యాయం జరగాలని ఆకాంక్షిస్తూ సర్వత్రా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు చేసిన పూజలు ఫలించాయన్నారు. రాజకీయకక్షతో సాక్ష్యాలు లేకుండా చంద్రబాబు 53 రోజులపాటు జైల్లో నిర్బంధించిన అధికార పక్షానికి రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న క్వాష్ పిటిషన్‌లో కూడా అనుకూలమైన తీర్పు వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చిన్నశ్రీను సోల్జర్స్

విజయనగరం అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త



స్థానిక, కంటోన్మెంట్‌లోగల గోశాలలో గోపాష్టమి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాపరిషత్ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు కుమార్తె, చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర పాల్గొన్నారు. ఆమె స్థానిక భక్తులతో కలిసి గోషాలను సందర్శించి ప్రత్యేక భజనలతో పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా సిరిసహస్ర మాట్లాడుతూ గోవులకు సేవ చేయడం మహా పుణ్యమన్నారు. అనాది కాలం నుంచి గోవులను గోమాతగా ప్రజలు కొలుస్తారని తెలిపారు. ఇంట్లో గోశాల ఉన్నవారికి మంచి ఆరోగ్యంతో పాటు సౌభాగ్యాలు కలుగుతాయని పేర్కొన్నారు. చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, జాకీర్ హుస్సేన్, రామకృష్ణ, శ్రీనివాస్, పలువురు సోల్జర్స్ సభ్యులు కూడా పాల్గొన్నారు.

## వైఎస్సార్ నగర్‌లో మౌళిక సదుపాయాలు కల్పించాలి



విజయనగరం అర్బన్,నవంబర్ 20, ప్రభాతవార్త

విజయనగరం కార్పొరేషన్ పరిధిలోగల వైఎస్సార్ నగర్‌లో మౌళిక సదుపాయాలు కల్పించాలని జనసేన నేత గురాన అయ్యలు అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం స్పందన కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజయనగరం పట్టణ పరిధిలో వైఎస్సార్‌నగర్ ఏర్పడి 14 సంవత్సరాలు అవుతున్నా, మౌళిక సదుపాయాలు కల్పించకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని మండి పడ్డారు. ఈ ప్రాంతంలో సుమారు 2,500 కుటుంబాలు ఉన్నాయని వీటికి కనీసం మౌళిక సదుపాయాలైన కాలువలు, రోడ్డుతో పాటు రక్షిత మంచినీటి కోసం ఓవర్‌హెడ్ ట్యాంకులను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వీధివీపాలు కూడా అంతంతమాత్రంగా ఉన్నాయన్నారు. మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండటంతో పందులు, దోమలు కారణంగా ప్రజలు అనారోగ్య పాలవుతున్నారన్నారు. పలుమార్లు సమస్యలు పరిష్కారం కోసం అధికారులకు వినతి పత్రం అందజేసినా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆ ప్రాంతానికి మౌళిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేననేతలు పిడుగు సతీష్, పి.రామకృష్ణ, కాటం అశ్విని, పీతాల లక్ష్మి, ఏంటి సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



విజయనగరం అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు రెడ్డి పద్మావతి అన్నారు. విజయనగరం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేశారు. గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారని తెలిపారు. పిల్లందరూ కూడా తమ సెలవు రోజుల్లో గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదవాలని కోరారు. జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షుడు రొంగలి పోతన్న మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని వాటిని పరిరక్షించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. ప్రతీయేటా ఇచ్చే జయంతి రామలక్ష్మణమూర్తి స్మారక పురస్కారాన్ని బాడంగి శాఖ గ్రంథాలయాధికారి దుర్గాప్రసాద్ బహూకరించారు. ఈ వారం రోజులు వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి.లక్ష్మి, ఎ.గోపాలరావు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బోట్ల బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



విజయనగరం అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త

నిన్నటి రోజున విశాఖపట్నం షిప్‌యార్డ్‌లో జరిగిన అగ్నిప్రమాదానికి విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గ భోగాపురం మండలానికి చెందిన 12 బోట్లు కాలిన బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని జిల్లా కా ంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరగడ రమేష్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విశాఖపట్నం షిప్‌యార్డ్‌లో జరిగి అగ్ని ప్రమాదంలో మత్స్యకారులకు చెందిన 60 బోట్లు కాలిపోవంతో వాటి విలువ సుమారు 30 కోట్ల రూపాయలతో పాటు మత్స్య సంపద కూడా అగ్నికి ఆహుతి కావడం దిగ్భ్రాంతికి గురయ్యామని అన్నారు. అత్యంత సున్నితమైన షిప్‌యార్డ్ ప్రాంతంలో భద్రతా చర్యల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దారుణమన్నారు. బోట్లు కోల్పోయిన మత్స్యకారులు ప్రభుత్వం అండగా ఉండాలని తగిన విధంగా వారికి పరిహారం అందించాలని, ఘటనపై దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. సంఘటనపై దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని సరగడ రమేష్ కోరారు.

## అభివృద్ధి జరగాలంటే మళ్లీ జగన్మోహన్‌రెడ్డి రావాలి




మెంటాడ, నవంబర్ 20, ప్రభాతవార్త

మండలంలోని జయతి గ్రామంలో అభివృద్ధి జరగాలంటే జగన్మోహన్‌రెడ్డి రావాలని మండల వైస్ ఎంపిపి పొట్టంగి దుర్గ అన్నారు. సోమవారం జగన్ ఎందుకు కావాలి అన్న కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలు పరిపాలన జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అర్హత ప్రామాణికంగా అందించడం జరిగిందన్నారు. రత్నాకర్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ బడుగు బలహీన వర్గాలు దళితులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పథకాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధిఆకరి విమలకుమారి, ఏపిఎం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బెవర వీరునాయుడు, పార్టీ సీనియర్ నాయకులు పొట్టంగి అచ్యుత, మహిళా సాలూరు నియోజకవర్గ మహిళా నాయకురాలు సిరిపురం నాగమణి, పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని 20 గొర్రెలు మృతి

లక్కవరపుకోట, నవంబర్ 20, ప్రభాతవార్త

గుర్తు తెలియని వాహనం ఢీ కొని 20 గొర్రెలు మృతి చెందిన సంఘటన సోమవారం తెల్లవారుజామున ఎల్.కోట మండలం సోంపురం జంక్షన్ వద్ద చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్.కోట మండలం కృష్ణాపురానికి చెందిన వారాది అప్పన్న, వారాది బంగారయ్యలు తమ గొర్రెల మందను మే కోసం తీసుకెళుతున్న నేపథ్యంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో ప్రమాదంలో అక్కడికక్కడే 20 గొర్రెలు మృత్యువాత పడగా మరో 30 గొర్రెలకు తీవ్రంగా గాయాలయ్యాయి. దీంతో గొర్రెల మందల యజమానులు లబోదిబోమంటున్నారు. సంఘటన స్థలాన్ని ఎల్.కోట వెటర్నరీ డాక్టర్ సందర్శించి గాయపడిన గొర్రెలకు చికిత్స అందించి మరణించిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించారు. ఎల్.కోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

emtpy file:Layout 1 1/1/02 5:57 AM Page 1



# ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'బ్రీత్'



నందమూరి జయకృష్ణ, బసవతారకరామ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం1గా తన కుమారుడు చైతన్య కృష్ణని హీరోగా పరిచయం చేస్తూ నిర్మిస్తున్న సీట్ ఎడ్జ్ ఎమోషనల్ థ్రిల్లర్ 'బ్రీత్'.. ఈచిత్రానికి వంశీకృష్ణ ఆకెళ్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన బ్రీత్‌ప్రమోషనల్ కంటెంట్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చిం ది.. తాజాగా మేకర్స్ బ్రీత్ విడుదల తేదీని అనౌన్స్ చేశారు. డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఇటీవలే విడుదలైన ఈచిత్రం ట్రైలర్‌కు మంచిస్పందన వచ్చింది. సీట్‌ఎడ్జ్ ఎమోషనల్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. చైతన్యకృష్ణ ఇంటెన్స్ అండ్ డైనమిక్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు.. మార్క్ కె.రాబిన్ నేపథ్య సంగీతంఅందించారు.. వైదిక సెంజలియా హీరోయిన్‌గా నటిస్తోంది.

# 'మాధవే మధుసూదన' రిలీజ్‌కు రెడీ

తేజ్ బొమ్మదేవర, రిషికి లోక్రే జంటగా నటించిన సినిమా 'మాధవే మధుసూదన'. ఈచిత్రాన్ని సాయి రత్న క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తూ,దర్శకత్వం వహించారు బొమ్మదేవర రామచంద్ర ావు. ఈ మూవీని బొమ్మదేవర శ్రీదేవి సమర్పిస్తున్నారు. ఈనెల 24న ఈచిత్రం విడుదల ానుంది.. ఈసందర్భంగా హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.. సీనియర్ నటుడు సుమన్ ాట్లాడుతూ, ఈచిత్ర దర్శకుడు బొమ్మదేవర చాలా క్లారిటీగా రూపొందించారని అన్నారు. ఆయన ు చాలా అనుభవం ఉందన్నారు. మంచి టీం కుదరిందని అన్నారు.. ఆర్టిస్టులు కొత్తవారైనప్పటికీ ాలా బాగా నటించారని తెలిపారు.. ఈచిత్రంతో బొమ్మదేవర రామచంద్రరావు కుమారుడు తేజ్‌ను



ారోగా పరిచయం చేస్తున్నారని తెలిపారు. అతను మంచి హీరో అవుతాడని అన్నారు. దర్శక, ిర్మాత బొమ్మదేవర రామచంద్రరావు మాట్లాడుతూ, సినిమా ఇండస్ట్రీలోనాకు 46ఏళ్ల అనుభవం ఉందన్నారు. టచప్ బాయ్ నుంచి మేకప్‌మెన్‌గా ఇండస్ట్రీలోమంచి గుర్తింపు తెచ్చుకున్నానని అన్నా ు. నాగార్జుగారి వద్ద పనిచేస్తున్నపుడు అందరూస్టార్ డైరెక్టర్లతో అనుబంధం ఏర్పడిందన్నారు. మా అబ్బాయినే హీరోగా పెట్టి సినిమా చేయాలని అనుకున్నానని తెలిపారు.. అబ్బాయి బాగా పెర్ఫార్మ్ ేశాడన్నారు.. ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా చిత్రం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టు ప్రభు, డైలాగ్‌రైటర్ సుదర్శన్, యాక్టర్ నవీన్, యాక్టర్ రవి శివతేజ, హీరోబొమ్మదేవర తేజ్ తదితరులు మాట్లాడారు.

# అసలు సిసలైన హారర్ అనుభూతి 'పిండం'

హారర్ జానర్ చిత్రాల పట్ల ప్రేక్షకుల్లో ఎపుడూ మంచి ఆసక్తి ఉంటుంది.. అయితే మన దగ్గర పూర్తిస్థాయి హారర్ చిత్రాలు రావటం అరుదు.. కొన్నిచిత్రాలోల రొమాంటిక్ లేదా కామెడీ ట్రాక్‌ల వల్ల హారర్ మోతాలు తగ్గిపోతుంది.. అలాంటి ట్రాక్‌ల జోలికి పోకుండా , కేవలం ప్రేక్షకులను భయపెట్టటమే లక్ష్యంగా తెలుగులో అసలుసిసలైన హారర్ చిత్రంరాబోతోంది.. ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం పిండం... ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈచిత్రాన్ని నిర్మించారు. త్వరలోనే ఈసినిమా థియేటర్లలో విడుదల కానుంది.. ప్రేక్షకు లకు అసలైన హారర్ అనుభూతిని అందించటానికి రాబోతోంది.. తాజాగా ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది.. డిసెంబర్ 7న హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక ఉంటుందని మేకర్స్ తెలిపారు. డిసెంబర్15న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు.. ప్రేక్షకులను భయపెట్టటమే లక్ష్యంగా పిండం సినిమా ఉంటుందన్నారు.. ఓ కంప్లీట్ హారర్‌చిత్రంగా రూపొం దించటం జరిగిందని, ఇంతటి భయానక హారర్ చిత్రాన్ని బాలీవుడ్ ఇంతవరకూ చూడలేదని, ఒంటరిగా కూర్చొని ఈ సినిమాను చూడలేరని యూనిట్ చెబుతోంది.



# 'ఉపేంద్రగాడి అడ్డా' విశేషాలు

కంచర్ల ఉపేంద్ర హీరోగా సావిత్రికృష్ణ హీరోయిన్‌గా అర్జున్ సుభాస్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్ఎస్ ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచెర్ల అచ్యుతరావు నిర్మించిన చిత్రం ఉపేంద్రగాడి అడ్డా... డిసెంబర్ 1న విడుదల కానుంది. ఈ విషయాన్ని సోమవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో మీడియా సమావేశంలో నిర్మాత అచ్యుతరావు తెలిపారు. ట్రైలర్‌ను తెలుగు నిరానమతల మండలి అధ్యక్షుడు , తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యదర్శి కెఎల్ దామోదర్ ప్రసాద్ ఆవిష్కరించారు.. నిర్మాత అచ్యుతరావు కుమారుడు కంచర్ల ఉపేంద్రను హీరోగా పెట్టి ఇదే బ్యానర్‌లో వరుసగా ఐదుసినిమాలు తీస్తుంటం ఒక సంచలనమే. కార్యక్రమంలో నిర్మాతఅచ్యుతరావు మాట్లాడుతూ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో డిసెంబర్ 1న సినిమాను భారీగా విడుదల చేస్తున్నామని తెలపారు. కార్యక్రమంలో హీరో కంచర్ల ఉపేంద్ర, దర్శకుడు ఆర్యన్ సుభాష్ ఎస్‌కె. హీరోయిన్ సావిత్రి కృష్ణ మాట్లాడారు.



vaartha.com



లేటెస్ట్ ఫొటో షూట్
సమంత రూత్ ప్రభు

# అడివి శేష్ సరసన హీరోయిన్‌గా

అడివి శేష్ అప్ కమింగ్ మూవీ జీ2 మూవీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురచూస్తున్నారు. ఫస్ట్‌లుక్ ఈసినిమాపై అంచనాలను పెంచింది.. తాజాగా ఈచిత్రంలో హీరోయిన్‌ను అనౌన్స్ చేశారు. గూఢాచారి జీ2లో అడివిశేష్ కు జోడీగా బనితా సందు నటిస్తోందని మేకర్స్ తెలిపారు. జీ2, మేజర్, కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ2 మేకర్స్ నుంచి వస్తున్న యాక్షన్ స్పైథ్రిల్లర్. ఇలాంటి ప్రతిభావంతులైన నటీనటులు స్టార్‌కాస్ట్‌లో చేరటంతో చిత్రం బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్ అవుతుందని హామీ నిచ్చింది.. అక్టోబర్, సర్బార్ ఉదయ్ వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంది బనిత.. అంతే కాదు. ఆమె ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషు, పంజాబిచిత్ర పరిశ్రమల్లో పనిచేస్తున్నారు. జీ2లో సరికొత్త పాత్రలో ఆమెను చూడటానికి అభిమానులు ఉత్సాహంగా ఉన్నారు.. దీని గురించి ఆమె మాట్లాడుతూ, ఇది నా మొదటి పాన్‌ఇండియా చిత్రం అనాననరు. ఇలాంటి అరుదైన, అద్భుతమైన విజనరీతో కలిసి పనిచేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. నన్ను పూర్తిగా కొత్త అవతార్‌లో చూడబోతున్నారని అన్నారు. దీనికోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈసినిమాలో పనిచేయటం చాలా ఆనందాన్ని ఇస్తోందన్నారు. కార్యక్రమంలో అడివి శేష్ మాట్లాడుతూ, అద్భుతమైన కొలాబరేషన్ కోసం ఎదురు చూస్తున్నానని అన్నారు. వినయ్‌కుమార్ సిరిగినీడి దర్శకత్వంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ , అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ , ఏకె ఎంటర్‌టైన్ మెంట్స్ పతా కాలపై టీజీ విశ్వ ప్రసాద్, అభిషేక్ అగర్వాల్ ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. =



# ఇంటరాగేటివ్ థ్రిల్లర్‌గా 'ది ట్రయల్'

స్వందన పల్లి, యంగ్ రామ్, వంశీ కోటు లీడ్స్ రోల్స్‌లో నటించిన సినిమా ది ట్రయల్.. ఈసినిమాను ఎస్ఎస్ ఫిలింస్, కామన్ మ్యాన్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తోంది.. స్మృతి సాగి, శ్రీనివాస నాయుడు కిల్లాడ నిర్మించారు.. సుదర్శన్‌రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.. ది ట్రయల్ చిత్రాన్ని టాలీవుడ్ ఫస్ట్ ఇంటరాగేటివ్ ఫిల్మ్‌గా రూపొందించారు దర్శకుడు రామ్ గన్ని. ఈసినిమా ఈనెల 24న విడుదల కానుంది. ఈసందర్భంగా దర్శకుడు రామ్ గన్ని మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే... నా పూర్తిపేరు రామానాయుడు గన్ని.. మాది వైజాగ్.. కాలేజీలో చదువుకున్నప్పటి నుంచి సినిమాపై మక్కువ ఉండేది. ఎస్ఐ పరీక్ష రాసి జైళ్లశాఖలో డిప్యూటీ జైలర్‌గా సెలక్ట్ అయ్యాను.. 2012నుంచి 22 వరకు పదేళ్లు ఆ జాబ్ చేశాను. సినిమాపై ఇంట్రస్ట్‌తో జాబ్‌కు రిజైన్ చేసి ఇండస్ట్రీకి వచ్చాను.. సాధారణంగా జాబ్ వదులుకుని సినిమాల్లోకి వస్తామంటే ఎవరూ ఒప్పుకోరు.. కానీ నా ప్యాషన్ చూసి కుటుంబ సభ్యులు సపోర్ట్‌చేశారు.. ఇక్కడికి వచ్చి సెహరీ సినిమాకు డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లోవర్క్‌చేశాను. ది ట్రయల్ కథ రాసుకోవటం ప్రారంభించా... డిప్యూటీ జైలర్‌గా నా పదేళ్లకెరీర్‌లో ఎన్నో క్రైమ్ ఇన్‌సిడెంట్స్ గురించి, ఆ క్రైమ్స్‌చేసి ఖైదీలుగా ఉన్న వారి కథలను విన్నాను... వాటి ఇన్‌స్పిరేషన్‌తో ది ట్రయల్ కథలో కొంత ఉంది కానీ, మొత్తం ఒకరి లైఫ్ స్టోరీ కాదు.. ఫారిన్‌లో జరిగిన కొన్ని ఇన్సిడెంట్స్ మన దగ్గర అన్వయించుకుంటే ఎలా ఉంటుందని ఫిక్షనల్‌గా రాసుకున్న స్టోరీ ఇది. ట్రైలర్‌లో చూసినట్టు ఒక జంట తమఫస్ట్ వెడ్డింగ్ యానివర్సరీ సెలబ్రేషన్స్ జరుపుకుంటారు.. అబ్బాయి ఒక సర్‌ప్రైజ్ ఉందికళ్లు మూసుకోమని చెబుతాడు.. ఆ అమ్మాయి కళ్లు తెరిచే లోగా అబ్బాయి బిల్డింగ్ మీద నుంచి కిందిపడి చనిపోతాడు.. అతనిది హత్యా, ఆత్మహత్యా...;? అనే అంశంతో కథ ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. ఇంటరాగేషన్ ఆఫీసర్ విచారణ చేస్తున్నది ఒక మహిళా ఎస్ఐని అయితే వారి మధ్య సంభాషణ ఎంత టఫ్‌గా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.. ఇలాంటి కథలు ఆసక్తికరంగా ఉంటాయి.. ప్రస్తుతం వర్గో పిక్చర్స్, జీ 5 వాళ్ల ప్రాజెక్టు చేస్తున్నా... ఆ తర్వాత డార్క్ హ్యూమర్‌తో ఒక సినిమా చేయాలనుకుంటున్నా.. అలాగే సూపర్ హీరో కథ ఒకటి రెడీ చేస్తున్నాను.



# తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు

## 'అన్వేషి' నిర్మాత గణపతిరెడ్డి

విజయ్ ధరణ్, సిమ్రాన్ గుప్తా, అనన్యా నాగళ్ల హీరో,హీరోయిన్లుగా నటించిన హారర్ అండన కామెడీ ఫిల్మ్ అన్వేషి. అరుణ శ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజె ఖన్నా దర్శకత్వంలో టి.గణపతిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మించారు. నవంబర్ 17న ఈచిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈనేపథ్యంలో యూనిట్ సెలబ్రేషన్స్ నిర్వహించింది.. నిర్మాత గణపతిరెడ్డి మాట్లా



డుతూ, మా చిత్రానికి బ్లాక్‌బస్టర్ విజయం అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. ఈ సక్సెస్‌తో మా కష్టాన్న మర్చిపోయామన్నారు..సినిమాను సపోర్ట్‌చేసిన అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు. కార్యక్రమంలో హీరో విజయ్ ధరణ్ , అశోక్‌కుమార్, దుర్గేష్, కోప్రొడ్యూసర్ కిరణ్, యాక్టర్ నాగి, హీరోయిన్ సిమ్రాన్‌గుప్తా, చిత్ర దర్శకుడు విజే ఖన్నా తదితరులు మాట్లాడారు.

# అశ్విన్‌బాబు హీరోగా చిత్రం ప్రారంభం

యువకథానాయకుడు అశ్విన్‌బాబు కొత్త సినిమా పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా మహేశ్వర్‌రెడ్డి నిర్మిస్తున్నారు.. అప్సర్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమా ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథులుగా నిర్మాతలు సుధాకర్ రెడ్డి, రాగూర్ మధు, శిరీష్‌రెడ్డి, ఎర్రబెల్లి విజయ్‌కుమార్ రావు తదితరులు పాల్గొన్నారు. తొలి సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు సుబ్బు మంగాదేవి కెమెరా స్విచ్చాన్ చేయగా, నాంది దర్శకుడు



విజయ్ కనకమేడల క్లాప్ ఇచ్చారు.. ప్రముఖ దర్శకుడు వశిష్ట తొలి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు..దర్శక ,నిర్మాత ఓంకార్ స్క్రిప్టును అందించారు.. నిర్మాత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, అశ్విన్‌బాబుతో సినిమా చేయటం సంతోషంగా ఉందన్నారు. వైవిధ్యమైన కథతో ఆయన నటిస్తున్నారని తెలిపారు. కొత్త కథ, కథనాలతో రూపొందుతున్న న్యూఏజ్ సినిమా అన్నారు. సోమవారం నుంచి రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభమైందన్నారు. తొలి షెడ్యూల్ హైదరాబాద్‌లో జరుగుతుందన్నారు. అశ్విన్‌బాబు సరసన దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రంలో హైపర్ ఆది ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.

# 'క్లీన్ కామెడీతో నవ్వులు తెప్పిస్తుంది'

ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రూపొందిన చిత్రం సౌండ్‌పార్టీ. వీజే సన్నీ , హ్రితిక శ్రీనివాస్ జంటగానటించారు. జయశంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు.. మహేంద్ర గజేంద్ర, శ్రీశ్యామ్ గజేంద్ర నిర్మాతలు.. ఈచిత్రం ఈనెల 24న విడుదల కాబోతోంది.. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు మీడియాతో మాట్లాడారు..వారి మాటల్లోనే.. మేం తెలంగాణలో పుట్టిపెరిగాం..అమెరికాలో బిజినెస్ చేస్తూ ఫ్రెండ్స్ అయ్యాం.. సినిమాపై ఇంట్రెస్టుతో నిర్మాతలుగా మారాం. భాగస్వామ్యంతో ఈచిత్రాన్ని నిర్మించాం.. కామెడీ జానర్ సినిమాలను ఎక్కువగా ప్రేక్షకులు ఇష్టపడతారు.. సంజయ్ చెప్పిన కథ నచ్చింది..28 రోజుల్లో చిత్రీకరణ పూర్తి చేశాం.. అవుట్‌పుట్ బాగా వచ్చింది. జయశంకర్ మాకు బాగా సపోర్ట్‌చేశారు.. ఫ్యామిలీ అంతా కలిసి చూసే చిత్రమిది.. ఇక్కడ 100 థియేటర్లు, యుఎస్‌లో 150 ప్లస్ థియేటర్లలో విడుదల చేస్తున్నాం. కథపై నమ్మకంతో ముందుకెళుతున్నాం. అవుట్‌పుట్ చూశాక బాగా నమ్మకం ఏర్పడింది. కంప్లీట్ కామెడీతో రాబోతునన చిత్రాన్ని ప్రేక్షకులు కూడా ఆదరిస్తారనే నమ్మకం ఉంది.



# స్వర్గం నుంచి దిగివచ్చిన అప్సరస

కోలీవుడ్ భామ సాక్షి అగర్వాల్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుందనే సంగతి తెలిసిందే. ఆమె తన సున్నితమైన చిత్రాలను అభిమానులు, ఫాలో వర్స్‌తో పంచుకుంటూ ఉంటుంది. సోమవారం ఈ అందాల భామ స్వరం నుంచి దిగివచ్చిన అప్స రసలా కన్పించింది.. అద్భుతమైన ఆమె ఫొటోను షేర్ చేసింది.. స్కై బ్లూ, వైట్ కాంబినేషన్‌లో మ్యాచిం గ్ ఆభరణాలు ధరించింది.. అమె ఈ రకం దుస్తుల్లో చాలా అందం గా కన్పిస్తున్న ఫొటోలు క్షణాల్లోనై వైరల్ అయ్యా.. అంతేకాదు అమ్మడు ఓ క్యాప్షన కూడ పెట్టింది.. 'మనం నివసించే గొప్ప జైలు, ఇతర వ్యక్తులు ఏమను కుంటున్నారోఅనే భయ , మనం దాన్ని విఛ్చిన్నం చేస్తే, రెక్కలు విప్పితే తప్ప, మనంఎంత దూరం ఎగరగలమో మాకు తెలియదు' అంటూ సెలవిచ్చింది.



## స్పీకర్ తమ్మినేని సీతారాంను కలిసిన బివి రామ్

ఆముదాలవలస, నవంబర్ 20, ప్రభాతవార్త



రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పొందూరులో కలుసుకున్నారు. రాష్ట్రంలో ఓట్ల తొలగింపు అక్రమంగా కొనసాగుతుందని తనతోపాటు తల్లిదండ్రులు ఓట్లు కూడా గల్లంతు అయ్యాయన్నారు. ఈ పరిస్థితిని బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మీరు అడ్డుకోవాలని స్పీకర్‌కు బి.వి.రామ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని స్పందిస్తూ మీ ఓట్లు తిరిగి పొందే విషయమై అధికారులను సంప్రదించలేదా అని రామ్‌ను ప్రశ్నించారు. తను ఓటు అడిగితే ఫారం 6 ద్వారా కొత్తగా ఓటు నమోదు చేసుకోమని అంటున్నారని, తనకు కొత్తగా ఓటు అక్కర్లేదని ఇస్తే పాత ఓటే కావాలని లేదా డెత్ సర్టిఫికేట్ ఇవ్వాలని ఎన్నికల అధికారులను కోరాన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో మొత్తం 40వేలు ఓట్లు అక్రమంగా గల్లంతయ్యాయని ఈ సందర్భంగా రామ్ ప్రస్తావించారు.

## సత్యవర అగ్రహారంలో లోకకళ్యాణార్థం మహారుద్రాభిషేకం

నరసన్నపేట, నవంబర్ 20, ప్రభాతవార్త



నరసన్నపేట మండలం సత్యవర అగ్రహారం గ్రామంలో అదే గ్రామానికి చెందిన పోస్ట్‌మాస్టర్ యగల్ల రామకృష్ణమూర్తి దంపతులు 21 మంది వేద పండితులచే లోక కళ్యాణార్థం మహారుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేది పండితులు మాట్లాడుతూ కార్తీక మాసం పర్వదినం సోమవారం మహారుద్రాభిషేకం కార్యక్రమం లోక కళ్యాణార్థం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉదయం నుంచి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, రుద్ర మండపపూజ, అనంతరం నమక, చమక పారాయణ నిర్వహించి మహారుద్రాభిషేక కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. భక్తులు రామకృష్ణ దంపతులు మాట్లాడుతూ ఇంతటి మహత్తర కార్యక్రమం లోకకళ్యాణార్థం నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని కార్తీక మాసం పర్వదినం అయిన మొదటి సోమవారం మహారుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించడం మరింత ఆనందాన్ని ఇచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మహారుద్రాభిషేక కార్యక్రమంలో భాగా మహారుద్ర హోమం నిర్వహించడం జరిగిందని వేద పండితులు తెలిపారు. మహారుద్రాభిషేక కార్యక్రమం అనంతరం తదితర కార్యక్రమ తీర్థప్రసాదములు భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 21 మంది వేద పండితులు, భక్తులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

వీరఘట్టం, నవంబర్ 20, ప్రభాతవార్త



స్థానిక గ్రంథాలయంలో ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమైన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో అత్యంత ఘనంగా ముగిసాయి. గ్రంథాలయాధికారి ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ తరగతుల్లో చదువుతున్న విద్యార్థులకు చిత్రలేఖనం, ఆంగ్ల పోటీలు, క్రీడలు-ఆవశ్యకత, ముగ్గుల పోటీలు వంటి పోటీలను నిర్వహించి విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని నింపే విధంగా వాటిని నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం లైబ్రరీలో బహుమతులను అందజేశారు. వారోత్సవాలు విజయవంతం చేసిన వారందరికీ గ్రంథాలయాధికారి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడి వెంకటరావు, అన్నాజీరావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వండువ గ్రామంలో పూరిల్లు దగ్ధం.. లక్ష రూపాయలు ఆస్తినష్టం

వీరఘట్టం, నవంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని వండువ గ్రామంలో బంటుపల్లి వీధిలో సోమవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో పంట్ల అప్పల నర్సముకు చెందిన పూరిల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది. ఈ ప్రమాదంలో ధాన్యం, నిల్వ ఉంచిన బియ్యం, 3వేల రూపాయలు నగదు, దాన్య, తోడు ఇతర వస్తువులు పూర్తిగా అగ్నిప్రమాదంలో కాలి బూడిదయ్యాయి. లక్ష రూపాయల వరకు ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు చెబుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన అప్పల నరసమ్మ లబోదిబోమంటూ ఆర్తనాదాలతో రోధిస్తున్న తీరు పలువురిని కంట తడిపెట్టించింది. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రాధేయపడింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ మిడతాన కళ్యాణి సంఘటన స్థలానికి వెళ్లి బాధితురాలిని పరామర్శించి ఓదార్చారు. అంతేకాకుండా ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అధికారుల సహకారంతో ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఆమె భరోసా ఇచ్చి ఓదార్చారు.

## నేడు, రేపు వీరఘట్టంలో మంచినీటి సరఫరాకు అంతరాయం

వీరఘట్టం, నవంబర్ 20, ప్రభాతవార్త



మండల కేంద్రం వీరఘట్టంలో ఈ నెల 21, 22 తేదీల్లో (మంగళవారం, బుధవారం) తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పంచాయతీ ఈఓ. వి.రామచంద్రరావు సోమవారం విలేకర్లకు తెలిపారు. మెయిన్‌రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో తాగునీటి పైపులైన్లు మరమ్మతులకు గురి కావటంతో తాగునీటిని ఇవ్వలేకపోతున్నందుకు చింతిస్తున్నామని ఆయన అన్నారు. పంచాయతీ ప్రజలకు తమకు సహకరించాలని ఆయన కోరారు.

## రూ.5కోట్ల నిధులతో జలజీవన్ మిషన్ పైలాన్ ఆవిష్కరణ

### ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, నవంబర్ 20, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు కల్పన ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చర్యలు చేపడుతున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. పొందూరు మేజర్‌పంచాయతీ పరిధిలోని ఐదు కోట్ల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి సోమవారం శంకుస్థాపనలు చేశారు. జలజీవన్ మిషన్ పైలాన్‌ను ఆర్టీసీ బస్టాండ్ వద్ద స్పీకర్ తమ్మినేని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మానవ జీవితంలో ఆహారంతో పాటు స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు అత్యంత ఆవశ్యకమైనవిగా పేర్కొన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు సేవించుట ద్వారా అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చన్నారు. కొన్ని ప్రాంతాల్లో కలుషితం అయిన నీరు త్రాగడం ద్వారా వ్యాధులు బారిన పడుతున్నారన్నారు. మరికొన్ని చోట్ల ఉండే నీటిలో లభ్యమయ్యే నీటిలో లవణ శాతం గణనీయంగా ఉంటుందని అన్నారు. ఫ్లోరైడ్ లవణాలు కలిసి ఉన్న నీటిని త్రాగితే ఫ్లోరోసిస్ వ్యాధి బారిన పడుతున్నారని తెలిపారు. గతంలో కొన్ని చోట్ల ఉండే నీటిలో మాత్రమే ఫ్లోరైడ్ లవణాలు ఉన్న నీరు లభ్యం కాగా, ప్రస్తుతం పలుచోట్ల లవణాలతో కలిసి ఉన్న నీరు లభించే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఇలాంటి తరుణంలో రాష్ట్రంలో ఉన్న గ్రామాల్లో పట్టణాల్లో, నగరాల్లో భూగర్భజలాలు నుంచి గాని, సమీప ప్రవాహ నదుల్లో నుంచి గాని నీటిని అంది పుచ్చుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. గెడ్డేడు వద్ద నాగావళి నది నుంచి పంపింగ్ ద్వారా నీటిని రాపాకలోనున్న ఉండే లక్ష లీటర్ల ట్యాంకు నిర్మించి ఆ ట్యాంకు ద్వారా పొందూరు శివారు గ్రామాలకు, పొందూరు పట్టణంకు నీటిని అందిస్తామన్నారు. ఆ నీటిలో అనారోగ్యం కలిగించే లవణాలను, కారకాలను ప్రత్యేక పద్ధతుల్లో తొలగించడం జరుగుతుందన్నారు. శుద్ధి చేసిన నీటిని కొళాయిల ద్వారా ఇంటింటికి త్రాగునీరు కోసం అందించడమే పథకం అంతిమ ఉద్దేశ్యమన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీటి కల్పనకు చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, పిఏసిఎస్ అధ్యక్షుడు కొండాల చిరంజీవిరావు, మండలపార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, టౌన్ పార్టీ అధ్యక్షుడు గాడు నాగరాజు, వైస్ ఎంపీపీలు వడ్డాది వెంకటరావు, కాకర్ల రాజారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాడాన సునీల్, వాణిజ్య విభాగం నాయకులు బందారు జై ప్రతాప్‌కుమార్, స్థానిక వైస్ సర్పంచ్ అనకాపల్లి గోవిందరావు, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు చైర్‌పర్సన్ భూమిపూజ

ఇచ్ఛాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 11వ వార్డు జాలారివీధిలో కాలువ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి భూమిపూజ చేశారు. 75వేల రూపాయల నిధులతో కాలువ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, కౌన్సిలర్ ఆశి లీలారాణి, వార్డు వైసీపీ ఇన్‌చార్జ్ షఫీ, ఏఈ కామేష్, తదితరులు పాల్గొన్నారు. 2వవార్డు కాశిబుగ్గ వీధి వద్ద నిర్మిస్తున్న రోడ్డు పనులను చైర్‌పర్సన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మధుమూర్తి, పట్టణపార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, జెసిఎస్ కన్వీనర్ సాలిన ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

అరసవిల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త



కార్తీక మాసంను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రభోద సేవాసమితి హిందూ జ్ఞానవేదిక వారి ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాకుళం మండలంలోని కుంద వానిపేట, బాలరాంపురం గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపాలు వెలగించడం, అందులోని జ్ఞానం ప్రతిఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. దీపం గురించి వివరణ ఇస్తూ ప్రమిత మనిషి శరీరం మట్టితో సమానమని మట్టి ప్రమిదలను వాడేవారని అన్నారు. రెండు వత్తులు అంటే జీవాత్మ, ఆత్మల కలయికకు గుర్తు, వత్తులు వెలిగించే నిప్పు అంటే గురువు ఇచ్చే జ్ఞానాగ్నికి గుర్తు, నూనె మనిషి జీవితంకు జన్మకు కారణమైన ఖర్మను ఇక్కడ నూనెగా భావించాలని అన్నారు. దీపం వెలుగుట అంటే గురువు ఇచ్చిన జ్ఞానాగ్ని ఆరిపోకుండా వెలిగేలా ఉండాలి అంటే జీవుడు ఆత్మతో యోగం అవ్వాలి. అందుకే రెండు వత్తులను పెనవేసి ఉంచుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞానవేదిక తలసముద్రం కమిటీ అధ్యక్షులు, సభ్యులు శ్రీనివాస్, రమేష్, లక్ష్మి, మౌనిక, కోమలి, శివసాయి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ఇచ్ఛాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త



స్థానిక శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి వారం రోజుల పాటు నిర్వహించిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం నెయ్యిల విశ్వనాధం హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందజేశారు. లైబ్రేరియన్ పూర్ణచంద్ర బెహరా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్వర్ణభారతి హెచ్ఎం ఆశి గౌరీశంకర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ సామాజిక భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు

ఇచ్ఛాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త



పాతాళేశ్వర ఆలయానికి వెళ్లే దారిలో జగనన్న కాలనీ సమీపంలో క్రిస్టియన్ మైనార్టీ సామాజిక భవన నిర్మాణానికి స్థలం కేటాయించినట్లు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ చెప్పారు. ఈ మేరకు భవన నిర్మాణానికి స్థలం కేటాయించినందుకు రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావుకు, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌కు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎంపీ, ఎమ్మెల్యే కూడా కంటి పరీక్ష చేయించుకోవాలి

ఇచ్ఛాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తరహాలో శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌లు కంటి పరీక్షలు చేయించుకుంటే మంచిదని మండపల్లి సర్పంచ్ పిట్ట శశిరేఖ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిట్ట మామయ్యరెడ్డిలు హితవు పలికారు. మండపల్లిలో పర్యటించిన ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆ పార్టీ మండల గ్రామస్థాయి నాయకులకు అభివృద్ధి కనబడలేదా అంటూ ప్రశ్నించారు. 40లక్షల రూపాయలతో గ్రామ సచివాలయ భవనం, 22లక్షలతో రైతుభరోసా కేంద్రం, 17లక్షలతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్, 15లక్షల పాలవెల్లు కేంద్రం నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. బిసి, ఎస్‌సి కమ్యూనిటీ భవనాలకు 20లక్షల రూపాయలు, అంగన్వాడీ భవనాలకు 16లక్షలు, 3 కోట్ల రూపాయలతో నాడు నేడు పాఠశాల అభివృద్ధి పనులు, 78లక్షల రూపాయలతో ఇంటింటికి కొళాయి పథకం, అలాగే పంచాయతీలో సుమారు మరో కోటి రూపాయలతో సిసి రోడ్లు, బోర్లు, పాఠశాలలు అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా వ్యాఖ్యానించడం సరి కాదని అన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ మంజూరు పట్ల వేడుకలు

ఇచ్ఛాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు పూర్తిస్థాయి బెయిల్ మంజూరు పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు వేడుకలు నిర్వహించారు. బస్టాండ్‌లో బాణా సంచా కాల్చారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్‌యాదవ్, నందికి జాని, కాళ్ల గోపి, కరగాన కృష్ణ, బోరుభద్ర లోహిదాసు, నందిగాం కోటేశ్వరరావు, లోపింటి పద్మనాభం, జన్నెల సంతోష్, సాడి ఢిల్లీ, చిడిపోతు పితాంబర్, గేదెల శేఖర్, కాళ్ల దిలీప్, బత్తిన కృష్ణయ్య, సాలిన జగదీష్, సదానంద పండా, కురా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే కఠిన శిక్షలు

ఇచ్ఛాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త



బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన శిక్షలు విధిస్తారని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.నాగరాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి బాల్య వివాహ నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు. తహశీల్దార్, ఎంపీడీఓ, ఎం ఈఓ, మున్సిపల్ కమిషనర్, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, మహిళా పోలీసులతో కమిటీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సచివాలయం కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్వోలు, ఎఎన్ఎంలు, ఉపాధ్యాయులు, స్వయంశక్తి సంఘ సభ్యులు, యువజన సంఘ సభ్యులు, తదితరులు గ్రామస్థాయి కమిటీలో ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఈశ్వరరావు, ఎపిఎం ప్రసాద్ పాల్గొన్నారు.

## బాలకార్మికులను పనిలో పెడితే కేసులు నమోదు

ఇచ్ఛాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త



బాలకార్మికులను పనిలో పెడితే కేసులు నమోదుచేస్తామని మానవ అక్రమ రవాణ నిరోదక కమిటీ ఎస్సై కేశవరావు చెప్పారు. ఆపరేషన్ స్వేచ్ఛ 4వ దశలో భాగంగా దిశ, ఐసిడిఎస్, చైల్డ్‌లైన్ సిబ్బందితో కలిసి ఇటుకలబట్టీలు, మెకానిక్ షెడ్‌లలో రెస్క్యూ ఆపరేషన్ చేశారు. ఇటుకల బట్టీలో ఇద్దరు బాలకార్మికులను గుర్తించి కేసులు నమోదు చేసి సంరక్షణ కేంద్రాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ విజయ్‌కుమార్, చైల్డ్‌లైన్ సాయిలక్ష్మి, సర్వశిక్ష అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ పల్లా గణపతిరావు, గీత, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

ఇచ్ఛాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ధర్మపురం సచివాలయం పరిధిలో వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మున్సిపాలిటీ పరిధి 7, 8 వార్డుల సచివాలయం పరిధిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, మండల పట్టణ అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, బలివాడ ప్రకాశరావుపట్నాయక్, కన్వీనర్లు సాలిన ఢిల్లీ, కారంగి మోహనరావు, దక్కత నూకయ్య, ఇసురు తులసీరాం, బాలరాజు, చిట్టిబాబు, కౌన్సిలర్లు పల్లంటి మధుమూర్తి, బచ్చు జగన్, సుగ్గు ప్రేమ్‌కుమార్, సాలిన ఢిల్లీ, కోఆప్షన్ మెంబర్ సయ్యద్ సుల్తానా, కమిషనర్ ఎన్.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

సంతబొమ్మాళి, నవంబర్ 20, ప్రభాతవార్త



సంతబొమ్మాళి, శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, ఎంపీడీఓ ప్రేమలీల, ఎంఈఓలు జె.చిన్నవాడు, అర్జునుడు, రెడ్డి మాస్టారు పాల్గొని పోటీల్లో విద్యార్థులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రామకృష్ణ, హెచ్ఎంలు కామరాజు, రామారావురెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే నౌపడ శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల విశిష్టతను వివరించారు. అనంతరం పలు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిని బి.రూపావతి, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## భూతగాదాలో అన్నదమ్ముల కొట్లాట... పలువురికి గాయాలు

బూర్జ, నవంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని కొమ్మువలస గ్రామంలో ఆదివారం జరిగిన భూతగాదాకు సంబంధించి పంట పొలాల్లో అన్నదమ్ముల మధ్య గొడవలు జరిగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం రెవెన్యూ పరిధిలో ఉన్న భూములకు సంబంధించి కొమ్మువలస గ్రామానికి చెందిన గండివలస శేషగిరిరావు, గండివలస వెంకటరావు, గండివలస ఎరుకనాయుడు అనే అన్నదమ్ముల మధ్య ఈ గొడవలు జరిగాయి. చిలికి చిలికి గాలి వానలా ఆ గొడవలు కొట్లాటకు దారి తీశాయి. ఈ కొట్లాటలో పలువురు గాయపడ్డారు. వీరు ప్రస్తుతం పాలకొండ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎస్ఐ అశోక్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆయా పోస్టుకు రాజకీయం చేయొద్దు

బూర్జ, నవంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని అన్నంపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన హెల్పర్ (ఆయా) పోస్టును రాజకీయం చేయకుండా అర్హత గల వారిని నియమించాలని అదే గ్రామానికి చెందిన పరిడాల రవి సోమవారం బూర్జ ఐసిడిఎస్ పిఓ గీతారాణికి వినతిపత్రం అందించారు. ఈ పోస్టు కోసం ఇప్పటికే అనేక రాజకీయ నాయకులు పైవరీలు చేస్తూ ప్రజాప్రతినిదులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని, బడుగు, బలహీనవర్గాల వారికి దక్కకుండా అర్హత లేని వారికి, అవసరం లేని వారికి ఈ పోస్టుకు నియమించే ఆలోచన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిజాయితీ గల అధికారిణిగా మీకు మంచి పేరు ఉందని నిరుపేదలైన అర్హులకు న్యాయం చేస్తారనే ఆశతో మీకు వినతిపత్రం అందిస్తున్నామని ఆయన విన్నవించారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ పోస్టు నియమించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## శ్రీముఖలింగంలో భక్తులు రద్దీ తక్కువ

జలుమూరు, నవంబర్ 20, ప్రభాతవార్త



ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీముఖలింగంలో దక్షిణకాశీగా పేరుగాంచిది. తొలి సోమవారం నాడు పరమశివుడుని అభిషేకించేందుకు సర్వాంగ సుందరంగా సన్నద్ధం చేశారు. కార్తీక మాసం మొదటి సోమవారం అయినప్పటికి భక్తులు తాకిడి తక్కువగా ఉంది. ఆదివారం పెద్దసంఖ్యలో భక్తులు శ్రీముఖలింగేశ్వరున్ని దర్శించుకున్నారు. భక్తులు స్వామి వారి దర్శనం సులభంగా చేసుకోవాడానికి బారికేడ్లు ఏర్పాటు చేశారని ఈఓ ప్రభాకరరావు తెలిపారు. ఉచిత ప్రసాద వితరణ, త్రాగునీరు కూడా అందించడం జరిగింది. భక్తులు ఎండ బారిన పడకుండా షామియన్లు, లైటింగ్, స్వామికి నాలుగు సోమవారాలు ప్రత్యేక పూలఅలంకరణ ఏర్పాటు చేశామని తెలిపారు. మెడికల్ క్యాంపు, పోలీసు బందోబస్తు నరసన్నపేట సిఐ బి.ప్రసాదరావు, స్థానిక ఎస్సై పారినాయుడు సిబ్బందితో ఏర్పాట్లు చేశారు. రిటైర్డ్ జెసి గున్నయ్య దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు.

## బాబుతోనే భవిష్యత్తు

కోటబొమ్మాళి, నవంబర్ 20, ప్రభాతవార్త



టీడీపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అని టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు మరియు హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ పూజారి శైలజ సత్యన్నారాయణ అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలో ఎన్నికల మేనిఫెస్టోలోని పథకాలు గురించి ప్రజలకు వివరించి ప్రమాణపత్రాలు అందజేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలన్నీ అమలవుతాయని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట బూత్ కన్వీనర్ కోట అప్పన్న, కార్యకర్తలు ఉన్నారు. కురుడు పంచాయతీ పాకివలస గ్రామంలో బూత్ 250లో సీనియర్ కార్యకర్తలు చింతల సింహాచలం, బోర అప్పారావుల ఆధ్వర్యంలో పథకాలు వివరించి ప్రమాణ పత్రాలు అందజేశారు. నీలంపేటలో మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, దేవాది సింహాద్రి, లాడి రమేష్, దంత గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ చల్ల సింహాచలం, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, వెలమల రాము తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పథకాలు గురించి వివరించాలి

కోటబొమ్మాళి, నవంబర్ 20, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు గురించి ప్రజలకు వివరించాలని టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి అన్నారు. సోమవారం మండలం కిష్టిపురం సచివాలయం వద్ద మా నమ్మకం నువ్వే జగన్, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకంటే నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పలు సంక్షేమ పథకాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత సంక్షేమ పథకాలు ద్వారా ఆ కుటుంబానికి ఎటువంటి లబ్ధి చేకూరిందని వివరించి కుటుంబ మద్ధతును నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించిన కరపత్రం వారికి అందించి అందులో ఉన్న విషయాలు చదివి వినిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు పద్మ, వెంకటరమణ, ఎంపీటీసీ బొడ్డు లక్ష్మి చెంచులు, జెసిఎస్ మండల కన్వీనర్ గడ్డవలస నాగభూషణ రావు తదితరులు ఉన్నారు.

### ఇంటింటికి కరపత్రాలు అందజేయాలి

కిష్టిపురం సచివాలయం వద్ద చేపట్టిన మానమ్మకం నువ్వే జగన్, ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం సర్పంచ్ బొడ్డు పద్మ వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు పలు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఇంటింటికి కరపత్రాలు అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ బొడ్డు లక్ష్మి చెంచులు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు, హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, సర్పంచ్ కోతి చిన్నారావు, మెట్ట సింహాలచం, ఎంఎల్ఓ తారక్, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## సదాశివ ఫౌండేషన్ ద్వారా ప్రసాదం పంపిణీ

కోటబొమ్మాళి, నవంబర్ 20, ప్రభాతవార్త



కోటబొమ్మాళికి చెందిన సదాశివ ఫౌండేషన్ ద్వారా కార్తీకమాసం మొదటి సోమవారం పురస్కరించుకుని పలు దేవాలయాల వద్ద భక్తులకు ఉచితంగా ప్రసాదం పంపిణీ చేశారు. ఈ మేరకు కోటబొమ్మాళిలోని శ్రీమల్లేశ్వరస్వామి వారి ఆలయం వద్ద కొత్తపేటలోని శివకేశవ పంచయతన దేవాలయం నందు, అలాగే సంతబొమ్మాళి మండలం నర్సాపురం గ్రామంలోని శ్రీభద్రకాళి సహిత వీరభద్రస్వామి ఆలయంలో పులిహోర ప్రసాదం అందజేశారు. ఈ ప్రసాదం స్వీకరించి ఆ పరమేశ్వరుని ఆశీస్సులుపొందగలరని ఫౌండేషన్ ప్రతినిధులు కోరారు.

## సంబరాల్లో తెలుగు తమ్ముళ్లు

కోటబొమ్మాళి, నవంబర్ 20, ప్రభాతవార్త



టీడీపీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రెగ్యులర్ బెయిల్ మంజూరైన సందర్భంగా స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయం ఆవరణలో భారీ ఎత్తున బాణాసంచా కాల్చి తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచిపెట్టి పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, లొట్టి రాహుల్, తంగుడు సునీల్, సిమ్మసింహాచలం, దేవాది సింహాద్రి, నాళ్ల ఆదినారాయణ (చిన్ని), పూజారి శైలజ సత్యన్నారాయణ, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

21-11Pg10:Layout 1 1/1/02 5:50 AM Page 1



# 23 నుండి టి20 సిరీస్

## విశాఖపట్నంలో తొలి మ్యాచ్
## హైదరాబాద్ వేదికగా డిసెంబరు 3న చివరి మ్యాచ్
## భారత్‌తో మరోసారి తలపడనున్న ఆస్ట్రేలియా

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** భారత్, ఆస్ట్రేలియా మధ్య నాల్గవ టీ20 స్క్వాడ్ 2023 ఇంటర్నేషనల్ సిరీస్ జరగనున్నాయి. ఈ సిరీస్ కింద జరుగనున్న ఐదు అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో తొలి మ్యాచ్ ఈ నెల 23వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ప్రారంభం కానుంది. తదుపరి చివరి మ్యాచ్ డిసెంబరు 3తో ముగియనుంది. ఈ నెల 23న విశాఖపట్నంలోని వైఎస్సార్ రాజశేఖర్‌రెడ్డి క్రికెట్ స్టేడియంలోను, 26వ తేదీన కేరళలోని తిరువనంతపురం గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం, 28వ తేదీన అస్సాంలోని గౌహతి వేదికగా బర్సాపారా క్రికెట్ స్టేడియం, డిసెంబరు 1వ తేదీన మహారాష్ట్రలోని నాగపూర్ విదర్భ క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్‌లో, చివరి మ్యాచ్ 3వ తేదీన హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలోనూ భారత్, ఆస్ట్రేలియా మధ్య రాత్రి 7 గంటల నుండి మ్యాచ్‌లు జరగనున్నాయి.
అయితే ఈ మ్యాచ్‌లకు భారత్, ఆ స్ట్రేలియా నుండి కీలక ప్లేయర్లు పాల్గోవడం లేదు. ఈ మ్యాచ్‌లో ఆడే భారత్ జట్టులో యువ ఆటగాళ్లు ఉన్నారు. వీరిలో తిలక్ వర్మ, రింకు సింగ్, రుతురాజ్ గైక్వాడ్, యశస్వి జైస్వాల్ ఉన్నారు. అక్షర పటేల్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్ భారత్ ఆల్ రౌండర్లు కాగా, హార్దిక్ పాండ్యా తదితరులు పాల్గోనున్నారు. హార్దిక్ పాండ్యా ప్రపంచ కప్ సమయంలో గాయం కారణంగా విశ్రాంతి తీసుకోవడంతో టీ20లో పాల్గొనబోతున్నాడు. ఇక ఆసియా క్రీడల్లో సుందర్, దూబే మంచి ప్రతిభ కనపరచగా, అక్షర్ గాయం నుండి కోలుకుని పునరాగమనం చేయనున్నాడు. జితేష్ శర్మ, రిషబ్ పంత్ కూడా ఉండే అవకాశం ఉంది. అయితే ఈ జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ ఆడటం లేదు. వరల్డ్ కప్‌లో పాల్గొన్న వీరంతా విశ్రాంతి తీసుకోనున్నారు. ఆస్ట్రేలియా టీమ్‌లో మార్కస్ స్టోనీస్, జెలెన్ మ్యాక్స్‌వెల్, తన్వీర్ సింగ్, నేతన్ ఎల్లీస్ తదితరులు ఉన్నారు. కాగా ఐదవ, చివరి టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు డిసెంబరు 3 నుండి షెడ్యూల్ చేయబడింది. ఈ ఏడాది అగస్టులో ఐర్లాండ్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్ తొలి రెండు గేముల్లో ఆధిక్యం సాధించిన తర్వాత స్వదేశంలో భారత్ 2-0 స్కోర్కుతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. వాతావరణం కారణంగా మూడో టీ20 రద్దయింది. అగస్టు 2023లో ఆస్ట్రేలియా తన ఆఖరి టీ20 సిరీస్‌ను విదేశీ పర్యటనలో ఆడింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియా మూడు గేములను సులువుగా గెలుచుకుంది. 3-0తో విజయం సాధించింది.



# వరల్డ్ కప్ పట్ల ఆసిస్ జట్టు అహంకారం

### ట్రోఫీపై కాళ్లు పెట్టి అవమానించిన మిచెల్ మార్ష్

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ ట్రోఫీ పట్ల ఆస్ట్రేలియా జట్టుకు ఏ మాత్రం గౌరవ లేకపోగా, అవమానించేలా వ్యవహరించింది. గెలుపు అహంకారమో, బలుపో ఏమో వరల్డ్ కప్‌పై కాళ్లు పెట్టి తీవ్రంగా అవమానించడం ఇప్పుడు విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తోంది. వరల్డ్ గప్ గెలవడంతో ఆస్ట్రేలియా జట్టు సంబరాలు చేసుకుంటోంది. ట్రోఫీని తీసుకున్న తర్వాత ఆటగాళ్లు దాన్ని వారు బస చేసిన హొటల్ గదులకు తీసుకెళ్లారు. ఇంత వరకూ బాగానే ఉంది. అయితే హొటల్‌కు వెళ్లిన అక్కడ మందు పార్టీ చేసుకున్నారు. కాకపోతే సోఫాలో కూర్చుని చేతిలో బీరు బాటిలతో ఉన్న ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్ వరల్ కప్ ట్రోఫీపై కాళ్లు పెట్టడం వివాదాస్పదమవుతోంది. అంతేకాకుండా ఈ ఫొటోను సోషల్ మీడియా ఎక్స్ (ట్విట్టర్)లో సైతం పోస్టు చేయడంపై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తూ దుమ్మెత్తిపోస్తున్నారు. కనీసం కప్‌కు గౌరవం ఇవ్వాలి కదా, ఇంత బరి తెగింపా, కప్ అంటే అంత చులకనా అంటూ తిట్టిపోస్తున్నారు. ఆరోసారి కప్ గెలిచాక ఆసిస్ తన బుద్ధి చూపించిందంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. వరల్డ్ కప్ అంటే అంత అహంకారమా అని ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు.

### వరల్డ్ కప్ 2027కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆతిథ్యం

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** వచ్చే వరల్డ్ కప్ 2027 మరో నాలుగేళ్లలో జరగబోతున్నాయి. ఈ వరల్డ్ కప్ మ్యాచ్‌కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఉమ్మడిగా ఆతిథ్యమివ్వబోతున్నాయి. ఈ రెండు దేశాలతో పాటు, నమీబియా దేశం ప్రపంచ కప్‌ను హోస్ట్ చేయనుంది. ఈ టోర్నీలో పలు కీలక మార్పులు జరగనున్నాయి. 2023 వరల్డ్ కప్ 9 మ్యాచ్‌ల్లో 10 జట్లు ఆయా దేశాలతో తలపడ్డాయి. పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచిన నాలుగు జట్లు సెమీస్‌కు చేరాయి. కాగా 2027 మ్యాచ్‌ల్లో 14 జట్లు పోటీలో నిలవబోతున్నాయి. ఈ జట్లను రెండేసి గ్రూప్‌లుగా విడదీస్తారు. ప్రతీ టీమ్ ఆరు జట్లతో తలపడుతుంది. తొలి నాలుగు స్థానాల్లో నిలిచే జట్టు సెమీస్‌కు చేరతాయి. అలాగే ఈ సారి 48 మ్యాచ్‌లు జరగ్గా, వచ్చే వరల్డ్ కప్‌లో వీటి సంఖ్య 54కు పెరగనుంది. వన్డే ర్యాంకింగ్స్‌లో 8 స్థానాలో నిలిచిన జట్లు నేరుగా ప్రపంచ కప్ ఆడనుండగా, అర్హత టోర్నీలో క్వాలిఫై అయిన మిగిలిన 4జట్లు వరల్డ్ కప్ సమరంలో పాల్గోనున్నాయి.

# వరల్డ్ కప్ కోసం మళ్లీ నిరీక్షణ

### మరో నాలుగేళ్లకు మెగా టోర్నీ
### అప్పటి భారత్ జట్టులో ఉండే దెవరు?
### రోహిత్, కోహ్లీ, షమీ తదితరులు ఔట్!

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** క్రికెట్‌లో వరల్డ్ కప్ సాధించి విశ్వ విజేతగా నిలవాలని 12 ఏళ్లుగా భారత్ నిరీక్షణ ఈ సారి కూడా ఫలించ లేదు. 2003 వరల్డ్ కప్ చరిత్ర ముగిసింది. ఫైనల్‌లో భారత్‌ను ఓడించిన ఆస్ట్రేలియా వరల్డ్ కప్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది. అయితే అన్ని విభాగాల్లో పటిష్టంగా ఉన్న భారత్ ఈ సారి కచ్చితంగా ట్రోఫీని కొడుతుందని యావత్ భారత్‌తో, పాటుగా, వివిధ దేశాలు సైతం ఎంతో నమ్మకంగా ఉన్నాయి. కానీ చివరి మ్యాచ్‌లో భారత్ జట్టుకు కలిసి రాలేదు. వరల్డ్ కప్‌ను మళ్లీ సాధించాలంటే మరో నాలుగేళ్ల పాటు భారత్‌కు ఈ నిరీక్షణ తప్పదు. ఈ నేపథ్యంలో ఇప్పుడున్న ప్లేయర్లు అప్పటి భారత్ జట్టులో ఎందరు ఉంటారనేది ఇప్పుడు భారత్ ముందున్న ప్రశ్న. ఈ టోర్నీలో ఆడిన పలువురు ప్లేయర్లు వయసు రీత్యా 2027 వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే భారత్ జట్టులో ఉండే అవకాశాలు అరుదుగా ఉన్నాయి. ఫిట్‌నెస్ ఇబ్బందులతో ఆయా ప్లేయర్లు 2027లో జరిగే వరల్డ్ కప్‌లో వీరు కనిపించే పరిస్థితి ఉండకపోవచ్చనేది క్రికెట్ ప్రియుల్లో ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో భారత్ టీమ్ కెప్టెన్ రోహిత్ శర్మ వచ్చే వరల్డ్ కప్‌లో ఆడటం కష్టమే అంటున్నారు. ప్రస్తుతం రోహిత్ శర్మ వయస్సు 36 ఏళ్లు. వచ్చే వరల్డ్ కప్ సమయానికి అతపే 40 ఏళ్లు పూర్తి చేసుకుంటాడు. ఈ వయస్సులో పూర్తి ఫిట్‌నెస్ సాధించడం కష్టమైన పనే అవుతుంది. ఇప్పటికే ఫిట్‌నెస్ సమస్యలతో రోహిత్ కొన్ని మ్యాచ్‌లు ఆడటం లేదు. ఇక మరో నాలుగేళ్లకు అంటే భారత్ జట్టు తరపున వరల్డ్ కప్ మ్యాచ్‌లో ఆడగలడనేది సందేహాస్పదమే అవుతోంది. అలాగే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వయస్సు ప్రస్తుతం 35 సంవత్సరాలు. ఇప్పుడైతే విరాట్‌కు ఫిట్‌నెస్ పరంగా ఎటువంటి ఇబ్బందులూ ఎదురుకాలేదు. అయితే మరో నాలుగేళ్ల నాటికి అంటే 39 సంవత్సరాల వయస్సు వచ్చేటప్పటికి ఇప్పుడున్న ఫిట్‌నెస్‌తోనే ఉంటాడన్న నమ్మకం మాత్రం లేదు. అతడి ఆట తీరు ఇలాగే కొనసాగితే 2027 వరల్డ్ కప్‌లో మరోసారి ఆడే అవకాశం లభిస్తుంది. కానీ అది అంత సులువేం కాదనే వాదన వ్యక్తమవుతోంది. అదేవిధంగా పేస్ బౌలర్ మహ్మద్ షమీ కూడా ప్రపంచ కప్‌కు గుడ్ బై చెప్పినట్లే. ప్రస్తుతం షమీ వయస్సు 33 సంవత్సరాలు కాగా, ఇంకో నాలుగేళ్లు జట్టులో కొనసాగే ఛాన్స్ దాదాపు లేనట్టే. దీంతో కెరీర్ అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న ఈ పేసర్ వచ్చే వరల్డ్ కప్‌లో ఆడకపోచ్చు. ఇక స్పిన్ ఆల్ రౌండర్లు 37 ఏళ్ల రవిచంద్రన్ అశ్విన్, 34 సంవత్సరాల రవీంద్ర జడేజా కూడా వచ్చే 2027 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో ఆడే అవకాలు తక్కువగా ఉన్నాయి. దీంతో వచ్చే వరల్డ్ కప్‌లో ఇటువంటి ప్లేయర్లకు మళ్లీ ఎంత వరకూ భారత్ జట్టులో స్థానం ఉంటుందనేది సందేహాస్పదమే అవుతోంది. ఇదే సమయంలో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో మహ్మద్ నబీ (38), డేవిడ్ వార్నర్ (37), స్టివ్ స్మిత్ (34), స్టార్క్ (33), కేన్ విలియమ్సన్ (33), ట్రెంట్ బౌల్ట్ (34), టిమ్ సౌథీ (34), షకీబుల్ హసన్, డేవిడ్ మలన్, మొయిన్ అలీ, క్రిస్ వోక్స్, ఆదిల్ రషీద్, బవుమా, మిల్లర్, వాండర్ డసన్‌కు కూడా 2003 వరల్డ్ కప్ ఆఖరిది అవుతోంది.



# టీమ్ ఆఫ్ ది టోర్నీకి ఆరుగురు భారత్ ఆటగాళ్లు

### సారధిగా రోహిత్‌ను ఎంపిక చేసిన అతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** ప్రపంచ కప్ 2023లో అత్యుత్తమంగా ఆడిన ఆటగాళ్లతో కూడిన జట్టును అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ప్రకటించింది. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ముగిసిన మరుసటి రోజే సోమవారం క్రికెట్ మండలి తన అత్యుత్తమ జట్టును ప్రకటించింది. 11 మంది ఆటగాళ్లతో కూడిన టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి ఎంపిక చేసింది. తన జట్టుకు 12వ ఆటగాడిని కూడా ఎంపిక చేసుకుంది. ఈ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌కు సారధిగా భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మను ఎంపిక చేసుకుంది. అలాగే దక్షిణాఫ్రికా యువ పేసర్ గెరాల్డ్ కోయెట్జీని 12వ ఆటగాడిగా ఎంచుకుంది. వన్డ్ వరల్డ్ కప్ మ్యాచ్‌ల్లో వరుసగా 10 విజయాలు సాధించి ఫైనల్‌కు చేరిన భారత్ జట్టు నుండి ఏకంగా 6 గురు ఆటగాళ్లకు అవకాశం కల్పించింది. మొత్తంగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ జట్టులో ఎంపిక చేసిన 12 మందిలో క్వింటన్ డికాక్, రోహిత్ శర్మ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, డారిల్ మిచెల్, కెఎల్ రాహుల్ (కీపర్), గ్లెన్ మాక్స్‌వెల్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, దిల్షాన్ మధుశంక, ఆడమ్ జంపా, మహ్మద్ షమీ, గెరాల్డ్ కోయెట్జీ ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించిన ప్రతిష్టాత్మక వన్డే ప్రపంచ కప్ 2023 సందడి ముగిసింది. భారత్ గడ్డపై అక్టోబరు 5వ తేదీన మొదలైన వరల్డ్ కప్ పండుగ ఈ నెల 19 తేదీతో ముగిసిపోయింది. నరేంద్ర మోదీ స్టేడియంలో రిగిన ఫైనల్స్‌లో 6 వికెట్ల తేడాతో భారత్‌పై విజయం సాధించిన ఆస్ట్రేలియా ఆరోసారి ట్రోఫీని కవసం చేసుకుంది. ఆ మరుసటిరోజునే క్రికెట్ మండలి ఈ టోర్నీలో ప్రతిభ కనపరచిన 12 మందితో జట్టును ఏర్పాటు చేయడం విశేషం.

# మహ్మద్ షమీని గుండెలకు హత్తుకున్న ప్రధాని మోడీ



**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** ఎంతో ఆశలు పెట్టుకున్న వరల్డ్ కప్ చేజారిపోవడంతో యావత్ భారత్‌తో పాటు, రోహిత్ సే తీవ్ర విచారంలో మునిగిపోయింది. ఫైనల్ మ్యాచ్ ముగిసిన తదుపరి భారత్ జట్టు డ్రెస్సింగ్ రూంలో సీరియస్ వాతావరణం నెలకొంది. మోడల్ సెర్మనీలో ఆటగాళ్ల ముఖాలపై నవ్వు కనిపించినా, గుండెల్లో బాధ సుడులు తిరుగుతోంది. ఈ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డ్రెస్సింగ్ రూమ్‌లోకి అడుగుపెట్టారు. విచారంలో ఉన్న ఆటగాళ్ల మనసులు తేలికపరిచేందుకు ప్రయత్నించారు. ముఖ్యంగా ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలవడాన్ని జీర్ణించుకోలేని భారత్ స్టార్ పేసర్ మహ్మద్ షమీ పడుతున్న తీవ్ర మనోవేదనకు ప్రధాని గుర్తించి సమదాయించే యత్నం చేశారు. షమీని ప్రధాని అప్యాయంగా దగ్గరికి తీసుకుని హృదయానికి హత్తుకున్నారు. వీపుపై చేయి వేసి వాత్సల్యంతో నిమురుతూ షమీని ఊరడించారు. దీనికి సంబంధించిన ఫొటోను షమీ సోషల్ మీడియలో పంచుకున్నాడు.. దురదృష్టవశాత్తూ నిన్న (19వ తేదీ) మాకు కలిసి రాలేదు. ఈ టోర్నీ ఆసాంతం భారత్ జట్టుకు, నాకు మద్దతుగా నిలిచిన అభిమానులందరికీ కృతజ్ఞతలు. ప్రత్యేకంగా మా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వచ్చి మాలో స్ఫూర్తిని ఇనుమడింపచేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. మేం తప్పకుండా పుంజుకుంటాం అని షమీ ఎక్స్ (ట్విట్టర్)లో ట్విట్ చేశాడు.

# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీ 37 పాయింట్లు క్షీణించి 19,694 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్ కూడా 139 పాయింట్లు నష్టపోయి 65,655 పాయింట్ల వద్ద నిలిచింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు దిగిరావడం, అమెరికా బాండ్లపై రాబడులు తగ్గుముఖం పట్టడం వంటి అంశాలు మార్కెట్లకు కలిసివచ్చినట్లు తెలుస్తోంది. ఈ వారం ఫెడ్ రిజర్వ్ మినిట్స్ సమావేశం ఉండడంతో ఇన్వెస్టర్లు, ట్రేడర్లు కొంత అప్రమత్తంగా వ్యవహరించే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం స్మాల్‌క్యాప్ స్టాక్‌లు అంతగా నష్టాల్లోకి వెళ్లడం లేదని, కానీ లార్జ్‌క్యాప్ కంపెనీలు మంచి డిస్కౌంట్లో ట్రేడవుతున్నాయని కొందరు నిపుణులు తెలియచేస్తున్నారు. అయితే మంచి లార్జ్‌క్యాప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా లాభాలు సంపాదించవచ్చని సూచిస్తున్నారు. భారతీ ఎయిర్‌టెల్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టిసిఎస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి, టైటాన్, ఎస్‌బిఐ స్టాక్‌లు లాభాల్లో ముగిసాయి. బాజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా వంటి కంపెనీలు నష్టాల్లో ముగిసాయి.



# ప్రభుత్వ ఖజానాకు సహారా సొమ్ము!

**ముంబై, నవంబరు 20:** సహారా ఇండియా అధినేత సుబ్రతా రాయ్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన విషయం విదితమే. అయితే అసలు ఆయన మరణించిన తర్వాత కేసు ఏమౌతుంది? డబ్బులు పెట్టుబడిదారులకు వస్తాయా? అనే అనుమానాలు పెద్ద చర్చకు దారితీశాయి. ఈ క్రమంలో చిన్న మొత్తాలను సహారాలో దాచుకున్న లక్షలాది పెట్టుబడిదారుల సొమ్ము ఏమవుతుందనే ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది. నివేదికల ప్రకారం ప్రస్తుతం సహారా-సెబి రిఫండ్ ఖాతాలో క్లెయిమ్ చేయబడని నిధులను ఏకీకృత ఫండ్‌కు బదిలీ చేయాలనే ఆలోచన పరిగణించబడుతోంది. దీనిపై ప్రభుత్వం న్యాయ సలహా తీసుకుంటోంది. దీనివల్ల భవిష్యత్తులో పెట్టుబడిదారులు తమ రిఫండ్‌ను క్లెయిమ్ చేసినప్పుడు డబ్బు తిరిగి ఇవ్వబడుతుంది. ఈ యేడాది మార్చి 31 వరకు 48,326 ఖాతాలకు రూ.138 కోట్లు బదిలీ అయ్యాయి. క్లెయిమ్ చేయని డబ్బును సంక్షేమ పథకానికి ఉపయోగించవచ్చని ఒక అధికారి చెప్పారు. సహారా గ్రూప్ నుంచి మొత్తం రూ.25,163 కోట్లు రికవరీఅయ్యాయి. ఈ మొత్తం సొమ్ము ప్రభుత్వ బ్యాంకుల్లో జమ చేయబడింది. వాస్తవానికి 2012లో మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి తన ఆర్డర్‌లో పెట్టుబడిదారుల డబ్బును వడ్డీతో సహా తిరిగి ఇవ్వాలని సహారా గ్రూప్ కంపెనీలను ఆదేశించిన విషయం విదితమే. ఈ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. పెట్టుబడిదారులను గుర్తించలేకపోయినట్లయితే ఆ నిధులను ప్రభుత్వానికి జమ చేస్తామని సుప్రీంకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ యేడాది ప్రారంభంలో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రూ.5వేల కోట్లు కేంద్ర సహకారా సంఘాల రిజిస్ట్రార్‌కు బదిలీ చేయబడ్డాయి. కొత్త ఆర్డర్ ప్రకారం డబ్బును 9 నెలల్లో పెట్టుబడిదారుల ఖాతాలకు బదిలీ చేయాలి. లేకుండా డబ్బు మళ్లీ సహారా-సెబి రీఫండ్ ఖాతాకు పంపబడుతుంది. డబ్బును తిరిగి వెనక్కి అందించేందుకు వీలుగా రీఫండ్ పోర్టల్ రూపొందించబడినప్పటికీ, ఇంకా పెద్ద సంఖ్యలో హక్కుదారులు తమ సొమ్ము తీసుకునేందుకు ముందుకు రాలేదు. పోర్టల్‌కి వెళ్లి తన రశీదును అప్‌లోడ్ చేయడం ద్వారా వాపసు పొందవచ్చు. అలాగే పోర్టల్‌లో అందించిన ఫారమ్ నింపి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.




# టిసిఎస్ చేతికి ఆస్ట్రేలియా స్టాక్ మార్కెట్

**ముంబై, నవంబరు 20:** అనిశ్చిత వ్యాపార వాతావరణంలో దేశీయ టెక్ కంపెనీలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో దిగ్గజం టిసిఎస్ ఆస్ట్రేలియా నుంచి మంచి డీల్ కొట్టేసింది. ఆస్ట్రేలియన్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆపరేటర్ ఎఎస్ఎక్స్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌కు తన క్లియరింగ్ అండ్ సెటిల్‌మెంట్ సాఫ్ట్‌వేర్‌ని తిరిగి నిర్మించడానికి నియమించుకున్నట్లు వెల్లడించింది. అనేక విమర్శలు ఎదుర్కొన్న తర్వాత బ్లాక్‌చెయిన్ ఆధారిత ప్రయత్నాన్ని విరమించుకుని తాజా చర్యకు ఉపక్రమించింది. 2017లో ఆస్ట్రేలియన్ స్టాక్ ఎక్ఛేంజ్ తీసుకున్న నిర్ణయం నుంచి తాజాగా నిష్క్రమించింది. ఎఎస్ఎక్స్ దాని వినియోగదారులు ప్రమాదకరమని భావించే 'బిగ్ బ్యాంగ్' మార్పు కాకుండా దశలవారీగా కొత్త సాఫ్ట్‌వేర్‌కి మారుతోంది. అయితే దీనికి సమయం పడుతుంది. ఈ క్రమంలో భారతదేశానికి చెందిన టెక్ దిగ్గజం టిసిఎస్ సాఫ్ట్‌వేర్‌ను ఫిన్‌లాండ్, కెనడాతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎక్ఛేంజీలు ఎఎస్ఎక్స్ క్లియరింగ్ హౌస్ ఎలక్ట్రానిక్ సబ్‌రిజిస్టర్ సిస్టమ్ లేదా చెస్ కోసం నిర్వహించగల ఫంక్షన్ల కోసం ఉపయోగిస్తున్నాయని ఆస్ట్రేలియన్ ఎక్ఛేంజ్ సోమవారం తెలిపింది. వాస్తవానికి ఆస్ట్రేలియా స్టాక్ ఎక్ఛేంజీ బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ఆధారంగా నిర్మించిన టెక్నాలజీలో కోడ్‌లో చాలా తప్పులు ఉన్నాయని, వాటిని తిరిగి రీరైట్ చేయాలని సమీక్షలో వెల్లడికావడంతో తన ప్రయత్నాలను రద్దు చేసుకుంది.




# క్షీణించిన 'సన్‌రెస్ట్ లైఫ్' షేర్లు

**ముంబై, నవంబరు 20:** ఎస్ఎస్ఇ ఎస్ఎమ్ఇ కేటగిరీలో వచ్చిన సన్‌రెస్ట్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ఐపిఒ రూ.84 రేట్ల వద్ద షేర్లు ఫ్లాట్ లిస్టింగ్‌ను నమోదుచేశాయి. అయితే కొద్ది సేపటికే షేర్లు 5శాతం లోయర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో షేరు ధర ఒక్కసారిగా రూ.79.80 స్థాయికి పడిపోయింది. ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ సమయంలో సన్‌రెస్ట్ లైఫన సైన్సెస్ లిమిటెడ్ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.84గా నిర్ణయించింది. ఈ క్రమంలో పెట్టుబడిదారుల కోసం లాట్ సైజుకు 1600 షేర్లుగా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఐపిఒలో పాల్గొనేందుకు కనీసం రూ.1,4,000 పందెం వేయాల్సి వచ్చింది. సన్‌రెస్ట్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ఐపిఒ రిటైలర్ల కోసం నవంబర్ 7 నుంచి నవంబరు 9 వరకు తెరచి ఉంది. అలాగే నవంబరు 15న దరఖాస్తుదారులకు షేర్ల కేటాయింపు జరిగింది. తాజా ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి కంపెనీ రూ.10.85 కోట్లను సమీకరించింది. ఐపిఒ తెరవబడిన మూడు రోజుల్లో 62 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. కేవలం చివరి రోజున మొత్తం 48 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఐపిఒ తర్వాత ప్రమోటర్ల వాటా 100 శాతం నుంచి 69.91 శాతానికి తగ్గింది.




# ఎల్‌అండ్‌టికి ఖతార్ రూ.111.30 కోట్లు జరిమానా

**ముంబై, నవంబరు 20:** దిగ్గజ కంపెనీ లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్‌కు ఖతార్ పన్నుశాఖ రూ.111.30 కోట్లు, రూ.127.60 కోట్ల చొప్పున రెండు జరిమానాలు విధించినట్లు ఎల్‌అండ్‌టి తెలిపింది. సోమవారం కంపెనీ షేర్లు రూ.3,090.15 స్థాయిలో ట్రేడవుతున్నాయి. మార్చి 2017 నుంచి మార్చి 2018 మధ్యకాలంలో కంపెనీపై ఈ జరిమానా విధించబడింది. ఈ జరిమానాపై కంపెనీ తన పిటిషన్‌ను దాఖలు చేయనుంది. కంపెనీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో రెండవ అతిపెద్ద నిర్మాణ సంస్థగా కొనసాగుతోంది. లార్సెన్ అండ్ టూబ్రో హైడ్రోకార్బన్ వ్యాపారం పశ్చిమాసియాలో పెద్దకాంట్రాక్టును పొందింది. కంపెనీ రూ.15 వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన ప్రాజెక్టులను అల్ట్రా మెగా కేటగిరీలో వర్గీకరిస్తుంది. ఎల్‌అండ్‌టి హైడ్రోకార్బన్ వ్యాపారం పశ్చిమాసియాలోని ఒక ప్రసిద్ధ కస్టమర్ నుంచి పెద్దకాంట్రాక్ట్ కోసం లెటరన ఆఫ్ ఇంటెంట్‌ను అందుకున్నట్లు కంపెనీ స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. కొత్త కస్టమర్ నుంచి ఈ ప్రధాన ఒప్పందం మాసామర్థ్యాలకు ప్రపంచ ఆమోదాన్ని పునరుద్ఘాటిస్తుందని ఎల్‌అండ్‌టి హోల్ టైమ్ డైరెక్టర్‌అండ్‌సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం శర్మ పేర్కొన్నారు.




# మైక్రోసాఫ్ట్‌కు సామ్ ఆల్ట్‌మాన్..

**వాషింగ్టన్, నవంబరు 20:** ఓపెన్‌ఎఐ ఇటీవల కంపెనీ సిఇఒ సామన ఆల్ట్‌మాన్‌ను కంపెనీ నుంచి తొలగించింది. ఆయన పనితీరుతో సంతృప్తి చెందలేదంటూ బోర్డు దీనికి కారణంగా పేర్కొంది. అయితే తొలగింపు జరిగిన రోజుల వ్యవధిలోనే ఈ వ్యవహారంలోకి ప్రపంచ టెక్ దిగ్గజ కంపెనీ అయిన మైక్రోసాఫ్ట్ రంగంలోకి దిగింది. దీంతో మాజీ సిఇఒ సామ్ ఆల్ట్‌మాన్ ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌లో చేరబోతున్నారని వెల్లడైంది. ఇదే క్రమంలో కంపెనీ సహ-వ్యవస్థాపకుడు గ్రిగ్ బ్రోక్ మ్యాన్ కూడా మైక్రోసాఫ్ట్‌లో చేరనున్నట్లు వార్తలు వస్తున్నాయి. సామ్, గ్రిగ్‌తో పాటు వారి బృందం చేరికను మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల స్వయంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ధృవీకరించారు. మైక్రోసాఫ్ట్ ప్రకటనపై ఎలాన్ మస్క్ కూడా స్పందించారు. సామన టీమ్ విజయవంతం కావడానికి అవసరమైన వనరులను అందించడానికి తాము ఎదురు చూస్తున్నామని సత్య నాదెళ్ల తన ట్వీట్‌లో వెల్లడించారు. సామ్ ఆల్ట్‌మాన్ తొలగించబడిన తర్వాత ఓపెన్‌ఎఐ పెట్టుబడిదారులు ఆయనను తిరిగి నియమించుకోమని కంపెనీ బోర్డుపై ఒత్తిడి తెచ్చారు. దీంతో ఓపెన్‌ఎఐ బోర్డు తర్వాత సంస్థకు సిఇఒగా తిరిగి రావడానికి సామ్ ఆల్ట్‌మాన్‌తో చర్చలు ప్రారంభించింది. అయితే ఇకపై సామ్ ఆల్ట్‌మన్ మైక్రోసాఫ్ట్‌తో కలిసి పని చేయనున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించడం సంచలనంగా మారింది. ప్రస్తుతం ఉన్న వ్యాపార వాతావరణంలో గూగుల్ బార్డ్‌కు గట్టి పోటీ ఇచ్చేందుకు అవసరమైన సాంకేతికత పూర్తిస్థాయిలో మైక్రోసాఫ్ట్ వద్ద సంసిద్ధంగా సామ్ రూపంలో ఉంటుందని ఈ రంగంలోని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.